సంపుటము-VIII
నం. -4

12 డిసెంబర్, 1996
గురువారము
శక సం. 1918,
అగ్రహాయణ - 21

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | 219 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | 221 |
| 3. | జీరో అవర్ | 246 |
| 4. | అర్జీల సమర్పణ | 267 |
| 5. | రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకొని వచ్చిన విషయములు : కడప జిల్లా జమ్మలమడుగు పోలీసుస్టేషను లాకప్‌లో మృతిని గూర్చి | 271 |
| 6. | సభా సమక్షములో ఉంచిన పత్రములు | 303 |
| 7. | తుఫాను బీభత్సంపై చర్చ | 303 |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించబడినది.
1997

J.No.70

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాజు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(తొమ్మిదవ శాసనసభ)

*(ఎనిమిదవ సమావేశము - ఇరవై ఒకటవ రోజు)*

గురువారము 12 డిసెంబర్, 1996

**(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)**

(సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు)

## సభా కార్యక్రమము

**Mr. Speaker:-** I have received adjournment motion given notice of by Sarvasri P.Janardhan Reddy, M.Kodanda Reddy, K.Sikamani, E.Pratap Reddy, P.Purushotham Rao, d.Pranaya Bhasker, N.Venkata Rama Raju, G.Venkat Reddy, G.Mallesh etc., with regard to the Backward Areas of the State with special refernece to Telngana and it has been disallowed.

(Interruptions)

**Sri K.R.Suresh Reddy (Balkonda):-** Sir, you read out all the names of those who have given the adjournment motion.

**Mr. Speaker:-** I have received adjournment motion given notice of by Sarvasri P.Janardhan Reddy, M.Kodanda Reddy, M.Sikamani, E.Pratap Reddy, P.Purushotham Rao, D.Pranay Bhaskar, N.Venkata Rama Raju, G.Venkat Reddy, G.Mallesh, P.Ramaswamy, M.B.Chowhan, D.K. Bharath Simha Reddy, R.Damoder Reddy, K.R.Suresh Reddy, T.Jeevan Reddy, D.Nagender, R.Venkat Reddy, Y.Kista Reddy, D.S.Redyanaik, N.Varadarajulu Reddy, Gade Venkata Reddy, S.Sambaiah, Asaduddin Owaisi and P.Indra Reddy with regard to the Backward Areas of the State with special reference to Telangana and it has been disallowed.

(At this stage, Sri R.Damodar Reddy, Sri Y.Kista Reddy, Sri P.Purushotham Rao, Sri P.Janardhan Reddy and Sri K.R.Suresh Reddy were attempting to speak).

**Mr. Speaker:-** Please take your seats.

(Sri R.Damodar Reddy, Sri K.R.Suresh Reddy, Y.Kista Reddy, Sri T.Jeevan Reddy and Sri P.Purushotam Rao rushed to the Podium and argued with the Chair.)

**Mr. Speaker:-** If you take your seats I will tell you. This is not the way. Please go to your seats. I am very sorry This is not the way.

*శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):-* సారీ ఎందుకు సార్, అధ్యక్షా, ఈ విధంగా హౌస్ ఉంటే ఇంక అసెంబ్లీ ఎందుకండీ?

**Mr. Speaker:-** Yes, I will allow later.

(Repeated interruptions from the Opposition Benches)

**Mr. Speaker:-** Please. Hear me first.

**Sri K.R.Suresh Reddy:-** Please allow me to make my submission. We want discussion on Telangana.

**Mr. Speaker:-** First hear from the Chair. Then only I will allow you. Please take your seats. You have given adjournment motion and it has been disallowed. You can later speak whatever you want to speak. We have got a lot of agenda today. Had it been discussed in the B.A.C meeting I would have posted it on the agenda. If you are interested in this subject I will post it and you can discuss. I want to warn the entire House that we have got a lot of agenda today...

(Interruptions)

First hear me. Why don't you have patience? I will post it but it depends upon the House to transact the business. I will bring it.

(Shouts of 'Post it immediately'.)

You cannot direct. I will talk with all the Floor leaders in my chambers. If the entire House agrees I will post it tomorrow. I am trying to bring every subject on the floor of the House. What has been discussed in the B.A.C is brought on the agenda. It is left to the House. Even tomorrow I can bring it provided you complete today's agenda. Please take your seats.

(Interruptions)

No. Please take your seats. If you want to say anything you

say afterwards. After 304 I will discuss with the Floor Leaders and other Members and I will finalise the issue. I have Understood your sentiments. Don't worry. I will bring it. Now, Q.No: 743.

(Interruptions)

I will discuss with you all. We have got a lot of agenda today. I request all Members to co-operate because we have to finish the entire business listed on the agenda including the discussion and reply on cyclone. Today we have working lunch. Today I will close by 5.00 P.M.

# ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

## ఉపరితల జల మార్గాలు

21-

★743-*శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట)*:- పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఉపరితల జలమార్గాల శక్తి సామర్థ్యాలను మదింపు చేయటానికి ఏదైనా సర్వే జరిపారా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

*ముఖ్యమంత్రి తరపున హోం శాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి)*:- (అ) అవునండి.

(ఆ) కొత్త ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ ఎం.ఓ.ఎస్.టి శాఖ కృష్ణా, గోదావరి నదుల దేశీయ జల మార్గాల రవాణా సామర్థ్యాన్ని మదింపు చేసే పనిని, మెసర్సు రైట్సుకు అప్పగించింది మెసర్సు రైట్సు ఆ నదులపై హైడ్రోగ్రాఫిక్ సర్వేలు, సాంకేతిక-ఆర్థిక సాధ్యాసాధ్యతల అధ్యయనాలను కొనసాగించింది. సమగ్ర కాలువల విధానంపై దేశీయ జల మార్గాల రవాణా అభివృద్ధి కొరకు సవివరమైన సాధ్యాసాధ్య నివేదికను తయారు చేసే పనిని నోయిడలోని భారత ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీకి ఈ మధ్యనే అప్పగించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఎం.ఓ.ఎస్.టి. భారత ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ పరిశీలన, ఆమోదం కొరకు 1995, డిసెంబరులో తమ తుది నివేదికను సమర్పించారు. ఇందుకు సంబంధించిన తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వ ఎం.ఓ.ఎస్.టి., భారత ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ నుండి ఇంకా అందవలసి వుంది.

*శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ*:- అధ్యక్షా, కృష్ణ, గోదావరి నదులపై ఇదివరకే నివేదిక తయారుచేసి పరిశీలన గురించి సమర్పించారని మంత్రిగారు తెలియజేశారు. ఈ నదులపై ఇప్పటికే ఇరిగేషన్ ఉంది. ఇందులో స్టేట్ గవర్నమెంట్‌కు సంబంధించి రవాణా, ఇరిగేషన్ శాఖల వారు కూడా తుది నివేదికను ఫైనలైజ్ చేసి ఇందులో ఇంటర్‌ఫియర్ అవుతున్నారా లేదా అనేది మొదటి ప్రశ్న.

సీజనల్‌గా జాతీయ రహదారులపై గానీ, మిగిలిన జిల్లా రహదారులపై గాని ఎటువంటి వత్తిడి ప్రస్తుతం వుందో తమకు తెలుసు. దీనిని తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు. మంత్రిగారి సమాధానం ప్రకారం ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే జరుగుతోంది. మన ఇరిగేషన్ సిస్టం దీనివలన దెబ్బ తింటున్నందున మన ప్రభుత్వం ఇందులో ఇంటర్‌ఫియర్ అవుతారా లేదా? రాష్ట్ర ప్రభుత్వానికి ఆ నివేదిక వచ్చిన తరువాత మాకు అందజేసే ఆలోచన ఉందా లేదా అని అడుగుతున్నాను.

8.40 ఉ. **శ్రీ ఎ. మాధవరెడ్డి:-** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 10 వాటర్ వేస్‌ను ఐడెంటిఫై చేసింది. కేంద్ర ప్రభుత్వం వాటర్ వేస్‌ను అధిక సంఖ్యలో యాక్సెప్ట్ చేసినట్లయితే 100 శాతం అసిస్టెన్సు మన రాష్ట్రానికి వచ్చే అవకాశాలున్నాయి. అందుకని, దేశంలో ఉన్న ఈ 10 వాటర్‌వేస్‌ను ఐడెంటిఫై చేశారు, సర్వే జరిపారు. ఆల్‌రెడీ 3 ప్రాజెక్టులను ఒప్పుకోవడం జరిగింది. దానికి సంబంధించి మన రాష్ట్రంలో కృష్ణ, గోదావరి రివర్స్‌ను తీసుకున్నారు. ప్రధానంగా గోదావరి నది విషయానికి వచ్చినపుడు చర్ల నుంచి రాజమండ్రి వరకు గల 200 కి.మీ. మార్గాన్ని వారు సర్వే చేశారు. వైడెనింగ్, డీపెనింగ్ చేయడానికి రు. 100.00 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయడం జరిగింది. మద్రాసు నుంచి కాకినాడ వరకు వయా బకింగ్‌హామ్ కెనాల్, కొమ్మనూరు కెనాల్, ఏలూరు కెనాల్, కాకినాడ కెనాల్- ఇవన్నీ కలిపి టోటల్‌గా 618 కి.మీ. దానికోసం ఈరోజు ఎస్టిమేట్లు వేసినట్లయితే సుమారు రు. 450 కోట్లు అవుతుంది. వారు ఎస్టిమేట్లు వేసి రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. ట్రాఫిక్ పెరుగుతున్న ఈ సందర్భంలో, వాస్తవంగా ట్రాఫిక్‌ను తగ్గించడానికి వాటర్‌వేస్ ద్వారా ఎన్నో అవకాశాలున్నాయి. వాటర్ వేస్ ద్వారా ఖర్చు కూడా తక్కువ అవుతుంది. రోడ్లు, రైలు మార్గాల కన్నా, వాటర్ వేస్ ద్వారా ట్రాన్స్‌పోర్టు ఖర్చు తక్కువ అవుతుంది. ఇది పెండింగులో ఉన్న విషయమని కూడా గౌరవ సభ్యులకు తెలియజేయడం జరిగింది. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి మళ్లీ తీసుకెళ్లి తొందరగా క్లియరెన్సు తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

**శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):-** సర్, ఇంతకు ముందు మద్రాసు నుండి బకింగ్‌హామ్ కెనాల్ ద్వారా గూడ్స్ ట్రాన్స్‌పోర్టు చేసే సౌకర్యం ఉండేది. ఈ మధ్య దానికి సరియైన రిపేర్లు లేకపోయినందు వల్ల ఆ ట్రాన్స్‌పోర్టు ఆగిపోయింది. For a long time the issue to develop the Buckingham Canal upto Madras has been pending with the Government. If they have submitted any proposal to the Government of India what is the stage of the proposal and what is the view point of the Government of Andhra Pradesh in this regard?

**శ్రీ ఎ. మాధవరెడ్డి:** నేను వివరంగా గౌరవ సభ్యులకు చెప్పాను. దేశంలో 10 వాటర్‌వేస్‌ను ఐడెంటిఫై చేశారు. కృష్ణ, గోదావరి నదులున్నాయి. గోదావరిలో 2 భాగాలు ఉన్నాయి. చర్ల నుండి రాజమండ్రి వరకు ఒకటి, కాకినాడ నుంచి మద్రాసు వరకు మరొకటి ఉన్నాయి. అందులో బకింగ్‌హామ్ కెనాల్ కూడా వస్తుంది. దాని

డవలప్‌మెంటుకు వస్తే, ఏమాత్రం ఇంప్రూవ్‌మెంట్స్ లేక, మెయిన్‌టెనెన్స్ లేక ఈనాడు దానిని ఉపయోగించుకోలేని పరిస్థితి ఉంది. ఏ కెనాల్ అయినా చూసినట్లయితే ఆ కెనాల్ విడ్త్ సుమారు 14 మీటర్లు, డెప్త్ 2 మీటర్లు ఉంటేనే ట్రాన్స్‌పోర్టేషన్‌కు అక్కరకొచ్చే అవకాశాలున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈరోజు ఆ స్కీములను ఐడెంటిఫై చేసి మన రాష్ట్రానికి సంబంధించి 'రైట్స్' ద్వారా సర్వే చేయించి ఎస్టిమేట్లు తెప్పించుకున్నారు. ప్రైవేటు రంగంలో కాని, ప్రభుత్వరంగా కాని పనులు చేపట్టాలనే ఆలోచనలో ఉన్నారు. ప్రైవేటు రంగంలో ఇద్దరు ముగ్గురు ముందుకు రావడం జరిగింది. అయినా కూడా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని క్లియరెన్సు కోసం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. వాటర్‌వేస్ ద్వారా చాలా తక్కువ ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చు అవుతుంది. వాటర్‌స్ ద్వారా కి.మీ.కు రు. 1/- అయితే, రైల్వేల ద్వారా రు. 3/-, రోడ్డు ద్వారా రు. 5/- అవుతుంది. అంటే 1:5 అవుతుందన్న మాట. క్లియరెన్సు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* బకింగ్ హామ్ కెనాల్ నుండి మద్రాసు వరకు గల జల మార్గానికి సంబంధించి ఎస్టిమేట్లు అయ్యాయా? దాని ప్రపోజల్స్ ఏ స్టేజ్‌లో ఉన్నాయి? గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ప్రపోజల్స్ వెళ్లాయా లేదా? It is a long pending project for several years. The estimates have been prepared long back. According to my infromation the report is submitted to the Government of India. What is the total estimate prepared so far? What is the action proposal to be taken by the Government of Andhra Pradesh if the Government of India does not come forward?

*శ్రీ జక్కా వెంకయ్య (ఆలూర్):-* బకింగ్‌హామ్ కెనాల్ 7వ పంచవర్ష ప్రణాళికలో త్రవ్వడానికి ఆమోదించి అన్ని ఎస్టిమేట్లు పూర్తయి, రాష్ట్ర ప్రభుత్వానికి శాంక్షన్ కూడా అయి వచ్చిన మాట యదార్థమేనా? అది ఎందుకు అసలు జరపబడకుండా ఆగి ఉంది? విజయవాడ-మద్రాసు మధ్య ఎన్.హెచ్. 5 ఇప్పటికే చాలా లోడ్ ఎక్కువ అయిపోయి ఫ్రీక్వెంట్‌గా ట్రాఫిక్ జామ్‌లు అవుతూ రవాణాలో తీవ్ర జాప్యం అవుతున్న సందర్భంలో దానిని తక్షణమే చేపట్టడానికి చర్యలు తీసుకుంటారా?

*శ్రీ ఎ.మాధవరెడ్డి:-* గౌరవ సభ్యులకు నేను ముందరే తెలియజేశాను. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం 1989లో ఒకసారి దీనికి ఎస్టిమేటు తయారు చేసింది. ఆ రోజులలో కేవలం రు. 42.00 కోట్లు ఖర్చయ్యేది. ఆ తరువాత ఈనాడు గవర్నమెంటు ఆఫ్ ఇండియా 'రైట్స్'కు అప్పగించడం జరిగింది. అటు తరువాత ఎస్టిమేట్లు తయారు చేశారు. గోదావరి మీద 2 ప్రాజెక్టులు ప్రతిపాదించారు. ఒకటి చర్ల నుండి రాజమండ్రి, ఇంకొకటి కాకినాడ నుండి మద్రాసు. చర్ల నుండి రాజమండ్రి వరకు చేయాలంటే రు. 100.00 కోట్లు అవుతుంది. కాకినాడ నుండి మద్రాసు వరకు చేయాలంటే రు. 450 కోట్లు ఖర్చవుతుంది. దీని విషయంలో రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి 1995 డిసెంబర్‌లో సబ్మిట్ చేయడం జరిగింది. ఇది అక్కడ పెండింగు ఉందని తెలియజేస్తున్నాను.

*శ్రీ సిహెచ్. రామచంద్రరరావు:-* (తాళ్ళరేవు) మంత్రిగారు ఎస్టిమేట్లు తయారు చేశామని చెప్పారు. కాకినాడ నుండి మద్రాసు వరకు బకింగ్‌హామ్ కెనాల్ ద్వారా జల మార్గానికి రు. 450.00 కోట్లు అవుతుందని చెప్పారు. రోడ్డు రవాణాలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం వల్ల, ఎన్.హెచ్. 5లో ఎక్కువగా రద్దీ ఉండడం వల్ల కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారు రిపోర్టు పంపించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం వారు ఇది మేము శాంక్షన్ చేశామని అనౌన్స్ చేశారు. ఇక్కడ మనకు గల సమస్య దృష్ట్యా జల మార్గాన్ని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వుంది. ఇందుకు అయ్యే ఖర్చు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా భరిస్తుందా? ఇప్పుడు జల మార్గాన్ని డవలప్ చేసుకోవలసిన అవసరం వుంది. పూర్వం ఓడ మార్గాల ద్వారా వెళ్లేవారు. కేంద్రం కూడా సహాయం చేస్తున్నపుడు ఎందుకు జాప్యం అవుతోంది? అందులో మన వాటా ఏమైనా ఉందా - తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* గౌరవ సభ్యులకు ముందరే తెలియజేశాను. కేంద్ర ప్రభుత్వం 10 వాటర్ వేస్‌ను దేశవ్యాప్తంగా ఐడెంటిఫై చేశారు. మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా నదులను వాటర్ వేస్‌గా ఐడెంటిఫై చేశారు. అందులో గోదావరి నదికి ఫీజిబిలిటి వుంది, కృష్ణా నదికి లేదని రిపోర్టు వచ్చింది. అదేవిధంగా గోదావరి నదికి 2 ప్రాజెక్టులు సెపరేట్‌గా ఉన్నాయి. చర్ల నుండి రాజమండ్రి వరకు, కాకినాడ నుంచి మద్రాసు వరకు. ఇందులో కేంద్ర ప్రభుత్వ అసిస్టెన్సు 100 శాతం వుంది, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఏమీ వుండదు. వారు 'రైట్స్' ద్వారా సర్వే చేయించారు. రిపోర్టు 1995 డిసెంబరులో సబ్మిట్ చేయడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వ సహాయానికి, క్లియరెన్సుకు ప్రయత్నించడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 3595- ఓ మినిస్టర్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్.

## గతంలో భర్తీ కాని (బ్యాక్‌లాగ్) ఎస్.టి.ల ఖాళీలను భర్తీ చేయుట

22-

★3595-(ఓ)-సర్వశ్రీ ఎం.బి.చౌహాన్ (దేవరకొండ), వి.నారాయణరావు (మునుగోడు):- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో ఎస్.టి.ల కోసం ప్రత్యేకించబడి, గతంలో భర్తీ కాని (బ్యాక్‌లాగ్) ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయడం జరిగిందా:

(ఆ) పదోన్నతి విషయంలో ప్రత్యేకింపు నియమాన్ని పాటిస్తున్నారా;

(ఇ) అయినచో, ఏ శాఖలలో ప్రత్యేకింపు నియమాన్ని పాటిస్తున్నారు?

*గిరిజన సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ జి. నగేష్):-* (అ) అవునండి.

(ఆ) షెడ్యూల్డు తెగల అభ్యర్థులు లభించినంత మేరకు భర్తీ చేయడమయింది.

(ఇ) అవునండి.

ఇందిరా సహాని, తదితరులకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జరిగిన సర్వీసుల వివాదంలో, 16-11-92 తేదీన భారత సుప్రీం కోర్టు తన తీర్పులో, ఈ విధంగా ఆదేశించింది. కేంద్ర సర్వీసులు లేదా రాష్ట్ర సర్వీసులకు చెందిన ఏదేని కార్పొరేషను, అథారిటి మొదలైన వాటిలో షెడ్యూల్డు కులాలు/షెడ్యూల్డు తెగలకు ప్రమోషను విషయంలో ఇదివరకే సమకూర్చిన రిజర్వేషన్లు ఎక్కడ ఉన్నప్పటికినీ, అట్టి రిజర్వేషన్లను ఈరోజు అనగా 16-11-92 తేది నుండి 5 సంవత్సరాల కాలంపాటు అమలులో వుండేటట్లు కొనసాగించాలని ఆదేశించింది.

15-3-92 తేదీ గల ప్రధాన పరిపాలన (సర్వీసులు-బి) శాఖ నెం. 2417/ సర్వీసులు డి/68-8 ప్రభుత్వ మెమోలో, ఆయా శాఖలకు సంబంధించి వుండి, ప్రమోషను ద్వారా చేసే నియామకాలకు రిజర్వేషను నియమాలను వర్తింపచేయడానికి నిబంధించే ప్రత్యేక లేదా అడ్‌హాక్ నియమావళిని తగురీతిలో సవరించవలసిందిగా అన్ని శాఖలను కోరడమయింది.

8.50 ఉ. శ్రీ యం. బి. చౌహాన్:- అధ్యక్షా, మంత్రివర్యుల సమాధానం ఎలా ఉందంటే, అన్ని వేళ్లు సమానంగా ఉన్నాయా, పేదవాడిగా పుట్టద్దు, గిరిజనుడిగా పుట్టద్దు, అక్కడే ఉండు అన్నట్లుగా అన్నారు. మంత్రిగారు అభ్యర్థులు లభించినమేరకు భర్తీ చేయడం అయ్యిందని అన్నారు. క్రితం నెలలో ఖమ్మం జిల్లాలో ఎస్. టి. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని సమీక్షించడానికి వెళ్లివచ్చాము. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఏ శాఖలో కూడా అమలు జరవడం లేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని 5 సంవత్సరాల నుంచి క్యారీ ఫార్వర్డ్ చూపిస్తున్నారు. ఆ అధికారులు తమ ఇష్టం వచ్చిన వారిని తీసుకోవచ్చును అన్నట్లుగా ఉంది. ఉదాహరణకి కె. టి. పి. ఎస్. కొత్తగూడెంలో చూసినట్లయితే ఒక్క బ్యాక్‌లాగ్ పోస్టు కూడా ఎస్. టి. లకు సంబంధించి భర్తీ చేయలేదు. సింగరేణి కాలరీస్‌లో కూడా అదే పరిస్థితి. నిన్న నల్లగొండ జిల్లాలో ఎ.ఎన్.ఎమ్స్. పోస్టులకు ఇంటర్వ్యూస్ నిర్వహించారు. ఆర్డర్స్ ఇచ్చే ముందు మళ్లీ క్యాన్సిల్ చేశారు. ఎలా భర్తీ చేస్తారు? నిజామాబాద్ జిల్లాలో లైబ్రేరియన్స్, టైపిస్ట్ పోస్టులకు సంబంధించి అభ్యర్థులను తీసుకున్నారు. మళ్లీ క్యాన్సిల్ చేశారు. 'ఎ' కు సంబంధించి అన్ని బ్యాక్‌లాగ్ పోస్టులు నింపుతున్నారా అని అంటే మంత్రిగారు జనరలైజ్ చేసి చెప్పారు. ఇప్పటికయినా అన్ని శాఖలలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ తరపున ఉత్తర్వు జారీ చేసి ఆదేశాలు ఇస్తారా? 'బి' కి సంబంధించి సుప్రీం కోర్టు చెప్పిన దానినే చదివారు. 16-11-92 నుండి 16-11-96కు 4 సంవత్సరాలు గోవిందా అయ్యింది. ఇంక ఒక్క సంవత్సరమే ఉంది. ఈ సంవత్సరంలో అయినా రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని పాటిస్తారా? ప్రమోషన్ విషయంలో ఎక్కడా పాటించడం లేదు. రెవెన్యూ, ఎక్సైజ్ శాఖలలో తప్ప ఎక్కడా పాటించడం లేదు. పోలీసు ఇతర శాఖలలో, ముఖ్యంగా టీచర్ పోస్టులు భర్తీ చేయడం లేదు. సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నా చేయడం లేదు. ఏదో ఉత్తరం వ్రాస్తే కాదు. కాబట్టి మ్యాన్‌డేట్‌గా ఆదేశాలు శాఖలన్నింటికి ఇచ్చి అమలు జరిపిస్తారా? 'సి' కి సంబంధించి ఏఏ శాఖలు అని అడిగితే అన్ని శాఖలకు ఇచ్చామని కిచిడి మాదిరిగా సమాధానం చెప్పారు. ఏఏ శాఖలలో అమలు చేశారో చెప్పమనండి. ఎక్కడా ప్రభుత్వ ఆదేశాలు అమలుజరపడం లేదు. అమలు జరిపేటట్లు చేస్తారా అని తమ ద్వారా అడుగుతున్నాను.

*శ్రీ జి. నగేష్:-* మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి ఎ.ఎస్.ఎమ్స్. పోస్టుల గురించి అడిగారు. ఇప్పటికే చాలా జిల్లాల్లో భర్తీ చేయడం జరుగుతోంది. ఖమ్మం, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో ఎందుకు చేయడం లేదో అని అన్నారు. దానిని ప్రత్యేకంగా తీసుకుని తగు చర్యలు తీసుకుంటాము. ఎలక్ట్రిసిటీ బోర్డ్ విషయంలో, ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌లో దాదాపు 2,546 పోస్టులు ఖాళీగా ఉంటే దాదాపు 376 పోస్టులు ఎస్.టి.లకు సంబంధించినవి భర్తీ చేయడం జరిగింది. ప్రమోషన్స్‌కి సంబంధించి రిజర్వేషన్లలో చీఫ్ సెక్రటరి లెవెల్‌లో ప్రతి రెండు నెలలకో, మూడు నెలలకోసారి దీనికి సంబంధించి సమీక్ష నిర్వహించి ఏఏ శాఖలలో ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ కల్పించాలనేది చూసి సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతోంది. ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ ఇవ్వనిచోట వారికి ప్రత్యేకంగా ఇవ్వమని కోరడం జరిగింది.

*శ్రీ కె. చిట్టినాయుడు (పాడేరు):-* మంత్రిగారు గిరిజన ప్రాంతాల్లో అన్ని ఉద్యోగాలు గిరిజనులకే కేటాయించాలని జి. ఓ.నెం: 396 ద్వారా చెప్పారు. అది రద్దు చేయడానికి కారణాలు ఏమిటి? సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా అన్ని పోస్టులు చాలావరకు అధికారులు తమ బంధువులతో నింపుతున్నారు. చిన్న పోస్టులలో ఈ విధంగా చేయడం వల్ల గిరిజనులకు అన్యాయం జరుగుతోంది. ఆ విధంగా బంధువులను వేసుకున్న పోస్టులు రద్దు చేస్తారా? గిరిజన సహకార సంస్థలో సేల్స్‌మెన్, ఇతర పోస్టుల్లో కూడా అధికారులు తమ బంధువులను తీసుకోవడం జరిగింది. దీని మీద మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ జి. నగేష్:-* గిరిజన ప్రాంతాల్లో ఉన్న పోస్టులు గిరిజనులతోనే భర్తీ చేసే నిబంధన ఉంది. సభ్యులు అడిగినది రెగ్యులర్ పోస్టులా అనేది తెలియదు. 'ఇక్కడ మనము బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి మాట్లాడుతున్నాము. ఏది ఏమయినా గిరిజన ప్రాంతాల్లోని పోస్టులన్నీ గిరిజనులతోనే భర్తీ చేయాలనే నిబంధన ఉంది.

శ్రీ జి.దేముడు (చింతపల్లి):- మొదటి ప్రశ్నకు జవాబుగా మంత్రిగారు లభ్యమయినంత మేరకు భర్తీ చేస్తామని అన్నారు. ఇందులోనే జంతర్‌మంతర్ ఉంది. గిరిజనులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి అర్హులయిన అభ్యర్థులు ఉన్నప్పటికీ వారికి కాల్ లెటర్స్ పంపించకుండా, కొద్ది మందికి మాత్రమే పంపించి అర్హులయిన అభ్యర్థులు లభించడం లేదని బ్యాక్‌లాగ్ పోస్టులను ఆ విధంగానే చూపుతున్నారు. ఇదే నెలలో ఆర్.టి.సి.లో డ్రైవర్ పోస్టులకు చాలా మంది అర్హులయిన గిరిజనులు ఉన్నా వారికి అవి ఇవ్వకుండా, అభ్యర్థులు లేరని తరువాత తీసుకుంటామని చెప్పారు. అవి బ్యాక్‌లాగ్‌గా చూపించారు. ఈ విషయాన్ని మంత్రిగారు ఏ విధంగా పరిష్కరిస్తారో? గిరిజనులకు కేటాయించిన పోస్టులకు అభ్యర్థులు లేరని చెప్పి అదే పోస్టుల్లో కొంత మంది గిరిజనేతరులను తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని క్రితంసారి అసెంబ్లీలో లేవనెత్తడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలి. ప్రమోషన్స్ విషయంలో కూడా కొన్ని శాఖలలో చాలా అన్యాయం జరుగుతోంది. పోలీసు శాఖలో అర్హులయిన అభ్యర్థులు ఉన్నప్పటికీ ఏదో వంక పెట్టి ప్రమోషన్ రాకుండా చేస్తున్నారు. ఈ విషయాలను ఏ విధంగా పరిష్కరిస్తారో తెలపవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎస్.టి. వెల్ఫేర్ కమిటీ ఈజ్ దేర్.

*శ్రీ కుంజా బొజ్జి (భద్రాచలం)*:- ఖమ్మం జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. అధికారులు తమ బంధువులతో ఆ పోస్టులు భర్తీ చేయించి పోస్టులు లేవని చెబుతున్నారు. కొంత కాలమయిన తరువాత వీరు కోర్టుకు వెళ్లడం, అనంతరం ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులు నింపకుండా ఉండడం జరుగుతోంది. ఖమ్మం జిల్లాలో సమీక్షించిన అనంతరం 900 పోస్టులు బ్యాక్‌లాగ్ ఉన్నట్లు తెలిసింది. ఎస్.టి. పేరు మీద వేకెన్సీ ఉంటోంది. లోపల వారి బంధువులతో భర్తీ చేస్తున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఇటువంట విషయంలో చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ (డోర్నకల్)*:- ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ విషయంలో గిరిజన సంక్షేమ శాఖామాత్యులు సమాధానం చెప్పకుండా ముఖ్యమంత్రి గారు చెబితే బాగుంటుంది. రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో లెక్చరర్లు, రీడర్ల పోస్టులు దాదాపు ఎస్.టి.లకు సంబంధించినవి ఖాళీగా ఉండి క్యారీఫార్వర్డ్ చేసినవి 200 వరకు ఉన్నాయి. దీనికి సంబంధించినవి అర్హత 'నెట్' పాస్ కాలేదని 55 శాతం మార్కులు రాలేదని, అభ్యర్థులు దొరకడం లేదని చెబుతున్నారు. 20 సంవత్సరాల నుండి ఈ పోస్టులు అలాగే ఉన్నాయి. దాదాపు 14 యూనివర్సిటీల్లో ఇదే పరిస్థితి ఉంది. ఈ పోస్టులు భర్తీ చేయడానికి నెట్ అనేది లేకుండా చేస్తారా? మార్కులను 50 శాతానికి తగ్గిస్తారా? యం.డి.ఓ., యం.ఆర్.ఓ. డెప్యూటీ తహశీల్దార్ పోస్టులు రాష్ట్రంలో దాదాపు 150 బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఉన్నాయి. ప్రమోషన్స్‌తో భర్తీ చేయవలసినవి ఉన్నాయి. అభ్యర్థులు దొరకకపోతే ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా అయినా

9.00 ఉ.

భర్తీ చేస్తారా? ఎలక్ట్రిసిటీ బోర్డులో దాదాపు రెండు వేల పై చిలుకు బ్యాక్‌లాగ్ పోస్టులు ఉన్నాయి. హెల్పర్స్, కాంట్రాక్ట్ లేబర్స్, కన్‌స్ట్రక్షన్ సైడ్ బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి. వీరిని ఐ.టి.ఐ. పరీక్ష పాస్ కాలేదని భర్తీ చేయడం లేదు. వీటిని భర్తీ చేయడానికి ఎస్.ఎస్.సి.నే క్వాలిఫికేషన్‌గా తీసుకొని భర్తీ చేయడానికి నిర్ణయం తీసుకొంటారా? ఈ విషయాలన్నీ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి గారే జవాబు చెపితే బాగుంటుంది.

*శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల)*:- అర్హత కలిగిన అభ్యర్థులు లభించిన మేరకు ఉద్యోగ నియామకాలు చేయడం జరుగుతోందని మంత్రి గారు చెప్పారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖలో ఎస్.సి., ఎస్.టి. పోస్టులకు అర్హులైన అభ్యర్థులు లభించినప్పటికీ అర్హత పరీక్షలో క్వాలిఫై కాలేదన్న నెపంతో ఉద్యోగాలు భర్తీ చేయడం లేదు. వారు న్యాయస్థానాలను ఆశ్రయించడం జరుగుతోంది. ఈ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థులు లభించినప్పుడు వారికి అర్హత పరీక్షను మీరు ఎగ్జెంప్ట్ చేయండి. అప్పుడే బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారు దృష్టిసారించండి. ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు న్యాయం జరగాలంటే వారికి ఎటువంటి టెస్ట్స్ లేకుండా ఉద్యోగ నియామకాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- ప్రభుత్వ ప్రధాన శాఖలలో, సచివాలయ పరిధిలో ఎస్.టి. పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి? ఇంతవరకు ఎన్నిటిని

భర్తీ చేశారు. జిల్లాలలో నియమించిన ఖాళీలెన్ని? ఎన్ని ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. వీటిని ఎప్పటివరకు భర్తీ చేస్తారు? గిరిజన ప్రాంతాలలో సబ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ పెట్టారు. అందులో ఎంతమంది ఎస్.టి. అభ్యర్థులు నమోదు చేసుకొన్నారు. ఎ.పి.ఎస్.ఇ.బి., ఆర్.టి.సి., ఐ.టి.డి.ఎ. తదితర ప్రధాన శాఖలలో రూరల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ఆదేశాలు జారీ చేశారా? చేయకపోతే ఆదేశాలు జారీ చేస్తారా?

(Interrptions from Sri M.B.Chowhan)

**Mr. Speaker:-** Please. There is a Committee on S.T. Welfare. I will ask the Committee to look into the matter and report back to the House. Let us not waste the time of the House.

*శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి):-* అధ్యక్షా, ఎన్నో సంవత్సరాల నుంచి ఎస్.సి., ఎస్.టి. కమిటీలు రిపోర్టులు ఇవ్వడం జరుగుతున్నప్పటికీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు. చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాకుండా మంత్రిగారు ఏమంటున్నారంటే అభ్యర్థులు లభించని కారణంగా బ్యాక్‌లాగ్ ఫిలప్ చేయడం లేదని తెలిపారు. విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకొన్నారు. అభ్యర్థులు లభ్యమౌతారు. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో కంప్యూటర్‌ని ఆపరేట్ చేయడానికి ఒకే ఒక ఎస్.టి. ఉమెన్ పోస్టు ఉంది. ఆ రిజల్ట్స్ ప్రకటించకుండా ఫిలప్ చేయలేదు. ఏఏ శాఖలో ఎన్ని వేకెన్సీలు, అభ్యర్థులు లేరని భర్తీ చేయలేదో మంత్రిగారు తెలియజేయాలి. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లో ఎంత మంది ఎస్.టి. అభ్యర్థులు వారి వారి పేర్లను నమోదుచేసుకొన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పకుండా అమలు చేయడానికి ఒక చట్టం తీసుకవస్తానని ముఖ్యమంత్రి గారు ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. అది వస్తేనే తప్ప రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు కాదు. ఆ చట్టం చేయకపోతే మనం ఇక్కడ కేవలం చర్చ చేయడమే అవుతుంది తప్ప సరైన యాక్షన్ తీసుకోడానికి వీలు లేకుండా పోతుంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పకడ్బందీగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి గారు చట్టాన్ని ఈ రాష్ట్ర శాసనసభలో తీసుకురావాలని కోరుతున్నాను.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):-* అధ్యక్షా, అధికారులపై ఏమి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎస్.టి.లకు అర్హత లేదని భర్తీ చేయడం లేదు. ఓరల్ టెస్ట్‌లో అభ్యర్థులను పంపించివేసి ఆయా పోస్టులను వేకెంట్‌గా పెడుతున్నారు. ఈ విషయమై కొంత మంది గౌరవ సభ్యులు ఉదాహరణలతో సహా చెప్పారు. ఈ బ్యాక్‌లాగ్ పోస్టులను తప్పక భర్తీ చేయుటకు ఒక చట్టం అవసరం. దీనిని ప్రభుత్వం ఎప్పటి వరకు చేస్తుంది? కావాలని ఎస్.టి. అభ్యర్థులతో భర్తీ చేయని అధికారులపై ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా?

*శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):-* అధ్యక్షా, ఇప్పటివరకు ఎస్.టి. బ్యాక్‌లాగ్ పోస్టులు ఎన్ని ఉన్నాయి? ఎలిజిబుల్ క్యాండిడేట్స్ లేరని ఎన్ని పోస్టులు పెండింగ్‌లో పెట్టడం జరిగింది. ఎయిడెడ్ స్కూల్స్ మరియు కాలేజీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారా? లేదా? ఇవి ప్రభుత్వం నుంచి ఎయిడ్ పొందుతున్నాయి. రూల్ ఆఫ్

రిజర్వేషన్ పాటించాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. ఇవి రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించేట్లు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటోందా?

*శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం)*:- అధ్యక్షా, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదంటే తమరు ఎస్.టి. కమిటీకి రెఫర్ చేద్దామంటున్నారు. ఎస్.సి., ఎస్.టి. కమిటీలు వివిధ జిల్లాలలో పర్యటించి సూచనలు చేసినప్పటికీ సరిగా పాటించడం లేదు. ఇది రాజ్యాంగాన్ని అతిక్రమించడమౌతుంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయడం గురించి ఆలోచించాలి. అధికారులు రాజ్యాంగాన్ని అతిక్రమిస్తూ ఉంటే న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. సరైన ఆలోచన చేసి చర్చించాలి. కొన్ని కొన్ని సంధర్భాలలో అభ్యర్థులు కోర్టుకి వెలితే ప్రభుత్వాన్ని మందలిస్తోంది. సమస్యను ఎస్.టి. కమిటీకి రెఫర్ చేద్దామంటే పరిష్కారం కాదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలన్నది కాన్‌స్టిట్యూట్ ఆబ్లిగేషన్ కావున మీరు ఏమైనా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారా? అని అడుగుతున్నాను.

*శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు*:- అధ్యక్షా, ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ విషయమై మనం ఇంతకు ముందు కూడా డిస్కస్ చేశాము. ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొన్నప్పటికి దాదాపు 5833 ఎస్.టి. పోస్టులు ఇంకా బ్యాక్‌లాగ్ ఉన్నాయి. ఇవన్నీ ఫిలప్ చేయాల్సి ఉంది. పిరియాడికల్‌గా ప్రధాన కార్యదర్శి గారు అన్ని శాఖల కార్యదర్శులతో రివ్యూ చేస్తున్నారు. అయినప్పటికీ ఇంకా బ్యాక్‌లాగ్ వేకెన్సీలు ఉన్నాయి. దీని విషయమై బిల్లు కూడా రెడి ఔతోంది. వచ్చే శాసనసభా సమావేశాలకు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ స్ట్రిక్ట్‌గా అమలు చేయడానికి అలా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపైన చర్యలు తీసుకోడానికి బిల్లు తయారౌతోంది. అది వస్తే ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్ ప్రాతివదికగా యింప్లిమెంట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ యింప్లిమెంటేషన్‌లో ఏ అధికారైన ఫెయిల్ అయితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోడానికీ అవకాశం ఉంటుంది.

*శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు*:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు బిల్లు తీసుకువస్తామని అన్నారు సంతోషం. అర్హత కల ఎస్.టి. అభ్యర్థులు లేరని బ్యాక్‌లాగ్ పెట్టడం చాలా ఆందోళనకరమైన విషయం. మీరు తెస్తామన్న బిల్లుని ఈ సమావేశలలోనే తీసుకురండి. ఎన్నో ఆర్డినెన్స్‌లను మీరు తీసుకువస్తున్నారు. అత్యవసరంగా దీనిని ఇప్పుడే తీసుకురావాలని కోరుతున్నాను.

## చిన్న తరహా పరిశ్రమల స్థాపన

23:

★2411-సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ), ఎం.ఎ. గఫూర్ (కర్నూల్), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), కె. బొజ్జా (భద్రాచలం), సిహెచ్. రాజిరెడ్డి (జనగామ):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా చిన్న తరహా పరిశ్రమల

స్థాపనకు ప్రోత్సాహాన్ని ఈయటం లేదన్న విషయం వాస్తవమేనా; అయినచో, అందుకు గల కారణాలెవ్వి;

(ఆ) ఉపాధి అవకాశాలను పెంచుటకు గాను, అవరోధాలను తొలగించి చిన్న తరహా పరిశ్రమలను ప్రత్సోహించడానికై చర్యలు తీసుకుంటారా?

*ముఖ్యమంత్రి తరఫున మునిసిపల్ శాఖామాత్యులు (శ్రీ టి. సీతారాం):-* (అ) లేదండి.

(ఆ) రాష్ట్రంలోని చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నది. పారిశ్రామికవాడలలో ప్లాట్లు/షెడ్ల కేటాయింపు వంటి అనేక రాయితీలు/సదుపాయాలను చిన్నతరహా పరిశ్రమలకు సమకూర్చటంతో పాటుగా, మార్కెటింగ్ సహాయాన్ని, విద్యుచ్ఛక్తి మొదలైనటువంటి వాటిపై రాయితీపరమైన టారిఫ్ సమకూరుస్తున్నది. పెంచిన మూలధన సబ్సిడీని ఆకర్షణీయమైన అమ్మకపు పన్ను మినహాయింపు/నిలిపి ఉంచే సౌకర్యాలు, 3 సంవత్సరాల కాలానికి గాను విద్యుత్ వినియోగంపై రిబేటు కల్పించేటటువంటి ఒక క్రొత్త ప్రోత్సాహకాల ప్యాకేజిని ఇటీవలే ప్రకటించడమయింది. పారిశ్రామిక రంగంలో ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించడానికి ఈ కొత్త ప్రోత్సాహకాల విధానాన్ని ప్రాథమికంగా కల్పించడమయింది. అంతేకాకుండా, 30 కంటే మించనంత మంది పనివారిని నియమించుకుని, 30 హార్స్ పవర్ కంటే తక్కువ విద్యుచ్ఛక్తి కలెక్షన్‌ను కలిగి వున్న చిన్నతరహా పరిశ్రమలన్నింటిని వివిధ శాఖలు/ఏజెన్సీల నుండి క్లియరెన్సులు/ఆమోదాలు పొందడం నుండి మినహాయిస్తూ, ఉత్తరువులను కూడా జారీ చేయడమయింది. అవరోధాలను తొలగించి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ప్రాజెక్టులను త్వరగా అమలుపరచేటట్లు చేయడానికి ఈ చర్యను ముఖ్యంగా ఉద్దేశించడమయింది. వివిధ ప్రభుత్వ శాఖలు/ఏజెన్సీలు జారీచేసిన క్లియరెన్సులకు సంబంధించిన విషయాలలో భావి ఔత్సాహిక పారిశ్రామికులకు ఏకగవాక్ష సేవలను సమకూర్చడానికి జిల్లా స్థాయిలలో, రాష్ట్ర స్థాయిలలో రెండు ప్రత్యేక సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని పారిశ్రామికీకరణ తీరును వేగిరపరచడానికి ఈ చర్యలన్నీ చాలా కాలం వరకు ఉంటాయి.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* అధ్యక్షా, గతంలో చిన్న తరహా పరిశ్రమలకు విద్యుత్ కనెక్షన్ 50 శాతం వాళ్లు భరిస్తే, మిగిలిన 50 శాతం ఎలక్ట్రిసిటీ బోర్డు యిచ్చేది. అయితే 5 సంవత్సరాలుగా ఈ చిన్న తరహా పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను నిలిపివేసింది. అందువల్ల ఆ పరిశ్రమలు మూసివేయబడుతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ ఛార్జీలు, డెవలప్‌మెంటల్ చార్జీలు పవర్‌లూమ్స్‌కు కూడా రు. 5 వేలు వేస్తున్నారు. అందువల్ల అవి మూతపడవలసి వస్తోంది. కనుక దయచేసి వాటికి ఈ డెవలప్‌మెంట్ చార్జీల నుండి మినహాయింపు యిస్తారా? ఇదివరలో వారికి యిచ్చిన రాయితీలు తిరిగి పునరుద్ధరించాలని అందుకు మంత్రిగారు సమాధానం యివ్వాలని కోరుతున్నాను.

*శ్రీ టి. సీతారాం:-* అధ్యక్షా, ఏదైతే గౌరవ సభ్యులు రాఘవరెడ్డి గారు ప్రస్తావించారో, సంబంధిత పారిశ్రామికవేత్తల నుండి చిన్న తరహా పరిశ్రమల యజమానుల నుండి, ఉద్యోగుల నుండి మాకు రిప్రజెంటేషన్స్ వచ్చాయి. సంబంధిత సంఘాల నుండి కూడా రిప్రజెంటేషన్ వచ్చింది. వారికి యిదివరకు యివ్వబడిన రాయితీలను పునరుద్ధరించమని వారు అందులో కోరడం జరిగింది. పవర్ కట్‌ను వాటిని దృష్టిలో పెట్టుకుని గవర్నమెంటు దానిని పరీక్షించడానికి తగు విధమైన ఇన్‌స్ట్రక్షన్స్‌ను సంబంధిత అధికారులకు యివ్వడం జరిగింది. దీనిని ఏ స్థాయిలో చేస్తే బాగుంటుందో ఆలోచించడానికి కూడా మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* అధ్యక్షా, వారు తమకు వచ్చిన మెమొరాండం మీద పరిశీలిస్తాము అంటున్నారు. నేను ఇంతకు ముందు ట్రాన్స్‌ఫార్మర్స్‌కు చిన్నతరహా పరిశ్రమల యజమానులు 50 శాతం భరిస్తే, బోర్డు వారు 50 శాతం భరించి ట్రాన్స్‌ఫార్మర్స్‌ను వారికి యివ్వడం గూర్చి అడుగుతున్నాను. ఇప్పుడు ఎలక్ట్రిసిటీ బోర్డు వారు కుటీర పరిశ్రమల వారి మీద, పవర్ లూమ్స్ పెట్టుకున్న వారి మీద కూడా డెవలప్‌మెంటల్ చార్జీలు వేస్తున్నారు. పవర్‌లూమ్ ఖరీదే 5 వేల రూపాయలు వుండదు. మరి వారిపై డెవలప్‌మెంట్ చార్జీలు వసూలు చేయడం న్యాయం కాదు. అందువల్ల చిన్న తరహా పరిశ్రమలను వారు మూసివేయవలసి వస్తున్నది. ఈ విషయం నేను క్యాటగారికల్‌గా అడిగాను. మీరు కూడా అలాగే సమాధానం యివ్వండి.

*శ్రీ టి. సీతారాం:-* ఇక్కడ పవర్ సబ్సిడీ అన్నది 25% for a period of three years on demand of electricity charges....

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* ట్రాన్స్‌ఫార్మర్స్ కోసం వారి నుండి ఇదివరకు...

శ్రీ టి. సీతారాం: రాయితీలను గూర్చి మీరు అడుగుతున్నారు కదా. ఇదివరాలో వున్నట్లుగా రాయితీలను యివ్వవలసిందిగా ఇండస్ట్రీస్ వారి నుండి రిప్రజెంటేషన్స్ మాకు వచ్చాయి. సర్వీస్ లైన్ చార్జెస్ 5 వేల వరకు వేస్తున్నారు. మార్చి 1996 నుండి మినహాయింపు యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం మినహాయింపు యివ్వలేదు. అందువల్ల మాకు రిప్రజెంటేషన్ వచ్చింది. రాయితీని గతంలో లాగానే కంటిన్యూ చేయమని మేము ఎ.పి.ఎస్.ఇ.బి.కి చెప్పడం జరిగింది. చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన అన్ని రకాల ప్రోత్సాహకాలను మా ప్రభుత్వం తప్పకుండా యిస్తుంది.

*శ్రీ జూలకంటి రంగారెడ్డి:-* అధ్యక్షా, చిన్న తరహా పరిశ్రమలకు మా ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహకాలు యిస్తుందని సమాధానంలో మంత్రిగారు చెప్పారు. కానీ ఎలాంటి ప్రోత్సాహకాలు ప్రభుత్వం నుంచి ఈ పరిశ్రమలకు అందడం లేదు. అందువల్ల అవి మూతపడవలసి వస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు యూత్ పాలసీ అంటున్నారు. మరి నిరుద్యోగులైన యువకులకు చిన్న తరహా పరిశ్రమలను ప్రారంభించి ఉపాధిని పొందే అవకాశం మనం కల్పించాలి. స్టోన్‌పాలిషింగ్, సామిల్స్ వంటి వాటికి రాయితీలను యిచ్చినట్లయితే వారికి ఉపాధి కల్పించిన వారం అవుతాము. అందుకోసం యూత్‌కు లోన్స్ కూడా ప్రభుత్వం యిప్పించాలి. ఎలక్ట్రిసిటీకి, ముడి సరుకుకు వారికి ప్రభుత్వం

సహాయపడవలసిన అవసరం ఎంతైనా వుంది. ఆవిధంగా నిరుద్యోగ యువకులు ఉపాధిని పొందుతారు. కనుక రాయితీలను యిచ్చి ప్రభుత్వం వారికి తగు సహాయక చర్యలు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల)*:- అధ్యక్షా, హార్స్ పవర్‌కు 1500 రూపాయల చొప్పున డిపాజిట్ తీసుకోవడం వల్ల 5 హెచ్.పి.కి 7,500 రూపాయలను డిపాజిట్ చేయవలసి వస్తోంది. పవర్ లూమ్స్‌కు 5 హెచ్.పి. వుంటుంది. మా సిరిసిల్లలో 500 మంది కార్మికులు వున్నారు. వారు 500 నుండి, 1000కి తరువాత 1500కి ప్రభుత్వం పెంచడం వల్ల యిప్పుడు వారు ఆ చార్జీలను కట్టలేక పరిశ్రమలను మూసివేసుకుంటున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయవలసిన ప్రభుత్వం రాయితీలను తొలగించడం ద్వారా వున్న ఉద్యోగాలను కోల్పోయి ఆ కుటీర పరిశ్రమల వారు నిరుద్యోగులుగా మారుతున్నారు. ఇది చాలా అన్యాయం. పరిశ్రమలను ప్రోత్సహించవలసిన ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలి. ఇదివరకటి రేట్‌ను పునరుద్ధరించాలని కోరుతున్నాను.

*శ్రీ టి. సీతారాం*:- ఎస్.ఐ.బి.ఆర్. కమిటీ, సబ్ కమిటీ వారు శ్రీ రాజేశ్వరరావు గారు చెప్పినట్లు వారు రిప్రజెంటేషన్స్ యిచ్చారు. పవర్‌లూమ్స్‌కు సంబంధించి కూడా రిప్రజెంటేషన్స్ యిచ్చారు. నూతన పారిశ్రామిక విధానం ఈ ప్రభుత్వం నవంబరు 1995లో రాయితీలను కల్పిస్తూ ప్రకటించింది. అయితే రాయితీలను తగ్గిస్తూనూ, కొంత సేల్స్ టాక్స్‌ను పెంచడం ద్వారాను 15 శాతం నుంచి 20, 25 శాతం పెంచడం ద్వారానూ, 5 సంవత్సరాల నుంచి 7 సంవత్సరాలలో 50 శాతం నుంచి 135 శాతం పెరిగింది. అంటే 7,500 రూపాయలకు పెరిగింది. దాని మీద ప్రభుత్వం రియాక్టు అయి పరిశీలిస్తోంది. చిన్న తరహా పరిశ్రమల వారికి సహాయం చేయడం కోసం ఈ రాష్ట్రం సబ్ కమిటీని వేయడం జరిగింది. అది పరిస్థితులను సమీక్షిస్తున్నది. తప్పనిసరిగా ఈ విధానంలో ప్రభుత్వం సబ్ కమిటీ పరిశీలనను ప్రకటిస్తుందని మనవి చేస్తున్నాను.

*శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు)*:- అధ్యక్షా, ఈరోజు స్మాల్ స్కేలు పరిశ్రమలకు సబ్సిడీ రిలీజ్ చేయడంలో బాగా జాప్యం జరుగుతా ఉన్నది. చిన్నతరహా పరిశ్రమలకు ఎంత సబ్సిడీ డ్యూ వున్నారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో కోయిలకుంట్ల, కడప, డోన్, అనంతపురం ప్రాంతాలలో నాపరాళ్ళు, సున్నపురాయి నిక్షేపాలు బాగా ఉన్నాయి. గతంలో పాలిషింగ్ స్టోన్సుకు, లైమ్ స్టోన్సుకు యూనిట్స్‌కు 15 శాతం స్టేటు సబ్సిడీ వచ్చేది. అది తీసివేయడం వల్ల ఈరోజు అక్కడ పరిశ్రమలు రావడం లేదు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి ఉపాధి దొరుకుతుంది కాబట్టి స్టేటు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందా అని మిమ్ములను అడుగుతున్నాను.

*శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్)*:- అధ్యక్షా, ఈ సేల్సు ట్యాక్సు రిజిస్ట్రేషన్ నిబంధనలు గతంలో కంటే ఇప్పుడు కఠినతరం చేసిన మాట వాస్తవమా. గతంలో ఇద్దరు ష్యూరిటీలు ఉండేవారు. ఎన్నో పరిశ్రమలు మూతపడి ఉన్నాయి. ఖాయిలా పరిశ్రమలను కొనుగోలు చేసి వాటిని నిర్వహించే వారికి గతంలో ఫైనాన్సు

ఇన్స్టిట్యూషన్సు నుంచి వారు ఏమీ ఇన్సెంటివ్ పొంది ఉండకపోతే వారికి ఏమైనా సబ్సిడీ ఇస్తారా? సెకండ్ హ్యాండు మిషనరీని ఎవరైతే ఇంపోర్టు చేసుకొంటున్నారో వారికి కూడా నిబంధనలు సవరించి సబ్సిడీ అమలువరుస్తారా?

*శ్రీ ఎం.ఎ.గఫూర్:-* అధ్యక్షా, నాపరాళ్లు, లైమ్ స్టోన్ పరిశ్రమకు సబ్సిడీ తీసివేశారు. మా జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించేవి ఈ రెండు పరిశ్రమలు ఉన్నాయి. వాటికి సబ్సిడీ ఇస్తారా? లేదా? డెవలప్మెంటు చార్జీస్ చిన్న చిన్న పారిశ్రామికవేత్తల మీద, నిరుద్యోగులైన యువకులు పవర్లూమ్స్ ఇట్లాంటివి పెట్టుకొన్న వారి మీద విపరీతంగా వేస్తున్నారు. డెవలప్మెంటు చార్జీలు తీసివేస్తారా? లేదా? విద్యుచ్ఛక్తి బోర్డుకు నష్టం వస్తే ప్రభుత్వం వారు భరించి అతను చేతి నుండి డబ్బు పెట్టుకోకుండా మీకు కరెంటు ఇస్తారా? లేదా?

***శ్రీ టి. సీతారాం:-*** అధ్యక్షా, సబ్సిడీస్ అన్నీ గత సంవత్సరం కంటే కంపారిటివ్గా ఈ సంవత్సరం 8 రెట్లు పెంచడం జరిగింది. 1990-91 దగ్గర నుంచి 5 సంవత్సరాల వివరాలు అడిగారు. 1990-91లో 84 యూనిట్స్ ఎమౌంటు 251.08 లక్షల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. 1991-92లో 390 యూనిట్స్ స్థాపించడం జరిగింది. 913.24 లక్షల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. 1992-93లో 554 యూనిట్స్ పెట్టారు. 682 లక్షల రూపాయలు సబ్సిడీ రిలీజ్ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- సబ్సిడీ తీసివేసిన జిల్లాలో మళ్లీ ఇస్తారా? లేదా? అంటున్నారు.

**Sri T.Seetharam:- We will *examine it.*** అక్కడ స్థాపించినటువంటి పరిస్థితులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్, వాళ్లకి యూనిట్ ఇచ్చిన తరువాత సక్రమంగా నడవలేకపోవడం, బ్యాంకు గ్యారంటీ, యాజమాన్యం అసమర్థత మొదలైన కారణాల వల్ల అనేక ఫ్యాక్టరీలు మూతపడినాయి. జిల్లాల వారిగా వందలాది అప్లికేషన్లు ఉన్నాయి వాటిని అన్నిటినీ ఎగ్జామిన్ చేయవలసిన అవసరం ఉన్నది. ఒకవేళ గతంలో ఇవ్వకపోతే దానికి ఎలిజిబులిటీ ఉన్నప్పుడు తప్పనిసరిగా ప్రభుత్వం కన్సిడర్ చేస్తుంది. ఏమేరకు కన్సిడర్ చేయాలో కన్సిడర్ చేసి అవసరం లేని సిక్ పరిశ్రమలను ప్రభుత్వం అట్లాగే కంటిన్యు చేసుకొని ఒక వ్యక్తి యొక్క ఇంటరెస్టు కోసం మొత్తం చేయలేము. ఏమేరకు ఎగ్జంప్షన్సు ఇవ్వాలో ఇచ్చివేసి This Government is going to evolove a new indistrial policy. నాపరాళ్లు, లైమ్ స్టోన్సుకు సంబంధించి రాయలసీమ ఎంటైర్ ప్రాబ్లమ్ కాబట్టి ముఖ్యమంత్రి గారితో చర్చలు జరిపి తగినటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

*శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-* అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమలను అన్నీ రివైవ్ చేయాలని ఇప్పుడు సిక్ ఇండస్ట్రీస్ ఏఏ కారణాల వల్ల అయినాయో దానిని రివైవ్ చేయగల్గుతామా అని ఒక కమిటీని వేసి ఎంక్వైరీ చేయమన్నాము. నాకు అబ్జక్షన్ లేదు మిమ్ములను అందరిని పిలిపించి నేను

మాట్లాడతాను. మీరు ఇచ్చిన సలహాలు, సూచనలు తీసుకొని నిర్ణయం తీసుకొంటాము.

**వంశధార రెండవ దశ అమలు**

24-

★3595-(సి)- *శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి)*:- పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పొరుగున వున్న ఒరిస్సా రాష్ట్రంతో ఒప్పందం కుదుర్చుకోవాల్సిన అవసరం లేకుండానే, వంశధార రెండవ దశను అమలు చేయుటకై ప్రత్యామ్నాయ పథకమును ప్రభుత్వం యోచించుచున్నదా;

(ఆ) ప్రత్యామ్నాయ పథకం వల్ల వ్యయం 457 కోట్ల రూపాయలు తగ్గినా, ముందుగా అనుకున్న ఒక లక్ష ఏడు ఎకరాలలో 20,000 ఎకరాల మెట్ట భూములు దాని పరిధిలోకి రాకుండా మిగిలిపోతాయా;

(ఇ) అయినచో, ఆ ప్రాజెక్టు పనిని ఎంత తొందరలో ప్రారంభించగలరు; 20,000 ఎకరాల మెట్ట భూములకు నీటిని అందించుటకు గల ఇతర పథకములెవ్వి?

*పెద్ద తరహా, మధ్య తరహా సాగునీటి శాఖామాత్యులు (డా. కోడెల శివప్రసాదరావు)*:- (అ) అవునండి:

(ఆ) లేదండి. 2వ దశలోని Iవ దశకు ప్రత్యామ్నాయ ప్రణాళిక అంచనా వ్యయాన్ని సుమారు రు..527 కోట్లకు (ఎస్.ఎస్.ఆర్.) నిర్ధారించడమయింది. హీర మండలం రిజర్వాయరు ఎగువ వరద ప్రవాహ కాలువ క్రింద ప్రారంభంలో చేర్చిన 20,000 ఎకరాల మెట్ట ప్రాంతాన్ని పరగణనలోకి తీసుకోకుండా గొట్టా బ్యారేజి కుడివైపున గల 87,280 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించడానికి ఈ ప్రతిపాదన ఉద్దేశించడమయింది.

(ఇ) కేంద్ర జల సంఘం అనుమతి లభించిన వెంటనే ప్రాజెక్టును ప్రారంభించడమవుతుంది. అంతర్‌రాష్ట్ర వివాదాలను పరిష్కరించిన తర్వాత మరియు ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వము నుండి అనుమతి పొందిన తర్వాత 2వ దశ క్రింద ప్రతిపాదిత నేరేడి బ్యారేజి గొట్టా బ్యారేజిల మధ్య ఉన్న 20,000 ఎకరాల మెట్ట ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి వీలువుతుంది.

*శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి*:- అధ్యక్షా, నివేదిక సెంట్రల్ వాటర్ కమిషన్ దగ్గర పెండింగ్‌లో ఉందని అన్నారు. My first question is: Since how long is it pending with C.W.C. and what are the constraints in getting the clearance from the C.W.C.? ఒరిజినల్ ప్లాన్ 1.07 లక్షల ఎకరాలు ఉన్నది. ఇప్పుడు 87,280 ఎకరాలకు కుదించబడింది. మిగతా 20 వేల ఎకరాలకు మీరు చేస్తున్న ప్రత్యామ్నాయ ఆలోచన ఏమిటి? దీనిని జపాన్‌లో ఉన్న ఓవర్‌సీస్ ఎకనమిక్

కోపరేటివ్ ఫండ్ అనే సంస్థ పోస్టు చేసినట్టు పత్రికలో వార్తలు వచ్చాయి. ప్రస్తుతం స్టేజి ఏమైనది?

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* అధ్యక్షా, వంశధార 2వ దశలో రెండు ప్రతిపాదనలు వచ్చాయి. నేరేడి దగ్గర గ్రావిటీ కెనాల్ తోటి ఈ ప్రాజెక్టు తీసుకోవాలని. అదేవిధంగా ప్రత్యామ్నాయం ఏమంటే గొట్టా బ్యారేజి దగ్గర లిఫ్టు ఇరిగేషన్ ద్వారా ఈ పథకాన్ని చేపట్టాలని శాశ్వతంగా మెయిన్‌టైన్ ప్రాబ్లమ్ లేకుండా ఉండేదానికి నేరేడి దగ్గర బాగుంటుందని గతంలో ఒక ఆలోచన ఉన్నది. అయితే దీనికి అంతర్‌రాష్ట్ర వివాదం ఉండడం వల్ల దానికి ఒరిస్సా ప్రభుత్వం అనుమతి లభించవలసి ఉంది. ఇది కార్యరూపం దాల్చలేదు. అదేవిధంగా గొట్టా బ్యారేజ్ దగ్గర ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును

9.30 ఉ. చేపట్టినట్లయితే ప్రతిపాదించిన 1 లక్షా 7 వేల ఎకరాలలో నేరేడు, గొట్టా మధ్యన 20 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందనందువల్ల దానిని స్టేజ్-2, ఫేజ్-1, ఫేజ్-2కు వాడుకోవచ్చు. స్టేజ్-2 ఫేజ్-1లో గొట్టా బ్యారేజ్ క్రింద సుమారు 87 వేల ఎకరాలకు నీరు అందించడానికి అవకాశం ఉంటుంది. ఓ.ఇ.సి.ఎఫ్.కి ప్రాజెక్టు చేసినప్పుడు క్లియరెన్స్ రావలసిన అవసరం ఉంది. అందువల్ల ప్రాజెక్టును సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ కోసం పంపించడం జరిగింది. అక్కడి నుంచి అనుమతి రాగానే ఈ ప్రాజెక్టును చేపడతామని మనవి చేస్తున్నాను. అదేవిధంగా నేరేడు దగ్గర అంతర్ రాష్ట్ర సమస్య పరిష్కారం అయినప్పుడు నేరేడు, గొట్టా మధ్యన వున్న 20 వేల ఎకరాలకు నీటిని అందించే కార్యక్రమాన్ని స్టేజ్-2, ఫేజ్-2 క్రింద చేపట్టడం జరుగుతుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**Sri R.Chandrasekhar Reddy:-** Since how long is it pending with the Central Water Commission?

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* జనవరి 96లో సమర్పించడం జరిగింది. అప్పటి నుంచి అనుమతి కొరకు పెండింగ్లో ఉంది.

*శ్రీమతి ఎన్.లక్ష్మీపార్వతి (పాతపట్నం):-* ఎన్.టి.ఆర్. శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టు గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు...

*శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):-* అధ్యక్షా, మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ మినిస్టరు గారు, ఇతర మంత్రివర్యులు, శాసనసభ్యులు, అలాగే మా జిల్లాకు చెందిన యూనియన్ మినిస్టరుగారు, -అపోజిషన్ పార్టీ వారు-ఇలా అందరితో రెండుసార్లు మీటింగ్ పెట్టారు. చాలా సంతోషం. మినిట్ టు మినిట్ కూడా ఈ విషయం గురించి చర్చ కూడా జరిగింది. అయితే ఓపెన్ హెడ్ ఛానల్స్ పురుషోత్తమపురం, బైరదేసిగడ్డ, అదేవిధంగా ఎరగాం తాలూకు ప్రాంతాలు ఉండిపోయాయి. అక్కడ రైవేరియన్ రైట్స్ కోసం అనేక సందర్భాలలో అడగడం జరిగింది. ఆ ప్రాంతాలను నాబార్డ్‌లో ఇంక్లూడ్ చేయాలనీ, రైవేరియన్‌రైట్స్‌ను రెస్టోర్ చేయాలనీ కోరాం. ఈ విషయమై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* అధ్యక్షా, ఇది స్టేజ్-1లోని భాగం. గొట్టా బ్యారేజ్ రాక ముందు వంశధార నది నుంచి తీర ప్రాంతాలలో వున్నటువంటి రైతులు

లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా గానీ, ఓపెన్ మౌత్ ఛానల్స్‌ద్వారా గానీ నీరు తీసుకొనేవారు. అయితే ఈ స్టేజ్-1 ఎప్పుడైతే అమలు జరగిందో దాని తరువాత రివర్ కోర్స్ మారిపోయినందువల్ల అంతకు ముందు లబ్ధి పొందిన రైతులు నీరు తీసుకొనే అవకాశం లేకపోవడంతో ఆ 20 వేల ఎకరాలకు నాబార్డు నిధుల నుంచి నీరు అందించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

*శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి)*:- అధ్యక్షా, వంశధార ప్రాజెక్టుకు సంబంధించినంత వరకూ వంద ఏళ్ళ నుంచి పోరాటం సాగుతున్నప్పటికీ ఈరోజున రెండవ దశ నిర్మాణం కావాలంటే సుమారు వెయ్యి కోట్ల రూపాయలు ప్రభుత్వ లెక్కల ప్రకారమే అవసరం అవుతుంది. మొన్ననే గౌరవ మంత్రివర్యుల ఇంటిలో సమావేశం ఏర్పటు చేసినప్పుడు నేను కూడా హాజరు కావడం, వారితో అన్ని విషయాలు కూలంకశంగా చర్చించడం జరిగింది. ఇప్పుడు చంద్రశేఖర్‌రెడ్డి గారు అడిగిన ప్రశ్న చాలా ముఖ్యమైన ప్రశ్న. దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. సెంట్రల్వాటర్ కమిషన్ క్లియరెన్స్ రావడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి? ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ రావడానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటని వారు స్పెసిఫిక్‌గా అడిగారు. కాని మంత్రిగారు ఏమీ సమాధానం చెప్పలేదు. ఇక రెండవ విషయం ఏమిటంటే 2వ మైలు నుంచి 52వ మైలు వరకు 104 కిలోమీటర్ల మెయిన్ ఛానల్‌ను మొట్టమొదట ప్రపోజ్ చేశారు. అయితే 22 నుంచి 52వ మైలు వరకు చాలావరకు మేట పడిపోయింది. దానివల్ల టేల్ ఎండ్‌కు నీరు రావడం లేదు. అక్కడ మొదటి నుంచీ ఒక ప్రొసీజర్ ఇన్ ఓగ్ ఉంది. అది ఏమిటంటే టేల్ ఎండ్‌కు నీరు సప్లయి చేసిన తరువాతే మీది ప్రాంతాలకు సప్లయి చేయాలి. ఆ కారణం చేత వంశధార ప్రాజెక్టు ఏరియాలో నా నియోజకవర్గంలో సుమారు 17 వేల ఎకరాలు ఈ సంవత్సరం సాగు కాలేదు. అందువల్ల రెండవ దశ నిర్మాణానికి సంబంధించి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కోసం మీరు తీసుకొన్న చర్యలేమిటి? ఇది కేవలం శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గానికి పరిమితమైన ప్రాజెక్టు. సెంట్రల్ మినిస్టరు గారు కూడా ఉన్నారు. స్టేట్ గవర్నమెంట్ కూడా దీనికి సుముఖంగా ఉంది. అందువల్ల మీరు తీసుకున్న చర్యలేమిటో తెలియజేయాలని కోరుతున్నాను. ఇక సిల్ట్ క్లియరెన్స్‌కు 95 లక్షలు అవసరమవుతుందని సంబంధిత ఇంజనీర్స్ చెప్పారు. అందుకోసం ప్రభుత్వం ఫండ్స్‌ను విడుదల చేస్తుందో లేదో అనేది నా ప్రశ్న.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు*:- గౌరవ సభ్యులకు తెలుసు, ఇటీవల శ్రీకాకుళం జిల్లా మంత్రివర్యులు, గౌరవ సభ్యులందరితో సమావేశాన్ని ఏర్పాటుచేసి ఈ సమస్య గురించి కూలంకశంగా చర్చించడం జరిగింది. సెంట్రల్ వాటర్ కమిషన్ దగ్గర ప్రత్యామ్నాయ ప్రపోజల్ దాదాపు రెండు సంవత్సరాలుగా పెండింగులో ఉంది. అది రాగానే 525 కోట్ల రూపాయలతో ఎస్టిమేట్ ఏదైతే ఉందో దానిని బట్టి స్టేజ్-2ను చేపడతామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదేవిధంగా టేల్ ఎండ్ ప్రాంతాలకు ఇప్పటివరకు నీరు అందలేదన్నారు, అక్కడివారి రైపేరియన్ రైట్స్ గురించి అడిగారు. ఈ సమస్యలన్నింటినీ ఏ విధంగా పరిష్కరించబోతున్నామో ఆరోజే సమాధానం చెప్పాను. అదేవిధంగా గతంలో నీరు వచ్చి, ఈ స్టేజ్-1 ప్రాజెక్టు వచ్చిన తరువాత

నీరు అందని 20 వేల ఎకరాల రైతులకు నాబార్డు నిధులతో నీరు అందించబోతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## సింగూర్ ప్రాజెక్టు వద్ద సామాగ్రి దురుపయోగం

25-

★3595-(ఎన్)-శ్రీ ఎం. రాజయ్య (అంథోల్):- పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) సింగూర్ ప్రాజెక్టులోని గేట్ విభాగంలో 50 లక్షల రూపాయల విలువైన గేట్లు అమర్చు సామాగ్రి దురుపయోగమైనవిషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమి;

(ఇ) అది అత్యావశ్యకమైన దృష్ట్యా దానిని పూర్తి చేయుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* (అ) కాదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) మరమ్మతులను పూర్తి చేయడమైనది. అన్ని గేట్లు పని చేస్తున్నాయి.

*డాక్టర్ జి. విజయ రామారావు (గజ్వేల్):-* స్పీకర్ సర్, సింగూరు ప్రాజెక్టు ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 30 టి.ఎం.సి.లు. అందులో హైదరాబాదుకు 9 నుంచి 11 టి.ఎం.సి.ల నీటిని సప్లయి చేసే ప్లాన్ ఉంది. మిగతా దానిలో 2 టి.ఎం.సి.ల నీటిని మెదక్ జిల్లాకు ఇరిగేషన్ కొరకు ఇస్తామన్న కమిట్‌మెంట్ ప్రాజెక్టు రిపోర్టులో ఉంది. అయితే ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 30 టి.ఎం.సి.లు ఉన్నప్పటికీ నిలువ సామర్థ్యం 20 టి.ఎం.సి.లు మాత్రమే ఉండడం వల్ల మిగతా 10 టి.ఎం.సి.ల నీటిని వినియోగించుకొనే పరిస్థితిలో మనం లేము. 4 సంవత్సరాల క్రితం సింగూరు ప్రాజెక్టుకు అమర్చిన గేట్లలో ఒకటి కొట్టుకపోవడం జరిగింది. తరువాత కొత్త గేట్‌ను బిగించారు. ప్రశ్నలోని 'బి' భాగానికి సమాధానంగా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెప్పారు.

*మిస్టర్ స్పీకర్:-* ప్రశ్న అడగండి, you need not tell the entire history. Please save the time.

*డాక్టర్ జి. విజయ రామారావు:-* అక్కడ సబ్-స్టాండర్డ్ గేటును బిగించడం వల్ల మనం పూర్తి సామర్థ్యం మేరకు నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఏర్పడి మెదక్ జిల్లాకు వ్యవసాయం కొరకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంది. గతంలో వున్న గేట్స్ కూడా సబ్-స్టాండర్డ్‌వా? ఇప్పుడు కొత్తగా బిగించిన గేట్ కూడా సబ్-స్టాండర్డ్‌ది కావడం వల్ల ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ మేరకు మనం పూర్తి నీటిని వాడుకోలేని పరిస్థితి ఉందా? దీనికి మంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

*డాక్టర్ కోడల శివప్రసాదరావు:-* అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టుకు 1989వ సంవత్సరంలో 17 గేట్లు ఏర్పాటు చేసియున్నారు. అందులో 6వ నెంబరు గేటు 1990వ

సంవత్సరంలో వరదలకు కొట్టుకుపోవడం జరిగింది. 1991లో మరల దానిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం అన్ని గేట్లూ బాగా పని చేస్తున్నాయి. కనీస మరమ్మత్తులను కూడా చేపట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. అక్కడి సామాన్లను గానీ, ఎక్విప్‌మెంట్‌ను గానీ అక్రమ మార్గాల ద్వారా తరలించుకుపోయి అమ్ముతున్నారన్న సమస్య ఉంది. అవినీతి కార్యక్రమాల గురించి మొన్ననే సమాధానం చెప్పడం జరిగింది, మిగతా విషయాల గురించి గౌరవ సభ్యులు ప్రత్యేకమైన ప్రశ్నలు వేస్తే సమాధానం చెపుతాను.

## చెక్‌పోస్టుల వద్ద ఎక్స్‌రే ప్లాంట్లు

26-

★1890-సర్వశ్రీ ఎం.కోదండరెడ్డి (ముషీరాబాద్), సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూర్), ఇ.ప్రతాపరెడ్డి, డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- మద్యనిషేధ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పొరుగు రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి భారీ స్థాయిలో తరలివస్తున్నమద్యం, ఇతర మత్తు పదార్థాలు మున్నగు వాటి రవాణాను అదుపు చేయుటకు, రాష్ట్రంలోని ప్రధానమైన చెక్‌పోస్టుల సమీపంలో ఎక్స్‌రే ప్లాంటులను తెరవాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వమునకు కలదా;

(ఆ) ఈ విషయమై ఎక్సైజ్ శాఖ ఏదైనా అధ్యయనమును జరిపినదా;

(ఇ) అయినచో, ధాని వివరాలెవ్వి?

*మద్యపాన నిషేధ శాఖా మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):-* (అ) అవునండీ.

(ఆ) అవునండీ.

(ఇ) ప్రత్యేక ఏజెన్సీలతో ఈ విషయమై సవివరంగా చర్చించడమైనది. వీటిని ఏర్పాటు చేసే విషయం పరిశీలనలో ఉంది.

*శ్రీ యం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, గౌరవ మంత్రి గారి సమాధానంలో చెక్‌పోస్టుల దగ్గర ఎక్స్-రే ప్లాంట్ల ఏర్పాటుకు ప్రత్యేక ఏజన్సీలతో సంప్రదించాము. వాటి విషయంలో రిపోర్టు రావలసి ఉంది. నిర్ణయం తీసుకొంటామన్నారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు జరిపి రెండు సంవత్సరాలైంది. అయితే ఇంకా రిపోర్టు రాలేదన్నారు. అందువల్ల ప్రత్యామ్నాయంగా ఏ రకమైన పద్ధతిని అనుసరించబోతున్నారన్నది మొదటి ప్రశ్న. ఇక రెండవది నిన్న మొన్న పత్రికలలో వచ్చిన దానిని బట్టి చూస్తే ఆ అవసరం ఇప్పటికీ ఉందని ప్రభుత్వం అనుకొంటుందా? మీ అభిప్రాయంలో మార్పు ఏమైనా వచ్చిందా?

9.40 ఉ. *శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-* ఇ.సి.ఐ.ఎల్. కంపెనీతో కాస్టు విషయంలో చర్చలు జరిగాయి. మొబైల్ పెట్టాలా లేక ప్రత్యేకంగా సెలెక్టు

చేయబడిన చెక్‌పోస్టులలో పెట్టాలా అనే విషయాన్ని డిపార్టుమెంటు వారిని ఎగ్జామిన్ చేయాలని కోరాము. శ్రీ కోదండ రెడ్డి గారు నిన్న పేపర్లో, యీరోజు పేపర్లో వచ్చింది అంటున్నారు; వారి ఆలోచనలో తేడ ఏమైనా వస్తే చెప్పమనండి? ప్రభుత్వానికి ఇంకా ఏమి ఆలోచన రాలేదు.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* సార్, ప్రభుత్వం తరఫున గౌరవ మంత్రి గారు మద్య నిషేధానికి సంబంధించి సమాధానం చెప్పేటప్పుడు నేను అడిగాను. నిన్న మొన్ననే గాక, ఇంతకు ముందు కూడా రోజూ పేపర్లో వార్తలు వస్తున్నాయి. మన సరిహద్దు రాష్ట్రాల నుంచి విపరీతంగా మద్యం వస్తా వున్నది. దీని విషయంలో, రెండు సంవత్సరాలు దాటినా ఆ రకమైన పరికరాలు అక్కడ పెట్టకపోవడం నిర్లక్ష్యం చేయడం జరిగింది. నిన్న, మొన్న వచ్చిన మార్పులు మీకు ఏమైనా అటువంటి ఆలోచనా వున్నదా అంటే, మీరు సమాధానం చెప్పాలి గాని, మా దగ్గర సమాధానం అడిగితే ఎట్లా?

*శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-* గత కొన్ని నెలల క్రితం ఒకసారి పెట్టాలని ఆలోచన చేశాము. ఇసిఐఎల్ దగ్గర పరికరాలు కొనడానికి నిర్ణయం తీసుకోవాలి కాబట్టి, కాలేదు కాని నిర్లక్ష్యం గాని లేదని మనవి చేస్తున్నాను.

**ఊరకుక్కల బెడద**

27-

★3216-శ్రీ అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్):- పురపాలక శాఖ మంత్రి తయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో ఊరకుక్కల బెడద దినదినానికి అధికమగుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రతి దినం కుక్క కాటుకు గురైన 300 మంది యాంటి-రాబీస్ ఇంజెయన్ల కోసం ప్రివెంటివ్ మెడిసిన్ శాఖ వద్దకు వచ్చుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఊరకుక్కల బెడదను అరికట్టుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ టి.సీతారాం):

(అ) అవునండి.

(ఆ) కాదండి.

(ఇ) హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ప్రతిరోజు 5 డాగ్ వ్యాన్లను నియోగిస్తూ, సగటున రోజుకు 90 నుండి 100 కుక్కలను, సంవత్సరానికి 20,000 కుక్కలకు పైగా పట్టుకుంటున్నది. నిర్దిష్టమైన ఫిర్యాదులకు హాజరవుతున్న ఒక్కొక్క వాహనం రోజుకు రెండు సర్కిళ్లలో తిరుగుతుంది.

**Sri Asaduddin Owaisi:-** Hon'ble Speaker Sir, the Minister has answered that one vehicle covers daily for every two circles. That is not at all true, sir. My submission through you is that there is a society by name Blue Cross and any stray dog which is caught by the Municipal Corporation of Hyderabad is taken over by them. And this society is giving an injection to the stray dogs by which even if the dog bites it will not spread the rabies. But this society is not stopping the menace of stray dogs. These stray dogs are biting the people living in slum areas and killing the goats and sheep of the poor people. Through you, I would like to know from the government the steps taken by them to curb the menace of stray dogs and whether they are going to stop the Blue Cross Society from taking over stray dogs from the Municipal Corportation of Hyderabad.

*శ్రీ టి. సీతారామ్:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా యీ కుక్క కాటుకు గురి అయినవారు నెలకు సుమారు 145 నుండి 150 వరకు నగరంలో వుంటున్న మాట వాస్తవం. అయితే యాక్చువల్‌గా డాగ్ వ్యాన్లు సరిపోవడం లేదు. Very shortly we are going to increase dog vechicles upto eight. Very soon we will provide these to M.C.H. 1994-95లో 174 మంది కుక్క కాటుకు గురయ్యారు. 1995-96లో 176 మంది, 1996-97లో 178 మంది వుండవచ్చునని (ఏవరేజ్‌గా) భావిస్తున్నాము. ఎందుకంటే, వారు యీ వాక్సిన్ తీసుకోవడానికి వచ్చేటప్పుడు 14సార్లు ఇంజెక్షన్ తీసుకోవడానికి ప్రిపేర్ అయి వస్తారు. న్యూ ఎంట్రీస్, రెన్యువల్ కలిసి ఏవరేజ్‌గా చెపుతున్నాను. ఏది అయితే బ్లూ క్రాస్ ఆర్గనైజేషన్ వుందో. వాక్సినేషన్ కార్యక్రమం అమలు జరుగుతూ వున్నది. కోర్టు డైరెక్షన్స్ ఉన్నాయి. కాబట్టి ఇప్పుడు పూర్తి అయితే స్ట్రే డాగ్స్ పూర్తిగా నిషేధం చేయాలని ఉత్తర్వు చేశారు. వారు కొంతవరకు అయినా మాకు యివ్వండని అడిగినప్పుడు 10-15 పర్సెంట్ డాగ్స్‌ను వారికి యిస్తున్నాము. వారు రోజులో 25 డాగ్స్ కన్నా ఎక్కువగా ఆపరేట్ చేయలేకపోతున్నారు. ఎందుకంటే, వారికి ఒక ఇంజెక్షన్‌కు ఖరీదు ఒక డాగ్‌కు రు. 300 అవుతుంది. కాబట్టి, 25 డాగ్స్ కంటే ఎక్కువగా ఆపరేట్ చేయలేకపోతున్నారు. బర్త్ కంట్రోల్ చేయలేకపోతున్నారు. దీని తరువాత మల్టి బర్త్ ఒక డాగ్‌కు యిస్తున్నారు. 3 నుండి 6-7 డాగ్స్‌ను (పిల్లలను) కనే అవకాశం వుంది. సుమారు యివి ఒక సంవత్సరంలో కొన్ని వేల కొలది ప్రొడ్యూస్ అవుతున్నాయి. దీనిని యీ విధంగా అరికట్టలేకపోతున్నాము. ముఖ్యంగా కుక్కకాటుకు గురయ్యే వారు 8-7 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సు గల వారు వుంటారు. కుక్కపిల్లల దగ్గర వుండి, ఆట పట్టించడం వల్ల కుక్క కాటుకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నైట్స్‌లో కూడా స్ట్రే డాగ్స్ ఉంటాయి. దీనికి ఒక ప్రాబ్లమ్ వుంది. మునిసిపల్ కార్పొరేషన్ వారు వీటిని పట్టుకుని తీసుకుపోవడానికి ప్రయత్నిస్తే పబ్లిక్ నుండి రెసిస్టెన్స్ వస్తున్నది. వారు కావలి కోసం స్ట్రే డాగ్స్‌కు ఆహారం వేయడం జరుగుతుంది. వేరియస్ రీజన్స్ ఆర్ దేర్. యీ పరిస్థితుల్లో మాకు కొద్దిగా

ప్రతిబంధకం వున్నది. గుండెకు ఇంజెక్షన్ యిస్తే చనిపోయే సిస్టమ్ కనిపెట్టడం జరిగింది. అది కూడా అప్లయి చేస్తున్నాము. We are putting our maximum efforts to control this problem. దీంతో పబ్లిక్ సహకారం కావలసిన అవసరం వుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

## ఆటో రిక్షాలకు తప్పుడుమీటర్లు

28-

★3218-సర్వశ్రీ సి.కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), ఎస్.చంద్రమోహనరెడ్డి (సర్వేపల్లి), ఎన్.రఘురామ్ (జగ్గయ్యపేట), ఎ.సుదర్శన్ (సూర్యాపేట), జి.వీరశివారెడ్డి (కమలాపురం), ఆర్.చంద్రశేకర్‌రెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు విమానాశ్రయమునకు వచ్చుచున్న ప్రయాణీకులను ఆటో రిక్షా డ్రైవర్లు దోచుక్ ంటున్న విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) ఆటోరిక్షాల మీటర్లను ఆకస్మిక తనిఖీ చేసినట్లైతే 80 శాతం మీటర్లు తప్పుడు మీటర్లుగా తేలునను విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అట్టి ఆటో రిక్షాలను అదుపు చేయుటకు ప్రభుత్వం ఏదైనా చర్యను ప్రారంభించిందా?

*ముఖ్యమంత్రి గారి తరఫున హోమ్ శాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):-* (అ) అవునండి. ఆటోరిక్షా డ్రైవర్లు అధిక ఛార్జీలు వసూలు చేసే విషయానికి సంబంధించి ఈ శాఖకు ఫిర్యాదులు అందిన మాట నిజమే.

(ఆ) అవునండి.

(ఇ) (i) ఆటో రిక్షాలకు ముందుగా చెల్లింపు చేసే ప్రతిపాదన ఈ శాఖ పరిశీలనలో వున్నది.

(ii) తప్పుడు మీటర్లను ఏర్పాటు చేసి, అధిక ఛార్జీలను వసూలు చేస్తున్న ఆటోలపైన కేసులను నమోదు చేయడం జరుగుతున్నది.

శ్రీ సి.కృష్ణ యాదవ్:- అధ్యక్షా, జంట నగరాలలో ఆటోలు తప్పుడు మీటర్లతో నడుస్తున్నవి ఎన్ని? కేసులు ఎన్ని బుక్ చేశారు. వారి మీద తీసుకున్న చర్య ఏమిటి? యీమధ్య ఎవరో ఢిల్లీ నుంచి సికిందరాబాదు రైల్వే స్టేషన్‌కు వచ్చి రైల్వే నిలయంకు పోవాలంటే, సిటీ అంతా తిప్పి 45 రూపాయలు ఛార్జి చేసిన విషయం పత్రికల్లో వచ్చింది. అతను కాలి నడకన మళ్లీ రైల్వే నిలయం నుండి స్టేషన్‌కు 5 నిముషాల్లో చేరుకున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అదే విధంగా, వేరే నగరాలలో యీ కంప్లయింటు బాక్సులు ప్రధాన కూడళ్లలో, ఏర్‌పోర్టులో, రైల్వే స్టేషన్స్‌లో మీరు పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? రెండవది-స్టేషన్ దగ్గర ఒక కానిస్టేబుల్‌ను నియమించి ఏ ఆటోలు వస్తున్నాయో వాటిని నోట్ చేసుకోవడానికి

ప్రయత్నం చేస్తారా అనేది. అయా బస్ స్టేషన్లలో జిల్లాల నుంచి వచ్చే ప్రయాణీకులు ఆటోలలో కూర్చునే పరిస్థితి లేదు. కూర్చుంటే ఆ ప్రయాణీకున్ని చితకబాదే సంఘటనలు ఉన్నాయి. అవి మీ దృష్టికి వచ్చాయా? మీరు తీసుకున్న చర్య ఏమిటి?

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా చూసినా 53,406 ఆటోలు ఉన్నాయి. ఒక్క హైదరాబాదు సిటీలోనే 28,209 ఆటోలు ఉన్నాయి. గౌరవ సభ్యులు అడిగినట్లు 1995-96లో 124 కేసులు బుక్ చేశాము. 1996-97లో ఆగస్టు వరకు 92 కేసులు బుక్ చేశాము. ఫాల్టీ మీటర్సు వున్నందుకు 1995-96లో 252 కేసులు; 1996-97లో ఆగస్టు వరకు 178 కేసులు బుక్ చేశాము. అదర్ అఫెన్సెస్ 1995-96లో 3,301 కేసులు; 1996-97లో 2,138 కేసులు ఆగస్టు వరకు బుక్ చేశాము. కాంపౌండింగ్ ఫీజు 1995-96లో ఒక లక్షా 51 వేల 500 రూపాయలు వసూలు చేశాము. 1996-97లో ఆగస్టు వరకు 1,69,000 రూపాయలు కూడా
9.50 ఉ. కలక్టు చేయడం జరిగింది. ఏదేమయినప్పటికీ రైల్వే స్టేషన్ల వద్ద, ఎయిర్‌పోర్ట్‌ల వద్ద కానిస్టేబుల్స్ ఉంటున్నారు. వచ్చిన పాసింజర్స్ ఆటోలలో వెళ్లడం జరుగుతోంది. గౌరవ సభ్యులు ఇంకా కొన్ని అడిగారు. ఆటో నెంబర్లు నోట్ చేసుకోవాలని, కంప్లయింట్ బాక్స్‌లను రైల్వేస్టేషన్ల వద్ద, మిగతా చోట్ల ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పరిశీలించడం జరుగుతుంది.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, చిన్న సజెషన్. ఇది పోలీసు శాఖకు, ట్రాన్స్‌పోర్ట్ అథారిటీకి సంబంధించిన సమస్య. ఆటో రిక్షాల ఓనర్స్ వేరే ఉంటారు, వాటి డ్రయివర్స్ వేరే ఉంటారు. గతంలో వారికి యూనిఫామ్ వేసుకోవడం, నెంబర్ ప్లేట్ పెట్టుకోవడం అనే పద్ధతి ఉండేది. పాసింజర్స్‌కు ఇబ్బంది కలిగితే, వారు కంప్లయింట్ చెయ్యడానికి అవకాశం ఉండేది. ప్రస్తుతం ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ వారు దాని గురించి అంతగా పట్టించుకోవడం లేదు. ఈ పద్ధతి టేకప్ చేస్తే బాగుంటుంది.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* వాస్తవానికి డ్రయివర్స్ డ్రెస్ వేసుకోవాలి. నెంబర్ ప్లేట్ పెట్టుకోవాలి. అక్కడక్కడ ఇది ఇంప్లిమెంట్ కావడం లేదనేది వాస్తవం. దాని కోసం ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

## భారీ తరహా పరిశ్రమలను నెలకొల్పుట

29-

★2474-సర్వశ్రీ ఎస్.చంద్రమోహనరెడ్డి (సర్వేపల్లి), జి.వీరశివారెడ్డి (కమలాపురం), జి.విజయ రామారావు (గజ్వేల్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అమలాపురం వద్ద రిఫైనరీ, కాకినాడ వద్ద పి.టి.ఎ. కర్మాగారము, విశాఖపట్టణం వద్ద ఎరువుల కర్మాగారము మున్నగునటువంటి భారీ పరిశ్రమలను నెలకొల్పుటకు 1995, నవంబరు నెలలో ఐదుగురు పారిశ్రామికవేత్తలు ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రస్తుతం ఆ విషయం ఏ దశలోనున్నది?

*ముఖ్యమంత్రి తరపున రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్)*:- (అ), (ఆ): అవునండి:

వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

| పారిశ్రామికుని పేరు | పరిశ్రమ రకం | పెట్టుబడి రూ. కోట్లలో | ఉపాధి సామర్థ్యం | ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| మెసర్స్ డిసిఎల్ పాలియస్టర్స్ లిమిటెడ్ | పిటిఎప్లాంటు పెద్దాపురం తూర్పు గోదావరి జిల్లా | 470.00 | 250 | ఎపిఐఐసి ద్వారా 815 ఎకరాల భూమిని సేకరించడమయింది |
| మెసర్స్ ఆర్‌పిజి ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ | ఫెర్టిలైజరు ప్లాంటు వైజాగ్ | 1600.00 | 800 | ఎపిఐసిసి ద్వారా 500 ఎకరాల భూమిని కేటాయించడ మవుతున్నది. |
| మెసర్స్ ఎంకెఆర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ | రిఫైనరీ అమలాపురం | 1080.00 | 800 | భూమిని గుర్తించే పని కొనసాగుతున్నది |

*శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి*:- అధ్యక్షా 1995, నవంబరులో పారిశ్రామికవేత్తలకు ఈ ఫ్యాక్టరీలు కట్టుకోడానికి పర్మిషన్ ఇచ్చామన్నారు. ఇప్పటికి సంవత్సరం అయింది. ఎ.పి.ఐ.ఐ.సి. ద్వారా 815 ఎకరాల భూమిని సేకరించడం అయింది. పి.టి.ఎ. ప్లాంట్‌కి అన్నారు. దానిని పారిశ్రామికవేత్తలకు కేటాయించరా, లేదా? ఫర్టిలైజర్ ప్లాంట్, వైజాగ్ కోసం కేటాయించడం అవుతున్నది అన్నారు. అంటే ఇంతవరకూ కేటాయించలేదు. మూడో దానికి భూమిని గుర్తించే స్థితిలో ఉన్నారు. సంవత్సరం అయినా, వారికి కావలసిన అవసరాలను కల్పించడంలో విఫలం అయినట్లు అర్థం అవుతోంది. ఎ.పి.ఐ.ఐ.సి. ఎన్ని ప్రాంతాలలో పారిశ్రామికవేత్తలకు కేటాయించేందుకు ఎన్ని ఎకరాల భూమిని సేకరించింది? కృష్ణపట్నం వద్ద 50 వేల ఎకరాలు సేకరించామన్నారు. ఇప్పటివరకు 15 వేల ఎకరాలు మాత్రమే కేటాయించారు. మిగతాది కూడా క్లియర్ చేసి, కేటాయించే ప్రతిపాదన ఉందా?

*శ్రీ టి. దేవేందర్ గౌడ్*:- గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా ఇండస్ట్రీస్ గురించి అడిగారు. దాని ప్రకారం వివరాలు ఇచ్చాము. జరిగిన ఆలస్యం ప్రభుత్వం వైపు నుంచి జరగలేదు. ఇండస్ట్రీస్ వారి వల్ల జరిగింది. ఎ.పి.ఐ.ఐ.సి. వారు స్టేట్ మొత్తం మీద ఎన్ని ఎకరాలు ఎక్వైర్ చేశారన్నారు. ఇండస్ట్రీస్‌కు ఎంత ఇచ్చారన్నారు? సెపరేట్ క్వశ్చన్ వేస్తే వివరాలు ఇస్తాను.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్-పేషంట్లు, ఇన్-పేషంట్ల నుండి చార్జీలు వసూలు చేయుట

30-

★3324-సర్వశ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి (బాలకొండ), గాదె వెంకటరెడ్డి (పర్చూరు), ఎం.కోదండరెడ్డి, కె.బాపిరాజు (అత్తిలి), ఇ.ప్రతాపరెడ్డి (ఆత్మకూరు), జె.సి.దివాకర్‌రెడ్డి (తాడిపత్రి), డి.నాగేందర్, సి.కె.జయచంద్రారెడ్డి:- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్-పేషంట్లు మరియు ఇన్-పేషంట్ల నుండి చార్జీలు వసూలు చేయుటకు ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, పేద రోగులపై భారం వేయుటకు కారణాలేమి; ఇందుమూలంగా సుమారు ఎంతమొత్తం వచ్చునని ప్రభుత్వం ఆశించుచున్నది?

ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు):- (అ) సంపన్నులైన రోగుల నుండి ఇతర విషయాలతో పాటు అవుట్ పేషంటు, ఇన్ పేషంట్ల సౌకర్యాలపై ఛార్జీలను వసూలు చేసే విషయాన్ని ఆరోగ్య విషయాల సంస్కరణలపై ఏర్పాటైన నిపుణుల కమిటీకి నివేదించడమైనది. ఈ విషయంలో కమిటి తన నివేదికను ఇంకా సమర్పించలేదు.

(ఆ) ఈ దశలో ఈ అవశ్న ఉత్పన్నం కాదు.

**Sri K.R.Suresh Reddy:-** Speaker Sir, the Hon'ble Minister has stated that the question of levying user charges inter alia on well-to-do patients has been referred to an expert committee on Health Sector Reforms and that the Committee has not yet submitted its report. Even before the Committee has given its report, they have opened a medical shop in Gandhi Hospital and the patients are being encouraged to buy medicines from that shop. దీని మీద మీ అభిప్రాయం ఏమిటి? గవర్నమెంట్ హాస్పటల్స్‌కు ప్రతి సంవత్సరం విజిట్ చేసే పేషంట్స్ లెక్కలు ఉన్నాయా? ఉంటే ఎంత మంది వస్తారు? పేషంట్స్ బ్రేకప్ ఇవ్వండి. అవుట్‌పేషంట్స్, ఇన్ పేషంట్స్ వివరాలు ఇవ్వండి. ఈ సంవత్సరం మీరు చేసిన ఎలొకేషన్ ఎంత? దీనిలో మెడికల్ పర్చేజెస్‌కి ఎంత కేటాయించారు? హాస్పిటల్స్ మెయిన్‌టెనెన్స్‌కి ఎంత? కేటాయించిన డబ్బు సరిపోకపోతే, కన్‌సాలిడేటెడ్ చెయ్యడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? హాస్పటల్స్ ఇంప్రూవ్‌మెంట్‌కి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటున్నది?

డా. మెట్ల సత్యనారాయణ రావు:- అధ్యక్షా, వివిధ ప్రభుత్వ హాస్పటల్స్‌లో అవుట్ పేషంట్స్, ఇన్ పేషంట్స్ నుండి ఛార్జీలను వసూలు చేసే దాని గురించి ప్రశ్న వేశారు. వేరే విషయాలు అడుగుతున్నారు. సెపరేట్ క్వశ్చన్ వేస్తే వివరాలు ఇస్తాను.

(ఇంటరప్షన్స్)

**Sri K.R.Suresh Reddy:-** Sir, the question is very clear: Whether it is a fact that the Government is proposing to charge out-patients and in-patients in varous Government hospitals? వెల్-టు-డు పేషంట్స్ నుండి ఛార్జెస్ వసూలు చెయ్యాలని ఉద్దేశం ఉంది. అటువంటి వారు గవర్నమెంట్ హాస్పటల్స్‌కు పోరు. సాధారణంగా పేద ప్రజలే వెడతారు. వారి సంఖ్య ఎంత? అసెస్‌మెంట్ చేశారా? ప్రతి సంవత్సరం విజిట్ చేసే వారి సంఖ్య ఎంత? అవుట్ పేషంట్స్ ఎందరు ఉంటారు. ఇన్ పేషంట్స్ ఎందరు ఉంటారు? వారి పైన అయ్యే ఖర్చు ఎంత? బడ్జెట్ ఎంత? షార్ట్‌ఫాల్ ఎంత? దానిని మీట్ కావడానికి ఏం చర్యలను తీసుకుంటున్నారు? It is a very relevant question.

*డా. మెట్ల సత్యనారాయణ రావు:-* సెపరేట్‌గా అడిగితే ఇస్తాను. అడిగిన దానికి సమాధానం ఇచ్చాను.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, మీరు వారికి డైరెక్షన్ ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

*శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:-* అధ్యక్షా, వారి వద్ద సమాధానం లేకపోతే వేరే విషయం. కానీ...

10.00 ఉ.

మిస్టర్ స్పీకర్:- యు ఫర్నిష్ ది డీటెయిల్స్ టు ది మెంబర్.

*శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-* పోస్ట్‌పోన్ చేయండి సర్. సభ్యులు అడిగిన దానికి సమాధానం రాలేదు.

*డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు:-* సభ్యులు అడిగిన ప్రశ్నకు నేను తరువాత సమాధానం పంపిస్తాను.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* దయచేసి పోస్ట్‌పోన్ చేయండి.

(అంతరాయం)

**Mr. Speaker:-** I will postpone the question.

డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు:- అధ్యక్షా, ఈ యొక్క ప్రశ్నకు సంబంధించి సమాధానం ఇవ్వడం జరిగింది. వారికి కావలసిన సమాచారం ఏదయినా ఉంటే తరువాత పంపిస్తాను.

**Mr. Speaker:-** Anyway, the question is postponed.

*శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-* సభ్యుల మీద గౌరవ మంత్రి గారు ఆరోపణ చేయవచ్చా? సభ్యుడు వేసిన ప్రశ్న ఒకటి, సభలో అడిగిన ప్రశ్న మరొకటి అని మంత్రి గారు అంటున్నారు.

(అంతరాయం)

**Mr. Speaker:-** It has been postponed. Now Zero Hour. Don't raise it again.

# జీరో అవర్

శ్రీ డి.నాగేందర్:- అధ్యక్షా, గత శాసనసభ సమావేశాలలో గౌరవ ముఖ్యమంత్రి గారు, మునిసిపల్ శాఖామాత్యులు.గారు ఈ హైదరాబాదు సిటీలో నట్ట నడిబొడ్డున ఉన్న స్లమ్ క్లియరెన్స్ ప్రోగ్రాం క్రింద హార్టాఫ్ ది సిటీలో ఉన్న స్లమ్స్ క్లియర్ చేయాలని వాటిని ప్రైవేట్ బిల్డర్స్ ద్వారా క్లియర్ చేస్తామని మంత్రి గారు సమాధానం చెప్పారు. మేము ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చాము దానికి వారు కూడా ఒక సమయంలో మాట్లాడుతూ ఈ హైదరాబాదు హార్టఫ్ సిటీలో ఉన్న స్లమ్స్ ఏ విధంగా అయితే బొంబాయిలో డెవలప్ చేస్తున్నారో అదే విధంగా ఇక్కడ కూడా డెవలప్ చేస్తామని ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు మంత్రి గారి ఛాంబర్‌లో సుమారు 3 మీటింగ్‌లు జరిగాయి. హైదరాబాద్ సిటీ కలక్టర్ అదే విధంగా కమిషనర్, మునిసిపల్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్, జగన్నాథరావు గారు, ఒ.డి.ఎ. డైరెక్టర్ గారి ఆధ్వర్యంలో అక్కడ స్థానికంగా నా నియోజకవర్గంలో ప్రత్యేకంగా మూడు ప్రాంతాలు గుర్తించడం జరిగింది. పూల్‌బాగ్/బషీర్‌భాగ్‌లో ఉంది, కట్టెల మండి ఆబిడ్స్‌లో, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ పక్కన భీమ్‌రావ్‌వాడ ఒక స్లమ్ ఏరియా ఉంది. ఈ మూడు ప్రాంతాలను ప్రత్యేకంగా మునిసిపల్ అధికారులు, కలక్టరు గారు గుర్తించిన తరువాత మునిసిపల్ మినిస్టర్ గారి పేషీలో మూడుసార్లు మీటింగు జరిగింది. గతంలో ఉన్న కమిషనర్ సుజాతారావు గారు, ఇప్పుడున్న కమిషనర్ పన్వర్ గారు కలెక్టర్ సుబ్రమణ్యం గారు, సునీల్ శర్మ గారు హాజరయ్యారు. మా నియోజకవర్గంలో దురదృష్టవశాత్తు నిన్న ఒక సంఘటన జరిగింది. బషీర్‌బాగ్ చౌరస్తాలో ఉన్న పూల్‌బాగ్‌లో 5, 6 వేల మంది వరకూ ఉన్న పేద ప్రజలను అకస్మాత్తుగా రెవిన్యూ అధికారులు వచ్చి ఆ స్థలం మొత్తం క్లియర్ చేయాలని అన్నారు. ఎం.ఆర్.ఒ., ముషీరాబాద్ వారిని ప్రత్యేకంగా వారు అడ్డుకుని అధికారులు ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నించారు. మాకు అధికారులు మునిసిపల్ మినిస్టరు గారు హామీ ఇచ్చారు. మా ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. మరి మునిసిపల్ మినిస్టరు గారిచ్చిన హామీ ఎక్కడికి పోయింది అంటూ అడిగినవారిని కొట్టించి పేద ప్రజలను అరెస్టు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని అడుగుతున్నాను. ప్రభుత్వానికి కో ఆర్డినేషన్ లేకపోతే ఎందుకు ఈ అసెంబ్లీలో చెప్పారు? ఇక్కడ ఒక మాట చెబుతారు. బయటకు వెళ్లిన తరువాత పేద వారిని పీడిస్తున్నారు. పేద ప్రజలకు అంకితభావంతో పని చేస్తామని చెబుతున్నారు. అంకితభావం అంటే ఇదేనా? ప్రభుత్వానికి ఏ విధంగా పేద ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యం ఉంది. ముఖ్యమంత్రి గారు మంత్రి గారు ఏమి నిర్ణయం తీసుకుంటారు? పేదప్రజలకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వం ఏమి జవాబు చెబుతుంది? ఆ ఎం.ఆర్.ఒ. మీద యాక్షన్ ఏమి తీసుకుంటారని మంత్రి గారిని అడుగుతున్నాను. ఒక కాపీ మీ ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను. నిన్న పెద్ద ఆందోళన జరిగింది. కలక్టర్ ఆఫీసులో ఘెరావ్ జరిగింది. డిపార్టుమెంట్ వారిచ్చిన స్టేట్‌మెంట్స్ ఉన్నాయి. ఒక కాపీ మునిసిపల్ మినిస్టర్ గారికి పంపిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు, మంత్రిగారు అధికారుల మీద ఏమి చర్య తీసుకుంటారు? నిర్దాక్షిణ్యంగా అరెస్ట్ చేసిన వారి మీద ఏమి చర్య తీసుకుంటారు?

పోలీసు బలగం కొన్ని వందల మంది వచ్చి నిర్దాక్షిణ్యంగా కొట్టారు. మునిసిపల్ మినిస్టరు గారు సరయిన డైరెక్షన్ ఇవ్వకపోతే రేపటి నుంచి ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని మీ ద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను.

(పేపర్లు అందించడం జరిగింది)

*శ్రీ టి. సీతారామ్:-* అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. గతంలో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ లేక (ఫ్లస్) అన్నా కట్టాలని నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం. దాని పైన రెండు, మూడు సార్లు మీటింగ్స్ కూడా జరిగాయి. సుజాతారావు గారు ఉన్నప్పుడు, కలెక్టర్ సుబ్రమణ్యం గారు ఇప్పుడున్న కమిషనర్ నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం. నిన్న జరిగిన ఇన్సిడెంట్ గురించి గౌరవ సభ్యులు ఇప్పుడు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. నిన్న రాత్రి నాకు తెలిసింది. తెలిసినప్పుడు ఇన్ ఫ్యాక్ట్ సంబంధించిన అధికారాల కోసం ప్రయత్నం చేశాను. రాత్రి చాలా పొద్దుపోయిన తరువాత సుమారు 11, 12 గంటల ప్రాంతంలో తెలిసింది. ఉదయం అందుకు సంబంధించిన అధికారులను నా ఛాంబర్‌కు రమ్మన్నాను. క్వశ్చనవర్ ఉండడం మూలంగా నేను త్వరగా ఇక్కడకు రావడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ప్రకటించిన దానికి గాను నేను రెండు, మూడుసార్లు మీటింగ్స్ పెట్టి తీసుకున్న నిర్ణయానికి స్టికాన్ అయి ఉంటాను. అందుకు భిన్నంగా చర్యలు తీసుకున్న అధికారుల పైన తప్పక ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. స్లమ్స్‌కు సంబంధించి మరి ఏ విధంగా ఫర్దర్‌గా ఏమీ లేకుండా ప్రభుత్వం నుంచి జిల్లా కలెక్టర్‌కు ఖచ్చితమైన ఆదేశాలు ఇప్పుడే ఇవ్వడం జరుగుతుంది.

*శ్రీ పి. జనార్దన రెడ్డి:-* అధ్యక్షా, ఈ విషయంలో అసెంబ్లీలో అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. ఎండోమెంట్స్ మినిస్టర్ గారు కూడా విజిట్ చేస్తామన్నారు. ఈ హౌస్‌లో డైరెక్షన్ ఇవ్వండి. చెప్పిన మాట మీద నిలబడమని.

**Mr. Speaker:-** Direction not necessary. He has already made it clear.

*శ్రీ డి. నాగేందర్:-* ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ఇచ్చిన మాట మీద నిలబడాలి. నిలబడరా?

**Mr. Speaker:-** He has to stick to it.

*శ్రీ ఎం. బి. చౌహాన్:-* అధ్యక్షా, నేను సభ దృష్టికి తెచ్చే విషయం మీడియం ఇరిగేషన్ శాఖామాత్యులు డాక్టర్ కోడెల శివప్రసాదారావు గారికి సంబంధించినది. మన సభలో అనేకసార్లు చర్చ జరిగింది. ఇది కొత్త కాదు. ఎస్.ఎల్.బి.సి. చర్చకు సంబంధించిన ప్రశ్న. 1983లో, ఆనాటి గౌరవ లేట్ ముఖ్యమంత్రి గారు ఎన్.టి.రామారావు గారు దేవరకొండ నియోజకవర్గంలో శంకుస్థాపన చేసినప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆ ప్రాజెక్టుకు ఈ 13 సంవత్సరాలలో రు. 79 కోట్లు
10.10 ఉ. ఖర్చు చేయబడింది. దీనిలో రు. 30 కోట్లు, రు. 35 కోట్లు జీతభత్యాలకు, భవనాలకు, వాహనాలకు ఖర్చు చేశారు. పోయిన బడ్జెట్ నుంచి రు. 100

కోట్లు ఇస్తాము అన్నారు. దాదాపు రు. 18 కోట్లు, రు. 19 కోట్లు జీతభత్యాలతో కలిసి ఖర్చు చేశారు. 1996-97 బడ్జెట్‌లో రు. 50 కోట్లు ఇస్తాము అన్నారు. ఇంతవరకు దాదాపు రు. 12 కోట్లు మాత్రమే రిలీజ్ చేశారు. ఇక ఈ బడ్జెట్ ఇయర్ కాల పరిమితి మూడు మాసాలు మాత్రమే వున్నది. ఎంటైర్ ఎస్‌ఎల్‌బిసి కృష్ణా మిగులు జలాలను ఆంధ్రప్రదేశ్ 27 టి.ఎం.సి. వాడుకొనే దానిలో మా నల్గొండ జిల్లాకు ఏమీ లేదు. వారం, 10 రోజుల క్రితం మంత్రివర్యులు ఎత్తిపోతల డిజైను నిర్ణయించేందుకు గ్లోబల్ టెండర్స్‌ను పిలుస్తామని చెప్పారు. గ్లోబల్ టెండర్ కాల పరిమితి 9, 10 మాసాలే వున్నది. ఈ రకంగా ఈ బడ్జెట్ ఇయర్‌లో కూడా రూపాయి కూడా ఖర్చు చేయకుండా గ్లోబల్ టెండర్స్ పిలిచి గోల్‌మాల్ చేస్తున్నారని ప్రజలందరు, నేను, మా జిల్లా శాసనసభ్యులంతా ఆందోళన చెందుతున్నాము. ఈ టెండర్ల విషయంలో బి.హెచ్.ఇ.యల్. వాళ్లు కూడా ఛాలెంజ్ చేశారు. ఎన్ని హెచ్.పి.ల మోటార్లను అయినా రు. 60 వేల తోటి ఒకేచోట పెట్టి రిపేరి చేస్తామని బి.హెచ్.ఇ.ఎల్. వాళ్లు చెబుతూ వుంటే ఎస్.ఎల్.బి.సి. లిఫ్ట్ సిస్టంకు సంబంధించి గ్లోబల్ టెండర్లు పిలిచి ఏదో చేస్తారని మేము అనుకొనే వాళ్లు కానీ ఈ రకంగా డిజైనును నిర్ణయించడం కోసం గ్లోబల్ టెండర్లను గోల్‌మాల్ చేస్తారని అనుకోలేదు. అందుచేత ఈ టెండర్లను విరమించుకొని భారతదేశానికే పరిమితం అయి నిలవాలి. అక్కడ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పని నడుస్తున్నది. దాని బండ్ యొక్క మధ్య భాగంలో బోర్‌ను డ్రిల్ చేసి అందులో సిమెంట్ పంపించే దాన్ని గ్రాపెటిక్ అంటారు. ఈ అధికారులు ఆ బోర్ డ్రిల్ చేసే దానికి ఏమీ టెండర్లు పిలవకుండా, అగ్రిమెంట్ చేయకుండా డ్రిల్ చేసిన తరువాత సిమెంట్ పంపించే దానికి అగ్రిమెంట్ టెండర్లు పిలిచారు. దీనిని బట్టి ఈ ఎస్.ఎల్.బి.సి. అధికారులకు ఈ ఎస్.ఎల్.బి.సి. ప్రాజెక్టు పూర్తి కావాలని వున్నది, లేనిది మాకు అర్థం అవుతున్నది. 200 ఎ.డి. నాటికి పూర్తి చేస్తామని కాకమ్మ కథలు చెప్పారు. 1983కు 1996కు మధ్య 13 సంవత్సరాలు వున్నది. ఈ ప్రక్కన కూర్చున్న కాంగ్రెస్ వాళ్లు 1989 నుంచి 1994 వరకు జీతభత్యాలు ఇచ్చారు. ప్రాజెక్టు విషయంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టనందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.

*మిస్టర్ స్పీకర్:-* గవర్నమెంట్ తరపు నుంచి ఏమయినా చెబుతారా?

*శ్రీ ఎం. బి. చౌహాన్:-* మన మిత్రపక్షం కూడా ఇదే పంథాలో నడుస్తే ప్రజలు ఆ విధమైన సత్కారమే చేస్తారు. ఎందుకు పని సక్రమంగా చేయడం లేదో అర్థం కాని పరిస్థితి వున్నది. అధికారులు నిర్లక్ష్య వైఖరి వలననే ఈ ప్రాజెక్టు పని పూర్తి కావడం లేనందున నల్గొండ జిల్లాకు అన్యాయం జరుగుతున్నది. ఈ రకంగా చేయడం మంచి పద్ధతి కాదు.

*మిస్టర్ స్పీకర్:-* నేను ఆల్‌రడీ గవర్నమెంట్ తరపు నుంచి ఏమయినా చెబుతారా అన్నాను.

*డాక్టర్ కోడెల శివప్రసాదరావు:-* అధ్యక్షా, శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ బ్రాంచ్ గురించి నిన్ననే గౌరవనీయ ముఖ్యమంత్రి గారి దగ్గర జిల్లా శాసనసభ్యులు,

మంత్రివర్యులందరు కూడా సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించడం జరిగింది. మన చర్చలకు అనుగుణంగానే ఈ కార్యక్రమాలు చేపడతామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

*మిస్టర్ స్పీకర్:-* వెంకట వీరయ్య గారు మాట్లాడండి.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* చర్చల వలన ఏమీ రిజల్ట్ రాలేదు.

*శ్రీ ఎం. బి. చౌహాన్:-* చర్చల వలన న్యాయం జరగడం లేదు.

*మిస్టర్ స్పీకర్:-* నేను ముందే వెంకట వీరయ్య గారిని పిలిచాను.

*శ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు):-* అధ్యక్షా, గనుల శాఖామాత్యుల గారి దృష్టికి ఒక విషయం తీసుకవస్తున్నాను. ఖమ్మం జిల్లాలో అత్యంత విలువ కలిగిన గవర్నమెంట్ ఖనిజ సంపద ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేయడం వలన రు. 3 కోట్ల 50 లక్షలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా హైద్రాబాద్‌కు చెందిన ఒక కాంట్రాక్టర్ చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా చింతకాయల మండలం నేరేడ గ్రామం వద్ద క్వారీకి పర్మిషన్ తీసుకొని ఖమ్మం అర్బన్ మండలం వి.వెంకటయ్యపాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ ఎడమ కాలువ మీద గవర్నమెంట్ ఖనిజ సంపద అక్రమ రవాణా చేయడం జరిగింది. ఒక్క సంవత్సర కాలంలోనే 40 వేల మెట్రిక్ టన్నుల ఖనిజ సంపదను 25 ప్రత్యేక రైళ్ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నా భూగర్భ ఖనిజ శాఖ అధికారులు కానీ, ఎన్.ఎస్.పి. అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ ఆదాయానికి రు. 3 కోట్ల 50 లక్షలు గండికొట్టారు. ఈ మధ్య కాలంలో ఆందోళన చేసిన ఫలితంగా కొంత ఆపడం అనేది జరిగింది. ఈ రకంగా ఎందుకు జరిగిందనేది అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది. 1989వ సంవత్సరంలో ఎన్.ఎస్.పి. కెనాల్ మీద ఏ విధమైన త్రవ్వకాలు జరపవద్దని ప్రభుత్వం ఆదేశించినప్పుడు మరి ఈ విధంగా 40 వేల మెట్రిక్ టన్నుల ఖనిజం 25 ప్రత్యేక రైళ్ల ద్వారా ఎన్.ఎస్.పి. కట్ట మీద నుంచే తీసుకొని పోతూ వుంటే ఏమాత్రం ఎన్.ఎస్.పి. అధికారులు చూడకుండా, ప్రభుత్వానికి తెలియజేయకుండా ఎందుకు జరిగిందనేది ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వున్నది. దీనికి బాధ్యులు అయిన ఖమ్మం గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మీద చర్య తీసుకోకుండా అక్కడున్న ఇన్‌స్పెక్టర్ మీద మాత్రమే చర్య తీసుకోవడం జరిగింది. ఎందుకు ఒక్క ఇన్‌స్పెక్టర్ మీదనే చర్య తీసుకొన్నారు? ఎన్.ఎస్.పి. అధికారులు కూడా త్రవ్వవద్దని చెప్పి నిషేధం వున్నప్పటికి సంవత్సర కాలంగా త్రవ్వుతూ వున్నా సంబంధిత అధికారులకు తెలియజెప్పకుండా హైద్రాబాద్‌కు చెందిన ఒక కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై రు. 3 కోట్ల 50 లక్షలు ప్రభుత్వ ఖజానాకు గండికొట్టిన అధికారుల మీద చర్య తీసుకొని, కాంట్రాక్టర్ దగ్గర నుంచి రావలసిన రాయల్టీకి చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది. 40 వేల మెట్రిక్ టన్నులు రవాణా చేస్తే కేవలం 8 వేల మెట్రిక్ టన్నులకు మాత్రమే ప్రభుత్వానికి రాయల్టీ కట్టడం జరిగింది. ఇంత పెద్ద కుంభకోణానికి బాధ్యులయిన అధికారుల మీద తగు చర్య తీసుకోవాలని సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నారు.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- ఖమ్మం జిల్లాలో నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ త్రవ్వకాల సందర్భంలో వచ్చిన మట్టిలో డోలోమైట్ ఖనిజం వున్నట్లు గుర్తించబడలేదు. అది వృధాగా పడి వున్నది. దానిని హైద్రాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి ఎనలైజ్ చేయించిన తరువాత దానిలో విలువైన డోలమైట్ ఖనిజం వున్నదని, దాదాపు 25 వేల టన్నుల నుంచి 30 వేల టన్నుల వరకు ఖనిజం వుంటుందనే ఉద్దేశ్యంతో దానిని గుర్తించడం కోసం గనుల శాఖ వాళ్లు ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ను పెట్టి ఎంత ఖనిజం తీసుకువెళ్లారని కొలత వేయడం జరిగింది. ఎక్కడయితే ఈ ఖనిజాన్ని అమ్మారో అక్కడి నుంచి ఈ పారిశ్రామికవేత్తకు డబ్బు కూడా యివ్వకుండా ఇంతవరకు ఆపడం జరిగింది. ఇందులో అవకతవకలు జరగకుండా నిరోధించడం కూడా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్రంలో క్రొత్తగా ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టానికి అనుగుణంగా ఎంతో మంది ఎన్నిక కాబడ్డ ప్రజా ప్రతినిధులు ఎక్కువగా పిల్లలను కనడం వలన ఇవాళ ఆంధ్ర రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితి ఏర్పడ్డది. ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు, మండలాధ్యక్షులు, జిల్లా పరిషత్ మెంబర్లు కానీ, ఇతర మెంబర్లు కానీ, సర్పంచ్‌లు కానీ ఎన్నిక కాబడ్డ తరువాత ఇద్దరికి మించి పిల్లలు కలిగి వుండరాదని పంచాయతీరాజ్ చట్టంలో సబ్ క్లాజ్ 19, సెక్షన్ 3లో చెబుతున్నది. దాదాపు అత్యధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులు ఇద్దరికన్నా మించి పిల్లలు కలిగి వున్నారని రాష్ట్రవ్యాప్తంగా హైకోర్టులో రిట్ పిటీషన్లు కానీ, వార్తలు కానీ వున్నాయి. ఈ విషయం ఎందుకు చెబుతున్నాను అంటే ఈ బిల్లు వచ్చినప్పుడు దీని మీద ఎక్కువగా చర్చించబడనందున ఇప్పుడు నేను ప్రత్యేకంగా మెన్షన్ చేస్తున్నాను. ఇందులో ఎంతోమంది కొడుకులు లేని వారు కొడుకు పుడితే
10.20 ఉ. సంతోషపడుతున్నారు. పిల్లలు లేని వారు పిల్లలు పుడితే సంతోషపడతారు. మండలాలలో ప్రభుత్వ నిధులు లేక అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయినా ఈ కార్యక్రమం మాత్రం (పిల్లలను కనే కార్యక్రమం) ఏ ఆటంకం లేకుండా కొనసాగుతోంది. పిల్లలను కనాలంటే యిద్దరు భాగస్వాములు అవసరం అయినా, ఒకరు మాత్రమే డిస్ క్వాలిఫై అయ్యే ప్రమాదం వుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఎన్నిక కాబడిన వారు డిస్‌క్వాలిఫై అవుతున్నారు. పిల్లలు కనడానికి యిద్దరు బాధ్యులైనా, యిద్దరు భాగస్వాములైనా, బాధలు భరించేవారు, డిస్‌క్వాలిఫై అయ్యేవారు ఒకరే అవుతున్నారు. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా బాధపడే అవకాశం వుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- చట్టం చేసినప్పుడు మీరు కూడా వున్నారు కదా!

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు:- రాఘవరెడ్డి గారికి వయస్సు పెరిగినా ఉత్సాహం మాత్రం పోలేదు.

(నవ్వులు)

చట్టాన్ని ఎవరు చేసినప్పటికీ నేను అనుకూలంగా తప్ప ప్రతికూలంగా మాట్లాడడం లేదు. గౌరవ సభాపతి గారి నేతృత్వంలో అన్ని పార్టీల వారితో

చర్చించడానికి వీలుగా అవకాశం కలిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు మరలా ఎన్నికలు జరిపించే పరిస్థితి కూడా ఏర్పడవచ్చు. ముఖ్యంగా మహిళా సంఘాల తరఫున పేపర్లలో వార్తలు కూడా వచ్చాయి. అబార్షన్ చేయించుకునే హక్కు మహిళలకు లేకుండా వుంది. వారు బాధపడుతున్నారనే విషయంలో చట్టంలో కూడా చెప్పడం జరిగింది. ఈ పరిధిని విశ్లేషించే ప్రయత్నం ఒకసారి జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో కో ఆపరేటివ్ చట్టం చేసినప్పుడు, ఈ విషయాన్ని గురించి విస్తృతంగా చర్చించి అభ్యాసంలో పెట్టాము. తమరి నేతృత్వంలో ఖచ్చితంగా, వెంటనే ఒక సమావేశాన్ని అన్ని రాజకీయ పార్టీలతో పెట్టండి. ప్రభుత్వపరంగా మంత్రిగారు ఒప్పుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. ఈ విషయాన్ని విశ్లేషించవలసిందిగా మనవి చేస్తున్నాను.

*శ్రీ కె. విద్యాధరరావు (పంచాయతీరాజ్ శాఖా మంత్రి)*:- అధ్యక్షా, గౌరవ ఫ్లోర్ లీడర్ గారు ఈ చట్టం చేసినప్పుడు సభలోనే వున్నారు. ఆనాడు రాని ఆలోచన ఈనాడు వారికి క్రొత్తగా వచ్చినట్లు వుంది. ఆనాడు చట్టం చేసినప్పుడు ఫ్యామిలీ ప్లానింగ్‌ను ప్రోత్సహించడానికి ఈ చట్టంలో ఒక కండిషన్ పెట్టుకోవడం జరిగింది. తిరిగి రి ఓపెన్ చేయాలని వారంటున్నారు. ఆలోచన చేసి. తరువాత సభ ముందుకు వస్తాము.

*శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట)*:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో లేరు. ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు కూడా సభలో లేరు. కనీసం ఫైనాన్స్ మినిస్టర్ గారు కూడా సభలో లేరు. నేను ప్రస్తావించేది టీచర్స్ అపాయింట్‌మెంట్‌కు సంబంధించిన ముఖ్యమైన అంశం. ఈ విషయంలో హౌస్‌లో చాలాసార్లు చర్చించడం జరిగింది. గత శాసనసభా సమావేశాల్లో ప్రభుత్వం వాగ్దానాం కూడా చేసింది. యస్‌జిటి టీచర్స్, బిఇడి టీచర్స్ యొక్క వేకెన్సీలను ఫిలప్ చేస్తామని చెప్పారు. త్రూ ఔట్ ది స్టేట్ 2,500 వేకెన్సీలు వున్నాయి. ఇంకా ఆ పోస్టులు ఫిలప్ కానందున, అభ్యర్థులకు ఏజ్ బార్ అవుతోంది. మహబూబ్‌నగర్‌లో మొత్తం 45 వేకెన్సీలు ఉండగా 25 వేకెన్సీలు ఫిలప్ చేశారు. హైదరాబాదు సిటీలో మొత్తం 750 వేకెన్సీలు వుండగా 100 వేకెన్సీలు మాత్రమే ఫిలప్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1500 వేకెన్సీలు ఖాళీగా వున్నాయి. రెండు నెలల్లో వేకెన్సీలను ఫిలప్ చేస్తాము అని గత సమావేశాల్లో ప్రభుత్వం వాగ్దానం చేసింది. ముఖ్యమంత్రి గారు కూడా హౌస్‌లో ఎస్యూరెన్సు యిచ్చారు. ప్రభుత్వానికి మీరైనా డైరెక్షన్ యివ్వాలని కోరుతున్నాను. వెంటనే ఒక వారం లోపల మీటింగ్ పెట్టి ఎన్ని వేకెన్సీలు వున్నాయనేది ఖచ్చితంగా తెలియజేయండి. తమరు డైరెక్షన్ యిస్తే హౌస్‌కు యిచ్చిన వాగ్దానం కొంతవరకు సఫలం అవుతుంది. ముఖ్యమంత్రి గారితో సమావేశం ఏర్పాటు చేస్తామని మాట యివ్వండి.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్*:- అధ్యక్షా, ఇంతకు ముందు ఎస్యూరెన్సు యిచ్చి వుంటే, ఖచ్చితంగా మీటింగ్ కండక్ట్ చేసే విధంగా మినిస్టర్ గారికి తెలియజేస్తాను.

**Sri Asaduddin Owaisi:-** Speaker Sir, This issue pertains to the Hon'ble Minister for Revenue. This is regarding some ex-

servicemen who have served in the earstwhile Nizam Army and after Independence in Indian Army and they have also taken part in the wars against China and Pakistan. These ex-servicement, who, for the past 70 years are living in some quarters built by the Nizam Government with the Nizam Regiment Funds. These people have till 1984 paid rents to the PW Department and since then no rent has been collected from them, The Government has also not spent even a single pie towards repairs, renovations and maintenance of these quarters causing lot of hardships to the inmates. Local M.L.A.s have taken some interest in providing drinking water and some other basic amenities to these people.

The Hyderabad District collector and the State government wanted to evict these people by issuing notices to them and the Government is also thinking of constructing a big apartment out of which a portion may be ear-marked for these ex-serviceman. Though these ex-serviceman are living in those quarters for the last 70 years,so far noteven a single notice was issued to them for the purpose of evicting them.This is very unfair on the part of the Government to make them shelterless and this is also against the natural justice..A.G.O. was also issued in the year 1969 to regularise these quarters in the name of ex-servicemen. In this connection, I request the Government to take action on the bais of G.O. issued earlier. Eviction of these people does not solve the problem but instead lead to so many other hardships. I once again request the Government to take a sympathetic view in this regard.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:-* గౌరవ సభ్యులు తెలియజేసినట్లు, హైదరాబాదు కలెక్టర్ గారు కొన్ని ప్రపోజల్స్ యిచ్చినట్లు వున్నారు. వారి అభిప్రాయం కూడా దృష్టిలో వుంచుకొని తగు చర్యలు తీసుకుంటాము.

*శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):-* అధ్యక్షా, తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవ్వరు అనే వాక్యాన్ని పరిశీలిస్తే ప్రపంచ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, సామాజిక వ్యవస్థ అంతా కార్మిక వ్యవస్థ అనే పునాది రాయి మీదనే నడుస్తున్నదనేది గుర్తించవలసి వున్నది. దురదృష్టం కొద్దీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక ఉద్యోగ వ్యవస్థ రోజురోజుకూ దిగజారే ప్రమాదం ఈనాడు సంభవించింది. ప్రభుత్వరంగ సంస్థల్లో కానీయండి, కార్పొరేషన్లలో కానివ్వండి, సొసైటీలలో కానీయండి ఏడు లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారు. ప్రభుత్వం గత నెల 26వ
10.30 ఉ. తేదీన జారీ చేసిన 25 నంబర్ ఆర్డినెన్స్ ఆల్విన్ కంపెనీలో 1486 మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. అదే విధంగా ఎ.పి. స్కూటర్స్‌లోని

దాదాపు 400 మంది కార్మికులు ఉపాధిని కోల్పోయిన దురదృష్టకర సంఘటన జరిగింది. దీని ప్రభావం ఇంకా ముందు, ముందు కూడా అనేక ప్రభుత్వ రంగ సంస్థల మీద, అదే విధంగా ఇతర కార్పొరేషన్ల కార్మికుల మీద కూడా పడబోతున్నది. దీని దుష్ప్రభావం వల్ల దాదాపు రెండు లక్షల మంది ఉద్యోగస్తులు నిరాశ్రయులయ్యే ప్రమాదం వస్తుంది కాబట్టి ప్రభుత్వం దీనిని పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, ఆనాడు 1994 అసెంబ్లీ ఎన్నికలప్పుడు గౌరవనీయులు ఎన్.టి. రామారావు గారు కార్మికుల శ్రేయస్సును పూర్తిగా కాపాతామని హామీ ఇచ్చారు. అదే పేరుతో కొనసాగుతున్న ఈ ప్రభుత్వం ఆ విషయాన్ని గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈనాడు కొన్ని లక్షల కుటుంబాలు బజారున పడిపోయే ప్రమాదం, కొన్ని మిల్లులు కూడా మూతపడి, కార్మికులు ఆకలి చావులకు గురయ్యే పరిస్థితి రాబోతున్నది. కాబట్టి ఈ విషయాన్ని ఎమర్జన్సీ విషయంగా ప్రభుత్వం గుర్తించి, దానికి తగినటువంటి చర్యలు ఏమి తీసుకొంటుందో తెలపాలి. ఆర్డినెన్స్ నంబర్ 25ను పూర్తిగా రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఏ విధంగా ప్రయత్నం చేస్తుందో స్పష్టంగా చెప్పాలని అడుగుతున్నాను.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:-* దీనికి సంబంధించినంత వరకు ఒక బిల్లును చర్చకు పెట్టాం. ఆ చర్చ జరిగే సమయంలో వారి యొక్క అభిప్రాయాలు చెప్పవచ్చు అధ్యక్షా.

*శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* అధ్యక్షా, 304 క్రింద ఇస్తామన్నారు.

మిస్టర్ స్పీకర్:- రేపు వస్తుంది. మీ 304ను అలౌ చేశాను.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:-* 304 క్రింద వారు చర్చించవచ్చు అధ్యక్షా.

*శ్రీ ముత్తా గోపాలకృష్ణ (కాకినాడ):-* స్పీకర్ సార్, నేను చెప్పబోయే అంశం కాకినాడలో నిర్మాణంలో ఉన్న డీప్ వాటర్ పోర్టు విషయం. ఈ పోర్టు నిర్మాణం ఎ.డి.బి. నుండి 300 కోట్ల రూ.ల లోన్ తీసుకొని నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. అట్లాగే, 100 కోట్ల రూ.ల లోన్ తీసుకొని రోడ్ల నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగింది. ఈ పోర్టును నవంబర్‌లో ప్రారంభించాలని, దానికి మన రాష్ట్రపతిని తీసుకొని రావలెనని ఆలోచించడం జరిగింది. అయితే అప్పుడు తుపాను రావడం వల్ల దానిని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. భారతదేశంలో ఏ పోర్టులో అయినా ఎక్స్‌పోర్ట్సు, ఇంపోర్ట్సుకు అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడి పోర్టుకు షిప్స్ తీసుకొని వచ్చే కార్యక్రమాలు ఏవీ జరగడం లేదు. ఓపెన్ చేసినా కూడా పోర్టు నిరుపయోగంగా ఉండే పరిస్థితి అక్కడ ఉంది. దానికి కారణం అక్కడ బ్యాక్ అఫ్ ఏరియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కొంత ప్లాన్ చేయకపోవడమే. ఇతర పోర్టుల్లో కార్గో ఇంపోర్టుకు కాని, ఎక్స్‌పోర్టుకు కాని రెండు, నుండి మూడు మాసాలు వెయిటింగ్ లిస్ట్‌లో ఉండవలసి వస్తుంది. అయితే ఈ ఆధునికమైన హైటెక్ పోర్టును ఉపయోగించుకోవడానికి ముందుకు వచ్చే పరిస్థితి అక్కడ లేదు. ఏదో డీప్ వాటర్ పోర్టు రాబోతున్నది. మా భవిష్యత్ బాగుంటుందని చెప్పి అక్కడి కార్మికులు ఎంతో ఆశ పడుతున్నారు. కాని అక్కడి పరిస్థితి భిన్నంగా ఉంది. ఇప్పుడు ఉన్న పని కూడా పోయే పరిస్థితి ఉంది. కాబట్టి అక్కడ కావలసిన

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఇప్పటి నుండే ప్లాన్ చేయకపోతే, భవిష్యత్‌లో రెండు, మూడు సంవత్సరాల వరకు నిర్మాణం పూర్తయినా, పోర్టు నిరుపయోగంగా ఉండిపోవచ్చు. కాబట్టి ప్రభుత్వం వెంటనే దీనిపైన శ్రద్ధ వహించి, ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేకంగా దీని మీద దృష్టి పెట్టి, ఒక రెవ్యూ మీటింగ్ పెట్టి ఈ పోర్టును సత్వరమే ఉపయోగంలోకి తెచ్చే విధంగా ఆలోచన చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*శ్రీ టి. దేవేందర్ గౌడ్:*- అధ్యక్షా, వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెడతాను.

*శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి):*- అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం పాల సేకరణ ధర గురించి. పశు సంవర్ధక శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎ.పి. డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ వాళ్లు పాల సేకరణ ధరను వివిధ జిల్లాల్లో వివిధ రకాలుగా నిర్ణయించారు. పాల సేకరణ ధర ఒక జిల్లాకు ఒక జిల్లాకు చాలా వ్యత్యాసం ఉంది. విశాఖపట్టణంలో కిలో వెన్న ధర 140 రూ.లు, కృష్ణా జిల్లాలో 135 రూ.లు, ప్రకాశం జిల్లాలో 130 రూ.లు, గుంటూరు జిల్లాలో 130 రూ.లు, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో 130 రూ.లు ధర ఇస్తూ ఉండగా, తతిమా తెలంగాణా జిల్లాల్లో రైతుల నుండి సేకరించే పాల ధర కూడా తక్కువగా ఉంటున్నది. విశాఖపట్టణంలో అయితే లీటర్ పాలకు 14 రూ.లు, తెలంగాణా జిల్లాలలో అయితే 12 రూ.లు మాత్రమే చెల్లిస్తున్నారు. విశాఖపట్టణంలో 14 రూ.లకు పాలను సేకరించి, హైదరాబాద్‌కు తెస్తున్నారు. విశాఖపట్టణం నుండి ఇక్కడకు తీసుకొని రావాలంటే రవాణా ఛార్జీలు చాలా అవుతాయి. అయితే ఇక్కడ మాత్రం 12 రూ.లు మాత్రమే చెల్లిస్తున్నారు. తెలంగాణా జిల్లాల పట్ల ఎందుకు ఈ వ్యత్యాసం, ఎందుకు ఈ వివక్షత? తెలంగాణా ప్రాంత రైతులకు చాలా అన్యాయం జరుగుతున్నదని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వెంటనే దానిని సవరించాలి.

*శ్రీ బి. వీరారెడ్డి (పశు సంవర్ధక శాఖ మంత్రి):*- అధ్యక్షా, వివరాలన్నీ నోట్ చేసుకొన్నాను. పరిశీలన చేసి, న్యాయం జరుపుతాను.

*శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:*- సార్, పరిశీలన కాదు వెంటనే రెక్టిఫై చేయాలి. ఇంకా పరిశీలన ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- పరిశీలించి, యాక్షన్ తీసుకొంటామని చెప్పారు.

*శ్రీ సిహెచ్. అప్పయ్య దొర (టెక్కలి):*- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గానికి సంబంధించినంత వరకు గౌరవ శాసనసభ్యులు రాజారెడ్డి గారు అయితేనేమి, లక్ష్మీపార్వతి గారు అయితేనేమి వారందరూ పర్యటించడం జరిగింది. రాజారెడ్డితో సహా మన మిత్రపక్ష సభ్యులు....

*శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:*- స్పీకర్ సార్, సభ్యులు ఎవరైనా మాట్లాడదలచుకొంటే వారికి కేటాయించిన సీట్లలో (గౌరవ ఉప సభాపతి స్థానం వద్ద నిలబడి శ్రీ సిహెచ్. అప్పయ్య దొర మాట్లాడడాన్ని ఉద్దేశించి) వెళ్ళి, మాట్లాడితే మంచిది.

శ్రీ సిహెచ్. అప్పయ్యదొర:- పార్లమెంట్‌లో కూడా ముందు సీటు నుండి మాట్లాడిన సంఘటనలున్నాయి. That is incorrect.

**Sri R.Chandra Sekhar Reddy:-** It is brought to the notice of the Hon'ble Speaker also.

శ్రీ కె. బాపిరాజు:- ఓటింగ్ అప్పుడే ఎవరికి కేటాయించిన సీట్లలో వాళ్ళు ఉండాలి. మిగతా సమయాల్లో ఎక్కడైనా నిలబడి మాట్లాడవచ్చు. పాపం, ఏదో విశ్వాసంతో ఉన్నాడు, ఉండనీయండయ్యా.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- గౌరవ స్పీకర్ దృష్టికి తీసుకొని వచ్చాను. వారి ఇష్టం.

శ్రీ సిహెచ్. అప్పయ్య దొర:- ఏ రూల్ ప్రకారం మీరు చెపుతున్నారంటే? ఖాళీ సీటు ఎక్కడ ఉన్నా, అక్కడ నుండి మాట్లాడవచ్చు. ఆయన ఆ విధంగా అంటున్నందుకు వేరే కారణం ఉందిలెండి. అందుచేత ఆ విధంగా అంటున్నాడు. అందుకని అధ్యక్షా, తమరితో మనవి చేస్తున్నాను-మన మిత్రపక్ష సభ్యులు కూడా శ్రీకాకుళం జిల్లాలో పర్యటించి వచ్చారు...

**Mr. Speaker:-** As far as thereis no objection, there is no point in it but once the issue is raised, you are supposed to go to your seat and talk. There are Rulings. For the time being you complete it.

శ్రీ సిహెచ్. అప్పయ్య దొర:- పార్లమెంట్‌లో కూడా ఆ విధంగా మాట్లాడిన సంఘటనలున్నాయి అధ్యక్షా...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఏ రూల్ క్రింద ఇది ఉన్నది? ఈ సీట్‌కు చెందిన వ్యక్తి అభ్యంతరం చెపితే తప్పక వెళ్లిపోతాను. సరే అధ్యక్షా, తమరు రూలింగ్ ఇచ్చారు. It is binding on me I will definitely follow that Ruling.

**Mr. Speaker:-** I have given my Ruling. You please take your seat. Please don't waste the time. I have given my Ruling. You please complete it.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- ఆ సీటు డిప్యూటీ స్పీకర్ సీటు. ఆయన సీట్ ఖాళీగా లేకపోవడం చేత, వారు వెనక్కి వెళ్లి కూర్చోవలసి వచ్చింది కాబట్టి చెపుతున్నాను. అందుకని నేను రెయిజ్ చేయవలసి వచ్చింది.

శ్రీ సిహెచ్. అప్పయ్య దొర:- ఇది అడ్వకేట్ జనరల్ సీట్. గతంలో ఎ.జి. వచ్చినప్పుడు లేచి సీటు ఇచ్చాను కూడా. డిప్యూటీ స్పీకర్ గారు వస్తే నేను లేచిపోతాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికి అక్కడ నుంచే మాట్లాడండి.

శ్రీ సిహెచ్. అప్పయ్య దొర:- అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా నందిగామ, హిర మండలాల్లో మేము, మిత్రపక్షాలు టీమ్‌గా వెళ్ళి పర్యటన చేశాం. శ్రీకాకుళం జిల్లా

టెక్కలి నియోజకవర్గానికి సంబంధించినంతవరకు, సెప్టెంబరు నెలలోనే తమరి ద్వారా గౌరవ మంత్రివర్యుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. అక్కడ వర్షాభావ పరిస్థితి ఏర్పడింది. నార్మల్ రెయిన్ కంటే చాలా తక్కువ రెయిన్ వచ్చింది. సంబంధిత ఎం. ఆర్. ఓ. లు కూడా పంటలు పూర్తిగానాశనం అయిపోయాయని రిపోర్టు కాపీలు కూడా మాకు పంపించారు. అదే విధంగా కలెక్టరు గారు కూడా రిపోర్టు పంపించడం జరిగింది. ఇప్పటికే చాలా గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు జీవనోపాధి కోసం వలస పోతున్నారు. దీనిపైన రైతులు సుమారు 15 వేల మంది అక్కడ ధర్నా చేయడం జరిగింది. నందిగామ కేంద్రంలో ధర్నా చేయడం జరిగింది. అది ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. రెండు గంటలు ధర్నా చేసి
10.40 ఉ. వారి డిమాండ్సు ఎమ్మార్వో ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు. కలెక్టరు గారితో కూడా ప్రస్తావించడం జరిగింది. నిన్న రెవెన్యూ మంత్రిగారు నారమ్సు ఏవో వున్నాయని అన్నారు. అవి పూర్తి చేసేలోగా ప్రజలు ఆకలి చావులతో చస్తారు. త్వరితగతిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భాషలో త్వరితగతిన అంటే 15 సంవత్సరాలు కనీసం పడుతుంది. నేను ఆ భాషలో మాట్లాడటం లేదు. నేను మనవి చేసేది, తక్షణమే చర్యలు తీసుకోకపోతే ప్రజలు ఆందోళనకు దిగడమే కాకుండా లేనిపోని అవాంఛనీయ సంఘటనలు జరుగుతాయి. ఒక విషయం జ్ఞాపకం చేస్తున్నాను. స్వర్గీయ ఎన్. టి. రామారావు గారి నియోజకవర్గం అది. వారు రాజీనామా యిచ్చేక నేను అక్కడ ఎన్నికయ్యాను. ఆ నియోజకవర్గానికి సంబంధించి ఎటువంటి కొరతలూ లేవని ఆగస్టు 18వ తేదీన జనరల్ బాడీ మీటింగ్‌లో అప్పటి ఆర్థిక శాఖా మంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి గారు చెప్పి, సభలో హామీ యివ్వడం కూడా జరిగింది. అటువంటి నియోజకవర్గం విషయంలో వివక్షత చూపించి, ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం దురదృష్టకరమైన విషయం. కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

*శ్రీ టి. దేవేందర్‌గౌడ్:-* అధ్యక్షా, నిన్న కూడా ఈ అంశం లేవనెత్తబడింది. నేను యిమీడియెట్‌గా రిలీఫ్ కమిషనరుతో మాట్లాడి రిపోర్టు తెప్పించుకున్నాను. డిస్ట్రిక్ట్ కలెక్టరు కూడా రిపోర్టు పంపించారు. అగ్రికల్చర్ డైరెక్టరు గారితో కూడా 'రెయిన్ ఫాల్' వివరాలు తెప్పించుకున్నాం. మా వద్ద వున్నాయి. తగు నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను. కొన్ని మండలాల్లో కలక్టరు చెప్పినట్లు 85 శాతం ప్లాంటేషను జరిగింది. 15 శాతం డెఫిసిట్ వుంది. వీటి మీద నిర్ణయం తీసుకోమని చెప్పాను. డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి నిధులు ఖర్చు చేయమని కలెక్టర్లకు ఆదేశాలు యివ్వడం జరిగింది. మిగతా విషయాలలో కొన్ని నారమ్సులోకి రావడం లేదు. రాత్రి రిపోర్టు తెప్పించుకున్నాను. రిపోర్టు కూడా గౌరవ సభ్యులకు కావాలంటే మీ ద్వారా పంపిస్తాను.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా...

*డా. డి. శివరాం (కందుకూరు):-* అధ్యక్షా, సైక్లోన్ విషయమై చర్చ జరుగుతోంది. అది కంటిన్యూ కావడం లేదు. ముఖ్యమైన 304లు వున్నాయి. వేరేవి తీసుకుంటే వీటికి టైముండదు. ఏదో టైము మీరే ఫిక్సు చేయండి. దాని ప్రకారం

నడవండి. ఎట్టి పరిస్థితులలోనూ సైక్లోను గురించి చర్చ కంటిన్యూ కావాలి.

**Mr. Speaker:-** At 1 'O clock I will clse the entire Agenda. Upto 1.10' clock we will take up discussion about Cyclone havoc. From 4 to 5 p.m. Reply and at 5 p.m., the House will be adjourned.

**Sri D.Sivaram:-** Thank you, Sir.

**శ్రీ పి. జనార్ధనరెడ్డి:-** అధ్యక్షా, ఫారెస్టు డిపార్టుమెంటులో పని చేసే చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్సు అవినీతికి పాల్పడి అటవీ ఆస్తులను స్వాహా చేస్తున్నట్లు ఫిబ్రవరి నెలలో ప్రస్తావించాము. మంత్రిగారు ఎ.సి.బి. ఎంక్వయిరి వేస్తున్నామని చెప్పారు. 18 జూలైన ఎసిబి ఆఫీసరును ఎంక్వయిరిగా వేయడం జరిగింది. మంత్రిగారు టేబిల్ మీద రిపోర్టు పెడతానని చెప్పకపోయినా, మీరు 15 రోజులలో టేబిల్ మీద, హౌసులో పెట్టాలని చెప్పారు. ఇప్పటివరకూ ఆ ఎసిబి రిపోర్టు ఏమైందో తెలియదు. నేను మనవి చేసేది, కమలనాయుడు గారు కోట్లాది రూపాయల అవినీతికి కారకుడు. అటవీ సంపదను ఆయన లూటీ చేయడం జరిగింది. దానిపైన గవర్నమెంటు ఎసిబి ఎంక్వయిరీ వేసింది. ఎసిబి డిపార్టుమెంటు చీఫ్ సెక్రటరీ గారికి లెటర్ వ్రాశారు. దానిని చదువుతాను.

**Mr. Speaker:-** Mr. Janardhan Reddy, do you want that Report to be places?

**Sri. P.Janardhan Reddy:-** One second Sir, I will read the letter.

**Mr. Speaker:-** But you cannot discuss the issue please.

**Sri P.Janardhan Reddy:-** I will read out the letter.

"From A.P. Rajan, IPS., Director, A.C.B., Andhra Pradesh, Hyderabad. To the Chief Secretary, Gnl. Admn. Dept., Govt. of Andhra Pradesh, Hyderabad.

Letter Rc. 79/RC-CR/96/S-I., dated 10-10-1996.

Sub: PUBLIC SERVICES - I.F.S. and All India Services - Allagations of corruption against Sri Kamal Naidu, I.F.S., Principal Chief Conservator of Forests, Hyderabad-Regular Enquiry.

Please refer to the correspondence cited on the above subject.

In the reference second cited, the Government issued orders for conducting regular enquiry aginst the M.O.S. Sri Kamal Naidu, I.F.S., Principal Chief Conservator of Forestes, Andhra Pradesh Hyderabad and others in the matter. In view of the influence he is likely to exent on his subordinates who have been examined in the regular enquiry by virtue of his official position, the subordinate Officers

working in the Forests department are not coming forward to state the facts freely.

It is therefore requested that M.O.S., Sri Kamal Naidu, I.F.S., Principal Chief Conversator of Forests may be transferred to non focal post since his presence as Principal Chief Conservator of Forests is likely to hamper the enquiry.

This transfer will also enable the Bureau to expedite the enquiry and submit its Report early...

**Mr. Speaker:-** Please take your seat.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* నేను మనవి చేసేది, ఎక్కడైనా పగలు లైటు వెలిగితే చిన్న చిన్న అధికారులైన ఇంజనీర్లను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు ఓల్డ్ సిటీలో. కాని కోట్లాది రూపాయల కుంభకోణం జరిగితే ఆ వ్యక్తిని, ఈ గవర్నమెంటు అప్పాయింటు చేసిన వ్యక్తిని, ఎసిబి డిపార్టుమెంటు వారే ఆ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయమంటే ఇంతవరకూ ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయలేదు? ఎసిబి వాళ్లు అతడు కరప్టు ఆఫీసరు అని, షిఫ్టు చేయాలని అంటే, కోట్లాది రూపాయల గవర్నమెంటు ఆస్తులను దోచుకుంటూ వుంటే ఈ ముఖ్యమంత్రి సపోర్టు చేస్తున్నారంటే వీరికి ఏమిటి సంబంధం? ఆయనను వెంటనే సస్పెండు చేయాలి. గవర్నమెంటుకు చిత్తశుద్ధి లేదు. కరప్టు అధికారులను ఎంకరేజ్ చేస్తున్నారు. ఆ అధికారిని వెంటనే సస్పెండు చేయాలి.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి గా. సభాపతికి కొన్ని కాగితాలు పంపించారు.)

**Mr. Speaker:-** Please take your seat. This is a special mention. You mentioned two issues.

*శ్రీ డి. నాగేందర్:-* హౌసులో ప్రామిస్ చేశారు.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* గవర్నమెంటు ట్రాన్స్‌పరెంట్ అంటారు. ఒక పక్క ఉద్యోగస్తులకు జీతాలు లేవు.

**Mr. Speaker:-** Please take your seat. Let me speak. Please take your seat.

(Sri P.Ashok Gajapathi Raju was on his legs speak)

**Mr. Speaker:-** One minute please. I will give you time. Please hear me Mr. Janardhan Redy. You have raised two issues. Firstly, you have said that the Chair has directed the Government to submit the Report within 15 days. If it is truye, I will verify the Minutes. If it is directed so, I wil direct the Minister to submit the Report immediately. About the second thing, it is left to the Government.

**Shri P.Ashok Gajapati Raju:-** Mr. Spaker Sir, whatever directons are given by the Hon'ble Chair, we definitely honour. There is no doubt about it Sir, We have implicit faith in the democratic practices Sir. There is another angle to the thing.

**Mr. Speaker:-** Meanwhile you pass on that information to the Legislaor...

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, if there is any lapse, it can be pointed out. We do not hold aginst anybody.

**Mr. Speaker:-** You are concerned with our directions. Sri P.Ashok Gajapthi Raju: Sir, but one thing-this consistent abuse in indecent language is incorrect Sir, and all I can say is....

10.50 ఉ. (కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ తీవ్ర అభ్యంతరం తెలుపుతూ తమ స్థానాల నుండి లేచి నిలబడ్డారు)

**Sri P.Ashok Gajapathi Raju:-** If any Member....

**Mr. Speaker:-** Please take your seats.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ఏమిటి సార్ ఆయన మాట్లాడింది. మేము పిచ్చివాళ్లం అనుకొంటున్నారా?

**Mr. Speaker:-** I have categorically siad, if I had directed the Government to submit the report within 15 days, I will verify the minutes and according to the minutes I will act. I will see that the report is submitted if I had directed. After the report is submitted, you can discuss.

(మరల కాంగ్రెస్ పార్టీ గౌరవ సభ్యులు తమ తీవ్ర అభ్యంతరం తెలుపసాగారు)

**Sri P.Ashok Gajapthi Raju:-** Sir, there are...

**Mr. Speaker:-** Please hear what he says. You have said something. Let the Government say.

**Sri P.Ashok Gajapthi Raju:-** Sir, if the Hon. Member wants any information....

(Interruption from the Congrees benches)

**Mr. Speaker:-** Let him complete.

**Sri P.Janardhan Reddy:-** He should withdraw.

**Mr. Speaker:-** Let him complete what he wants to say.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మంత్రిగారు ఆ మాటలు విత్‌డ్రా చేయాలి సార్. లెట్ హిమ్ విత్‌డ్రా.

**Mr. Speaker:-** This is very bad. Please take your seats. Let the Minister complete. ఆయనను మాట్లాడనివ్వండి.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- దయచేసి మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఇస్తాను కూర్చోండి.

(మరల కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ తీవ్ర నిరసన తెలియజేస్తూ తమ స్థానాల నుండి కేకలు వేయసాగారు)

**Mr. Speaker:-** Let the Minister complete. Please resume your seats. Don't stall the House. Let him complete, then you can ask.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి:- ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి వినాలి. డైరెక్టర్ జనరల్, ఏ.సి.బి. స్వయంగా అక్కడ వున్న రికార్డులు తారుమారు చేశారు అని రాశారు.

మిస్టర్ స్పీకర్:- ముందు మంత్రి గారిని మాట్లాడనివ్వండి. మీరు కూర్చోండి. I am not allowing any one.

శ్రీ పి. రామయ్య:- అవినీతిపరుణ్ణి అట్టిపెడితే ఎట్లా సార్? వారిని కాపాడుతారా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ముందు అశోక్ గజపతి రాజు గారు ఆ మాట వాపసు తీసుకోవాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లెట్ హిమ్ విత్‌డ్రా. ఆ మాట ఉపసంహరించుకోవాలి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఈ శాసనసభలో మేము కూడా అధికారంలో వున్నాము. ఈ విధంగా ప్రతిపక్షాన్ని కించపరిచే విధంగా ఎన్నడూ మాట్లాడలేదు.

**Mr. Speaker:-** Then it is very difficult. Let him say what he wants to say. This is very bad. Please resume your seats.

(Interruption from Congress benches)

If everybody speaks simultaneously where is the need for the Chair? At a time only one Member can speak. Please resume your seats. Let me verify the record as what he said. If necessary, I will ask him to withdraw. For small things you are doing galata.

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, any issue raised during the Zero Hour or as a special mention....

(Repeated interruption from the Congress Members)

**Mr. Speaker:-** I told you that I will verify the record. If there is any indecency, I will ask the Minister to withdraw.

**Sri K.Bapi Raju:-** Sir, a point of submission.

**Mr. Speaker:-** I can't permit. What is the submission? Let him complete. This is very bad. Please cooperate with the Chair. I will verify the record.

**Sri K.Bapi Raju:-** Sir, let him convince the House how indecent it is, otherwise let him withdraw.

(Repreated interrptions from the Congress Members)

Sri P.Ashok Gajapthi Raju: Is it deceny? Is it parliamentary practice?

**Mr. Speaker:-** Let him speak. What is this? You are obstructing the proceedings of the House. This is not good.

**Sri P.Ashok Gajapthi Raju:-** Sir, the Government is not going back on anything. My submission through you to the august House is that whenever a special mention is made or a zero hour mention is made.....

(Interruption by Congress Members)

Are thy interested in this?

**Mr. Speaker:-** This is a very bad on your part.

Let the Minister speak. If you have any objection, you can speak later. Please resume your seat. I will verify the records. If there is any indecency, I will ask the Minister to withdraw. What is there?

**Sri P.Ashok Gajapthi Raju:-** Sir, when a special mention is made, the Government is not expected to have the complete information immediately. If the Hon. Members want a reply, there are numerous methods and they can come in proper form. Using this methods for a reply straight away and making wild allegations against the Government questioning....

*శ్రీ కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):-* డీసెన్సీ గురించి మీ దగ్గర నేర్చుకోవలసిన ఖర్మ ఏమీ మాకు పట్టలేదు.

(Sri D.S.Redya Naik and Sri D.Nagender on their legs)

**Mr. Speaker:-** Please resume your seats.

**Sri P.Ashok Gajapthi Raju:-** Is this the parliamentary decency? Is it not indecent way of behaviour? We have rules. If there is anything unparliamentary..

(Interruptions)

**Mr. Speaker:-** What is the point?

**Sri P.Ashok Gajapathi Raju:-** The point is, our integrity has been challenged. They know that we are working honestly and efficiently. The challenge is in a language and tenor which should not have been used. This is what hurts. Nothing more and nothing less. You see me as the most corrupt person and I don't see myself in that light. That means there is difference of opinion.

**Sri T.Jeevan Reddy:-** Evidence is there.

**Sri P.Ashok Gajapathi Raju:-** There are ways of goint about it. This is not way we run the parliamentary democracy. I can only appeal. Let us run this House in a proper manner.

*శ్రీ పి.జనార్ధనరెడ్డి:-* సర్, ఏదైనా ఇన్‌డీసెన్సీ వుంటే మీరు కరెక్ట్ చేయవచ్చు. కాని ఆయన చెప్పడమేమిటి?

**Mr. Speaker:-** I will verify the record and set right. I will verify the records and ask him to withdraw it.

*శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:-* అధ్యక్షా, ఇప్పుడు అశోక్ గారు ఒక మాటంటే ఆయన బాధపడ్డారే, నేను లీడర్‌గా లోపల నుంచి లేచి ఇక్కడకు వచ్చి క్లారిఫై చేయాలని మాట్లాడుతుంటే, ఆయన గౌరవం లేకుండా మాట్లాడుతుంటే మరి నాకెంత బాధ కలుగుతుంది?

(అంతరాయం)

*శ్రీ పి.జనార్ధనరెడ్డి:-* మీ గౌరవ సభ్యుడు మంచిగా మాట్లాడితే మీరు వచ్చే అవకాశం వుండదు.

*శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు:-* అధ్యక్షా, నేను అవినీతిని గురించి మొట్టమొదటి నుంచి ఈ హౌజ్‌లో మాట్లాడుతున్నాను. ఎవరు కరప్షన్‌కు పాల్పడినా వారిని స్పేర్ చేసేది లేదని స్పష్టంగా అనేక సందర్భాలలో చెప్పాను. అదే విధంగా ఈ హౌజ్‌లో కమల నాయుడు పైన ఎలిగేషన్స్ వస్తే నేను ఎంక్వైరీ చేసి ఎ.సి.బి.కి పంపించాను. ఎంక్వైరిలో ప్రూవ్ అయిన తరువాత రెగ్యులర్ ఎంక్వైరీకి ఆర్డర్ చేశాను. అయితే సక్సెసర్ గురించి ఆలోచించి కొంత ఆలస్యమైంది. కాని, అవసరమైతే కేరక్టర్

ఉండే వారిని తేవడం కోసం సీనియర్స్‌ను బైపాస్ చేసి ప్రమోషన్లు ఇచ్చి హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుగా నామినేట్ చేస్తున్నాము. నేను ఈ డెసిషన్ తీసుకున్నాను. ఆయనను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. వేరే అధికారిని ఆ పొజిషన్‌లో పెట్టాను. ఇతనిపైన కూడా రెగ్యులర్‌గా ఎ.సి.బి. ఎంక్వైరీ అవుతుంది. ఇతనిపైన ఇంకా కొన్ని ఎలిగేషనులున్నాయి. అవి కూడా ఎంక్వైరీ చేసి తప్పకుండా ఎవరు గిల్టీ అయినా సరే వారిని పనిష్ చేస్తానని తెలియజేసుకుంటున్నాను.

(అంతరాయం)

ఇప్పుడు మీరు చెబితే నేను చెయ్యాలా? నేను రిప్లయి చెప్పేది వినే పొజిషన్‌లో కూడా మీరు లేకపోతే, అది చాలా దారుణం. ఎక్కడ అవినీతి జరిగినా సరే, వారిని స్పేర్ చేసే పరిస్థితి లేదు. మీరు ఇక్కడ ప్రస్తావించడం మంచిదే కాని మరీ ఇదిగా ప్రజలు హర్షించరని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

**Mr. Speaker:-** This is a special mention.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అశోక్ గజపతిరాజా గారు అన్న మాటలు....

(తిరిగి అంతరాయం)

ఎప్పుడో ట్రాన్స్‌ఫర్ చేశామంటున్నారు. ఎప్పుడో ట్రాన్స్‌ఫర్ చేస్తే ఇప్పుడెందుకు అడుగుతాము. సర్, ముఖ్యమంత్రి గారు హౌజ్‌ను తప్పుదారి పట్టించారు. ముఖ్యమంత్రి గారికి చిత్తశుద్ధి వుంటే వెంటనే ఆ అధికారిని సస్పెండ్ చేయండి. మీకు ధైర్యం వుంటే అతనిని సస్పెండ్ చేయండి. వారికి కావలసిన వారికి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో నాటకాలు ఆడుతున్నారు.

*శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:-* జనార్ధనరెడ్డి గారు చెప్పినట్లు నేను ట్రాన్స్‌ఫర్ చేయడం, సస్పెండు చేయడం చెయ్యను. There is a procedure. ఒకవేళ అవినీతిపరులెవరైనా ఈయనను సపోర్టు చేసినా, వారిని కూడా సస్పెండు చేస్తాను. మీ ఆర్డర్‌పైన ట్రాన్స్‌ఫర్ చేయడం, సస్పెండ్ చేయడం జరగదు. There is a regular procedure. ప్రొసీజర్‌లో ఎస్టాబ్లిష్ అయితే, వారెవరైనా సరే, యాక్షన్ తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

***శ్రీ పి. జనార్ధనరెడ్డి:-*** **మీరు ఎవరి మీద యాక్షన్ తీసుకున్నారు? ముఖ్యమంత్రి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఈ హౌజ్‌ను తప్పుదారి పట్టిస్తున్నారు.**

**(అంతరాయం)**

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా....

**Mr. Speaker:- I am not allowing any one except Sri Baddam** Bal Reddy.

*శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్)*:- అధ్యక్షా, 18వ తారీఖు జూలై నాడు ఈ విషయం అసెంబ్లీలో చర్చించాము. మీరు ఆజ్ఞ ప్రకారం ఈ కమల నాయుడుపైన ఎంక్వైరీ పెట్టి 15 రోజులలో రిపోర్టు ఇవ్వమని చెప్పడం జరిగింది. ప్రిన్సిపాల్ కన్‌జర్వేటర్ కమలనాయుడుపై ఎంక్వైరీ చేసి 15 రోజులలో రిపోర్టు ఇవ్వమంటే, ఎ.సి.బి. వారు 2 నెలల తరువాత రిపోర్టు ఇవ్వడం జరిగింది. అతనిని సస్పెండు చేయలేదు, ట్రాన్స్‌ఫర్ చేయలేదు. మీరు జాప్యం ఎందుకు చేస్తున్నారు? ముఖ్యమంత్రి గారు డి.జి.పి. లెవెల్లో ప్రమోషన్ ఇచ్చానని చెబుతున్నారు. ఇక్కడ కూడా ఎవరైనా నీతి నిజాయితీపరులు ఫారెస్టు డిపార్టుమెంట్లో వుంటే, ప్రమోషను ఇవ్వండి. జాప్యం చేయడం తగదు. ఇతనిని ఇమ్మీడియట్‌గా సస్పెండ్ చేయమనండి. కోట్లాది రూపాయల అడవులను భక్షిస్తుంటే, అతనిని కాపాడతానంటే ఎట్లా? ఇది ఇంతకు ముందు కూడా అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఎంక్వైరీ అయిపోయింది. దీని మీద చర్య తీసుకోమని చెబుతున్నాను.

(అంతరాయం)

**Mr. Speaker:-** That subject is over. Please hear me. Do you want to discuss the Kamal Naidu issue for getting the agenda before you? What is this?

*శ్రీ పి. జనార్ధనరెడ్డి*:- 18 జూలైనాడు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఎ.సి.బి. వారిని రిపోర్టు ఇవ్వమన్నారు. వారు ఇవ్వలేదు. అవినీతిపరులకు, అధికారులకు ముఖ్యమంత్రి గారి అండ ఉంది.

(అంతరాయం)

**Mr. Speaker:-** You see the time also. I don't hear. Please excuse me. I don't hear. Please resume your seat. This is not the practice in the House. I have been in the House for the last 16 years.

(అంతరాయం)

11.10 ఉ.

*శ్రీ యం. కోదండరెడ్డి*:- ఇది శాసనసభ. సభలో ఇది ప్రాక్టీస్.

**Mr. Speaker:-** I know the procedure. I stick to the procedure. But, this is bad. What is this? You have made request for special mention and I have agreed. You have mentioned it. I have given the reply and the Government also replied.

*శ్రీ కె. లక్ష్మీ నారాయణ*:- ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా?

(అంతరాయం)

**Mr. Speaker:-** What is this? What more do you want? Do you allow other Members to speak or not? Please take your seats. I verify the records and if there is anything wrong I will ask the Member to

withdraw it. Why are you stalling the House in this way? Why are you wasting the time of the House? It is very bad. Please take your seats.I have been telling very often. You should have time consciousness. As a special mention you have mentioned it. I have replied and the Government replied. What more do you want?

శ్రీ డి. నాగేందర్:- వారు అన్న మాటలు రికార్డ్ నుండి తొలగించండి.

**Mr. Speaker:-** I told that I will verify the records. I will ask the Member to reply. Hereafter, I do not introduce this special mention issue. Pleas take your seats. Please co-operate with the Chair.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. అవినీతి జరుగుతోంది. ప్రభుత్వ ఆస్తులను రక్షించాలి.

**Mr Speaker:-** It may be good issue for you but I cannot wate the time. I have to exhaust the entire agenda posted for today. You should keep that in mind. If you lose anything in the agenda you are ressponsible.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మంచి విషయానికి ఏముంది? ఇందులో తప్పు ఏమి ఉంది? 15 రోజులకు రిపోర్ట్ పెడ్తామని అన్నారు. పెట్టలేదు. ప్రభుత్వం చేసిన తప్పు పనులకు నిలదీస్తున్నాము.

(అంతరాయం)

**Mr. Speaker:-** Please hear me. It may be a good issue for you, But I cannot waste the time of the House because we have to complete the agenda of today. Please take your seats. Please co-operate with the Chiar.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మిమ్ములను ప్రత్యేకంగా ఒక స్పెషల్ మెన్షన్ అడిగాము. ఖమ్మం పట్టణంలో త్రాగునీరు బదులు మురుగునీరు సప్లయి చేస్తున్నారని ఆందోళనచెందుతూ అనేక పత్రికలు ఈ విషయ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వ్రాశారు. రాత్రి 'ఈ' టివిలో చూసాను. అందుకే తమరి ఛాంబర్స్‌లో కలుసుకుని స్పెషల్ మెన్షన్‌కి అడిగాము. ఈనాడు పత్రికలో 'కాలుష్యపు నీటి కోరల్లో ఖమ్మం' అనీ, ఒక లక్ష మందికి ఆరోగ్యానికి సంబంధించి భంగకరమయిన అంశం అని వచ్చింది. "మున్నేరులో కలుస్తున్న జీవనగంగ" అని ఆంధ్రజ్యోతిలో వచ్చింది. ఖమ్మం 3వ టౌన్ దుస్థితి అని వచ్చింది. ఆంధ్రప్రభలో 'వైతరిణి నీరే ఖమ్మం ప్రజలకు పన్నీరని" వచ్చింది. ఆంధ్రభూమిలో 'ఖమ్మం జిల్లాకి మురికినీరే మంచినీరని' వచ్చింది. ఒక అంశాన్ని మున్సిపల్ శాఖామాత్యుల వారి దృష్టికి తీసుకువస్తున్నాను. 1939లో నిజాం

ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లాలో 20,000 మంది ఉన్నప్పుడు ఫిల్టర్ బెడ్ కట్టారు. ఇప్పుడు రెండు లక్షల మంది ఉన్నారు. తరువాత ఒక ఫిల్టర్ బెడ్ 20,00,000 గ్యాలన్లకు సరిపడా కట్టారు. ఖమ్మంలో త్రీ టౌన్ పోలీసుస్టేషన్ ఏరియా ఉంది. కాని పాత పట్టణంలో 1939లో కట్టిన పంపింగ్ వెల్ పనిచేయకపోవడం వల్ల మురుగునీరు రావడం వల్ల సరాసరి త్రీ టౌన్ ఏరియాకి 'రా వాటర్' సప్లయి అవుతోంది. దాదాపు 80,000 మందికి సంబంధించిన అంశం. దీనిని బాగు చేయడం కోసం రు. 1,42,00,000/-లతో న్యూ ఫిల్టర్ బెడ్ కొరకు ఉత్తర్వు ఇచ్చారు. ఇప్పుడు త్రీ టౌన్ ఏరియాలో రా వాటర్ సప్లయి చేస్తున్నారు. ఇప్పుడు అది కవర్ కాకుండా టెండర్స్ పిలుస్తున్నారు. ఖమ్మం ప్రజలంతా ఆందోళన చెందుతున్నారు. పౌర సమితుల ఆధ్వర్యంలో తీవ్రమయిన ఆందోళన చెందుతున్నారు. క్యాసెట్స్ పంపారు. తమరికి పంపుతాను. మంత్రి గారికి వినతిపత్రాన్ని ఇవ్వడానికి వారంతా వచ్చారు. ఈ విషయంలో సంప్రదించవలసిందిగా కోరుతున్నాను. దీనికి కావలసిన టెండర్స్ రేపు పిలుస్తున్నారు. త్రీ టౌన్ ఏరియాలోరా వాటర్ సప్లయి చేయకుండా మంచినీటిని సప్లయి చేయడానికి గాను రీ-షెడ్యూలు చేసి టెండర్‌ను పిలిచినట్లయితే బాగుంటుంది. దయచేసి ఈ విషయాన్ని మంత్రి గారు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. రికార్డ్స్ అన్నీ తమరికి పంపుతాను.

*శ్రీ టి. సీతారాం:-* వారు చెప్పినది కరెక్ట్. 60 సంవత్సరాల క్రిందటి ఫిల్టర్ బెడ్స్. పువ్వాడ నాగేశ్వరరావు గారి రిప్రజెంటేషన్ వచ్చింది. 70,000 మందికి సంబంధించింది. రు. 1,42,00,000లతో ఫిల్టర్ బెడ్ కన్‌స్ట్రక్షన్ కోసం శాంక్షన్ చేశాము. డబ్బులు చాలకపోతే ఎస్టిమేట్ అనౌన్స్ చేసి 3 టౌన్ ఏరియా కూడా ఇంక్లూడ్ అయేటట్లు పిలువబడే టెండర్స్‌లో జాగ్రత్త తీసుకుంటాము.

*శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:-* అధ్యక్షా, ఇది ఫైనాన్స్ మినిస్టర్‌కి సంబంధించింది. 27-9-96న ఈ హౌజ్‌లో నేను డైరెక్టర్, లోకల్ ఫండ్ ఆడిట్ గురించి ప్రస్తావించాను. ఎ.సి.బి. రైడ్ చేసింది. అప్పుడు రు. 26 లక్షలు అంతే కాకుండా హైదరాబాదు, సూర్యాపేటలో స్థిరాస్థులు ఉన్నట్లు కనుగొన్నారు. ఎ.సి.బి. వారు వాటిని సీజ్ చేయడం జరిగింది. ఆనాడు హౌజ్‌లో జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తితే అశోక గజపతిరాజు అష్యూరెన్స్ ఇచ్చారు. షార్ట్‌లీ సస్పెండ్ చేస్తామన్నారు. ఇప్పటికి 3 నెలలు అయ్యింది. ఏ చర్యా తీసుకోలేదు. సస్పెండు కాకుంటే ట్రాన్స్‌ఫర్ అయినా చేయాలి. ఎ.సి.బి. వారు రైడ్ చేసి పట్టుబడిన వారిని సస్పెండ్ చేస్తారు. అప్పుడు హౌజ్‌లో సస్పెండ్ చేస్తామన్నారు. ట్రాన్స్‌ఫర్ కూడా చేయలేదు. నీతి నిజాయితీగా పని చేస్తామని ఇప్పుడే అన్నారు. 3 నెలల నుండి సస్పెండ్ చేయకుండా కనీసం ట్రాన్స్‌ఫర్ అయినా చేయకుండా ఉన్నారు. ఫైనాన్స్ మినిస్టర్ హౌజ్‌లో అష్యూరెన్స్ ఇచ్చారు, అయినా కూడా చర్య తీసుకోకపోతే ఎలా? జనం ఏమి అనుకుంటారు? చెప్పమనండి.

**Sri P.Ashok Gajapthi Raju:-** If he sits down and co-operates by following Parliamentary Practice I will answer. Sir, it is true that the Hon'ble Member has brought it to our notice. We are not protecting

any dishonest officer. As per the law of the land and as per the rules we will take action.

11.20 ఉ. *శ్రీ ఎన్. రాఘవరెడ్డి:-* హైదరాబాద్ పట్టణంలో గత రెండు మాసములుగా పంచదార, పామోలిన్ ఆయిల్ రేషన్ షాప్స్ ద్వారా లభ్యం కావడం లేదు. ప్రజలు చాలా ఇబ్బందులకు గురై బ్లాక్‌లో కొనుక్కోవాల్సిన పరిస్థితులు కనిపిస్తూ ఉన్నాయి. ప్రభుత్వం ఈ సరుకులను ఎందుకు సప్లయి చేయలేకపోతోంది? దయచేసి పౌర సరఫరాల శాఖ మంత్రి గారు స్పందించి వెంటనే ఆ సరకులను అందించడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

**Sri P.Ashok Gajapathi Raju:-** Sir, we made a note of what the Hon'ble memebr has said. Definitely, we will look into the matter. There is no shortage of sugar in our country.

## అర్జీల సమర్పణ

**Mr. Speaker:-** Now, Petitions.

*శ్రీ పి. రామయ్య (నిడమోలు):-* అధ్యక్షా, సమాజములో వికలాంగులు చాలా దయనీయమైన స్థితిలో ఉన్నారు. వారి సంక్షేమం కోసం వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ పెట్టడం జరిగింది. దానికి ఒక విధానం లేదు. దానిని కొంత కొంతగా డబ్బులు ఇస్తున్నారు. ఆ ఇచ్చిన సొమ్ము అధికారుల జీతభత్యాలకే సరిపోతోంది. అందులో పనిచేసే 689 మందికి జీతాలు లేవు. ఈ కార్పొరేషన్‌కి ఒక పాలసీ ఉండాలి. పాలసీ ప్యాట్రన్ అసలే లేదు. చాక్‌పీస్ తయారీ, ఆర్టిఫిషియల్ లింబ్స్, బ్రెయిలీ లాంగ్వేజ్ బుక్స్, వాకింగ్ స్టిక్స్ తదితరాలలో శిక్షణ ఇస్తే మంచిది. ఒకే పాలసీ చేస్తే మంచిది. వర్కింగ్ కాపిటల్ ఇస్తే మెయిన్‌టెన్ చేయగలమని వారు చెపుతున్నారు. ప్రభుత్వం వెంటనే వర్కింగ్ క్యాపిటల్ మంజూరు చేసి 689 మందికి జీతాలు ఇవ్వాల్సిందిగా కోరుతూ, ఈ పిటీషన్‌ని సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

*శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):-* అధ్యక్షా, రాష్ట్రంలో గుట్కా, పాన్ పరాగ్ తదితరాలు ప్రజలు సేవించడం నోటి క్యాన్సర్ వచ్చి చాలా మంది బాధపడుతున్నారు. విజయవాడలో శ్రీ గోవింద్ అనే అతను చనిపోవడం కూడా జరిగింది. ఈ గుట్కా, పాన్‌పరాగ్ తదితరాలను నిషేధించాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి పంపడం జరిగింది)

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, రాష్ట్రంలోని వివిధ జైళ్లలో ప్రత్యేకంగా వరంగల్ జైలులో దాదాపు 10 సంవత్సరాల నుంచి శిక్ష అనుభవిస్తున్న వారు ఉన్నారు. గతంలో పువ్వాడ నాగేశ్వరరావు గారు, నేను వెళ్లి చూసి రావడం జరిగింది. సంక్రాంతి కానుకగా ఖైదీలకు శిక్ష తగ్గించి విడుదల చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి పంపడం జరిగింది)

*డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి (మైదుకూరు)*:- అధ్యక్షా ఈ పిటీషన్ వైద్య, ఆరోగ్య శాఖకి సంబంధించింది. గత 8 మాసముల నుంచి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పై చాలా అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఆయన పేరు వినయ్ బాబు. ఆయన ప్రస్తుతం అడిషనల్ చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన గతంలో సివిల్ సర్జన్‌గా గాంధీ ఆసుపత్రిలో పని చేసినప్పుడు సబ్ స్టాండర్డ్ ఐ.వి. ఫ్లూయిడ్స్ తెప్పించగా సస్పెండ్ చేయడం జరిగింది. ఇతను ప్రస్తుతం ముఖ్యమంత్రి గారి ఒ.ఎస్.డి. బంధువునని చెప్పుకొంటూ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శాఖలో అవినీతి కార్యకలాపాలు సాగిస్తున్నాడు. డైరెక్టర్ పోస్టుని చాలా రోజుల నుంచి ఎందుకు భర్తీ చేయడం లేదో అర్థం కావడం లేదు. గౌరవ లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారు కూడా శ్రీ మెట్ల సత్యనారాయణ రావు గార్కి ఒక లేఖ వ్రాశారు. ఆ పోస్టు భర్తీ విషయమై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను.

(పిటీషన్‌ని అధ్యక్షుల వారికి అందజేయడం జరిగింది)

**Mr. Speaker:-** You send the petition please. We will examine it in terms of the rules.

*శ్రీ ఎస్. వెంకట వీరయ్య:-* అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో విలేజ్ వర్కర్స్‌కి జీతాలు ఇవ్వకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ పైన...

మిస్టర్ స్పీకర్:- పిటీషన్ పంపండి.

(పిటిషన్స్ అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

*శ్రీ కె. రామకృష్ణ (అనంతపురం)*:- అధ్యక్షా, అనంతపురం జిల్లాలోని మండల కార్యాలయాల ఎదుట ఈరోజు రైతులు ధర్నాలు చేస్తున్నారు. గత అక్టోబరు మాసంలో కురిసిన భారీ వర్షాల వల్ల 17 లక్షల ఎకరాలలో వేసిన వేరుశనగ పంట నాశనమైపోయింది. చెరువులు తెగిపోయాయి. అనంతపురం జిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించి, చెరువులకు మరమ్మత్తులు చేయించాలి.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

*శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)*:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో పాలకీడు గ్రామంలో 1982వ సంవత్సరం నుంచి మినిమం నీడ్స్ ప్రోగ్రాం ఉంది. ఆరోగ్య ఉప కేంద్రం మంజూరు చేసినప్పటికీ ఇంత వరకు కావలసిన నిధులు కేటాయించలేదు. ఆ స్థలాన్ని వేరే వారు స్వాధీనం చేసుకొంటున్నారు.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి పంపడం జరిగింది)

*శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి)*:- అధ్యక్షా, ఇది సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కి సంబంధించింది. ఈ మార్కెట్ యార్డులో పని చేస్తున్న కార్మికులకు 1985వ

సంవత్సరంలో నిర్ణయించిన వేతనాలకే ఇప్పటికీ వీరు పని చేస్తున్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకొని వీరికి వేతనాలు పెంచాలి.

(2) రాష్ట్ర వ్యాప్తముగా మార్కెట్ యార్డులు ఉన్నా అవి నిర్వీర్యంగా ఉన్నాయి. వాటిల్లో కొనుగోళ్లు అమ్మకాలు జరగడం లేదు. కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నప్పటికీ ఇవి సక్రమంగా పని చేయడం లేదు. డబ్బు దుర్వినియోగం అవుతోంది. అవి సక్రమంగా ఖర్చు పెట్టాలని తెలియజేస్తున్నాను. మార్కెటింగ్ మంత్రి గారు సభలో ఉండే బాగుండేది.

(పిటీషన్స్‌ను అధ్యక్షుల వారికి అందజేయడం జరిగింది.)

*మిస్టర్ స్పీకర్:-* మీరిచ్చే పిటీషన్స్ మంత్రి గార్కి వెళ్ళవు. If I order they will go to the Petitions Committee. They do not go to the Minster. If the petition is not in accordance with the rules, I will reject the petition and return to you. If they are in accordance with the rules they will be sent to the Petitions committee.

*శ్రీ ఎం. ఎ. గఫూర్:-* లిడ్ క్యాప్ ఆఫీసర్ అసోసియేషన్ వారు శాసనసభకి ఒక పిటీషన్ పెట్టుకొన్నారు. ఈ మధ్య కాలంలో ఈ సంస్థను సక్రమంగా నడవకపోవడం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. ప్రభుత్వం పాలసీ మార్పు చేస్తే లాభాలలో నడిపించుకుంటామని, దీనికి ఒక బిల్లు చేయాలని వారు ఒక పిటీషన్‌ను పంపించారు.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి పంపడం జరిగింది).

*శ్రీ కె. బాపిరాజు:-* అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కో-ఆపరేటివ్ ఎంప్లాయిస్ తరపున అందజేసిన పిటిషన్. ఇందులో పని చేసే వారికి గత ఆరు మాసముల నుండి జీతాలు ఇవ్వడం లేదు. వారు నిరాహార దీక్షలు చేస్తున్నారు. వారికి జీతాలు ఇప్పించాల్సిందిగా ఈ పిటీషన్ ద్వారా కోరుతున్నాను.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి అందజేయడం జరిగింది.)

11.30 ఉ.

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:-* అధ్యక్షా, ఇది ప్రివిలేజ్‌కు సంబంధించింది. శాసనసభ జరుగుతున్నప్పుడు శాసనసభ ఆవరణలో ప్రభుత్వం అఫిషియల్స్ మీటింగ్స్ కొన్ని ప్రాజెక్టులకు సంబంధించినవి జరిగాయి. అయితే వాటికి ఆయా జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులను ఆహ్వానించకుండా నిర్వహించడం శోచనీయం. నిన్న ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి రెండు సమావేశాలు జరిగాయి. ఒకటి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌కు సంబంధించింది, మరోటి శ్రీరాంసాగర్ వరద కాలువ గురించి. నన్ను ఈ మీటింగ్స్‌కు ఆహ్వానించలేదు. పేపర్లలో చదివి మా జిల్లాకు సంబంధించిన చర్చలు జరిగాయని, నిర్ణయాలు తీసుకోబడ్డాయనీ తెలుసుకోవడం జరిగింది. నేను మీ ద్వారా ఇరిగేషన్ మంత్రి గారికి తెలియజేసేది ఏమిటంటే ప్రాజెక్టులకు సంబంధించి అఫిషియల్ మీటింగ్స్‌లో పాల్గొనే హక్కు నాకు వుంది. మరి మా జిల్లా ప్రాజెక్టుల విషయం మాట్లాడేప్పుడు ఇరిగేషన్ డిపార్టుమెంటు

వారు నన్ను ఎందుకు ఆహ్వానించలేదో నాకు అర్థం కావడం లేదు. ఇక మీదటైనా ఆహ్వానించే విధంగా చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

*శ్రీ ఎ.జె.వి. బుచ్చి మహేశ్వరరావు:-* కోనసీమ ప్రాంతానికి చెందిన అంశమండీ. 50 లక్షల కొబ్బరి చెట్లు పాడైపోయి దాదాపు 33 వేల మంది కార్మికులు నిరాధారులై వున్నారు. వారు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వపరంగా వారకి డి.ఆర్.డి.ఎ. ద్వారా లోన్స్ యిప్పించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. వారు తమను కలుసుకోవాలని యిక్కడకు వచ్చి వున్నారు. వారికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్ అధ్యక్షుల వారికి అందజేశారు.)

*శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):-* అధ్యక్షా, చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఒక హెల్త్ వర్కరుకు సంబంధించిన విషయమిది. అక్కడ ఒక హెల్త్ వర్కర్ ప్రభుత్వాన్ని మోసం చేసి, చనిపోయిన ఆడవారి ఫోటోలను దరఖాస్తులపై అతికించి, దానిమీద తన బంధువుల పేర్లు వ్రాసి, వేరే జిల్లాలకు చెందిన వారి పేర్లతో దాదాపు 10 ఇళ్లు తీసుకున్నాడు. దీనిని మండల రెవిన్యూ ఆఫీసరు, హౌసింగ్ వాళ్లు దానిని యదార్థమని సర్టిపై చేశారు. అతనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను అధ్యక్షుల వారికి అందజేశారు.)

*శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):-* నల్గొండ ఒ.సి.టి.ఎల్. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించని విషయం. అందులోని 75 మంది కార్మికులను యాజమాన్యం తొలగించింది. ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి తిరిగి ఉపాధి కల్పించమని ఆదేశాలు యిచ్చినా వారిని తీసుకోవడం లేదు. యాజమాన్యపు మొండి వైఖరిని మార్చి బాధిత కార్మికులకు ఉద్యోగాలను ఆయాజమాన్యం చేత యిప్పించవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను అధ్యక్షుల వారికి అందజేయడం జరిగింది.)

*శ్రీ కె. బొజ్జి:-* ఏజెన్సీ ఏరియాలకు సంబంధించిన విషయం. అధ్యక్షా, ఇక్కడ 27 డాక్టర్స్ పోస్టులు ఖాళీలు వున్నాయి. డాక్టర్స్‌కు ట్రైనింగ్ యిస్తున్నాం అంటున్నారు. ఖాళీలను భర్తీ చేస్తాం అంటున్నారు. మా నియోజకవర్గంలో 8 మండలాలకు 27 పోస్టులు డాక్టర్స్‌వి ఖాళీగా వున్నాయి. వాటిని త్వరగా భర్తీ చేసి ఏజన్సీ ఏరియాలలోని అమాయక ప్రజలను ఆదుకోవలసిందిగా తమ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

(పిటిషన్‌ను అధ్యక్షుల వారికి అందజేశారు)

*శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు):-* అధ్యక్షా, ఇది సెకండరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయం. చిత్తూరు జిల్లాలో దాదాపు 350 మందికి ప్రమోషన్స్ రావడం ద్వారా 350 పోస్టులు వెకేట్ అయ్యాయి. అలాగే ఓ.బి.బి. క్రింద టీచర్స్‌వి 500 పోస్టులు శాంక్షన్ అయ్యాయి. టీచర్స్ ప్యానల్‌లో వున్నారు. మొత్తం

850 పోస్టులు ఖాళీలు వున్నాయి. ప్యానల్‌లో వున్న వారికే టీచర్స్ పోస్టులు యివ్వాలని వారు నిరాహార దీక్ష చేస్తున్నారు. నేను డి. ఓ. లెటర్‌తో బాటు పిటీషన్ పంపిస్తున్నాను. ఆ ఉద్యోగాలు ప్యానల్‌లో వున్న వారికే యివ్వాల్సిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ అధ్యక్షుల వారికి అందచేశారు)

Announcement

**Mr. Speaker:-** I am to announce to the House that a working Lunch has been arranged to all the Hon'ble Memebrs at 1.30 p.m. toady. i.e., on 12th December 1996, by the side of Committee Hall No. 1 in the Assembly Building.

All the Members are requested to participate in the Lunch.

# రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము

## కడప జిల్లా జమ్మలమడుగు పోలీసు స్టేషన్ లాకప్‌లో మృతిని గూర్చి.

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):-* లక్కిరెడ్డిపల్లి, జమ్మలమడుగు పోలీసుస్టేషన్‌లో జరిగిన లాకప్ డెత్‌కు సంబంధించిన విషయం. అక్కడ పోలీసులతో కలసి డాక్టర్లు పోస్టుమార్టం రిపోర్టులు యివ్వడం జరుగుతోంది. ఇది చాలా అన్యాయం. కడప జిల్లాలో రాజ్యాంగ బద్ధంగా పోలీసులకు వ్యతిరేకంగా పార్లమెంటు ఎన్నికలు అయిపోయిన తరువాత మా పార్టీ ఆదేశాల మేరకు నిరశన ప్రదర్శనలు తెలుపుకుంటున్నాము. ఆ ధర్నాను కూడా అక్కడ పోలీసులు జరుపుకోనీయడం లేదు. ధర్నాలో ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.టి.సి.లు, జడ్.పి.టి.సి.లు, మండల ప్రెసిడెంట్ తదితరులు 20, 30 మంది వుండటం జరిగింది. ఈ 20, 30 మందిని వందలాది మంది పోలీసులు చుటుముట్టి లాఠీచార్జ్ చేయడం, అరెస్టు చేయడం చేస్తున్నారు. అంతే కాకుండా మా కడప జిల్లా ఎస్.పి. గారిపై 10 హెబియస్ కార్పస్ పిటిషన్స్ కూడా పెట్టారు. ఇది కడప జిల్లా చరిత్రలోనే మొదటిది. బ్రిటీష్ పీరియడ్‌లోనూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఎప్పుడూ ఇన్ని ఎన్‌కౌంటర్లు, లాకప్ డెత్స్ జరగలేదు. చదువురాని వారు ఏవో గొడవలు పడి పోలీసు స్టేషన్స్‌కు వస్తే అక్కడ వారిని విపరీతంగా చిత్రహింసలు పెడుతున్నారు. అంతే గాకుండా...

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* అధ్యక్షా, నిన్న గౌరవ సభ్యులు ఒక విషయంపై 304 యిచ్చారు. దానిపై కొంతవరకు డిస్కస్ చేయడం జరిగింది. ఈరోజు దానికి సమాధానం చెప్పవలసి వుంది. మరి వారు దేనిని గురించి మాట్లాడుతూ వున్నారో తెలియదు. అది పిటిషనా? జనరలా? అనవసరమై వాటిని...

**Mr. Speaker (To Sri N.Varadarajulu Redyy):-** Take one minute time. Please confine to 304 only. There are two 304 matters. Please cooperae.

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:-* లాకప్ డెత్స్ గురించి, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు గూర్చి తెలుపుతున్నాను. వారు ఆటవికంగా వ్యవహరిస్తున్నారు. వరద బాధితుల కోసం 40 లక్షల రూపాయలు వసూలు చేశామని పేపర్లో వారు వేశారు. ఎక్కడైనా పోలీసులు డబ్బు వసూలు చేశారా? ఏవో చిన్న చిన్న గొడవలతో పోలీసుల దాకా వచ్చిన వారిని బంధించి వారి నుంచి డబ్బులు తీసుకోవడం లేకపోతే, చిత్రహింసలకు గురిచేయడం చేస్తున్నారు. అలాగే చిన్న చిన్న నేరాలు చేసిన వ్యక్తుల ఇళ్లకు రాత్రులలో వెళ్లి ఆడవారిని తీసుకురావడం వంటి పరిస్థితులున్నాయి. ఈ లక్కిరెడ్డిపల్లి, జమ్మలమడుగు లాకప్‌డెత్స్ గురించి సిటీ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని కోరుతున్నాను.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* లక్కిరెడ్డిపల్లి మండలం, పైడిళ్లపల్లి గ్రామ శివారు రాచపల్లి నివాసి, పీరన్ సాహెబ్ కుమారుడు, షేక్ సమీర్‌వలి, రాచపల్లి గ్రామానికి చెందిన బి. గంగిశెట్టి హత్యకు సంబంధించి లక్కిరెడ్డిపల్లి పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 302 సెక్షను క్రింద నేరం నెం.90/96లో నిందితుడు. 24-11-96 తేదీన పై కేసుకు సంబంధించి, తన సోదరుడు, షేక్ మెహబూబ్ బాషాతో కలిసి ఆయన లక్కిరెడ్డిపల్లికి వచ్చారు. ఈ కేసులో ప్రమేయం వున్నందున, షేక్ సమీర్ వలి తన జీవితంపై విరక్తి చెంది, పురుగుల మందు తాగి లక్కిరెడ్డిపల్లి పోస్టాఫీసు వద్ద పడిపోయారు. వెంటనే, ఆయన సోదరుడు, షేక్ మహబూబ్ బాషా ఆయనను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్లి, ప్రథమ చికిత్సను చేయించిన పిదప, రాయచోటిలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఆయనను తీసుకుని వెళ్ళారు. షేక్ సమీర్ వలి సాయంత్రం 5 గంటలకు చనిపోయారు. పిమ్మట మహబూబ్ బాషా, తన గ్రామానికి వెళ్ళి పైడిళ్లపల్లి వి.ఏ.ఓ.కు ఒక రిపోర్టు ఇచ్చారు. వి.ఏ.ఓ. కవరింగు లెటరుతోపాటు, ఆ రిపోర్టును తదుపరి చర్య తీసుకునేందుకుగాను లక్కిరెడ్డిపల్లి పోలీసు స్టేషనుకు పంపారు. ఆ రిపోర్టుపై, సి.ఆర్.పి.సి. 174 సెక్షను క్రింద నేరం.నెం.92/96గా ఒక కేసును నమోదు చేసుకోవడం జరిగింది. 25-11-96 తేదీన ఆ మృతదేహంపై రాయచోటి ఎం.ఆర్.ఓ. శవపంచాయతీని నిర్వహించారు. రాయచోటిలో ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యాధికారులు శవ పరీక్షను కూడా నిర్వహించారు. మృతుని శరీరంపై గుర్తుపట్టగల గాయాలు ఏవీలేవని వారు కనుగొన్నారు. విసెరాను భద్రపరచి, రసాయన విశ్లేషణ కోసం పంపడమయింది. కడప రెవిన్యూ డివిజనలు అధికారిచే మెజిస్టీరియల్ విచారణను జరుపవలసిందిగా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

మరో సంఘటన అంటే జమ్మలమడుగు పోలీసు స్టేషనులో లాకప్ మరణం గురించి, జమ్మలమడుగు పోలీసు స్టేషన్‌లో ఐ.పి.సి. 374 సెక్షన్ క్రింద నేరం నెం.112/96 లోని ఒక దొంగతనం కేసుకు సంబంధించి ప్రొద్దుటూరు పట్టణం నివాసి, మల్లికార్జునశెట్టి కుమారుడు, వెంకథార వేణుగోపాల్‌ను 29-11-96 తేదీ

సాయంత్రం 6 గంటల 15 నిముషాలకు అరెస్టు చేయడమయింది. శ్రీ వి.వేణుగోపాల్, పోలీసు స్టేషన్‌లోని ప్రాపర్టీ గదిలో ఉంచిన పురుగుల మందును తాగాడు. వెనువెంటనే ఆయనను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆయన అదేరోజు రాత్రి 7 గంటల 5 నిముషాలకు మృతిచెందారు. జమ్మలమడుగు రెవిన్యూ డివిజనలు అధికారి, 30-11-96 తేదీన శవపంచాయితీని నిర్వహించారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యాధికారి శవపరీక్షను నిర్వహించారు. మృతుని శరీరంపైన లేదా లోపల గాయాలు ఏవీ లేవని వైద్యాధికారి అభిప్రాయపడ్డారు. రసాయన విశ్లేషణ కోసం పంపడమయింది. ఆ నివేదిక అందవలసి వుంది. నిందితుని యొక్క ఇన్‌చార్జి సెంట్రీ, పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ నిర్లక్ష్యం వల్ల నిందితుడు పోలీసు స్టేషన్‌లోని పురుగుల మందును పొందగలిగినందున, విచారణ పెండింగులో వుండగా వారిని సర్వీసు నుంచి సస్పెండు చేయడమైంది. కడప జిల్లా రెవిన్యూ అధికారి మెజిస్టీరియల్ విచారణ జరుపవలసిందిగా కడప కలెక్టరు - జిల్లా మెజిస్ట్రేటు ఉత్తరువు చేశారు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా వివరంగా చెప్పారు. ప్రధానంగా చూసినట్లయితే ఎస్.పి. మీద కొన్ని ఆరోపణలు కూడా చేయడం జరిగింది. ఈ ఎస్.పి. జిల్లాకు వచ్చిన తరువాత శాంతిభద్రతల పరిస్థితి బాగా ఉన్నది. ఆ జిల్లా ప్రజలకుబాగా తెలుసు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎస్.పి. గారు వచ్చిన తరువాత అన్నిరకాల నేరాలు బాగా తగ్గిపోయాయి. ఫ్యాక్షన్ క్రైము 60 శాతం తగ్గింది. తుపాకులు, రైఫిల్సు, పిస్టల్సు ఇప్పటివరకు 364 వరకు సీజ్ చేయడం జరిగింది. రాయలసీమ ప్రాంతంలో ముఠా తగాదాలు రోజురోజుకు ఎక్కువ అయిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అవి అన్నీ అరికట్టడం కోసం ప్రభుత్వం కృషిచేస్తున్న సంగతి మీ అందరికి తెలుసు. ఈరోజు కేవలం ఒక పార్టీకి సంబంధించిన నాయకులని కాదు. ఈరోజు వాస్తవానికి ఏ పార్టీకి సంబంధించిన, వర్గానికి సంబంధించిన, ముఠా తగాదాలతో సంబంధాలు ఉన్నవారే కాదు అన్ని పార్టీలకు సంబంధించిన వాళ్ల మీద కేసులు బుక్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అని కాదు, తెలుగుదేశం పార్టీ అని కాదు ఎవ్వరైనప్పటికి కూడా వాళ్లమీద కేసులు బుక్ చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడడం కోసం పనిచేస్తున్న ఎస్.పి. మీద కేవలం వాళ్ల మాటలు, ఆటలు సాగడంలేదనే దురుద్దేశ్యంతోటి ఆరోపణలు చేస్తున్నారు తప్ప అంతకంటే ఎక్కువ లేదు. వెపన్సు కూడా అన్నిపార్టీల వారి దగ్గర దొరికినాయి. ఈరోజు ప్రజలు హర్షాన్ని వెలిబుచ్చుతున్న సందర్భంలో కావాలని ఆరోపణలు చేస్తున్నారు తప్ప అంతకంటే ఎక్కువ లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రెండు సంఘటనలకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుంది. వాస్తవాలను ఈరోజు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది అని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

***శ్రీ జి. ద్వారకానాథరెడ్డి (లక్కిరెడ్డిపల్లి):-*** లక్కిరెడ్డిపల్లి మండలంలో గంగిశెట్టి అనే వ్యక్తి 14-11-96 నాడు హత్య చేయబడ్డాడు. హత్య కేసులో నిందితుడైన షేక్ సమీర్‌వలి 14-11-96 పోలీసు స్టేషనుకు తీసుకురావడం జరిగింది. అక్కడ

ఆయనను 14వ తేదీ నుంచి 24 వరకు కేసుకు సంబంధించిన కొన్ని వివరాలు అడగడం జరిగింది. ఈ 10 రోజాల మధ్యలో స్టేషనుకు, ఇంటికి మామూలుగా తిరుగుతూ వస్తున్నాడు. మాజీ మంత్రి శ్రీ రాజగోపాలరెడ్డిగారు పోలీసు స్టేషనుకు వెళ్లి ఆయనను వదలిపెట్టమని అధికారుల మీద ఒత్తిడి తీసుకురావడం, అందుకు అధికారులు ఒప్పుకోవడం జరిగింది. 24-11-96 రోజాన మళ్లీ హత్యకు సంబంధించి కొన్ని విషయాలు సేకరించడం కోసం షేక్ సమీర్‌వలిని స్టేషనుకు పిలిచి కొన్ని వివరాలు అడగడం, పూర్తిగా వివరాలు అందినాయి కాబట్టి తాను కేసులో నిందితుడని తెలిసిపోయింది. పోస్టాఫీసు ఎదురుగా పోయి వాళ్ల బ్రదర్ చేత పురుగుల మందు తెప్పించుకొని అక్కడే త్రాగి అక్కడే చనిపోవడం జరిగింది. శ్రీ రాజగోపాలరెడ్డి గారికి వ్యక్తిగత సంబంధాలు ఉన్నాయి కాబట్టి ముద్దాయిలను తీసుకుపోయి తన ఇంటిలో పెట్టుకొంటే పోలీసు అధికారులు పోయి తీసుకురావడం జరిగింది. ఎస్.పి. ని పోలీసు సిబ్బందిని అనవసరంగా విమర్శించడం జరుగుతూ వున్నది.

*డాక్టర్ డి. ఎల్. రవీంద్రారెడ్డి:-* అధ్యక్షా, ఎక్కడ పొరపాటు జరిగిందో నాకు తెలియదు. దాంట్లో స్పెసిఫిక్‌గా 'Beating of Harijan Homeguard by the Inspector of Police, Mydukoor' అని వుంది.

శ్రీ పాపయ్య అనే హోంగార్డు స్టేషన్ ప్రక్కనే ఉన్న లాడ్జిలో జూదం ఆడుతున్నారని ఎస్.పి. గారికి చెప్పినందుకు గాను నడివీధిలో డ్యూటీలో ఉండగా ఇన్‌స్పెక్టరు చావబాదాడు. కులం పేరుతో తిట్టాడు, చట్టం తన పని తాను చేసుకుపోతుందని శ్రీ మాధవరెడ్డిగారు, ముఖ్యమంత్రిగారు చెబుతూ ఉంటారు. ఈ విషయంలో చట్టం తన పని ఎందుకు చేయలేదు? ఎక్యూజ్డు ఇన్‌స్పెక్టరును ఎందుకు అరెస్టు చేయలేదు. ఎందుకు కాంప్లసెంటుగా ఉన్నారు? కడవ జిల్లాలో జరుగుతున్న అత్యాచారాలు, లాకప్ డెత్స్ ఆయన డిఫైన్ చేసుకొన్నారు. ప్రభుత్వానికి ఏమైనా సి.బి.ఐ. ఎంక్వైరీ వేసే ఆలోచన ఉన్నదా? స్పెసిఫిక్‌గా దయచేసి చెప్పాలి. పోలీసు వారి అట్రాసిటీస్ హరిజన హోంగార్డును కొట్టిన వివరాలు అన్నీ పత్రికల్లో ఉన్నాయి. హోంమంత్రిగారు చదివి పోలీసుల పనితీరును, ఎంత చక్కగా పనిచేస్తున్నారో దయచేసి చూడమని కోరుతున్నాను.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* అధ్యక్షా, గౌరవ సభ్యులు 304లో వాస్తవానికి ఏమి వేశారో నాకు అర్థం కావడంలేదు. స్పీకర్‌గారి ఆదేశాలు ఏదైనా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఎందుకంటే ఒకటే 304లో 4, 5 అడిగారు. ఒకటి లాకప్ డెత్, రెండు సూసైడ్ చేసుకొన్నది, మూడు హోంగార్డు, నాలుగు ఎన్‌కౌంటర్.

**Mr. Speaker:-** We have posted only one issue, i.e., Lock-up death in Jammalamadugu...

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* అధ్యక్షా, రెండు ఉన్నాయి రెండింటికి సమాధానం చెప్పాను. కడవ జిల్లాలో జరిగిన సంఘటన గురించి జుడిషియల్ ఎంక్వైరీ అన్నారు అది ఏమీ అవసరంలేదు. శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసు డిపార్టుమెంటు

బాగా పనిచేస్తుంది. ఈరోజు ప్రజలందరూ హర్షాన్ని వెలిబుచ్చుతున్నారు, దానిని గుర్తుంచుకోవాలి.

**Mr. Speaker:-** I am once again repeating that.

*శ్రీ ఐ. మాధవరెడ్డి:-* అధ్యక్షా, జుడిషియల్ ఎంక్వైరీ ఏమీ అవసరం లేదు. ఈ రెండు సంఘటనల మీద డాక్టర్సు రిపోర్ట్సు కూడా వచ్చాయి. మిగతా రిపోర్ట్సు కూడా పంపించడం జరిగింది.

(Interruptions)

11.50 ఉ. **Mr. Speaker:-** As far as notices are concerned, three 304 and One Call Attention Notices were given. I had posted one of them.

**Sri Gade Venkata Reddy:-** Sir, I request you to come to our rescue. Sir, the notice given was not only pertaining to Jammlamadugu Lock-up Death. If you kindly see the Statement made in reply to the Notice under 304 given by Sri P.Janardhana Reddy and others...

**Mr. Speaker:-** I know that and I am after that, Please conclude.

**Sri Gade Venkata Reddy:-** Sir, the notice was pertaining to the Lock-up Death of Sri Shaik Shameer Pasha, including the recent lock-up death in Jammalamadugu Police Station and in addition to that law and order situation in Cuddapah Dist. The notice is very clear. there is no ambiguity in that, Sir, Sri Shameer Pasha was accused under 302 I.P.C. According to the local MLA he came to the Police Station on 14-11-1996 and went on coming upto 24-11-1996. The Government had never said that he came to Police Station prior to 14-11-1996 but only stated that he came on 24-11-1996, which is incorrect. Sir, moreover, a DRO conducted enquiry on Lock-up Death and attrocities committed by Police, which is unbelievable. If that is the case, what is the meaning of running the Government? How can we imagine DRO as an enquiry officer in such cases? Sir, the people need justice and I see no justice in this issue. Large number of Police Atrocities were brou[illegible] your notice by my colleagues. I request that let a judicial enq[illegible]y be conducted on this issue.

**MR. Speaker:-** You made your demand. Now, it is for the Government to respond. Please take your seat.

**Sri Gade Venkata Reddy:-** Sir, this is too much. You please see the statment. You can understand as to how the Government had suppressed the facts. It is very clear. Side by side a statement was also given by the local MP stating as to how the S.P. had collected huge amounts of money. He was involved in corruption charges. The entire press published that news and that is before us. We, therefore, request the Government through you to institute a Judicial Enquiry on the atrocities committed by S.P. and other Police Officials, including Lock-up Deaths, in Cuddapah Dist.

**MR. Speaker:-** You very well know as to how many signatories are still left over to speak on this issue. You please resume your seat.

(Interruptions)

*శ్రీ పి. రామసుబ్బారెడ్డి (జమ్మలమడుగు):-* అధ్యక్షా, ఈరోజు లాకప్ డెత్స్ విషయంలో చర్చ చేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా జమ్మలమడుగులో జరిగిన లాకప్ డెత్

(అంతరాయం)

విషయంలో లోకల్ కాంగ్రెస్ నాయకుడు ఎవరైతే ఉన్నారో ఆయనకు ఎస్కార్ట్ కావాలని గౌరవ సభ్యులు రవీంద్రారెడ్డిగారు, వరదరాజులురెడ్డిగారు శాసనసభలో చర్చ చేయడం జరిగింది. అలాంటి వ్యక్తి ఈరోజు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఇది లాకప్ డెత్ కాదు, విషం త్రాగి చనిపోయారని వారే స్టేట్‌మెంట్ ఇచ్చారు లోకల్‌గా...

(అంతరాయము)

ఇక ఎస్.పి. గారు సి.ఎం. గారి బంధువని అనవసరంగా నిందలు వేస్తున్నారు. ఈరోజు కడప జిల్లాలో...

(అంతరాయము)

**Mr. Speaker:-** I request everybody to resume their respective seats. We are simply wasting the precious time of the House. Still 20 signatories are there to speak.

**Sri Gade Venkata Reddy:-** Sir, you are not allowing us to express our view points.

**MR. Speaker:-** You requested for something and I permitted you, But you are doing quite another thing. How can I allow you?

**Sri Gade Venkata Reddy:-** We are not doing any such thing Sir. We are not deviating from the procedure.

(Interruptions)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 304 - జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి విషయంలో నేను స్టేట్‌మెంట్ ఇచ్చాను...

(కాంగ్రెస్ పక్ష సభ్యుల నుంచి అంతరాయము)

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- చంపుతుంటే జుడిషియల్ ఎంక్వయిరీ వేయము అంటే ఎట్లా?...

(Interruptions)

**Mr. Speaker:-** I request the Members not to waste the time of the House. We have lot more business left to transact. Try to understand the feelings of the Chair. At One O'Clock we have to start discussion on Cyclone.

(Repeated in Interruptions from Congress Benches)

**Mr.Speaker:-** Sri Gade Venkata Reddy Garu, from your side you are insisting for a Judicial Enquiry. But the Government is not agreeing to that. Tell me what is the remedy. There is no end to this.

(Interruptions)

**Mr. Speaker:-** Hear me.I told very clearly that I will take up discussion on Cyclone at 1.00 PM. So, please do not waste the time. Resume your seats.

**Sri Gade Venkata Reddy:-** Sir, direct the Government to institute a Judicial Enquiry.

**Mr. Speaker:-** How can I do that? It is left to the Government. I do not want to give any such direction.

(Interruptions)

**Sri P.Janardhana Reddy:-** Sir, I need one clarification from the Government.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- డి.ఆర్.ఓ. ఎంక్వయిరీ వేస్తామంటే ఏం న్యాయమో చెప్పండి.

**Mr. Speaker:-** (Addressing Sri P.Janardhana Reddy) Tell me what sort of clarification you need. You rised something and the Government had replied to that. If you want to raise, you choose another method. But don't obstruct the business.

(Interruptions)

**Mr. Speaker:-** This sort of interruption is not good. You do whatever you want to do. I will not give you permission. Your leader had requested for permission to say something and I allowed him. Now, please resume your seats. Sri P.Janardhana Reddy, you please resume your seat.

(At this Juncture some Congress Members rushed to the Podium and started arguing with the Chair)

**Mr. Speaker:-** I am not allowing anybody. Please resume your seats.

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:-* పోలీసులు మనుషులను చంపుతుంటే ఎంక్వయిరీ వేయము అంటే ఎట్లా?...

*శ్రీ గాదె వెంకటరెడ్డి:-* డి. ఆర్. ఓ. ఎంక్వయిరీ కాదు, జుడిషియల్ ఎంక్వయిరీ చేయాలి. You please direct the Govenment.

**Mr. Speaker:-** I do not do that. (addressing Sri P.Janardhana Reddy) You are not keeping up your promise. This is very bad. You got other sources to raise this issue. You can do that. Please resume your seats.

**Sri Gade Venkata Redy:-** Sir, Judicial Enquiry...

**Mr. Speaker:-** I already told I do not do that. You asked for a Judicial Enquiry, whereas the Government rejected that proposal. Please try to understand me. What can I do, if the Home Minister is not agreeing to your proposal?

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* లక్కిరెడ్డిపల్లి, జమ్మలమడుగు సంఘటనల గురించి క్లియర్‌గా స్టేట్‌మెంట్ ఇచ్చాను, కాబట్టి దానిమీద ఎలాంటి ఎంక్వయిరీ అవసరంలేదని మనవి చేస్తున్నాను. ఇక రవీంద్రారెడ్డిగారు హోంగార్డ్‌ను కొట్టిన విషయం దృష్టికి తెచ్చారు. ఒకవేళ మీరు ఆదేశాలు ఇస్తే దానిమీద సమాచారం ఇస్తాను...

(Interruptions)

**Mr. Speaker:-** If this is the case, I have to take action. Please resume your seats.

(Repeated interruptions from Congress Benches)

**Mr. Speaker:-** If all of you want to co-operate then co-operate with the Chair or else search for other alternatives. But do not disturb the House.

*శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి:-* ఒక కాంట్రవర్సీ ఎరైజ్ అయింది, క్లారిఫికేషన్ కావాలి.

**Mr. Speaker:-** Tell me, which clarification you want. You rised something for which the Home Minister has given his opinion. He rejected your proposal. There are other methods raise the issue and you choose one of them.

**Sri J.C.Divakara Reddy:-** We may be given permission, otherwise we will obstruct the House.

**Mr. Speaker:-** You can do whatever you want to do. I have no objection. Your convincing will take lot of time. Shartly at One 'O clock I will take up discussion on Cyclone.

*శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి:-* పురుగుల మందు ఎట్లా వచ్చింది పోలీస్ స్టేషన్‌లో... అది కాదని మేము కన్విన్స్ చేస్తాము...

**Mr. Speaker:-** Do not disturb the House. Please take your seat.

*శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి:-* మేము కన్విన్స్ చేస్తామన్నా అవకాశం ఇవ్వకుంటే ఎట్లా?

*డాక్టర్ డి. ఎల్. రవీంద్రారెడ్డి:-* మేము 304 ఇస్తే దానికి సంబంధించిన ఆన్సర్ రాలేదు...

(Interruptions)

**Mr. Speaker:-** This is very bad. I too have to follow certain rules. Try to understand the feelings of the Chair. I had already given permission to your Leader. Now, you please resume your seats.

(ఈ సందర్భంలో శ్రీ ఎన్.వరదరాజులు రెడ్డి, శ్రీ వై.ఎస్.వివేకానందరెడ్డి పోడియం వైపు వచ్చారు)

*శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల):-* మనుషులను చంపుతున్నారు సర్...

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:-* ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జుడిషియల్

ఎంక్వయిరీ వేయమనండి. మనుష్యుల్ని చంపుతుంటే కూడా ఇక్కడ అడిగే హక్కు లేదా?...

(ఇంటరప్షన్స్)

12.00 మ. (శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి, శ్రీ ఎమ్.కోదండరెడ్డి, శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి, శ్రీ వై.ఎస్.వివేకానందరెడ్డి, కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు పోడియంలోకి వచ్చారు)

(మిగతా కాంగ్రెస్ సభ్యులు తమ స్థానంలో లేచి నిలబడ్డారు)

**Mr. Speaker:-** This is very bad. Please resume your seats, otherwise I have to take action.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* నేను వివరాలు అన్ని కూడా ఇచ్చాను. సెంట్రీని, హెడ్ కానిస్టేబుల్‌ను సస్పెండు చేశామని చెప్పాను. జుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ జరుగుతూ వున్నది.

*శ్రీ కె. బాపిరాజు:-* ఎడిషనల్ ఎక్స్‌పెండిచరు అక్కరలేదు. ఉన్నదానికి అప్పగించండి?

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* అవసరం లేదు.

*శ్రీ వరదరాజులురెడ్డి:-* మనుష్యులను చంపితే జుడిషియల్ ఎంక్వయిరీ లేకుంటె ఎట్లా?...

(ఇంటరప్షన్)

**Mr. Speaker:-** Please hear me. There are other ways through which you can raise this issue.

*శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:-* పోలీసులు చంపడం, మీరు యిట్లా చేస్తే మేము ఎక్కడ పోవాలి సార్?...

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:-* ఇదే తెలుగుదేశం సభ్యులు కాంగ్రెసు గవర్నమెంటులో వుండగా కళ్లకు నీరు పెట్టుకుని ఏడ్చారు అధ్యక్షా...

**Mr. Speaker:-** If you want to co-operate then co-operate with the Chair, otherwise, there are other alternatives to choose. You can make use of them.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* జుడిషియల్ ఎంక్వయిరికి ఒప్పుకోండి? భయమెందుకు?

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:-* ఎస్.పి.ని రాజీనామా పెట్టించి ఎన్నికల్లో నిలబెట్టుకోండి...

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- మీ ద్వారా హోం మినిస్టరు గారిని కోరుచున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎన్ని గంటలు కోరతారు?..

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- యీ విషయాన్ని ఆలోచించవలసి వున్నది. పోలీసు స్టేషన్‌కు యీ పురుగుల మందు ఎట్లా పోయింది అండి? చాలా అనుమానాస్పదమైన కేసు కాబట్టి మీ ద్వారా ఒకటి మనవి చేస్తున్నాను. ఒక ఉన్నతమైన సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను వేసి వెంటనే విచారించడానికి అంగీకరించండి? అక్కడికి పంపించండి? దానిపైన రిపోర్టు వచ్చిన తరువాత మళ్ళీ మేము అడుగుతాము. న్యాయ విచారణ కొరకు ఆదేశాలు ఇవ్వండి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అక్కడ జరిగిన దానికి వివరాలు చెప్పాను. అక్కడ, ఎవరు అయితే సూసైడ్ చేసుకున్నారో, పురుగుల మందులు ఎవైలబుల్‌గా వుండడం వల్ల జరిగింది. హెడ్ కానిస్టేబుల్‌ను, సెంట్రీని సస్పెండు చేయడం జరిగింది. డాక్టరు రిపోర్టులో శరీరం మీద ఎలాంటి గాయాలు లేవని రిపోర్టు వచ్చింది. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. అన్ని విషయాలు వస్తాయి. జుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదు.

(Interruptions form Congress Benches)

**Mr. Speaker:-** This is very bad. Try to understand me. I have to stick to certain rules.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- రెండు లాకప్ డెత్‌లు జరిగాయి. వాటిలో...

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టు ఆల్‌రెడి మాట్లాడారు. డీటేల్స్‌లోకి పోకూడదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మీకు ఇట్లా కోపం వస్తే ఎట్లా? మేము అడుగలేము.

**Mr. Speaker:-** Please hear me. I am serious about the time. Sharply at One O' Clock, I will take up discussion on Cyclone. So, please do not waste the time.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- వారికి పురుగుల మందు ఎలా వచ్చింది? లాకప్‌డెత్‌లో ఇద్దరు చనిపోయారు, ఇంతకు ముందు చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరిగింది. చనిపోయిన వారు పేదవారు, వారికి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వడానికి మీరు ఎందుకు వెనుకకు పోతున్నారు? ఎస్.పి. గారు తప్పు లేనప్పుడు న్యాయ విచారణ జరిపించండి? జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి? అధికారులు అంతా ప్రమోషన్స్ యిస్తారో లేదో అనే ఉద్దేశ్యంతో గవర్నమెంటు చెప్పినట్లు వింటున్నారు అన్నిటిలో. ఎందుకు జుడిషియల్ ఎంక్వయిరికి భయపడుతున్నారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇప్పటికి 10 సార్లు చెప్పడం జరిగింది. జుడిషియల్ ఎంక్వయిరీ అవసరం లేదని. నేను స్టేటుమెంటులో కూడా చాలా వివరాలు ఇచ్చాను.

లక్కిరెడ్డిపల్లి, జమ్మలమడుగుకు సంబంధించిన హెడ్ కానిస్టేబుల్‌ను, సెంట్రీని సస్పెండు చేశాము. విచారణ జరుగుతూ వున్నది. మెజిస్ట్రేరియల్ ఎంక్వయిరీ వేయడం జరిగింది. ఇంతకంటె సమాచారం ఏమి కావాలి?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- మెజిస్ట్రేరియల్ ఎంక్వయిరి వద్దు.

**Mr. Speaker:-** Tell me, will you please allow me to continue the proceedings or not?

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ప్రభుత్వం మొండిగా వుంటె ఎట్లా? మీరే చెప్పండి? చైర్ తరఫున చెప్పవచ్చు. జుడిషియల్ ఎంక్వయిరి వేయాలని డైరెక్షన్ ఇవ్వండి? తప్పు ఏమి వుంది? మీరు రక్షించాలి. యీ ప్రభుత్వం మొండిగా పోతున్నది. లాకప్ డెత్ చేసిన వారిని ప్రభుత్వం రక్షిస్తున్నది. మీరు మాకు రక్షణ కల్పించాలి. మీరు చెప్పండి సార్?

**Mr. Speaker:-** How can I give such direction? The Government had rejected your proposal for a Judicial Enquiry. The Home minister is not in favour of it. Tell me what I have to do. What is the remedy.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* జుడిషియల్ ఎంక్వయిరీ కావాలి.

**Mr. Speaker:-** I am very particular about the time. Sharply at 1.00 PM I will take up discussion on Cyclone.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వాలి. ఉద్యోగం కూడా యివ్వాలి. లేకుంటే వారు ఎలా బ్రతుకుతారు కొట్టి చంపుతే... లాకప్ డెత్ విషయంలో రాష్ట్రం దేశంలోనే మొట్టమొదటి స్థానంలో వుంది, లా అండ్ ఆర్డర్ పరిస్థితిలో...

**Mr. Speaker:-** The Home Minister is telling that Judicial Enquiry is not necessary. If that is the case, what I have to do? Please resume your seat.

12.10 ము. **శ్రీ పి. జనార్ధనరెడ్డి:-** అధ్యక్షా, పోలీస్ డిపార్ట్‌మెంట్, డిస్ట్రిక్ట్ ఎస్.పి. పైన గవర్నమెంట్ కంట్రోల్ లేనట్లుంది. ఎందుకు ఎస్.పి.ని ప్రొటెక్ట్ చేస్తున్నారు? అర్థం కావడంలేదు. అమాయకులను చంపడం జరుగుతోంది. ఎన్నో లాకప్ డెత్స్ జరుగుతున్నాయి.

(అధికార పక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఈ ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్ రికార్డ్ ప్రకారం లాకప్ డెత్స్‌లో ఈ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది.

(ఇంటరప్షన్స్)

అనవసరంగా, అన్యాయంగా ఇద్దరిని చంపారు. పురుగుల మందు త్రాగి పోయారంటే అసలు పురుగుల మందు ఎట్లా వచ్చింది? దెబ్బలు కొట్టి, పురుగుల మందు పోసి చంపారా? ముఖ్యమంత్రి, హోం మినిస్టర్ జోక్యం వలన డాక్టర్ పోస్ట్‌మార్టమ్ ఛేంజ్ చేశారు. న్యాయం జరగాలంటే, నిజానిజాలు బయటకు రావాలంటే, జ్యుడిషియల్ ఎంక్వయిరీ చెయ్యాలి. ఆ ఎస్.పి. మీద వెంటనే చర్య తీసుకోవాలి.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ. సభ్యులందరూ వారి స్థానాలలో నిలబడి అంతరాయం కలిగించసాగారు)

(గౌ. సభ్యులు శ్రీ ఎస్.వరదరాజులురెడ్డి, శ్రీ వై.ఎస్.వివేకానందరెడ్డి, శ్రీ ఎం.నారాయణరెడ్డి, శ్రీ ఎం.శిఖామణి పోడియం వద్దకు వెళ్లి కూర్చున్నారు)

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* ఒకచోట ఒక న్యాయం, మరొక చోట వేరే న్యాయమా? హైదరాబాదులో జరిగిన దానిపైన వేశారు. దీనికి కూడా వెయ్యండి.

**Mr. Speaker:-** I can not help, I did not yield to anybody. It is left to the Government. I will wait till 1.00 PM after that I will take up the debate on Cyclone. You are losing two discussions under rule 304. This is very bad.

*శ్రీ కె. బాపిరాజు:-* అధ్యక్షా, వారితోపాటు మీ మనసు కూడా బాధపడితే వెళ్లిపోతాము. నిన్న జరిగిన దానిపై హైకోర్టు జడ్జిని వేశారు కదా? అదే జడ్జితో వేయించండి. ఎక్స్‌పెండిచర్ కూడా పెరగదు. ట్రాన్స్‌పరెంట్ అంటున్నారు కదా?

**Mr. Speaker:-** The Minister had replied it yesterday but again you are raising it today on the floor of the House. What you said outside is different from what you said inside the House. It is left to the Government to transfer him or to order for judicial enquiry. I am appealing to all of you to resume your seats.

**శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:-** అధ్యక్షా, హోం మినిస్టర్‌గారు ఎందుకు పట్టుబడుతున్నారు? ఉన్నతమైన ఐ.ఎ.ఎస్. అధికారితో విచారణకు ఎందుకు వెనక్కి పోవడం? అంగీకరించండి. విచారణ చేయించండి. దోషుల మీద కఠినమైన చర్య తీసుకోండి. ఆదేశాలివ్వండి. దానిని అంగీకరించడానికి ఏముంది ఇబ్బంది? అంగీకరించండి. డి.ఆర్.వో. ఎంక్వయిరీ ఎందుకు? ఉన్నతమైన ఐ.ఎ.ఎస్. అధికారిని అక్కడకు పంపండి.

(ఇంటరప్షన్)

**శ్రీ పి. జనార్ధనరెడ్డి:-** హైకోర్టు జడ్జితో ఎంక్వయిరీ చేయించండి.

**శ్రీ కె. బాపిరాజు:-** ఆల్‌రెడీ హైదరాబాదులో జరిగిన దానికి వేశారు. ఆ జడ్జితోనే చేయించండి. ఖర్చు కూడా ఉండదు.

---

(పోడియం వద్ద గల ఎన్.వరదరాజులురెడ్డి, ఇతరులు జ్యుడిషియల్ ఎంక్వయిరీ కోసం పట్టుపట్టసాగారు)

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* అధ్యక్షా, విఠల్‌రెడ్డిగారు సీనియర్ ఐ.పి.ఎస్. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ వెయ్యమని అంటున్నారు. దానికి యాక్సెప్ట్ అయితే, వారు తమ స్థానాలలో కూర్చుంటే ఏదయినా చెప్పవచ్చు.

(శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి అభ్యంతరం తెలుపుతూ ఎస్.పి. ముఖ్యమంత్రి గారి బంధువు కనుక వెయ్యలేకుండా ఉన్నారని, అతడిని రిటైర్ చేయించి, ఎన్నికలలో నిలబెట్టమని అంటూ, ఈ రకంగా అధికారం ఇచ్చి చెయ్యకూడదని వ్యాఖ్యానించడం జరిగింది)

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* అధ్యక్షా...

(ఇంటరప్షన్స్)

(శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి దమ్ముంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యమని, దమ్ములేదని అనడం జరిగింది)

(అధికార పక్షానికి చెందిన పలువురు గౌ. సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* శ్రీ ఎన్.వరదరాజులురెడ్డిని ఉద్దేశిస్తూ నీ దమ్ము సంగతి అందరికీ తెలుసు. నిన్ను ఛీ పొమ్మంటున్నారు.

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:-** If you stick to time then I can put the House in order. Please take your seats.

*శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):-* ఒక సజెషన్ సర్. ఒక సబ్మిషన్.

(ఇంటరప్షన్)

**Mr. Speaker:-** Your submission is not going to be heard. Why do you submit?

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, చిన్న అవకాశం ఇవ్వండి. ప్రభుత్వాన్ని అడిగే అవకాశం ఇవ్వండి.

**Mr. Speaker:-** First let the Members resume their seats.

(పోడియం వద్ద గల గౌ. సభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, ఈ శాసనసభలోనే పలు సందర్భాలలో చాలాసార్లు కోరడం జరిగింది. ఈరకంగా లాకప్ డెత్స్ కానీ, సామాన్యులను పోలీస్ స్టేషన్స్‌కి తీసుకపోయి 24 గంటల కంటే ఎక్కువ ఉంచిన సందర్భాలలో అధ్యయనం

చెయ్యాలని, జస్టిస్ చెయ్యాలని హోం మంత్రిగారిని కోరడమైంది. లాకప్ డెత్ అంటే మన రాష్ట్రానికే నిజంగా అవమానకరమైన విషయం. దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. దీని విషయంలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలని రిక్వెస్ట్ చేస్తున్నాము. జిల్లా అధికారితో వేశాము, సరిపోతుంది అని మాట్లాడడం, డి.ఆర్.వో.ని వెయ్యడం ఎంత మాత్రం సమంజసం కాదు. మళ్లీ కోరుతున్నాము. భీష్మించుకుని కూర్చోకుండా - నిన్న హైదరాబాదులో జరిగిన దానిమీద వేశారు కనుక దీని విషయంలో కూడా వెయ్యండి. ఇంత చర్చ జరిగిన తరువాత కూడా వెయ్యకపోవడం సమంజసం కాదు. వారు అధికారంలో ఉన్నారు. లాకప్ డెత్ అంటే తలవంపులు. న్యాయాన్యాయాలు తేలాలంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలి. జడ్జితో ఎంక్వయిరీ చేయించండి. మరీ మరీ కోరుతున్నాను.

12.20 ఉ. *శ్రీ ఎ. మాధవరెడ్డి:-* సర్, గౌరవ సభ్యులకు నేను మొదలే చెప్పాను. విషయాలు అన్నీ కూడా వివరంగా చెప్పాను. నిన్న జుడిషియల్ ఎంక్వయిరీ వేశారు కాబట్టి ఇవ్వాళ వేయండి అంటే అక్కడి పరిస్థితులను బట్టి సభ్యుల ఆందోళన బట్టి అక్కడ వేయమని చెప్పడం జరిగింది.

*శ్రీ కె. బాపిరాజు:-* మీ దగ్గర డబ్బు లేదు. అందుకే వేయడం లేదు.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* ఆ సలహాలు చెప్పండి. డబ్బు లేకుంటే రెవిన్యూ ఎట్లా పెంచుకోవాలి చెప్పండి. ఉన్న ఖజానా ఎట్లా ఖాళీ చేయాలో అని చెప్పవలసిన అవసరం లేదు. మీకు అది బాగా తెలుసు, ఖాళీ చేసేది. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు, విఠల్‌రెడ్డిగారు చెప్పారు. మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ ఆర్డర్ వేయడం జరిగింది. అవసరం అయితే ఒక ఐ.జి. చేత ఎంక్వయిరీ జరిపిస్తానని చెప్పాను. మీరు ఒప్పుకున్నట్లయితే ఐ.జి. ద్వారా ఎంక్వయిరీ చేయిస్తాను.

(అంతరాయం)

**Mr. Speaker:-** Judicial enquiry was not agreed to by the Government. Senior I.P.S. Officer will be instructed to inquire into the incident.

(Interruptions)

Why do you stall the House?

*డాక్టర్ టి.ఎల్. రవీంద్రారెడ్డి:-* సర్, గతంలో కూడా లాకప్ డెత్ జరిగినప్పుడు కావాలంటే దయచేసి రికార్డులు పరిశీలించండి. లాకప్ డెత్ అంటే గవర్నమెంట్‌కు చాలా అవమానకరమైనది. ఏ గవర్నమెంట్‌కయినా అవమానమే. Now, the Minister for Home wants to defend his own Superintendent of Police. He is fleeing away from the responsibility. There are so many instances, there are so many precendents wherein judicial enquiry was ordered in cases of lock up deaths. Now, he wants to protect his

Superintendent of Police, that is why he is not coming forward to order for judicial enquiry. Let him order for judicial enquiry incase the Superintendent of Police is innocent. గతంలో చాలాసార్లు జుడిషియల్ ఎంక్వయిరీ వేశారు.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* సర్, ఎస్.పి.ని నేను ఏదో సపోర్టు చేస్తున్నట్లుగా మాట్లాడుతున్నారు. మీకు అనుమానం ఉన్నట్లయితే ఫ్లోర్ లీడర్స్ అందరూ కలసి ఒకసారి అవసరం అయితే ఆ జిల్లాలో పర్యటించండి. రాయలసీమ, కడప జిల్లాలను పరిశీలించి మరి అక్కడ ఎస్.పి. రాకముందు పరిస్థితులు ఏమి ఉండె ఇంకా ఫ్యాక్షన్ పాలిటిక్స్, ముఠా తగాదాలు ఎలా ఉన్నాయో, ఇప్పుడు మెరుగుపడ్డాయా, లేదా ఒకసారి రాయలసీమ ప్రాంతంలో అన్ని పార్టీలకు సంబంధించి ఫ్లోర్ లీడర్స్ వెళ్లి చూసి వస్తే బాగుంటుంది. దానిమీద సలహాలు ఇచ్చినట్లయితే ఇంకా చాలా బాగుంటుంది. దానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. కేవలం వీళ్ల ఆటలు సాగడంలేదని మాట్లాడుతున్నారు తప్ప వేరే ఉద్దేశ్యం ఏమీ లేదు. ఫ్లోర్ లీడర్స్ వెళ్లండి సర్. అభ్యంతరం లేదు. రాయలసీమ జిల్లాల్లో పర్యటించండి.

*శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:-* రాయలసీమ ప్రాంతానికి వెళ్లి చూసి వస్తాము. లాకప్ డెత్‌లు మాత్రం మంత్రిగారు పరిశీలించండి. డెత్స్ ఏవిధంగా అవుతున్నాయి, ఏవిధంగా లాకప్స్ అవుతున్నాయి, గతంలో ఎన్నిసార్లు లాకప్ డెత్స్ అయితే సంబంధిత ఆఫీసర్స్‌ను ఆటోమాటిక్‌గా సస్పెండ్ చేయాలని డిమాండ్స్ కూడా వచ్చాయి. చేయడం కూడా జరిగింది. ఈ పరిస్థితులలో జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ఎంతోమంది జడ్జెస్ ఉన్నారు. రిటైర్డ్ జడ్జి కాని, సిటింగ్ జడ్జి గాని చూస్తే మనకు సరయిన సూచనలు వస్తాయి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా, పునరావృతం కాకుండా సూచనలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి మంత్రిగారు యాక్సెప్ట్ చేస్తే బాగుంటుంది.

*శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-* అధ్యక్షా, స్వయంగా మంత్రిగారి జిల్లాలో ఒక లాకప్ డెత్ సంభవించింది. వారి తలిదండ్రులను బెదిరిస్తూ ఊరి నుంచి పంపించి దానిని మాఫీ చేయడం జరిగింది. దానిని గురించి కూడా మంత్రిగారు సరయిన వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* సర్, విద్యాసాగరరావు గారు ఇప్పుడే వచ్చారు. అప్పటి నుంచి అన్ని విషయాలు చాలా వివరంగా చెప్పాను. ఐ.జి.పి. ద్వారా వివరణ చేయిస్తాను అని చెప్పాను. గౌరవ సభ్యురాలు అడిగారు. అది సపరేట్ ఇష్యూ. సపరేట్‌గా ప్రశ్న వేస్తే బాగుంటుంది. వారు ఇప్పుడే నా దృష్టికి తెచ్చారు. సపరేట్‌గా అడిగితే దానికి కూడా సమాధానం ఇస్తాను.

*శ్రీ పి. జనార్దనరెడ్డి:-* మంత్రి గారికి ఏమయినా సంబంధం ఉన్నదా?

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* మంత్రి గారికి ఏమయినా సంబంధం ఉన్నదా అంటే ఒకసారి చూద్దాము. ఏమేమి, ఎన్నెన్ని కేసులున్నాయో, మీరు ఎన్నిసార్లు జైలుకు

పోయారో, ఎన్నిసార్లు పోలీసు స్టేషన్స్‌లో కూర్చున్నారో. నేను ఎన్నిసార్లు కూర్చున్నానో మరొకసారి సమాచారం కావాలంటే తెప్పిస్తాను. మంత్రిగారికి ఏమి సంబంధం దీనితో? ఎన్ని పోలీసు స్టేషన్స్‌లో ఎన్ని కేసులున్నాయో ఎన్ని రౌడీషీటర్స్ వారి పేరుతో ఉన్నాయో చూద్దాము. ఎవరి చరిత్ర ఏమిటో ఒకసారి చూద్దాము.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* మంత్రిగారు భయపడుతున్నారు. అందుకని అసమర్థంగా మాట్లాడుతున్నారు.

(అంతరాయం)

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* మీలాగ భయపడవలసిన అవసరం మాకు లేదు. మా పార్టీ అలా కాదు. మేము తప్పు చేయడానికి భయపడతాము తప్ప మీలాగ దోచుకోవడానికి భయపడతాము తప్ప మరొకటి కాదు. మీరంతా అవినీతి. మా పార్టీ అలా కాదు.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అసమర్థులు కాబట్టి జ్యుడీషియల్ ఎంక్వయిరి వేయడానికి భయపడుతున్నారు.

**Mr. Speaker:-** You say only about your demand. the Law will take its own cours.

*శ్రీ పి. ఇంద్రారెడ్డి:-* స్పీకర్ సర్. మీరు న్యాయశాస్త్ర నిపుణులు, ప్రముఖులు, సమర్థులు. లాకప్ డెత్ జరిగిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్.టి.ఆర్. గారి నాయకత్వంలో ఉన్నప్పుడు జి.ఓ. ఇచ్చారు. లాకప్ డెత్ జరిగితే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, స్టేషన్ ఆఫీసర్‌ను రెస్పాన్సిబుల్ చేసి తక్షణమే స్టేషన్ ఆఫీసర్‌ని సస్పెండ్ చేయాలని గతంలో జి.ఓ. ఉంది. అంత వట్టింపుకు వెళ్లవలసిన అవసరం లేదు. మానవ హక్కులను కాపాడడానికి లాకప్ మరణం చెందిన సందర్భంలో హోం మినిస్టర్ గారు స్పందించాలి. స్పందించి జ్యుడీషియల్ ఎంక్వయిరి వేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మానవ హక్కుల కమిషన్ కూడా జి.ఓ.ఎం.ఎస్. నెం.1995, 17 రూల్ ప్రకారం కాన్‌స్టిట్యూట్ చేయవలసిన అవసరం ఉంది. లాకప్ డెత్ మీద...

**Mr. Speaker:-** The point here is whether the demand made by the opposition is conceded to by the Government or not. Other things are different. They may go to Human Rights Commission, that is a different aspect.

*శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:-* అధ్యక్షా, కడప జిల్లాలోని శాంతి భద్రతల సమస్య గురించి మనం అందరమూ ఆందోళన చెందుతున్నాము. చాలా కాలంగా ఉంది. ఇప్పటికీ ఉంది. అందుకు సందేహం లేదు. ఆ జిల్లాలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి ప్రస్తుత ఎస్.పి.గారు ఎలా పనిచేస్తున్నారో, ఎంతవరకూ శాంతిభద్రతలు రక్షిస్తున్నారో, అందులో ఏమయినా మార్పు వచ్చిందో మంత్రిగారి అభిప్రాయం, పబ్లిక్ ఒపీనియన్ ఉంది. దానిని వేరే పరిశీలించుకోవచ్చు. దానికి లాకప్

డెత్‌తో ముడిపెట్టడం మా పార్టీ తరఫున న్యాయం అనుకోవడంలేదు. లాకప్ డెత్ లాకప్ డెత్తే. ఎస్.పి. మంచివారయినా, కలక్టర్ మంచివారయినా ఎవరో అక్కడ స్థానికులుంటారు. తప్పు ఎక్కడో జరుగుతుంది. లాకప్ డెత్స్ జరిగాయి. అందుకొరకు లాకప్ డెత్ నిర్దుష్టమైన మానవ హత్య. మానవుడి హత్యకు కారణభూతమైన, దుర్మార్గ కారణమైన లాకప్ డెత్ జరిగింది. మాకు అందిన సమాచారం బట్టి అది లాకప్ డెత్ తప్ప ఇంకొకటి కాదు, అయితే ఏ కారణంగా జరిగింది, ఎక్కడ ఎక్సెస్ జరిగింది, పురుగు మందు పోలీసు స్టేషన్‌లో ఎలా చేరుకుంది చనిపోయిన తరువాత నోట్లో పోశారా, వారి జేబులోకి ఎలా చేరుకుంది, చనిపోతాననే భయంతో తెచ్చుకున్నారా ఇవన్నీ మానవ హక్కుల చరిత్రలో చాలా చాలా బాధ్యతగా విశ్లేషణ చేసి అందరికీ గుణపాఠంగా ఉంచవలసిన సందర్భం కాబట్టి ప్రెస్టేజ్ ఇస్యూగా కాకుండా పోలీసు డిపార్టుమెంటు ఇస్యూగా కూడా తీసుకోకుండా లాకప్‌లో ఉన్న వ్యక్తికి అలాంటి దుర్ఘటన జరిగింది. ఏ ఇబ్బందులలో జరిగింది, ఏ పరిస్థితిలో జరిగింది, నిజంగా దెబ్బలతో చచ్చిపోయాడా, ఆత్మహత్య చేసుకున్నాడా, కల్పబుల్ హోమిసైడా, హోమిసైడా, ఇవన్నీ కూడా నిర్ణయించే అధికారం మనకు లేదు. మనం అంతా చర్చించడం సాధ్యం కాదు. జుడీషియల్ ఎంక్వయిరీ మాత్రమే నిర్ణయం చేస్తుందన్న విషయం మనవి చేస్తున్నాను.

*శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్)*:- అధ్యక్షా, గతంలో కూడా ఈ లాకప్ డెత్ విషయంలో అనేకసార్లు మాట్లాడడం జరిగింది. హోం మినిస్టరు గారు తప్పు చేశారనో, ఎస్.పి. గారు తప్పు చేశారనో కాదు. వాస్తవ విషయాలు బయటకు రావాలంటే తప్పకుండా జుడీషియల్ ఎంక్వయిరీ కావాలి. ప్రిస్టేజ్ విషయం కాకుండా హోం మంత్రి గారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ పి. రామసుబ్బారెడ్డి*:- అధ్యక్షా, ఒక విషయం సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ముఖ్యంగా లాకప్ డెత్ విషయం కాని ఎవరు అమానుషంగా ప్రవర్తించినా సమర్థించే ప్రసక్తి లేదు. ఒక్కటి గమనించాను. లాకప్ డెత్ విషయం తీసుకువస్తూనే ఇక్కడ సభ్యులు ఏమి చెబుతున్నారంటే ఎస్.పి. గారిని ముందుకు తీసుకు వస్తున్నారు. ఎస్.పి. గారి మీద ప్రత్యేకంగా చెబుతున్నారు. లాకప్ డెత్ గురించి మాట్లాడడం లేదు. ఎస్.పి. గారు సి.ఎం. గారి బంధువనో ఎస్.పి. గారి ప్రవర్తన బాగోలేదనో...

(Interruptions by Congress Members)

**Mr. Speaker:**- Please resume your seats. I will give you opportunity. Don't interrupt.

*శ్రీ పి. రామసుబ్బారెడ్డి*:- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చారు. నేను మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమనండి. లాకప్ డెత్ విషయంలో అమానుషంగా ఎవరు ప్రవర్తించినా సమర్థించే ప్రసక్తి లేదు. ఇక్కడ ముఖ్యంగా ఎస్.పి. గారి ప్రస్తావన తీసుకువస్తూ వారి మీద బురద చల్లాలని మాట్లాడుతున్నారు. ఎస్.పి. గారు అధికారంలోకి వచ్చిన తరువాత, బాధ్యతలు చేపట్టిన తరువాత ఆ జిల్లాలో శాంతి

భద్రతల పరిస్థితి ఏవిధంగా ఉన్నదో ప్రజలకు తెలుసు. ప్రభుత్వానికి తెలుసు. అయినా కూడా ఎస్.పి.ని గురించి ప్రత్యేకించి ఎస్.పి. అక్కడ ఉంటే వారి ఆటలు
12.30 సాగవని ఈ విధంగా బురద చల్లుతున్నారు. ఒకటి గమనించాలి. ప్రత్యేకంగా
మ. ఆ ఎస్.పి. మీద బురద జల్లుతున్నారు. ఏవిధంగా అయినా అక్కడ నుంచి ఆయనను ఎంపాలనే దురుద్దేశంతో ఉన్నారు.

(ఇంటరప్షన్స్)

*శ్రీ పి. రామయ్య:-* అధ్యక్షా, ఇప్పుడు ఆ జిల్లాలో ఉన్న పరిస్థితి అందరికీ తెలుసు. ప్రతి ఒక్కరికి ఆందోళన కలిగించే విషయం. ఈ పరిస్థితిని ఎట్లా మార్చాలనేది అందరం కలిసి ఆలోచించాలి. అక్కడ ఉండే ఎస్.పి. బాగా పనిచేస్తున్నారు. కరెక్టుగా ఉన్నారు అనే మంచి అభిప్రాయం ఉంది. ఎస్.పి. విషయానికి, లాకప్ విషయానికి ముడిపెట్టరాదు. ముడిపెట్టకుండా ఇంత అనుమానం వచ్చింది కనుక ప్రభుత్వం ఎందుకు వెనక్కిపోవాలనేది మా అభిప్రాయం. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి అంగీకరిస్తే మంచిది. వాస్తవాలు బయటకు వస్తాయి. ఎవరు తప్పుచేస్తే వారిని శిక్షించడానికి అవకాశం ఉంటుంది. దీనిని ఎస్.పి. పెర్‌ఫారమెన్స్‌తో ముడిపెట్టే అవసరం లేదు.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* లేదు ఆ ఎస్.పి.ని పది ఏళ్ల పాటు అక్కడే ఉంచండి. అభ్యంతరం లేదు.

*శ్రీ పి. జనార్ధనరెడ్డి:-* అధ్యక్షా, ఎస్.పి. ఎటువంటి వ్యక్తి అనేది ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా చెబుతారు. ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేసారా, లేదా అనేది వారి మీదే ఆధారపడి ఉంటుంది. ఉంచుకోమనండి.

(ఇంటరప్షన్)

రెండు నిండు ప్రాణాలు బలి అయినాయి. ఇంతకు ముందు కూడా జ్యుడిషియల్ ఎంక్వయిరీలు వెయ్యడం, వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చెయ్యడం, వారి కుటుంబంలో ఎవరికయినా ఉద్యోగం ఇవ్వడం మనకు తెలుసు. ఎస్.పి. మీద ఒక్కొక్కరికి ఒక్కొక్క అభిప్రాయం ఉంటుంది. ఆ లోతుపాతులలోకి పోను. ఇద్దరు పోలీసు కస్టడీలో పోయారు. వారి జేబుల్లోకి పురుగుల మందు ఎట్లా వచ్చింది? ఎవరయినా బలవంతంగా త్రాగించారా? అనుమానం ఉంది. మాకే కాదు. కడప జిల్లా ప్రజలకు ఉంది. ఎస్.పి. వల్ల భయభ్రాంతులుగా ఉన్నారు. దీనిమీద జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యండి. వారి కుటుంబాలకు రూ. 1 లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. ఒకరికి ఉద్యోగం ఇవ్వండి.

*శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట):-* అధ్యక్షా, కడప జిల్లా విషయంలో ఒక సంగతి చెప్పాలనుకుంటున్నాను. 1993-94లో కడప జిల్లా నుంచి ఎవరయినా విజయవాడకి వెడితే లాడ్జింగ్‌లో ఎవరూ రూమ్ ఇచ్చేవారు కాదు. వీళ్ల మీసాలు, ఎత్తూ అవీ చూసి ఇచ్చేవారు కాదు. అలాంటి పరిస్థితి ఉండేది. ఈ ఎస్.పి. వచ్చిన తరువాత మా జిల్లాలోని వారు క్రిమినల్స్, కిరాయి గూండాలు రాష్ట్రం నుంచో,

దేశం నుంచో కానీ పారిపోయారు. ప్రశాంత వాతావరణం ఉంది. ఈ మధ్యనే కడప పౌరహక్కుల సంఘం వారు పుస్తకాలు ప్రింట్ చేశారు. పాలెగాళ్ల రాజ్యంలో ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో పాలెగాళ్లు తయారయి, వారు చేసే పనులకు అడ్డం వచ్చిన వారిని కిరాయి గూండాలతో చంపించడం, వారికి ఏవిధంగానయినా ఆటంకం కలిగిస్తే, ఎలక్షన్స్‌లో అడ్డం వచ్చినా, ఏది జరిగినా చంపించడం అనేది 1992-93 ప్రాంతంలో ఉండేది. మీకు తెలుసు. ఈ ఎస్.పి. వచ్చిన తరువాత అటువంటి పాలెగాళ్ల ఆటలు కట్టివేసి, వారి ఉనికి లేకుండా చేశారు. ఆ ద్వేషంతో పనిగట్టుకుని ఆ ఎస్.పి.ని అక్కడ నుంచి తరలించాలనే ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో వాస్తవం లేదు. అక్కడ అక్రమంగా, అన్యాయంగా బాంబులు దొరకడంలేదు. కిరాయి గూండాలు లేరు. రూ. 10 వేలు ఇస్తే సామాన్యుడిని హత్య చెయ్యడానికి మనుషులు లేరు. ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్ వంటి చోటికి పారిపోయారు. చాలా ప్రశాంత పరిస్థితి ఇప్పుడు ఉంది. మళ్లీ ఇటువంటి గూండాలను ప్రోత్సహించే నాయకుల పొగరు అణచివేస్తున్నారు కనుక, వారి ఆటలు కట్టిస్తున్నారు కనుక ఆ ద్వేషంతో ఆ ఎస్.పి.ని తొలగించాలని చూస్తున్నారు. ఇటువంటి లాకప్‌డెత్స్‌ను సృష్టిస్తున్నారు. లాకప్ డెత్‌కు, ఆ ఏస్.పి.కీ ఏం సంబంధం? వరదరాజులురెడ్డిగారే చెప్పారు. లాకప్‌లో గల వ్యక్తి దొంగతనాలు చేసేవాడని, పిక్ పాకెటింగ్ చేసేవాడనీ, మహిళల మెడల నుంచి మంగళసూత్రాలు లాక్కునేవాడని అన్నారు. అటువంటి వ్యక్తి వైశ్య కులంలో జన్మించిన వ్యక్తి కనుక పది మందికీ విషయం తెలిసి, పోలీసు స్టేషన్‌లో పెట్టారు కనుక బంధువుల ముందు అవమానం అని పురుగుల మందు త్రాగి చనిపోతే ఇంత రాద్ధాంతం ఎందుకు? ఒక నిజాయితీ గల అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించాలని, తిరిగి జిల్లాలో దారుణాలు, మారణకాండ సృష్టించాలనే ఆలోచన తప్ప మరొకటి కాదు. కేవలం రాజకీయంతో తప్ప వేరే ఏమీ కాదు.

(ఇంటరప్షన్స్)

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* అధ్యక్షా, ఎస్.పి.గారిని వ్యక్తిగతంగా ఎవరూ విమర్శించలేదు. ఆయన మంచివారు, నిజాయితీపరులని స్వయంగా నేనే ముఖ్యమంత్రిగారికి చెప్పాను.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

చెప్పనివ్వండి. 'మీరెందుకు భుజాలు తడుముకుంటారు?' అక్కడ లాకప్ డెత్ జరిగింది. మిత్రపక్షాలు, బి.జె.పి. వారు అంతా చెప్పారు. ఎస్.పి.కి సంబంధం లేదు. లాకప్ డెత్‌కి, ఆయనకి సంబంధం లేదు. న్యాయ విచారణ కోరుతున్నాము. గవర్నమెంట్ ఎందుకు ప్రిస్టేజ్‌కి పోతున్నదో అర్థం కావడంలేదు. ఎస్.పి.ని వ్యక్తిగతంగా విమర్శించడం లేదు. తప్పుపట్టడం లేదు. అక్కడున్న పోలీసు అధికారులు ఎస్.పి.ని మభ్యపెట్టి చేశారు. మీరు కూడా చూసే ఉంటారు, 'హిందూ' పత్రికలో కూడా వచ్చింది. ఫలానా తేదీ అర్ధరాత్రి నుంచి కడప జిల్లాలో పోలీసులు నీతి నిజాయితీలతో పనిచేయాలని, చేస్తున్నాము అని ప్రమాణాలు చేయించారు. పత్రికలలో వచ్చింది, మీరు అర్థం చేసుకోండి. క్రింది స్థాయి పోలీసు అధికారులు ఎట్లా ఉన్నారో అర్థం

చేసుకోండి. ఎందుకు ప్రమాణాలు చేయించవలసి వచ్చింది? ఎవరూ దీనిని డిఫెండ్ చేసే అవసరం లేదు. మేము వ్యతిరేకించే అవసరం లేదు. ఎస్.పి. కి సంబంధించినంత వరకు డిస్‌ప్యూట్ లేదు. లాకప్ డెత్ విషయమే డిస్‌ప్యూట్ ఉంది. బ్రహ్మయ్యగారు పాగిడి కిరీటం పెట్టక్కరలేదు. రామసుబ్బారెడ్డి గారు పాగిడి కిరీటం పెట్టక్కరలేదు. ద్వారకానాథరెడ్డిగారు పొగడనవసరం లేదు. ఎవరూ ఎవరినీ పొగడనవసరం లేదు. మన పనికి మనం ప్రతిఫలం పొందుతున్నాము. ఐ.పి.ఎస్. అధికారులు కానీ, ఐ.ఎ.ఎస్. వారు కానీ, మనం కానీ పబ్లిక్ సర్వెంట్స్. మనం ప్రతిఫలం తీసుకుంటున్నాము. ప్రజల కోసం పని చెయ్యవలసి ఉంటుంది. రెండు లాకప్ డెత్స్ జరిగాయి. పురుగుల మందు త్రాగి చనిపోయారని అంటున్నారు. ఆ రెండు డెత్స్‌కి సంబంధించి పోలీసు స్టేషన్స్‌లో ఎందుకు పురుగుల మందు ఉంది? ఎట్లా చనిపోయారు? నిజానిజాలు బయటకు రావాలనే ఉద్దేశంతో అడుగుతున్నాను. ఎవరినీ కించపరచాలని కాదు. హత్యారాజకీయాలను ప్రోత్సహించాలని కాదు. అధ్యక్షా, మీరు ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వండి. జ్యూడిషియల్ ఎంక్వయిరీ వెయ్యమని చెప్పండి.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, నిన్న గౌరవ సభ్యులు వరదరాజులురెడ్డి గారు మాట్లాడుతూ లాకప్ డెత్ వరకే పరిమితం అయితే బాగుండేది. చివరిలో ఎస్.పి. విషయం కలపడం వల్ల ఇష్యూ డైవర్ట్ అయింది. రాయలసీమ ప్రాంతంలోని కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలలో ఏ ప్రభుత్వం ఉన్నా కూడా స్థానికంగా పెత్తందార్ల రాజ్యం వల్ల అరాచక పరిస్థితులు ఉండేవి. ఉమేష్‌చంద్రగారు ఎస్.పి. గా వచ్చిన తరువాత తప్పకుండా మార్పు జరిగింది. ఆ విషయం మాత్రం ఏ పార్టీ అయినా అంగీకరించాలి. కానీ కొన్ని సందర్భాలలో మరొకవైపు కూడా చూడాలి. ఎక్స్‌ట్రీమ్‌గా పోతున్నట్లు భావిస్తున్నాను. ఈరోజు పేపర్‌లో ప్రకటన వచ్చింది. జిల్లా పోలీసు

12.40 ఉ.

అధికారుల సంఘం పేరుతో ప్రకటన విడుదల చేశారు. అందులో పార్లమెంట్ మెంబర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారిని వేరే పొలిటికల్ పార్టీస్ ఎట్లా విమర్శించడం జరుగుతుందో అవిధంగా విమర్శించారు. దానికి కూడా హద్దులు పెట్టాలి. ఎస్.పి. నిజాయితీగా పనిచేస్తున్నారు. వరదల సమయంలో మానవతా దృక్పథంతో పనిచేశారు. ఆ రికార్డ్ ఉంది. పొలిటికల్ పార్టీ మాదిరిగా పోలీసు వారు ఒకటి, పొలిటికల్ పార్టీస్ ఒకటి అనే విధంగా పత్రికా ప్రకటనల జోలికి పోరాదు. ఎస్.పి. కూడా అంత దూరం పోరాదు. అది సరైనది కాదు. ఒకటి మాత్రం వాస్తవం. ఇటీవల మూడు లాకప్ డెత్స్ జరిగాయి. లాకప్ డెత్స్ వేరేచోట్ల జరిగినప్పుడు ఇతర కారణాలు చూపారు. కడప జిల్లాలో పురుగు మందులు త్రాగి చనిపోయినట్లు చెబుతున్నారు. పురుగు మందులు పోలీసు స్టేషనులోకి ఎందుకు వచ్చాయని అడిగితే, వారి మీద మరో కేసు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రిస్టేజ్‌కి పోకుండా జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేయించవలసిందిగా కోరుతున్నాను. అందులో బాధ్యులుగా తేలిన వారికి శిక్షించండి. లక్కిరెడ్డిపల్లిలో మాజీ మంత్రి రాజగోపాల్‌రెడ్డి ఇంటి దగ్గర మృతుని భార్య, ఆతని అన్న మహబూబ్ పాషా వుండగా, వారిద్దరిని అర్ధరాత్రి పూట తీసుకుపోయారు. రేపు వారిద్దరికీ ఏదన్నా అపకారం పోలీసులు తలపెడితే ఎవరు

బాధ్యులు? ఇది సరి అయిన విధానం కాదు. ఈ విషయంలో స్పష్టంగా విచారణ జరపాలి. మృతుని బార్య మహమ్మద్ బీ, అతని అన్న మహబూబ్ పాషా ఎక్కడున్నారో ట్రేస్ అవుట్ చేయాలి. ఈ సంఘటనకు సంబంధించి జ్యాడిషియల్ ఎంక్వయిరీ చేయించాలి. ఎస్.పి. గారు నిజాయితీగా పనిచేస్తున్నారని సమర్థిస్తూనే వున్నారు. బాగానే వుంది. జిల్లా పోలీసు అధికారుల సంఘం పేరుతో రాజకీయ నాయకులపైన పత్రికా ప్రకటనలు యివ్వడం అనేది ఖండించవలసిన అవసరం వున్నది. ఈరోజు ఆయనకు, మరొకరోజు మరొకరికి కావచ్చు. ఇలా అవుతే రేపు వారిని అదుపులో పెట్టలేము. దాన్ని కూడా పరిశీలించాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:-* అధ్యక్షా, నేను మొట్టమొదటి నుంచి లాకప్ డెత్స్ గురించి మాట్లాడుతూ, కడపలో పోలీసులు ఈమాదిరిగా అరాచక చర్యలు చేస్తున్నారని మీ దృష్టికి తీసుకువచ్చాను. తెలుగుదేశం పార్టీ వారికి ఆ ఎస్.పి.నే కావాలంటే వుంచుకోమనండి. ఎన్నికలు వచ్చినప్పుడు కడప జిల్లాలో పోటీ చేయించుకొని, ఆ జిల్లాలోనే పెట్టుకోండి. మాకు అభ్యంతరం లేదు. ఒక మంత్రిగారు ఈ ఎస్.పి. ని పిలిస్తే వెళ్లనేలేదు. ప్రొటొకాల్ ప్రకారం మంత్రిగారు పిలవగానే రావలసి వుండగా ఈ ఎస్.పి. మూడు నెలలు గడిచినా రాలేదు. అప్పుడు ముఖ్యమంత్రిగారు ఆయన్ను పిలిచి మంత్రిగారు పిలిచారు కదా, పో అంటే అప్పుడు వచ్చారు. ఈ హౌస్ ద్వారా ఒక విషయం చెబుతున్నాను. ఈ ఎస్.పి. గారు వచ్చాక హత్యలు పెరిగాయో, తగ్గాయో ఎంక్వయిరీ చేయమనండి. ఈ సంఘటనకు సంబంధించి జ్యాడిషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా కోరుతున్నాను. ఈ ఎస్.పి. వచ్చాక హత్యలు, నేరాలు, లంచగొండితనం పెరిగాయి. తెలుగుదేశం శాసనసభ్యులే ముఖ్యమంత్రి గారి దగ్గరకు పోయి కళ్ల నీరు పెట్టుకొని ఏడ్చినారు. వారి పేర్లు చెప్పకూడదు. ఎస్.పి. పరిస్థితి ఈరకంగా వుందని వీరంతా చెప్పారు. ఈ ఎస్.పి. గారిని నాలుగు సంవత్సరాలు లేదా పది సంవత్సరాలు పెట్టుకోమనండి. లేదా ఎన్నేళ్లయినా పెట్టుకోమనండి. అధికారం వాళ్ల చేతుల్లో వుంది. ఆయన ముఖ్యమంత్రిగారి బంధువు. అందువల్ల కావలసినంతకాలం పెట్టుకోమనండి. ఆయనకు యిబ్బంది కలిగే పరిస్థితులు కల్పించకూడదు అని ప్రభుత్వం అనుకుంటోంది. చనిపోయిన వ్యక్తికి సంబంధించి నిజానిజాలు తేల్చడం కోసం జ్యాడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి. ఇంక వేరే అభిప్రాయం లేదు.

*శ్రీ జి. ద్వారకానాథరెడ్డి:-* అధ్యక్షా, కడప జిల్లాలో గత ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన నేరాలను లెక్కలోకి తీసుకుంటే, అందులోను తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో జరిగిన నేరాలను లెక్కలోకి తీసుకుంటే ఈ రెండేళ్ల కాలంలో తక్కువగా నేరాలు జరిగిన విషయం విశదం అవుతుంది. కడప జిల్లాలో గతంలో కాంగ్రెస్ పీరియడ్‌లో సెల్ఫ్ ప్రొటెక్షన్ పేరుతో ప్రతి ఒక్కరికి ఆత్మరక్షణ కొరకు వేల కొలది గన్ లైసెన్సులు యిచ్చారు. గన్ లైసెన్సులను తీసుకొని, సామాన్య ప్రజల దగ్గరకు వెళ్లి దౌర్జన్యం చేసేవారు. ఆ టైమ్‌లో సామాన్య ప్రజలు రోడ్డుమీద స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి ఉండేది కాదు. తెలుగుదేశం ప్రభుత్వం

అధికారంలోకి వచ్చిన తరువాత, గత రెండు సంవత్సరాలుగా పరిస్థితి కొంత మారింది. గన్ లైసెన్సుల మీద ఈ ప్రభుత్వం బ్యాన్ పెట్టడం జరిగింది. అవిధంగా బ్యాన్ పెట్టడం వల్ల అటువంటి వారి ప్రాణాలకు హని ఏమీ జరగలేదు. తుపాకులతో బెదిరించి, దౌర్జన్యంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశం తప్ప, లేనట్లయితే లైసెన్సులు అవసరమే లేదు.

(ఇంటరప్షన్స్)

పౌరహక్కుల సంఘం వారు ఒక విషయం పబ్లిష్ చేశారు. కడప జిల్లాలో పాలెగాళ్ల రాజ్యం' అనే పేరుతో పబ్లిష్ చేశారు. ఎవరెవరి హిస్టరీ ఎలా వుందో చూడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా కాంగ్రెస్ వారి జాతకాలు, మా జాతకాలు కూడా మీ దృష్టికి తీసుకువస్తాను. ఎవరిమీద ఎన్ని కేసులు వున్నాయో విచారించండి. ఈ ఎస్.పి. వచ్చిన తరువాత తెలుగుదేశం శాసనసభ్యుల మీద కేసులు ఎత్తివేశారనేది తేలుతే రాజీనామా చేయడానికి అందరం సిద్ధంగా వున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి చప్పట్లు)

(ఇంటరప్షన్స్)

లక్కిరెడ్డిపల్లిలో లాకప్ డెత్ అని అంటున్నారు. ఆ వ్యక్తి లాకప్‌లో లేడు. కానీ లాకప్ డెత్‌గా సృష్టిస్తున్నారు. కొందరు తమ రాజకీయ లబ్ధికోసం ఉద్దేశపూర్వకంగా మాట్లాడుతున్నారు తప్ప, ఇది లాకప్ డెత్ కాదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ అనవసరమని మా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను.

*శ్రీ ఎస్.ఎ. ఖలీల్ బాషా (కడప)*:- అధ్యక్షా, కడప జిల్లా పేరు ప్రతిష్టలను గురించి అందరికీ తెలుసు. మా జిల్లా పేరు ప్రతిష్టలు కడప జిల్లా పొలిమేర వరకు మాత్రమే కాదు, రాష్ట్ర పొలిమేరల వరకు మాత్రమే కాదు, దేశ విదేశాలకు కూడా వ్యాపించాయి. దేశ, విదేశాల్లో కూడా కడప జిల్లాను గురించి చెప్పుకుంటూ వుంటారు. మా జిల్లాలో ఒకరకమైన క్రీడలను నాయకులు ఆడుతూ వుంటారు. ఈ జిల్లాలో టీమ్సు చాలా వున్నాయి. సభ్యులుగా కిరాయి హంతకులు వుంటారు. కోచ్ కూడా వుంటాడు. ప్రెసిడెంట్ వుంటాడు. కడప పట్టణం ప్లేగ్రౌండ్. ఎప్పుడేమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. పరిస్థితి దుర్భరంగా వుంటుంది. ఈ ఎస్.పి. వచ్చాక ప్రజలు చాలా వరకు శాంతంగా వున్నారు.

(ఇంటరప్షన్స్)

ఉన్న సంగతి చెబుతున్నాను, వినండి. ఇది కరెక్టు కాదా?

(ఇంటరప్షన్స్)

(బెల్)

శ్రీ ఎస్.ఎ. ఖలీల్ బాషా:- డబ్బు, మద్యం ఎరగా చూపించి యువకులను లోబరచుకొని కిరాయి హంతకులుగా మారుస్తున్నారు.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, అధ్యక్షా, తాము దయతో మేము యిచ్చిన 304 నిబంధనను ఎలౌ చేశారు. నిన్న కూడా చర్చ జరిగింది. ఈనాడు కూడా చర్చ జరుగుతోంది. ఆ ప్రత్యేకమైన సబ్జెక్ట్ కాకుండా, సబ్జెక్ట్‌ను డీవియేట్ చేసి ఈరకంగా శాసనసభలో మాట్లాడడం, రికార్డులలో రావడం వల్ల ఇదంతా సాంప్రదాయానికి విరుద్ధంగా వుంది. తమతో ఒక విషయం మనవి చేస్తున్నాను. మేము కానీ, రాజకీయాల్లో తలపండిన రాజేశ్వరరావుగారు కానీయండి, విఠల్‌రెడ్డిగారు కానీయండి, మిగతావారు కానీయండి, బిజెపి నాయకులు కానీయండి, ఇదివరకు హోం మినిస్టర్ పదవి చేసిన ఇంద్రారెడ్డిగారు కానీయండి, తమ తమ అభిప్రాయాలనుచాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇంకా చర్చించవలసిన అవసరం, యిస్యూను డైవర్ట్ చేయవలసిన అవసరం లేదు. మా కాంగ్రెస్ పార్టీ పక్షాన, నిజాయితీ, సమర్థత గల ఆఫీసర్లను డిస్టర్బ్ చేయండి అని, ట్రాన్స్‌ఫర్ చేయండి అని కోరడం లేదు. నిజాయితీగల ఆఫీసర్లను మార్చాలనేది మా అభిమతం కాదు. ఇష్యూ ఎస్.పి.ని గురించి కాదు, లాకప్ డెత్ గురించి. ఈవిధంగా యిస్యూను డైవర్ట్ చేసి, డైల్యూట్ చేసి వేయడం మంచి పద్ధతి కాదు. చివరగా ఒక మాట. ఎస్.పి. విషయంలో ఏదైతే అభియోగం చేస్తున్నారో, రవీంద్రారెడ్డిగారు రికార్డులోకి వెళ్లి చెప్పారు. సి.ఎం.కు ప్రత్యేకంగా చెప్పారు. ఈ ఎస్.పి. వచ్చాక లా అండ్ ఆర్డర్ ఏవిధంగా వుందీ స్పష్టంగా చెప్పారు. మా పార్టీ పక్షాన మనవి చేస్తున్నాను. మేము, యితర ప్రతిపక్ష నాయకులు కోరిన విధంగా వెంటనే జ్యూడిషియల్ ఎంక్వయిరీకి ఆమోదం తెలుపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

*మిస్టర్ స్పీకర్:-* ఒక 304 క్రింద ఎన్ని రోజులు డిస్కస్ చేయవచ్చు?

Is it in order?

(Interruptions)

Mr. Speaker: You have requested in my Chambers, that you wanted to mention it. I permitted you. Reply was given by the Minister. Reply was not agreeable to you. So, you will have a different course of action. Without resorting to it, you are stalling the House.

12.50 మ.

*శ్రీ ఎం. కోదండరెడ్డి:-* మీరు అధ్యక్ష స్థానంలో ఉండి చాల న్యాయం చేశారు. చాల సందర్భాల్లో ఈ హౌస్‌లో ఎటువంటి సందర్భాలు వచ్చినప్పటికీ, ఎవరయితే సమస్యల్ని లేవనెత్తుతారో వాటిని సమర్థిస్తూ ప్రతిపక్ష పార్టీల వారు కూడా మాట్లాడిన సందర్భాలున్నాయి. ఇప్పుడు కూడా అన్ని ప్రతిపక్ష పార్టీల వారు మాట్లాడిన తరువాత కూడ ప్రభుత్వం ఈ విధంగా మొండి వైఖరి అవలంబించడం మంచి పద్ధతి కాదు. నేను మనవి చేస్తున్నాను మాధవరెడ్డిగారు ఈ విషయమై దయచేసి స్పందించాలి, వెంటనే దీనికి సమాధానం చెప్పాలి. మేము చెప్పేదానిని వారు అంగీకరించాలని మళ్లీ మళ్లీ అడుగుతున్నాం.

(ఈ దశలో సి.పి.ఐ. మరియు సి.పి.ఎం. సభ్యులు తమ హక్కుల్ని కాపాడాలని అనడం జరిగింది)

*శ్రీ ఎం. ఆంజనేయులు (పెందుర్తి)*:- అధ్యక్షా, ఈ సమస్య మీద ఎవరైనా, ఏమైనా మాట్లాడవచ్చు అనే పద్ధతిలో చర్చ జరుగుతున్నది. కాబట్టి నేను కూడ రెండు, మూడు మాటలు మాట్లాడతాను. నేను అధ్యక్షుల వారిని కోరేది ఒకటే. ఈ 304 మీద ఎంతసేపు చర్చ జరిగిందో, అంతే వ్యవధిని ఏలేరు భూముల స్కాం మీద కూడా చర్చించడానికి అవకాశం ఇవ్వాలి. ప్రతిపక్ష పార్టీల వారికి అన్యాయం చేయడానికి ప్రయత్నం చేయవద్దని అధ్యక్షుల వారికి మనవి చేస్తున్నాను.

*మిస్టర్ స్పీకర్*:- ఆనరబుల్ మినిస్టర్ ఫర్ హోమ్.

*శ్రీ ఎ. మాధవరెడ్డి*:- అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు పదిసార్లు సమాధానం చెప్పాను. అదేవిధంగా విఠల్‌రెడ్డిగారు ఒక సలహా ఇచ్చారు. ఒక సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ జరిపించండని వారు చెప్పిన వెంటనే నేను దానికి స్పందించి, సీనియర్ ఐ.జి.పి.తో ఎంక్వయిరీ చేయిస్తానని చెప్పడం జరిగింది. మొదట వరదరాజులురెడ్డిగారు లాకప్ డెత్ గురించి మాట్లాడి, ఈరోజు ఎస్.పి. గురించి మాట్లాడుతూ, ఎస్.పి. సి.ఎం. బంధువు అని ఆరోపిస్తున్నారు. అసలు బంధువు కానప్పటికీ బంధువు అని చెపుతున్నారు. కావాలని ఏదో దురుద్దేశ్యంతో వరదరాజులరెడ్డిగారు మాట్లాడుతున్నారు. ఏదిఏమైనప్పటికీ, మళ్లీ గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక సీనియర్ ఐ.జి.పి. చేత ఎంక్వయిరీ చేయించి, తప్పకుండా న్యాయం జరిగేటట్లు చూస్తాను. ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను, దీని మీద జ్యుడీషియల్ ఎంక్వయిరీ అవసరం లేదని తెలియచేస్తున్నాను.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు*:- అధ్యక్షా, ఇప్పుడు మళ్లీ మాధవరెడ్డిగారు చెప్పిన తరువాత ప్రభుత్వం ఈ విషయంలో ఒక పట్టుదలతో ఉన్న అభిప్రాయం అదనంగా కనపడుతున్నది. ఇంతవరకు ఒక అభిప్రాయం కల్గితే, ఇప్పుడు మంత్రిగారు చెప్పిన తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఏదో పట్టుదలతో ఉన్నట్లుగా స్ఫురిస్తున్నది. ఐ.జి.పి...

**Mr. Speaker:-** You are a senior Member. You please clarify one thing. Every Member has got right to demand but when it is exceeds, what is the next course of action?

**Sri Ch.Rajeswara Rao:-** The real course of actions is left to the Chair.

**Mr. Speaker:-** When stalling the proceedings of the House is not the right to the Member, then what is the next course of action?

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు*:- ఏమి చేస్తారు. వాకౌట్ చేస్తారు, కూర్చొంటారు, మాట్లాడుతారు.

**Mr. Speaker:-** But stalling the House is not the right of the Member.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* మీరు సమయం ఇచ్చారు. కాబట్టి, మేము మాట్లాడుతున్నాం. ఎవరి రైట్ వారు ఎక్సర్‌సైజ్ చేయవలసిందే. తమరికి ఆ విషయంలో నేను కొత్తగా చెప్పేది ఏమి లేదు. మీరు సమయం ఇచ్చారు కాబట్టి మాడుతున్నాను.

**Mr. Speaker:-** Then what is the other course of the action?

**Sri Ch.Rajeswara Rao:-** Even the Hon'ble Speaker can convince and direct the Government to take action.

**Mr. Speaker:-** I don't direct.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* అది కూడా మేము అడగవద్దా?

**Mr. Speaker:-** I don't direct. It is left to the Government what to do.

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* కాబట్టి, మినిస్టర్‌ను రీ-థింక్, రీ-కన్సిడర్ చేయమని అడుగుతున్నాను.

**Mr. Speaker:-** How many times?

*శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:-* ఎట్‌లీస్ట్ రిటైర్డ్ హైకోర్టు జడ్జిచేత ఎంక్వయిరీ చేయించండి.

*శ్రీ ఎ. మాధవరెడ్డి:-* నేను విషయాల్ని వివరంగా చెప్పాను. నేను, విఠల్‌రెడ్డిగారికి, రాజేశ్వరరావుగారికి పెద్దలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మరొకసారి ఆలోచించి, ఐ.జి.పి. ఎంక్వయిరీకి ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:-* ఎన్నోసార్లు ఈ విషయాలు చెప్పిన తరువాత కూడ ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరించడం బాగోలేదు. ఎస్.పి. గురించి సమస్య లేనే లేదు. సమస్య అంతా లాకప్ డెత్ గురించి. లాకప్ డెత్ గురించి సంపూర్తిగా విచారణ జరిపించమని, న్యాయ విచారణ జరిపించమని ఎన్నిసార్లు మేము అపీల్ చేసినా, ఈ ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరిస్తున్నందుకు వ్యతిరేకంగా మా పార్టీ సభ్యులం వాకౌట్ చేస్తున్నాం.

(సి.పి.ఐ. సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

**Sri Gade Venkat Reddy:-** Speaker Sir, in this regard, I would like to enlighten you that I was panel chairman of this House.

1967-72 మధ్యకాలంలో, నేను కూడ ప్యానల్ స్పీకర్‌గా ఉన్నాను. పి.వి.నరసింహారావుగారు ఆనాడు ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఉన్నారు. ఠాకూర్

హరిప్రసాద్ ఇన్స్టిట్యూషన్ మీద అన్ని రాజకీయ పక్షాల వారు అలిగేషన్స్ చేసినపుడు, గవర్నమెంట్ చాల యారోగెంట్‌గా వ్యవహరించినపుడు at that time I had directed the Government to appoint an Enquiry Commission, after consulting the then Hon'ble Speaker.

అందుకని తమరు, ఇప్పుడు గవర్నమెంట్ చాల యారోగెంట్‌గా ఉంది కాబట్టి, తమ యొక్క పవర్స్ ఉపయోగించి, గవర్నమెంట్‌కు డైరెక్షన్ ఇవ్వడంలో తప్పేమి లేదు. దానివల్ల మీ యొక్క కీర్తి ప్రతిష్టలు స్పీకర్ పదవి యొక్క కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. You use your powers and direct the Government to conduct a judicial enquiry in this regard so that the facts will come out.

ఐ.జి.లు 10, 15 మంది ఉన్నారు. డి.జి.పి.లు అయిదుగురు ఉన్నరు. ఒక ఐ.పి.సి. ఆఫీసర్ మీద మరో ఐ.పి.సి. ఆఫీసర్‌తో ఎంక్వయిరీ జరిపించడం న్యాయం, ధర్మం కాదు. ఒక ఎలిగేషన్ వచ్చినపుడు, ప్రభుత్వం దానిని సప్రెస్ చేస్తున్నప్పుడు, ప్రభుత్వం జ్యుడీషియల్ ఎంక్వయిరీకి అంగీకరించవలసిందేనని మీ ద్వారా హృదయపూర్వకంగా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-** స్పీకర్ సార్, ఇంతమంది ప్రతిపక్ష సభ్యులు, ప్రజలు, పత్రికలు అన్నీ కూడ జరిగింది అన్యాయం అని ఘోషిస్తున్న ఈ పరిస్థితిలో ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరించడానికి ప్రయత్నం చేస్తున్నది తప్ప, జరిగిన దానిని నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేయడంలో చిత్తశుద్ధి చూపించడంలేదు. ఈ సమయంలో చిత్తశుద్ధి నిరూపించుకోవలసిన అవసరం కూడ ఉంది కాబట్టి దీని విషయంలో మొండి వైఖరి విడనాడాలి. మొండివైఖరి అవలంబిస్తున్నారు అంటే ఏదో కొంత లొసుగు ఉన్నట్లుగా కనపడుతున్నది. కాబట్టి ఈ వ్యవహారంపై విచారణ చేయించవలసిన బాధ్యత గౌరవ అధ్యక్ష స్థానంలో ఉన్నటువంటి మీపై ఉంది కాబట్టి, ఈ విషయంలో జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించడానికి మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాను.

**Sri P.Ashoka Gajapathi Raju:-** The question is again diverted. As a matter of fact, the Hon'ble Speaker has got overwhelming powers, there is no doubt about that and in addition to that the Speaker is the representative of this House.

**Sri P.Indra Reddy:-** Dose the Hon'ble Speaker not known his powers?

**Sri P.Ashoka Gajapathi Raju:-** I am fully aware of that.

**Mr. Speaker:-** Mr. Indra Reddy please take your seat. He is Minister for Legislative Affairs. I am also a senior Member of this august House. I know my powers.

**Sri P.Ashoka Gajapathi Raju:-** It is not my intention that he is does not know. But, I am only clarifying it. Even the senior Members of this august House belonging to different political parties are aware of the Speaker's powers.

**Sri K.Bapi Raju:-** Let the Speaker react.

**Sri P.Ashoka Gajapathi Raju:-** Whenever I rise to say something they are fillibustering me. You are here to protect us. We can seek the protection from you.

**Mr. Speaker:-** Please contine, it is already 1.00 O' clock.

**Sir P.Ashoka Gajapathi Raju:-** Yes Sir, I am aware of it.

**Mr. Speaker:-** I will take-up cyclone.

**Sri Ch.Vidyasagar Rao:-** The Speaker has got inherent powers.

**Mr. Speaker:-** Yes, Speaker has got inherent powers which are pertaining to the regulation of the business of the House, but not with regard to directions. So, I don't want to jump either side, I want to be in the middle. It is left to the Members to demand and it is also left to the Government whether to consider their demand or not. I will take-up cyclone.

1.00 మ.

*శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:-* అధ్యక్షా, సభ్యుల ఆందోళన గమనించి తమరు సమయం యిచ్చారు. లాకప్ డెత్ గురించి, ఎస్.పి. గురించి మాట్లాడేము. శాసనసభా వ్యవహారాల మంత్రిగారు స్పీకరు అధికారాల గురించి మాట్లాడే ధైర్యం చేయడం సమంజసం కాదు. స్పీకరు గారికి ఇన్‌హెరెంట్ పవర్సున్నాయి. ప్రభుత్వం యొక్క మొండివైఖరి వల్ల మా పార్టీ తరఫున వేడుకుంటున్నాను. మీరు డైరెక్షను యివ్వండి. దీనిని హాస్యాస్పదంగా తీసుకోవడం మంచిది కాదు. మంత్రిగారు అంటున్నారు వారికి రక్షణ కల్పించాలని. ప్రజలకు రక్షణ మీరు కల్పించాలి. శాంతిభద్రతలను మీరు పరిరక్షించాలి, దానిపైన ఎంక్వయిరీ వేసే బాధ్యత మీ మీద వుంది. బాధ్యత విస్మరించి వారు ప్రవర్తిస్తున్నారు కాబట్టి, స్పీకరుగా మీ అధికారాలను ఉపయోగించి ప్రభుత్వానికి డైరెక్షను యివ్వవలసిన పరిస్థితి వుంది. ప్రభుత్వానికి డైరెక్షను యివ్వండి.

**Mr. Speaker:-** The Speaker's powers are only with regard to conduct of business but not about directions. I want to be in the middle, I don't want to jump either side. It is the discretion of the Government whether to accede to the demand made by the Members.

(కాంగ్రెసు పార్టీ సభ్యులు శ్రీ ఎన్.వరదరాజులురెడ్డి, శ్రీ వై.ఎస్.వివేకానందరెడ్డి, శ్రీ ఎం.నారాయణరెడ్డి స్పీకరు పోడియం వద్దకు వెళ్లి కూర్చున్నారు)

**Mr, Speaker:-** I will take-up 304 tomorrow

(Interruptions)

At 9.00 O' clock itself, I have told that I will stop proceedings and will take-up cyclone. I am sticking to my decision.

**శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:-** హౌసును ఆర్డరులో పెట్టండి సార్.

**Mr. Speaker:-** Yes, I will put in order. I have categorically told the House at 9.00 AM that I will take-up cyclone. Please follow the procedure. Let us not waste the time of the House. To conduct the business, please co-operate with the Chair.

**శ్రీ పి. జనార్ధనరెడ్డి:-** గవర్నమెంటుకు డైరెక్షను యివ్వండి.

**Mr. Speaker:-** I have clarified my position. Please co-operate with the Chair. Please take your seat. We have to take-up cyclone as it is a very serious issue. There is a lot of agenda to take-up in the next two days. Hou can we complete it?

**శ్రీ పి. జనార్ధనరెడ్డి:-** లాకప్ డెత్‌లో మర్డర్ చేసినవాళ్లను ఎందుకు ప్రొటెక్టు చేస్తున్నారు?

**Mr. Speaker:-** see, you please hear me. I have already clarified it categorically that I will take-up cyclone as it is a very serious issue which the House has to discuss. Already it is 4th day, so far we have not discussed it. Tomorrow is Friday. Some non-official business had to be accommodated and day-after tomorrow is a closing day. How can you expect to complete the entire agenda approved in the Business Advisory Committee in which all of you have participated.

**శ్రీ పి. జనార్ధనరెడ్డి:-** ప్రభుత్వం టైము వేస్టు చేస్తోంది. అనవసరంగా ప్రెస్టేజి యిష్యూగా తీసుకుంటోంది.

**Mr. Speaker:-** You are wasting the time of the House. I don't like it.

**శ్రీ పి. జనార్ధనరెడ్డి:-** కొంతమంది అధికారులను రక్షించాలని చూస్తోంది.

**Mr. Speaker:-** Mr. Janardhan Reddy please co-operate with the Chair. I am appealing to you to co-operate with the Chair. You are the Leader of a National Party. If you want to discuss it, you come in another form. I have no objection for it.

*శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:-* అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో డిసెంబరులో దాదాపు 10 నుంచి 15 సెంటీమీటర్ల హెవీ వర్షం 3 రోజాలపాటు కురిసి మొత్తం ప్రజాజీవితం స్తంభించిపోయింది. చెరువులు తెగిపోయాయి, రోడ్లు పాడైపోయాయి. ప్రభుత్వం, ఒక స్టేట్‌మెంటైనా యిస్తుందని చూశాం. హెవీ రెయిన్ వచ్చి భారీ నష్టం జరిగితే ప్రభుత్వం ఒక స్టేట్‌మెంటిచ్చివుంటే బాగుండేది. ప్రజలు చనిపోయారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. చెరువులు తెగిపోయాయి. అసెంబ్లీ జరుగుతున్నపుడు, it is the duty of the Govenment to know the situation and to make a announcement, but nothing had come from the Government. I request the Minister concerned to ascertain the information and convey to the Members what is happening in Chittoor District particularly due to recent heavy rains as many areas have been inundated and many people have lost their lives and properties.

*శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి:-* హౌనును ఆర్డరులో పెట్టండి సార్.

**Mr. Speaker:-** I have already requested your leader. I have appealed to everybody to co-operate with the Chair. I have already clarified my position. I don't want to hear anybody. I will wait
1.10 మ. for another five minutes. I am appealing to you. You convince your Members. You adopt other course of action. Please co-operate with the Chair. I don't protect anyone. I am also not directing. But I am appealing to you. Please try to bring the House into order.

*డాక్టర్ ఎ. శివరాం:-* అధ్యక్షా, నాకు ఎట్టి పరిస్థితులలోనూ, సైక్లోన్‌కు సంబంధించిన చర్చలో అవకాశం ఇవ్వాలి.

**Mr. Speaker:-** I will wait for another five minutes. Let the House be in order please.

(కాంగ్రెస్ శాసనసభా నాయకుడు శ్రీ పి.జనార్ధనరెడ్డి, శ్రీ కె.బాపిరాజు, శ్రీ ఎం.కోదండరెడ్డి స్పీకరుగారి పోడియం వద్దకు వచ్చి అక్కడ కూర్చున్న తమ పార్టీ గౌరవ సభ్యులను తమ స్థానాలకు పంపారు)

**Mr. Speaker:-** You see, I will stick to whatever I have decided, I will not yield to any Member. For the sake of one lock-up death, you cannot stall the House like this. I want to inform you that the entire

public is observing the proceedings. That is why I am keeping it hear. The public is observing. The people are observing the Government also as to what is the reaction. Everything is going to the public. 'What all you are saying, the people are watching. Not only you and me - they are watching the Government also.

(Interruptions)

Please don't waste the time. We have to take up the discussion on Cyclone Havoc please.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, మీపైన గౌరవం కొద్దీ, మీరు చెప్పిన మాటప్రకారం మా కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ఎంతో బాధ, ఇబ్బంది కలిగినా వారిని పోడియం దగ్గర నుంచి ఉపసంహరించడం జరిగింది. లాకప్ డెత్‌లలో ఎంతోమంది అమాయకులయిన ప్రజలు మర్డర్ కావడం జరిగింది. పోలీసు అధికారులు ఎవరు దినికి బాధ్యులో వారిపై చర్యలు తీసుకోమని కోరినా తీసుకోలేదు. జుడీషియల్ ఎంక్వయిరీ కోరినా వేయలేదు. కేవలం కాంగ్రెస్ సభ్యులే కాకుండా మేము అడిగింది న్యాయం అని మిగిలిన ప్రతిపక్ష సభ్యులు కూడా చెప్పడం జరిగింది. అయినా ఈ ప్రభుత్వం తమకు అత్యధిక మెజారిటీ ఉందని మొండివైఖరి అవలంబిస్తున్నారు. ఇక్కడ వున్న ముఖ్యమంత్రిగానీ, మంత్రులు గానీ నేరుగా ప్రజలచేత ఎన్నుకోబడి వచ్చినట్లయితే ఇటువంటి సంఘటన గురించి ఆలోచించేవారు. దొంగచాటుగా ముఖ్యమంత్రి అయ్యారు కనుక, వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారు కనుక ప్రజల ఇబ్బంది తెలియదు. ఇంతకు ముందు ఏ ముఖ్యమంత్రయినా లాకప్ డెత్ జరిగితే దానిపై జుడీషియల్ ఎంక్వయిరీ వేయడం జరిగేది. న్యాయ విచారణ చేయడం జరిగేది. ఈ ముఖ్యమంత్రిగానీ, మంత్రులు గానీ స్పీకర్‌గారిని ఇరకాటంలో పెట్టడం జరుగుతోంది. మీరు మమ్మలను ఇరకాటంలో పెట్టడం జరుగుతోంది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. లాకప్ డెత్‌లలో దేశం మొత్తంమీద మన ఆంధ్రప్రదేశ్ మొదటిస్థానంలో వుంది. లాకప్ డెత్ చేసే అధికారులను ఈ ప్రభుత్వం సపోర్ట్ చేస్తోంది. ముఖ్యమంత్రి చేస్తున్నారు. హోం మంత్రి చేస్తున్నారు. ముఖ్యమంత్రి బండారం బయటపడుతుందనే ఉద్దేశ్యంతోనే జుడీషియల్ ఎంక్వయిరీ పెట్టడంలేదు. జుడీషియల్ ఎంక్వయిరీ వేయనందుకు, ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేయనందుకు, ఆ కుటుంబంలోని వారికి ఉద్యోగం ఇవ్వనందుకు, ఈ ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా మా పార్టీ వారింతా వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, నిన్ననే ఈ విషయం చర్చించడం జరిగింది. ఈరోజు కూడా మంచి మనసుతో సమయం ఇవ్వడం జరిగింది. చాలా విషయాలు, వాస్తవాలు తెలియజేయడం జరిగింది. శవ రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి ఇది మొదటిసారి కాదు. ఇవన్నీ కూడా కుటిల రాజకీయాలు నడిపి, లబ్ధిపొందాలనే

ఆలోచన వారికి వుంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో గానీ, శాసనసభ ఎన్నికలలో గానీ కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించారు. అయినా వారికి ఇంకా బుద్ధి రాలేదు. ప్రజలకు ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి మీద, ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల మీద నమ్మకం ఉంది. వారు కళ్లు తెరచి ఆ విషయం గమనించాలి. ఎస్.పి. ముఖ్యమంత్రి బంధువు అంటున్నారు. అది వాస్తవం కాదు. వారు కేవలం కుటిల రాజకీయ లబ్ధికోసం ఇది చేస్తున్నారు. ఈ ముఠా నాయకుల వలన రాయలసీమ అభివృద్ధి అంతా కుంటుపడింది. ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడడం కోసం అటువంటి వారిపై కఠినమయిన చర్యలు తీసుకొంటోంది. వారికి ఆ పరిస్థితి ఇష్టంలేక ఈవిధంగా చేస్తున్నారు. గత 5 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఆ జిల్లాను తమ రాజకీయాలతో దిగజార్చినవారు ఇప్పుడు రాష్ట్రాన్నే వదిలిపెట్టి పారిపోవడం జరిగింది. ఇంకా సిగ్గులేకుండా ఈవిధంగా మాట్లాడడం సమంజసం కాదని ఈ సభకు తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

*శ్రీ ఆర్. దామోదరరెడ్డి:-* అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరాము. సహచర సభ్యులు కోరారు. చాలామంది ప్రతిపక్ష నాయకులు కోరారు. రాష్ట్రంలో చాలా సందర్భాలలో లాకప్ డెత్ అయితే జుడీషియల్ ఎంక్వయిరి చేశారు. జుడీషియల్ ఎంక్వయిరికి ఒప్పుకోలేదు. కాంగ్రెస్ శాసనసభ్యులు వాకౌట్ చేశారు. సభ్యులు ఎవరయినా వాకౌట్ చేసిన తరువాత ఆ సభ్యులపై ఆరోపణ చేయడం, చాలా బాధాకరంగా మాట్లాడడం ఇదంతా రికార్డవుతోంది. ఇప్పటినుంచి ఎవరయినా వాకౌట్ చేసినప్పుడు ప్రభుత్వం వైపు నుంచి ఎవరుగానీ ఈవిధంగా మాట్లాడడం మంచిది కాదు. దీనికి నిరసనగా నేను వాకౌట్ చేస్తున్నాను.

(స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి సభ నుంచి వాకౌట్ చేశారు)

(Sri G.Muddukrishnama Naidu was on his legs)

**Mr. Speaker:-** Please take your seat. I have already requested the Minister to give a statement as to what has happened and how many tanks breached etc.

You take your seat please.

*శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:-* అధ్యక్షా, మా జిల్లాలో భారీ వర్షాల వలన ఏర్పడిన పరిస్థితిపై స్టేట్‌మెంట్ ఈరోజు ఇప్పించండి.

*శ్రీ టి. దేవేందర్‌గౌడ్:-* మేము ఆ జిల్లా ఎడ్మినిస్ట్రేషన్‌తో రెగ్యులర్‌గా టచ్‌లో వున్నాము. ఉదయం కూడా కలెక్టరుతో మాట్లాడాను. మా వద్ద రిపోర్టు ఉంది. కావాలంటే రేపు ఉదయం మేము స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రిపేర్ అవుతాము.

*శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:-* 304 ఏమయింది? ఎప్పుడు వేశారు సార్.

*మిస్టర్ స్పీకర్:-* 74, 304 రెండూ రేపు వస్తాయి. To-morrow whatever

304 and calling attentions are there they will be posted. Upto 12 noon all those will be taken and at 12-'O clock, I will take up Non-official Resolutions please. It is left to the Members. At 4.00 the reply by the Government on Cyclone discussion will be there and according to that, the Members can adjust. It is a continuous process please. Papers to be laid one deemed to have been land.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. re: Accounts - Annual accounts of APSEB for 1994-95.

A copy of the Annual Accounts of Andhra Pradesh State Electricity Board for the year 1994-95, as required under Section 69(5) of Electricity (Supply) Act, 1948 (Central Act No: 4 of 1948)

2. re: Notification issued in G.O.M.S. No: 167 dt:7-8-1996.

A copy of the Notification issued in G.O.M.S. No. 167, Industries & Commerce (Tax) Department dated 7th August, 1996, as required under Section 3 of the A.P. Relief Undertakings (Special Provisions) Act, 1971.

## తుఫాను బీభత్సంపై చర్చ

1.20 మ. శ్రీ టి. చెంచయ్య (సంతనూతలపాడు):- అధ్యక్షా, మన రాష్ట్రంలో జరిగిన జాతీయ విపత్తు యావత్ భారతదేశ ప్రజలను ఆందోళనకు గురిచేసింది. ముఖ్యంగా మోపాడు రిజర్వాయరు క్రింద గల 4 ప్రాంతాలు - అది క్రిస్టియన్‌పాలెం కాని, కొత్తూరు కాని, కొత్తపాలెం కాని, ఎస్. టి. కాలనీ కాని, హరిజనవాడలు కాని పాలెంలలో కాని ఎక్కువ మంది బలహీన వర్గాలకు చెందిన ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారు.

**Mr. Speaker:-** At 4.00 pm., the reply will be given by the Government. According to that the Members can adjust. It is a continuous process. I have already told you, please take your seats.

శ్రీ టి. చెంచయ్య:- ఒక సంవత్సరం, 2 సంవత్సరాలు వయసు గల బాలబాలికలు దాదాపు ఆరుగురు 40 గంటలసేపు ఆ జలమయమైన ప్రాంతంలో ముళ్లకంపల మధ్యన ఇరుక్కుపోయి, వారి శరీరం అంతా జల్లెడ అయిపోయి దెబ్బతినిపోయింది. అంతేకాక ఆ పిల్లల పరిస్థితిని చూసి ఆశ్చర్యపోయే పరిస్థితి మనం చూడగలిగాము. ఎందుకంటే మోపాడు రిజర్వాయరు క్రింద పల్లపు ప్రాంతంలో కట్టబడిన పక్కా ఇళ్లలో ఆ ప్రజలు నివసిస్తున్నారు. మొట్టమొదట నుంచి అది చాలా

ప్రమాదకరమైన స్థలం. అటువంటి ప్రదేశంలో పక్కా ఇళ్లు కట్టడం వల్ల అక్కడి ప్రజలందరూ సర్వనాశం అయ్యే పరిస్థితి ఏర్పడింది. మోపాడు చెరువు క్రింద కాని, పామూరు దగ్గర కాని అనేక ప్రాంతాలలో కరెంటు లేదు. ఎలాంటి హెచ్చరికలూ చేయడానికి వీలు లేని పరిసితి ఏర్పడింది. ఆ రకంగా అక్కడ ఉండే లష్కర్లు కాని, మిగిలిన వారు కాని అలుగు పారుతున్నది, ముందు జాగ్రత్తగా మీరు బయటకు రండి అని అక్కడి హరిజనవాడలకు హెచ్చరిక చేయలేదు. అందువల్ల దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది.

రాళ్లపాడు రిజర్వాయర్‌కు పైనుంచి, జిల్లాలో 82 చెరువులు గండ్లుపడి, పాలేరు, మన్నేరు, డొక్కలవాగు ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహం రాళ్లపాడు చెరువు మీద పడింది. ఎక్కువ భాగం నీరు కట్టమీద పోయే పరిస్థితి నూతనంగా నిర్మాణం చేసిన ప్రాజెక్టు మీద పడింది.

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఆ రకంగా రాళ్లపాడు చెరువు క్రింద ఉన్న దాదాపు 23,000 ఎకరాలలో నాటు పడకుండా 12,000 ఎకరాలలోనే నాట్లు పడ్డాయి. అందుచేత ఈనాడు మొత్తం పొలాలలో నాట్లు వేసుకునే పరిస్థితి లేదు. తాత్కాలికంగా నీటిని నింపుకోడానికి నిర్మాణం చేసింది సెకండ్ టైమ్‌లో పోయింది. ఇప్పుడు పైరు వేసిన ఆ 12,000 ఎకరాలలోని పంటను కాపాడుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. అందుకోసం వెంటనే చర్యలు తీసుకోవాలి. సి.ఎస్.పురం మండలంలో డొక్కలవాగు, మన్నేరు తెగి, అటూ ఇటూ రెండు ప్రక్కలా కిలో మీటరు వెడల్పున కాలువలు తెగిపోయాయి. మొత్తం 3,000, 4,000 ఎకరాల నాట్లు పడ్డ పొలాలు పెద్దఎత్తున ఎందుకూ పనికి రాకుండా పోయాయి. వరద పొలం గట్లు కనపడకుండా ముంచెత్తగా ఇసుక మేట వేసింది.

రైతులు పైరు వేసుకునే పరిస్థితి లేదు. చాలా మంది సన్నకారు, చిన్నకారు రైతాంగమే ఉన్నారు. వ్యవసాయ కార్మికులు కూడా అక్కడ దెబ్బతినిపోయి వున్నారు. వారికి ఆల్టర్‌నేటివ్‌గా ప్రభుత్వ భూమిని ఇవ్వాలని నేను మంత్రిగారిని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అంతేకాక నేను ప్రధానంగా మరొక విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈనాడు అక్కడకి పోవడానికి ఎవరూ సాహసించలేదు. ఎందుకంటే వారికి మళ్లీ అంతా గతం జ్ఞాపకం వస్తోంది. పల్లపు ప్రాంతంలో ఉన్న క్రిస్టయన్ పాలెంలోఅక్కడే ఆ భవనాలలోనే నివసించమని స్థానిక నాయకులు ప్రజలపై ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే వారికి అక్కడ పంచాయతీ రాదేమోనని భయం. మన ముఖ్యమంత్రిగారు మెరక ప్రాంతంలో ఉండవలసిన అవసరం ఉందని చెబితే, శవ రాజకీయాలతో వ్యవహారాలు నడిపేవారు తమకు పంచాయతీ రాదేమోననే భయంతో ప్రజలను పల్లపు ప్రదేశాలలోని తమ తమ ఇళ్లలోనే ఉండవలసిందిగా చెబుతున్నారు. ఇందులో ముఖ్యంగా స్థానిక కాంగ్రెసు నాయకులు ఎక్కువ మంది వున్నారు. కాంగ్రెసుకు ఓటు చేసే వారు ఎక్కువ మంది వున్నారు. కాదనే సమస్య లేదు.

అంతా బాగుంటే ఓటు చేయించుకోవచ్చు. కాని ఆ ప్రజలు భయభ్రాంతులవుతూ, మేము ఇక్కడ ఉండమని అంటే, ఇక్కడే ఉండవలసిన అవసరం వుందని ఇన్‌డైరక్టుగానో, డైరక్టుగానో చెప్పిన పరిస్థితులను కాంగ్రెసు నాయకులు తెచ్చారు. ఇది కాంగ్రెసో, కమ్యూనిస్టో, తెలుగుదేశమో అనే పాయింటు కాదు. ఎందుకంటే అది చాలా పల్లపు ప్రాంతం, అక్కడ మెరక ఏర్పాటుచేసి అక్కడే వుండాలని చెప్పి జిల్లా కలెక్టరుగారు కూడా ప్రతిపాదించారు. అక్కడ మెరకలోనే ఇళ్లు కట్టాలనే అభిప్రాయంతో రెవిన్యూ డిపార్టుమెంటు వుంది. ఆరకంగా కొనసాగాలి.

ఏదిఏమైనా సరే, ముఖ్యమంత్రిగారు వారికి మేలు చేయడానికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నారు కాబట్టి, మెరక ప్రాంతాలలో వారు ఉండవలసిన అవసరం వుంది. 1979లో సైక్లోన్ వచ్చినపుడు, చెన్నారెడ్డిగారి గవర్నమెంటు ఉన్నపుడు వారు ఒక ప్రతిపాదన తెచ్చారు. ప్రకాశం జిల్లాలో మీటింగు పెట్టి రైలు కట్టకు 6 మైళ్లలో తూర్పు ప్రాంతంలో వున్న ప్రదేశంలో, తీర ప్రాంతాన్ని అంతా పూరించేసి అక్కడ షెల్టర్లు కాని, పక్కా ఇళ్లు కాని నిర్మించమని చెప్పారు.

అక్కడ జిల్లాలో 4 జీవ నదులున్నాయి. ఆ జీవ నదులకు అటూ, ఇటూ ఉన్న పల్లపు ప్రాంతాలను కూడా పూడ్చేయండని కూడా చెన్నారెడ్డిగారు చెప్పారు. అది ఈరోజు వరకూ పూర్తికాలేదు. మన ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, ఎప్పుడూ సైక్లోన్ వచ్చినపుడు అందరూ బయటకు రండి, మెరక ప్రాంతాలకు వెళ్లండని చెప్పడం కాకుండా అక్కడే నివసించేటట్లుగా, షెల్టర్స్ ఏర్పాటు చేసే విధంగా ఒక పర్మనెంట్ ఆలోచన చేసే రకంగా మనం ఒక ప్లాన్‌చేస్తే బాగుంటుంది. మనం ఒక ప్లాన్‌ను రూపొందించి ఆ విధంగా అమలు చేస్తే, సైక్లోన్ వచ్చినపుడు ఆందోళన పడకుండా, పల్లపు ప్రాంతం నుంచి మెరక ప్రాంతాలకు వచ్చే పరిస్థితి రాకుండా వుంటుంది. తీర ప్రాంతంలో ఆ పనులు ఇప్పటివరకు పూర్తికాలేదు. జీవనదులు వున్న ప్రాంతాలలో కాని, పల్లపు ప్రాంతాలు గల చోట్ల వున్న పక్కా ఇళ్లకు ప్రత్యామ్నాయంగా కాని మెరక ప్రదేశాలలో ఇళ్లు రాలేదు. అన్నిచోట్లా షెల్టర్లు ఏర్పాటు చేసే పర్మనెంట్ ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను.

49 సంవత్సరాల పరిపాలన ఉంది, 10వ పార్లమెంటు కూడా జరుగుతున్నది. అందరూ రైతులు కష్టపడుతున్నారని వాపోతున్నవారే. అతివృష్టి, అనావృష్టి ఈరోజు ఎక్కువగా వున్నాయి. దేశంలో ఒకసారి మంచినీరు దొరకదు. మరొకసారి వరదలు వస్తున్నాయి. ఈ సందర్భంలో చంద్రబాబు నాయుడు గారిని నేను పదే పదే కోరుతున్నాను. ఈనాడు రైతాంగానికి పంటల బీమా పథకం లేదు, ఇన్‌సూరెన్సు లేదు. కాబట్టి అతివృష్టి వచ్చినా, అనావృష్టి వచ్చినా, రైతాంగానికి ఆధారం లేదు.

(బెల్)

1.30 మ. అధ్యక్షా, నాకు 10 నిమిషాలు టైమ్ ఇవ్వండి. ఆ ప్రాంతం అంతా ఫ్లడ్ ఏరియా. ఫ్లడ్ ఏరియా గురించి ఆలోచించుకోవడానికి టైమ్ కొంచం ఇవ్వండి. ఏదిఏమయినా ఈనాడు రైతాంగానికి న్యాయం చేకూరలేదు. పంటల బీమా పథకాన్ని అమలు చేసినట్లయితే ఈనాడు రైతాంగం బాగుపడేవారు.

ఇది ప్రధానమయిన అంశం. ఈనాడు కౌలుదార్లు వేలాది సంఖ్యలో ఉన్నారు. రిజిస్ట్రేషన్ అనేది లేదు. వారికి నష్టాలు బాగా వచ్చాయి. అవి పూరించాలి. ఈనాడు కౌలుదారుడు కష్టపడుతున్నాడు. వారికి నష్టపరిహారం ఇప్పించాలి. ఈనాడు మంచినీరు దొరకడం లేదు. తుఫాను, వరదల మూలంగా మొత్తం ఊళ్లన్నీ కొట్టుకుపోతున్నాయి. మన్నేరు, పాలేరు ఈ రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కావాలి. నీరు నిలువ చేసుకోడానికి ఉంటుంది. పంటలు పండించుకోడానికి, కరవు పరిస్థితులను ఎదుర్కోడానికి ఉంటుంది.

ఈనాడు బలహీనవర్గాలవారు ఇళ్లు కట్టుకునే పరిస్థితిలో లేరు. రెండు నెలలు అయిపోయింది. మూడవ నెల వస్తోంది. తాటాకు గుడిసె లేని పరిస్థితి ఉంది. వేలాది మంది ఈవిధంగా ఉన్నారు. తడిసిన పూరిళ్లు ఉన్నాయి. ఎన్యుమరేషన్ జరపవలసిన పరిస్థితి ఉంది. రెండు నెలల నుంచి నానిపోయి ఉన్నాయి. ఐ.ఏ.వై. క్రింద అందరికి ఇళ్లు కట్టించవలసిన అవసరం ఉంది. వారంతా చలిని తట్టుకోవలసిన అవసరం ఉంది. వారికి ఎక్కడ పడుకోవాలో తెలియడంలేదు. వారికి గృహ నిర్మాణం కోసం పెద్దఎత్తున కృషి జరపవలసిన అవశ్యకత ఎంతయినా ఉంది. ఇదివరకు రూ. 20,000/- ఇస్తున్నారు. ఇళ్ల సంఖ్య ఎక్కువగా పెంచి రూ. 16,000/- లకు చేయాలని అనుకుంటున్నారు. అది సరిపోదు. ధరలన్నీ పెరిగాయి. సిమెంటు, స్టీల్ ధరలు పెరిగాయి. ఎక్కువ ఇళ్లని చెప్పి గ్రాంటును రూ. 20,000/- లకు తగ్గించవద్దని తమ ద్వారా కోరుతున్నాను.

ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం 25 కిలోల బియ్యం వారికి అనౌన్స్ చేసింది. అది మంచి విషయం. ప్రభుత్వం కృషి చేస్తోంది. మొదటి దశలో ప్రభుత్వ యంత్రాంగం కదలలేదు. తరువాత తీవ్రంగా కృషిచేసి కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగింది. ఈనాడు ఏ సమస్య అయినా తక్షణమే పరిష్కరించవలసిన పరిస్థితి ఏర్పడింది. కాని చాలా ఆలస్యం జరుగుతోంది. ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి గురించి చెప్పదలచాను. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బు లేకపోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని సమర్పించింది. ఆనాడు కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో వి.పి.సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం నుంచి వచ్చి మానవతా దృష్టితో డబ్బును మంజూరు చేశారు. కాంగ్రెస్ హయాంలో టీమ్స్ అక్కడ నుండి వచ్చి ఆచి తూచి దాదాపు రూ. 200 కోట్లు, 300 కోట్ల వరకు ఇచ్చారు. బేషరతుగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సహాయాన్ని అందించిన సందర్భమూ ఉంది.

నేషనల్ హైవేస్ గురించి చెప్పదలచాను. ఇంగ్లీష్‌వారు మన దేశంలో ఉంటూ 1934లో జీవనదుల మీద బ్రిడ్జిలు కట్టారు. దాదాపు 60 సంవత్సరాలు అయ్యింది. కేంద్రంలో దాదాపు 49 సంవత్సరాలు, కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలించినా దానిని పట్టించుకోలేదు. ఈనాడు బ్రిడ్జిలన్నీ ఏమవుతాయో తెలియదు. పాలేరు వద్ద బ్రిడ్జ్ ఏమవుతుందో అనుకున్నాము. మూసి, గుండ్లకమ్మ వీటన్నింటిమీద బ్రిడ్జస్ పరిస్థితి ఆలోచించాలి. ఎప్పుడు ఏమవుతుందో తెలియదు. సెంట్రల్ గవర్నమెంట్ నుండి

గ్రాంటు రావాలి. నేషనల్ హైవేస్, పంచాయతీ రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. వాటన్నింటిని మరమ్మతు చేయవలసిన అవసరం ఉంది. దీనిని ప్రధాన అంశంగా గుర్తించాలి. రాష్ట్రంలో రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. వీటన్నింటిని బాగుచేయవలసిన అవసరం ఉంది.

కౌలుదార్ల సమస్య చాలా తీవ్రమయినది, కీలకమయినది. మూజువాణి కౌలుదార్లకు సంభవించిన నష్టాన్ని అరికట్టవలసిన అవసరం ఉంది. మోపాడు చెరువుల క్రింద ఉండే పల్లపు ప్రాంతాలలో, వరదలు వచ్చే ప్రాంతాలలో పేదలను ఆదుకోవాలని కోరుతున్నాను. జిల్లాలో 82 చెరువులకు గండ్లు పడ్డాయి. లక్ష ఎకరాల ఆయకట్టు ఉంది. ఆహారోత్పత్తికి తీవ్రంగా నష్టం వాటిల్లింది. రాళ్లపాడు చెరువు క్రింద పంట దెబ్బతిన్నది. 10 రోజుల్లో అయ్యేది కాదు. గండ్లన్నీ పూడ్చి చెరువుల క్రింద పంటలు పండించుకోడానికి వీలు కల్పించాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లా తీవ్రంగా దెబ్బతిన్నది. దానిని దృష్టిలో ఉంచుకొని. రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నాను.

1.40 మ. అదేరకముగా కర్నూలు, కడప, ఉభయ గోదావరి జిల్లాలకు దెబ్బ తగిలింది. ఉభయ గోదావరి జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌కి ధాన్య భండాగారముగా ప్రసిద్ధి చెందినవి. గతంలో ఈ ఉభయ గోదావరి జిల్లాలను ఇంగ్లీష్‌వారు మాకే కావాలని అడిగిన పరిస్థితి ఉంది. కొబ్బరి చెట్లను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మనవి చేస్తున్నాను. పసుపు, చెరకు, వరి పంటలు పండించే రైతులు కూడా దెబ్బతిన్నారు. మేట వేసిన ప్రాంతాలలో అది తొలగించడానికి కష్టమౌతోంది. లక్షలాది రూపాయలు హెక్టారుకి ఇచ్చినా అది తీసివేయడానికి సాధ్యం కాదు. అందువల్ల ఆ రైతులకు ప్రత్యామ్నాయముగా వేరే భూములు ఇప్పించి ఆదుకోవాలని కోరుతున్నాను. నేను ఇంతకు ముందు చెప్పినట్లు క్రిష్టియన్ పాలెంలో లభించిన ఆ ఆరుగురు పిల్లలను ఆదుకొని ఆశ్రయం కల్పించి చదివించాలి అని కోరుతున్నాను. పంచాయతీ ఎన్నికల ద్వారా వారిని వల్లంలో పెట్టి తిరిగి మెరకకు రానీయకుండా చేసే శక్తులు బలంగా అక్కడ ఉన్నాయి. కాంగ్రెస్ శక్తులు చాలా బలంగా పనిచేస్తున్నాయి. వారిని మెరకకు తీసుకురావాల్సినదిగా కోరుతున్నాను, పామూరు, మోపాడు, రాళ్లపాడు సెంటర్లలో ప్రజలను మెరకకు తీసుకురావాలి. అక్కడ ల్యాండ్ అక్విజేషన్ చేసి ఇళ్లు కట్టించాలని మనవి చేస్తున్నాను. పేద ప్రజలను ఆదుకోవాలి. చెరువులకు గండ్లుపడి రోడ్లు దెబ్బతిన్నాయి. వాటికి కూడా మరమ్మతులు చేయించాలని కోరుతున్నాను. ఈ అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

*శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:-* అధ్యక్షా, కుడివైపు కూర్చొన్నవారు కానీ, ఎడమవైపు కూర్చొన్న వారు కాని ఎవరైనా రాజకీయాలకు అతీతంగా మానవతా దృక్పథంతో స్పందించవలసిన విపత్కర పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో సంభవించింది. ీని విషయమై ప్రతి ఒక్కరు ఆలోచించి ప్రభుత్వానికి సరైన సలహాలు ఇవ్వాల్సిన పరిస్థితి ంది. ప్రభుత్వం కూడా అనవసరమైన ప్రకటనలతో చెప్పేది ఒకటి చేసేది మరొకటి కాకుండా చిత్తశుద్ధితో ఎంతవరకు చేయగలం అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తే, ప్రభుత్వం ముందుకు వస్తే అందరం సహకరించే పరిస్థితి రాష్ట్రంలో ఉంది. అక్టోబరు

18, 19వ తేదీలలో కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో సంభవించిన తుపాను గానీ, నవంబరు 5, 6వ తేదీలలో ఉభయ గోదావరి జిల్లాలలో వచ్చిన పెను తుపాను గాని రాష్ట్రంలోని రైతాంగ పరిస్థితిని చాలా దిగజార్చినది. ఈ పరిస్థితులలో, అసలే ప్రభుత్వం విధించిన12 వందల కోట్ల రూపాయల పన్నుల భారంతో రైతాంగం అంతా బాధపడుతున్నారు. ఈనాడు ప్రకృతి వైపరీత్యం కూడా రైతాంగం పట్ల వివక్షత చూపించిందేమో అన్నట్లు రైతుల జీవితాన్ని దెబ్బతీసే పరిస్థితులు దాపురించాయి. ఈ నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత, ప్రభుత్వ వార్షిక బడ్జటులో ప్రతిపాదించుకోవలసిన అంశంగా ఈ సంవత్సరంలో జరిగిన అభివృద్ధి ఏమిటని ఆలోచిస్తే మూడు తుపానులు ఆరు వరదలు తప్ప మరేదీ లేని పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో ఉంది. మన ముఖ్యమంత్రి గారు ఎంతో అభిమానంతో ఆంధ్ర దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలని ఆంధ్రాని జపాన్‌గా తయారు చేయాలని మూడు వేల కోట్ల రూపాయల పన్నుల భారం ప్రజలపై విధిస్తే, తుఫానేమో దాదాపు 7 వేల కోట్ల రూపాయల నష్టాన్ని సంభవింపజేస్తూ ఆంధ్రాను తుఫానుగా మార్చిందనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఏదోవ జపానో, మరో కొరియాలాగో ఆలోచించకుండా నేల విడిచి ఎక్కడో సాము చేసే దృక్పథం కాకుండా వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈనాడు తుఫానులో నష్టపోయిన రైతుల కన్నీళ్లకు, నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న వారి జీవన విధానాలను సమగ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఎందుకు ఈవిధంగా చెపుతున్నానంటే వ్యవసాయ శాఖ కేంద్ర మంత్రి శ్రీ చతురానన్ మిశ్రా గారు రాష్ట్రానికి వచ్చినప్పుడు స్వయంగా చెప్పారు. ప్రభుత్వం శాఖల వారిగా అందించాల్సిన నివేదిక అందించలేదని అందువల్లనే తుఫాను నష్టంపై స్పష్టమైన వైఖరికి రాలేకపోతున్నామని చెప్పడం జరిగింది. అలాగే చేనేత కుటుంబాలు ఎన్ని నష్టపోయాయో కూడా వివరాలు స్పష్టంగా ఇచ్చినట్లయితే మేము ఇప్పుడే 20 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకొంటామని కేంద్ర జౌళి, పరిశ్రమల శాఖ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయినప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని కూడా వారు అన్నారు. ప్రపంచ బ్యాంకు తరపున వచ్చిన జలానా గారు కూడా 'ఇంత వైపరీత్యం అన్నది చరిత్రలో ఎన్నడూ చూడలేదని, నేషనల్ కలామటి కాదు ఇంటర్‌నేషనల్ కలామటిగా గుర్తించాల్సిన అవసరం ఉందని' అన్నారు. ఇందులో ప్రకృతి వైపరీత్యం ఎంత? ప్రభుత్వం వైఫల్యం ఎంత అని ఆలోచిస్తే ప్రభుత్వ వైఫల్యమే ఎక్కువగా కనిపిస్తోందని కూడా అన్నారు. నిన్న కాక మొన్న తుఫాను వస్తోందంటే ప్రభుత్వం ఎన్నో జాగ్రత్త చర్యలు తీసుకొంది. మూడు లక్షల మందికి ఆశ్రయం, ఆహారం కల్పించింది. కానీ అంతకు తుఫాను ముందు వస్తుందనుకొన్నప్పుడు ఈవిధమైన చర్యలే అప్పుడు చేసి ఉంటే ఇంత ప్రాణ, ఆస్థి నష్టాలు సంభవించేవి కావు. అందువల్ల ఈ ప్రభుత్వం ఈ విషయంలో వైఫల్యం చెందిందని ప్రపంచ బ్యాంకు వారే స్వయంగా ఒప్పుకొన్న విషయం ప్రభుత్వం గుర్తించాల్సి ఉంది. ఒకప్పుడు ప్రకృతి అందాలతో పచ్చగా కొబ్బరిచెట్లకు శ్రేష్టంగా, ఆహార పంటలను అధికోత్పత్తి చేసిన ఉభయ గోదావరి జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌కు ధాన్యాగారంగా ఉన్న జిల్లాలు నేడు ఎక్కడ చూసిన మోడైపోయి స్మశాన వాతావరణాన్ని చూస్తున్నట్లు ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రత్యేకంగా ఈ జిల్లాలపైనే,

దాని పైన వచ్చే ఆదాయం పరిమితులపై ఆధారపడి ఉంది కాబట్టి రాబోయే దశాబ్ద కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉంటుందో ఆలోచించాలి. అదేవిధంగా ఈనాడు ఇచ్చే సబ్సిడీ బియ్యం సరఫరా చేయడంలో ఎటువంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడతాయో కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

ఈనాడు యునైటెడ్ ఫ్రంటులో భాగస్వామ్య పార్టీగా ఉన్న అధికార పార్టీ అదేవిధంగా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్న మన ముఖ్యమంత్రిగారు కేంద్రంతో సుహృద్భావముతో, సయోధ్యతో చర్చించుకోవలసిన విషయాన్ని వివాదంగా పార్లమెంటులో పెట్టి ఎం.పి.ల చేత ప్రధానమంత్రిని తిట్టించడం ద్వారా ముఖ్యంగా ఈ బాధితులకు రావలసిన 5 వందల కోట్ల రూపాయల సహాయం ఆగిపోయిందన్న అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంట్లో భాగస్వామ్యమైన పార్టీ, కన్వీనర్ అయిన ముఖ్యమంత్రి గారు దీనిలో భాగం తానే కనుక ఎందుకు రాబట్టుకోలేకపోతున్నారో, అది ఎవరి అసమర్థతో ఎవరి వైఫల్యమో అని ప్రజలందరూ అనుకొంటున్నారు. ముఖ్యంగా నష్టపోయిన రైతాంగం ఒకటనుకొంటున్నారు. ఆనాడు ఒ.ఎన్.జి.సి. వారి ద్వారా రెండువేల రూపాయలు కొబ్బరి చెట్టుకు ఇప్పించారు. 6 వేల రూపాయలకు ఒక్కో కొబ్బరి చెట్టుకి సిఫార్సు చేశారు. ఈనాడు ఒక్కో కొబ్బరి చెట్టుకి రెండు వందల రూపాయలు ఇస్తే కనీసం పాడైపోయిన కొబ్బరి చెట్ల మట్టలు నరుక్కోడానికి, పూట కూలీకి రాని ఈ పరిస్థితులలో 30 వేల హెక్టార్లలో నష్టపోయిన రైతులు ఏవిధంగా నిలదొక్కుకొంటారని అడుగుతున్నాను. కొబ్బరి చెట్టుపై ఆధారపడి జీవించే రైతాంగం, వారి కుటుంబాలు తిరిగి నిలదొక్కుకోడానికి దాదాపు 10, 15 సంవత్సరాలు పడుతుంది. ఈలోపు ఈ రైతులు ఏమి చేయాల్సి ఉంటుందని అడుగుతున్నాను. కొబ్బరి చెట్టుకి నష్టపరిహారంగా రెండు వందల రూపాయలు ఇచ్చి చేయి దులువుకొంటే వాగు ఏవిధంగా నిలదొక్కుకొంటామనే నిరాశాభావం కొబ్బరి చెట్ల రైతులలో కనిపిస్తోంది. వరి పంట పండించే రైతులు నష్టపోయారు. రైతులు రెండవ పంట వేసుకోడానికి సంబంధించిన లోన్స్ ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేకపోయింది. మేము రెండు పర్యాయాలు ఉభయ గోదావరి జిల్లాలను సందర్శించినప్పుడు ప్రజలు వారి వారి ఆందోళనను వ్యక్తం చేశారు, తుఫాను వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు పర్యటించిన మాట వాస్తవమే. ఆయన 5 రోజులపాటు ఉన్నారు. అయినా ప్రయోజనం ఏమిటి? అయిదురోజులు పర్యటించినా, 24 గంటలు తిరిగినా మాకు ఒరిగింది ఏమీ లేదు కదా అన్నారు. శ్రీ ఎన్.టి.రామారావు గారు ఉన్నప్పుడు బియ్యం ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రిగారూ బియ్యం ఇచ్చారు. అంతకు మించి మాకు అందిన సహాయం ఏమిటని ప్రశ్నించారు. ప్రెస్ వారి ముందు కూడా వారి గోడు వినిపించడం జరిగింది. వారి కళ్లల్లో నిరాశ. నిస్పృహలు కనిపించాయి. భవిష్యత్తు ఏమౌతుందని ఆవేదన చెందారు. గత 100 సంవత్సరాలలో ఏనాడు లేని విధంగా ఈ ప్రకృతి వైపరీత్యాలు ఈనాడే ఎందుకు సంభవిస్తున్నాయి ఏమిటి? అధికార పార్టీ వారు ఏమీ అనుకోనంటే... ప్రజలలో వచ్చిన ప్రతిస్పందన ఒక సెంటిమెంట్‌గా మారి ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈవిధమైన వైపరీత్యాల వల్ల ప్రాణ, ఆస్థి నష్టం సంభవించింది.

(అంతరాయం)

1.50 ఘ. దయచేసి సద్విమర్శను సహేతుకంగా తీసుకోమని అధికార పార్టీ వారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ తుఫాను నష్టాన్ని ఈవిధంగా వహారచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో అధికార పార్టీ దానిని సరిచేసుకోవాలని చెప్పడం తప్ప కాంట్రవర్సీ కాదు. ఈ సమస్య మీద ప్రభుత్వం స్పందించాలనీ, కేంద్రాన్ని 2 వేల కోట్ల రూపాయలు సహాయం కావలసిందిగా కోరిన ఈ ప్రభుత్వం ధానిని సమకూర్చుకునేందుకు తగు విధంగా చర్యలు తీసుకోవాలి. కొబ్బరి తోటలతో నష్టపోయిన రైతులకు, అలాగే మిగిలిన పంటలను కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఎరువులకు సబ్సిడీని యివ్వడం, కోఆపరేటివ్ బ్యాంక్స్ ద్వారా లోన్స్ యిప్పించడం వంటి స్పష్టమైన విధానాలను అమలుపరచాలి. ఇప్పటికే ప్రభుత్వం ఆర్థిక భారంతో వుంది. ప్రభుత్వాన్ని నేను తప్పు పట్టడంలేదు. వాస్తవాలను ఒప్పుకోవాలి. ఉన్న పరిస్థితులను గ్రహించాలి. ప్రజలను మభ్యపెట్టడానికి ఏదో చేస్తున్నామని ఈనాడు ఫోకస్ చేయడం మంచిది కాదు. మీ వైఖరి నిర్ద్వంద్వంగా, నిర్దుష్టంగా వుండాలి. రైతులకు సహాయం చేయవలసిందిగా మా పార్టీ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా పంటలను కోల్పోయిన వారికి నష్టపరిహారం యిప్పించండి. హెక్టారుకు 625 రూపాయలు యిస్తున్నాం అన్నారు. అంటే ఎకరాకు 250 రూపాయలు కేటాయించారు. నేను ఎకరాలు వెయ్యి రూపాయలు యివ్వవలసిందిగా గతంలో డిమాండు చేశాము. దానిని యివ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. క్షుణ్ణంగా గ్రామాలలో పరిశీలించి, మండలాన్ని యూనిట్‌గా తీసుకుని సత్వరం ప్రభుత్వం వారికి సహాయం చేసేవిధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పంటల బీమా పథకాన్ని కూడా వారికి వర్తింపచేసి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. గతంలో 1958 లోనూ, 1968 లోనూ ఇసుక మేట వేసిన సందర్భాలలో అంటే 30 సంవత్సరాల క్రితమే ఎకరాకు 2 వేల రూపాయలు ప్రభుత్వం యిచ్చింది. ఈనాడు ఆ పరిస్థితులను గూర్చి ప్రభుత్వం ఆలోచించాలి. రాళ్లపాడు, మోపాడు రిజర్వాయరు క్రింద భూములు ఇసుకమేట వేసి, ప్రకాశం, కడప ప్రాంతాల రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వం ఈ ఇసుక మేటను తొలగించే బాధ్యత వహించాలని, అప్పుడు వాళ్లకు కొంత రిలీఫ్ వస్తుందని తెలుపుతున్నాను.

అలాగే జీడిమామిడి, మామిడి, జామ, పసుపు వాణిజ్య పంటలు. ఆ పంటలను కోల్పోయిన వారికి పెట్టుబడి పెట్టుకునేందుకు కూడా ప్రభుత్వం సహాయం చేసి, తిరిగి పంటలను వేసుకునేందుకు వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను, కొబ్బరి పాడయినప్పుడు ఓ.ఎన్.జి.సి. వారు 2400 రూపాయలు యివ్వడం జరిగింది. ఇప్పుడు కూడా ప్రభుత్వం అదేవిధంగా చేస్తే,బాగుంటుంది. రైతుల శ్రేయస్సు కోసం, వారి బిడ్డల విద్య కోసం ప్రభుత్వం ఫీజులను రద్దుచేసి, ఉచిత విద్యను, భోజన వసతిని కల్పించి సహాయపడాలని ప్రభుత్వం ముందుగా బాధితులకు సహాయం అందించడంలో ఎటువంటి ఆదాయ పరిమితి లేదన్నారు. ఆ తరువాత ఆదాయ పరిమితి 6 వేల రూపాయలు విధించారు. ఈ విషయాన్ని మా పార్టీ చాలా తీవ్రంగా ఖండిస్తున్నది. అర్హులైన బాధితులందరికీ ప్రభుత్వం సహాయం చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ ప్రభుత్వం ప్రకటనలు ఒక విధంగా చేస్తున్నది. మేము అక్కడ ప్రజలను

అడిగినప్పుడు బాధితులు ఒకరకంగా చెపుతున్నారు. అద్దెకు వున్నవాళ్లు, పట్టాలు వున్నవాళ్లు, కార్డులు వున్న వాళ్లు లేని వాళ్లు అంటూ వివక్ష చూపుతున్నట్లుగా బాధితులు చెపుతున్నారు. బియ్యం, కిరోసిన్ అన్నవి ఈ వివక్షతతో బాధితులకు యివ్వడం లేదని వారు చెపుతున్నారు. అలాగే ఎక్స్‌గ్రేషియా విషయంలో చనిపోయిన కుటుంబాల వారికి లక్ష రూపాయలిస్తున్నామని, 4 వేల మంది చనిపోయారని ముందుగా పేపర్లో ప్రకటించారు. ఆ తరువాత దానిని 900 లకు కుదించి ఈ ప్రభుత్వం శవ రాజకీయాలను చేసుకునే దురదృష్టకరమైన పరిస్థితికి వచ్చింది. అక్కడ పరిస్థితులతో రాజీపడలేని బాధితులు చనిపోయిన వారితోపాటు మేము కూడా పోక ఎందుకు బ్రతికి ఉన్నామా అని చింతించే పరిస్థితులు వున్నాయి. చనిపోయిన వారి గురించి వారి కుటుంబాలకు తెలుపకుండా, ఎక్కడికక్కడ శవాలను తగలపెట్టి రికార్డులు లేకుండా చేసి, ఎక్స్‌గ్రేషియాలు యివ్వకుండా చేశారు. లెక్కలన్నిటినీ తారుమారు చేసి పేపర్లలో ఒకవిధంగా, వాస్తవంగా ఒకవిధంగా ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఇది తీవ్రంగా గ్రహించాల్సిన విషయం. దీనివల్ల కుటుంబాలు ఎన్నో మనస్తాపానికి గురయ్యాయి. దీనావస్థలో వున్నాయి. ఎక్స్‌గ్రేషియాను లక్ష రూపాయలు కాకుండా 5 వేల రూపాయలుగా ప్రకటిస్తున్నారు. మిగిలిన దానిని నేషనల్ సేవింగ్స్‌లో వేస్తున్నాం అంటున్నారు. మరి నిజంగా అలా చేస్తున్నారా? ఆ సర్టిఫికేట్స్‌ను చూపవలసిందిగా మేము అడుగుతున్నాం. ఆ బాధ్యత తప్పనిసరిగా ఈ ప్రభుత్వం కలిగి వుంది. అసలే కొంపా గోడు పోయి, తిండి తిప్పలు లేక పడివున్న బాధిత ప్రజలు ప్రభుత్వం ఏదో సహాయం చేస్తుందని ఎదురు చూస్తున్నారు. కేవలం మాటల ద్వారా కాక ఈ ప్రభుత్వం దానిని చేతలలో చూపి ప్రజల దైన్యాన్ని తీర్చవలసిందిగాను, చిత్తశుద్ధితో ఎటువంటి చర్యలు తీసుకున్నదీ స్పష్టం చేయవలసిందిగానూ నేను కోరుతున్నాను. గతంలో కూడా ఎన్. టి. ఆర్. గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రెండు, మూడుసార్లు తుఫాన్లు వచ్చాయి. అయితే అప్పుడు ఎన్. టి. రామారావు గారు సహాయ కార్యక్రమాలను కేవలం అధికారులకు పరిమితం చేయకుండా శాసనసభ్యులను, సంబంధిత శాఖామాత్యులను కూడా అందులో బాధ్యులను చేసి అక్కడికక్కడ నిర్ణయాలు చేసి, ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు నిర్మించాలని చెప్పడమూ, వెయ్యి, 2 వేల ఇళ్లను శాంక్షను చేయడం కూడా జరిగింది. ప్లాన్ బడ్జెటు నుంచి కొన్ని కోట్ల రూపాయలు విడుదల చేశారు. ఈ ప్రభుత్వం శాసనసభ్యులను, మంత్రులను బాధ్యులను చేయకుండా మొత్తం అధికారులపై బాధ్యత వేయడంతో అవకతవకలు జరుగుతున్నట్లుగా పేపర్లలోనూ, ఇతరత్రానూ తెలుస్తున్నది. దీనిని అధికార పార్టీ గుర్తించాలి, వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. శాసనసభ్యులు ప్రజా ప్రతినిధులు స్పందించి బాధితులకు సహాయం చేయడంతో పాటు పంచుకోవాలనీ, అప్పుడే ప్రజలకు, ప్రజా నాయకులపై అవగాహన వుంటుందనీ మనవి చేస్తున్నాను.

అలాగే కేంద్ర ప్రభుత్వం యిస్తానన్న సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. మరి అది ఎందుకు జరిగిందో తెలియదు. రైతులకు రీ షెడ్యూల్ చేసి లోన్స్ యిప్పించాలనీ, పాత బకాయిలు వాళ్లు కట్టలేనప్పుడు కొత్త లోన్స్‌లో పాతదానిని పట్టుకుని, ఎక్కువ లోన్ వారికి యిచ్చినట్లయితే బాగుంటుంది. అంతేగానీ, పాత లోన్ క్లియర్ చేస్తేగానీ, కొత్త లోను యివ్వమనడం సమంజసం కాదు. పేదలు,

నష్టపోయిన, బాధితులైన ప్రజల బాధలను సహృదయంతో అర్థం చేసుకోండి. విద్యుత్ చార్జీలు పెంచడం, విద్యుత్ కనెక్షన్స్ పీకడం వంటి చర్యలను మాని వారికి సహాయం అందించాలని కోరుతున్నాను. ఇళ్ళులేక, కూడు గుడ్డ లేని పేదలను వారి పరిస్థితులను అర్థం చేసుకుని ఆ రైతులకు సహాయ పడటానికి కృషిచేయవలసిందిగా కోరుతున్నాను, అదేవిధంగా ప్రభుత్వం యిస్తున్న ప్రకటనలకు, అక్కడ జరుగుతున్న దానికీ పొంతన లేకుండా వుంది. కనుక తుపాను బాధితులను సక్రమంగా గుర్తించి సత్వరం తగు చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుంది.

కనీసం సుడిగాలి కూడా తెలియనటువంటి కడప ప్రాంతంలో వరదలు రావడం అనేది ప్రభుత్వ వైఫల్యానికి కొంత కారణం అని చెప్పుకోవాలి. చెన్నైకి నీరు అందించడానికి ప్రభుత్వం హడావుడిగా చేసినటువంటి పనుల వల్ల, రోపేర్సు కార్యక్రమం కూడా సరిగా చేసుకోనందువల్ల సోమశిల రిజర్వాయర్‌కు వచ్చిన అధిక నీరు వల్ల చిత్తూరు, కడప జిల్లాలో తెలుగు గంగ వల్ల అన్ని గ్రామాలు కూడా ముంపుకు గురయ్యాయన్న విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది. అట్లూరు మండలంలో ముంపుకు గురైన 47 గ్రామాల్లో ఇప్పటివరకు ఒక రూపాయి కూడా ప్రభుత్వ సహాయం అందలేదు. వాళ్ళు ఎప్పటికప్పుడు ప్రాణాలు అరచేతులో పెట్టుకొని మళ్లీ ఎప్పుడు ముంపు వస్తుందో, కాలువ ముంచివేస్తుందో భయపడుతున్న రైతులను, గ్రామస్థులను ఆదుకోవలసిన బాధ్యతను కూడా ప్రభుత్వం విస్మరించింది. ఆనాడు ఎన్. టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలుగు గంగ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైనటువంటి గ్రామాలకు 47 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. దాంట్లో ఇంతవరకు ప్రభుత్వం ఒక రూపాయి కూడా వాళ్లకి ఖర్చు పెట్టినటువంటి దాఖలాలు లేవు. కేవలం 20 కిలోల బియ్యం. 3 లీటర్ల కిరోసిన్ తప్ప తుఫాను, వరద బాధితులకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా సహాయం అందించినట్లు కనిపించడంలేదు. వీళ్లని ఆదుకోడానికి ప్రభుత్వం ఏమి చేస్తుంది అన్నది స్పష్టం చేయవలసిన అవసరం కూడా ఉంది. ఈనాడు పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా తుఫాను బాధితులు అందరిని ఆదుకోవలసిన అవసరం కూడా రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సయోధ్యతో ఉండి కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులను ఆదుకోకపోతే వచ్చే దశాబ్ద కాలంలో విపరీతమైన ఆహార సంక్షోభాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటుంది. భారతదేశానికి ధాన్యాగారంగా ఉండే ఆంధ్రప్రదేశ్ రేపు భారతదేశానికి ధాన్యాన్ని సరఫరా చేయలేనటువంటి నిస్సహాయ స్థితిలో ఆంధ్రప్రదేశ్ మిగిలిపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం. రైతాంగానికి చేయూతనిచ్చి ఆదుకోడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పి మా పార్టీ తరవున విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, దురదృష్టవశాత్తు ఉభయ గోదావరి జిల్లాల్లో వచ్చిన తుఫాను వల్ల రాయలసీమలో వచ్చిన తుఫానుకు గుర్తింపు లేకుండా పోతుంది. ప్రభుత్వ దృష్టికి కాని, మీడియా దృష్టికి కాని రావడంలేదు. అక్టోబరు, నవంబరు నెలల్లో వచ్చిన తుఫానును, వరదలను గురించి ఇక్కడ చర్చిస్తున్నాము. నిన్న కురిసిన

భారీ వర్షాల్లో కూడా చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల్లో తీవ్రంగా నష్టం జరిగింది. అనేక చెరువులకు గండ్లు పడడం జరిగింది. నిన్న కురిసిన వర్షాల వల్ల ముగ్గురు చనిపోవడం జరిగింది. ముఖ్యంగా అక్టోబరు నెలలో కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో అప్పుడు కురిసిన భారీ వర్షాల వల్ల దాదాపు 843 కోట్ల రూపాయలు ఆస్థి నష్టం, పంట నష్టం జరిగిందని ప్రభుత్వం చెప్పడం జరిగింది. నవంబరు నెలలో- కోస్తా జిల్లాల్లో ఇతర రాయలసీమ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల దాదాపు 5,375 కోట్ల రూపాయల దాకా ఆస్థి నష్టం జరిగింది. ప్రభుత్వం వారు కూడా అంగీకరిస్తున్నారు. దాదాపు 3,700కు పైగా చెరువులకు, కాలువలకు గండ్లు పడ్డాయి. అనేకచోట్ల రోడ్లు, కల్వర్టులు కూడా వేల సంఖ్యలో డ్యామేజి అయినాయి. దాదాపు 4 కోట్ల 62 లక్షల హెక్టార్ల భూమిలో వరి పంట నష్టం అయినది. వరి పంట కంటే కొబ్బరి చెట్లు, అరటి వీటికి సంబంధించి కూడా చెబుతున్నారు. దాదాపు 30 లక్షల ఎకరాల్లో రాయలసీమ జిల్లాలో వేరుశెనగ పంట వేయడం జరిగింది. ప్రభుత్వం వారు అధికారంగా ఇచ్చిన లెక్కల్లో దాదాపు 10 లక్షల ఎకరాల్లో మాత్రమే వేరుశగన పంట నష్టం అయిందని చెబుతున్నారు. పంట నష్టానికి ఎకరానికి 250/- రూపాయలు మాత్రమే ఇస్తున్నామని చెబుతున్నారు. ఇది ఏమూలాలకు సరిపోవడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి కాని, రాష్ట్ర ప్రభుత్వానికి కాని కేటాయింపులు చేయడంలో అనేక పరిమితులు ఉన్నమాట వాస్తవమే. అందుకోసం పంటల బీమా పథకం ప్రవేశపెట్టడం ద్వారా మండలాన్ని ఒక యూనిట్‌గా కాకుండా ఒక గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. ఎవరైతే లోన్సు తీసుకొన్నారో వారికే ఇన్సూరెన్సు ఇస్తున్నారు. శ్రీ పి.వి.నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కడపలో బహిరంగ సభలో అందరికి ఇన్సూరెన్సు స్కీము వర్తింపచేయాలని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం ద్వారా ఇన్సూరెన్సు పథకాన్ని గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని వర్తింపచేస్తే అందరికి లాభం జరగడానికి అవకాశం ఉంది. వరిధాన్యం ఎక్కడైతే చెడిపోయిందని భావిస్తున్నారో అక్కడ ఎఫ్.సి.ఐ. ద్వారా కొనుగోలు చేయాలని కోరుతున్నాము. రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ పంట చాలా చోట్ల కాయ చెడిపోయింది. ఆయిల్ ఫెడ్ ఉంది కాని వారు నామమాత్రంగానే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం, వారు కూడా కొనుగోలు చేయడంలేదు. ఆయిల్‌ఫెడ్ ద్వారా వేరుశనగ పంటనంతా కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమూలాలకు సరిపోవడం లేదు. ఇది చెప్పడానికి చాలా బాధాకరంగా ఉంది. ప్రచారం చేస్తున్నంత ఏ ఒక్కటి కూడా జరగడంలేదు. లక్షలాది ఎకరాల్లో పంట నష్టపోయింది. రెవిన్యూ అధికారులు పంట ఎక్కడ నష్టపోయిందో రికార్డు సక్రమంగా తయారు చేయకుండా చివరికి కరవు ప్రాంతంగా ప్రకటించడానికి ముందుకు రావడంలేదు. ఈసారి జరగకపోతే ప్రజల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కోవలసి ఉంటుంది. ప్రజలందరూ చాలా బాధా హృదయంతో ఉన్నారు. దురదృష్టవశాత్తు ఉభయ గోదావరి జిల్లాల్లో పంట నష్టం కంటే ప్రాణ నష్టం ఎక్కువ సంభవించింది. కాబట్టి చాలా గట్టిగా మాట్లాడలేని పరిస్థితిలో ఉంటూ ఉన్నార. వారికి సహాయం చేయాలని అందరూ అంగీకరిస్తున్నారు. భారీ వర్షాల వల్ల పంట నష్టపోతే అగ్రికల్చరల్ అధికారులు కాని,

2.10 ని. రెవెన్యూ అధికారులు కాని సక్రమమైన అంచనాలు తయారు చేయడం లేదు. రెవెన్యూ అధికారులు కనీసం గ్రామానికి పోనన్నా పోతున్నారు కాని అగ్రికల్చరల్ అధికారులు ఎవరూ కూడా గ్రామాలకు సక్రమంగా పోవడంలేదు. రైతులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. పశువులు, గొర్రెలు ఏవి అయితే చనిపోయినాయో దానికి సంబంధించి కనీసం రికార్డు కూడా చేయడంలేదు. చనిపోతే వాటికి ఏదో రోగం వచ్చో మరొకటో వచ్చి చనిపోయాయని చెబుతున్నారు. వెటర్నరీ డాక్టరును అలాగే చెప్పమంటున్నారు. వారికి ఇప్పటివరకు కూడా ఏమాత్రం రుణాలు ఇవ్వడంలేదు. మేము జిల్లా స్థాయిలో అడిగినప్పుడు కలెక్టర్లు చెప్పారు, డి. ఆర్. డి. ఏ. పరిధిలో వారికి కూడా లోన్స్ ఇస్తామన్నారు, కాని ఇప్పటివరకూ లోన్స్ ఇవ్వలేదు. అదేవిధంగా ఈనాడు రాయలసీమ జిల్లాలలో, ప్రకాశం జిల్లాలో వందలాది చెరువులకు గండ్లు పడడం, తెగిపోవడం జరిగింది. చెరువునీటిపై ఆధారపడి వ్యవసాయం చేసేవారికి నామమాత్రపు డబ్బు ఇస్తున్నారు. ఎక్కడైతే ఎన్సూర్డ్ వాటర్ వుండి పంటలు పండిస్తున్నారో అలాంటి చోట్ల ఏదో రకంగా రెండవ పంట వేసుకొని లబ్ధి పొందగలుగుతారు. కాని చెరువుల క్రింద, బావుల క్రింద సేద్యం చేసే ప్రాంతాలలో చెరువులు తెగిపోవడం వల్లా, బావులు పూడిపోవడం వల్లా వారికి పూర్తి నష్టం వస్తుంది కాబట్టి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా చెరువుల గండ్లు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈసారి ఎక్కువ వర్షాలు పడడం వల్ల బోర్లలో, బావులలో వాటర్ టేబుల్ పెరిగి సాగునీటి సౌకర్యం పెరిగింది. వారందరికీ కరెంట్ సదుపాయం కల్పించినట్లయితే వారు రబీ పంట వేసుకొనే అవకాశం ఉంది. కాని ప్రభుత్వం కొత్తగా విద్యుత్ కనక్షన్లు ఇవ్వడంలేదు. ఇప్పటికనా వెంటనే నిర్ణయం తీసుకొని యుద్ధ ప్రాతిపదికపై కరెంట్ కనెక్షన్లు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా కె.సి. కెనాల్ క్రింద – హెచ్.ఎల్.సి. క్రింద, ఎల్.ఎల్.సి. క్రింద రెండవ పంటను వేసుకొనేందుకు అవకాశం కల్పించాలి. ఈరోజున మొదటి పంట పోయింది, కాబట్టి రెండవ పంట వేసుకొనేందుకు అయినా వారికి అనుమతి ఇచ్చినట్లయితే వారికి కొంతైనా మేలు జరుగుతుంది. అయితే హెచ్.ఎల్.సి. మెయిన్ కెనాల్ క్రింద డిసెంబరు 15వ తేదీ నాటికి నీళ్లు ఆపుచేస్తామని ఇప్పటికే నోటీసులు జారీచేశారు. అందువల్ల వెంటనే ప్రభుత్వం పూనుకొని, ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు కల్పించుకొని వారందరికీ సాగునీటి సౌకర్యం కల్పించాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా వర్షాలు కురిసిన ప్రాంతాలలో లక్షలాది మంది విద్యార్థులు ఉన్నారు. వారందరికీ ఫీజులు రద్దు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అందుకు ప్రభుత్వం వెంటనే జి. ఓ. జారీ చేయాలి. వెంటనే జి. ఓ. ఇష్యూ చేయకపోతే ఫీజులు కట్టించుకొనే ప్రమాదం ఉంది. చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారని మనవి చేస్తున్నాను. అట్లాగే మొన్న వచ్చిన వరదల సందర్భంగా ముఖ్యమంత్రిగారు గానీ, మంత్రులు గానీ వెంటనే స్పందించారు, అలాగే అధికారులు స్పందించారు. ఈ విషయంలో వారిని అందరూ అభినందిస్తున్నారు. నేను ప్రత్యక్షంగా చూశాను, కడప జిల్లాలోని బద్వేల్ ప్రాంతంలో మంత్రి వీరారెడ్డిగారు 40, 50 రోజులపాటు ప్రతి గ్రామానికి వెళ్లి అందరినీ పరామర్శించి వీలైనంత సహాయాన్ని అందించేలా తోడ్పడ్డారు. దానివల్ల అందరూ తృప్తిపడుతున్నారు. కాని ప్రజల కోర్కెను నెరవేర్చడానికి మాత్రం

మీరు స్పష్టమైన ప్రకటన చేయడంలేదు. ఈవేళ సోమశిల రిజర్వాయరు క్రింద ముంపునకు గురయ్యే 24 గ్రామాలు వరదలకు గురి అయ్యాయి. అక్కడి ప్రజలు ఒక్కటే కోరుతున్నారు. అయ్యా, మాకు బియ్యం వద్దు, డబ్బులు వద్దు, మాకు ఇవ్వవలసిన కంపెన్సేషన్ ఇవ్వండి, ఇక్కడ నుంచి వెళ్లిపోతామంటున్నారు. ముఖ్యమంత్రిగారు 50 కోట్లు ఇస్తామంటున్నారు. కాని కోడెల శివప్రసాద్‌రావు గారు 30 కోట్లు ఇస్తామన్నారు. మీరు ఎంత ఇస్తారో గాని ఆ ఇచ్చేది ఫలానా తేదీలోగా ఇస్తామని ఆఖరి తేది నిర్ణయించి ఆలోగా ఇవ్వాలి. అలాగే చిత్రావతి రిజర్వాయరు క్రింద మునక భూములు వున్నటువంటి చినకోట్ల, పెదకోట్ల గ్రామాల వారికి 5 కోట్లు ఇవ్వవలసిన అవసరం ఉంది. వారికి కూడా వెంటనే డబ్బు చెల్లించాలని మనవి చేస్తున్నాను. ఏదిఏమైనప్పటికీ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ బాధితులను పెద్దఎత్తున ఆదుకోవాలంటే అందుకు ప్రత్యేకంగా డబ్బు ఉండాలి. అందువల్ల ప్రకృతి వైపరీత్యాలకు గురైన ప్రజలను ఆదుకొనేందుకుగాను బడ్జెట్‌లోనే 10 శాతం కేటాయించాలని మనవి చేస్తున్నాను. లేకుంటే కరవులు వస్తే రాయలసీమలో వస్తాయి, లేదంటే తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో వస్తాయి, వరదరు వస్తే సర్కారు ప్రాంతంలో వస్తాయని ఊరుకోకుండా ప్రకృతి వైపరీత్యాలు ఏ ప్రాంతంలో సంభవించినా సరే బాధిత ప్రజలను ఆదుకొనేందుకు బడ్జెట్‌లోనే కేటాయింపులు ఉండాలని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఇటీవలి తుఫాను సందర్భంలో ప్రధానమంత్రి దేవెగౌడ గారి వైఖరి కూడా సరిగా లేదు. అదేవిధంగా మా పార్టీ నాయకుడే అయినప్పటికీ కేంద్ర మంత్రి చతురానన్ మిశ్రా గారు ఒరిస్సాలో ఇచ్చిన ప్రకటన కూడా సరైంది కాదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే పెద్దఎత్తున ఆస్థి నష్టం, ప్రాణ నష్టం సంభవించి ప్రజలంతా హాహాకారాలు చేస్తుంటే ప్రధానమంత్రి స్థానంలో వున్న వ్యక్తి బాధ్యతారహితంగా మాట్లాడడం సరైంది కాదు. ఒరిస్సా ప్రాంతంలో తీవ్ర కరవు వచ్చిన మాట వాస్తవం, అలాంటి తీవ్ర కరవు వచ్చినప్పుడు తగిన విధంగా సహాయం చేయడానికి మాకు అభ్యంతరం లేదు కాని దానిని మన తుఫానుతో ముడిపెట్టి వ్యవసాయ శాఖ మంత్రి చతురానన్ మిశ్రా గారు మాట్లాడడం భావ్యం కాదు. తుఫాను వల్ల దెబ్బతిన్న అనంతపురం జిల్లాకు 3 కోట్లు ఇచ్చారు, అంటే 30 లక్షల జనాభా వున్న చోట 3 కోట్లు ఇచ్చారంటే ఒక్కొక్కరికి 10 రూ.ల చొప్పున ఇస్తే ఇది ఏమాత్రం ఉపయోగపడదు. దానిని ఆర్ అండ్ బి క్రింద, పంచాయతీరాజ్ క్రింద, మునిసిపాలిటీల క్రింద ఇవ్వాలని చెప్పి పంట నష్టపోయిన వారికి ఆ 3 కోట్లలోనే 1 కోటి 80 లక్షలు డైవర్ట్ చేసి ఇవ్వాలని ఇంకో జి. ఓ. పంపించారు. కనీసం ఒక్కొక్క జిల్లాకు 50 కోట్ల రూపాయల చొప్పున అయినా ఇచ్చినట్లయితే అక్కడి కుంటలను గానీ, చెరువులను గానీ, రోడ్లను గానీ కొంతవరకైనా బాగుచేసుకొనేందుకు అవకాశం ఉంటుంది తప్ప కేవలం 3 కోట్ల రుపాయలు ఇవ్వడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. వెంటనే ఒక్కొక్క జిల్లాకు 50 కోట్ల చొప్పున కేటాయించాలని మనవి చేస్తున్నాను. ఇక రెవెన్యూ మినిష్టరుగారు ఇక్కడ లేరు. నేను మనవి చేసేది వెంటనే వారు కరవు ప్రాంతాలను కూడా వెంటనే పరిరక్షించడానికి జిల్లా కలక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఎక్కడైతే పంటలు నష్టపోయారో ఆ జిల్లాలలోనూ, కరవు

జిల్లాలలోనూ సబ్సిడిపైన ఎరువులను, విత్తనాలను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. తుఫాను వల్ల, వరదల వల్ల నష్టపోయిన వారికి సహాయం చేయడానికి ఈ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమే. చనిపోయిన వారి కుటుంబాలకు సహాయం చేస్తున్నారు. ప్రధానమంత్రి నిధి నుంచి 50 వేల రూపాయలు, అదేవిధంగా 50 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చనిపోయిన వారి కుటుంబాల వారికి ఇస్తున్నారు. దీనివల్ల బ్రతికిన వారు ఏమనుకొంటున్నారంటే మా ఇంట్లో ముసలివారైనా పోతే బాగుండేది, మాకు సహాయం లభించేది అని అనుకొంటున్నారు. ఇది నేను ఊరికే చెప్పడంలేదు, ఇది వాస్తవం. మొన్న మేము బద్వేల్ దగ్గర వున్న ఆకుతోటపల్లె గ్రామానికి వెళ్లినప్పుడు అక్కడివారు ఈవిధంగా అనడం జరిగింది. కాబట్టి బ్రతికి వున్నవారిని సరైన రీతిలో ఆదుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

*డాక్టర్ డి. శివరాం:*- అధ్యక్షా, నాలుగు రోజులు మమ్ములను వెయిట్ చేయించి ఇప్పటికైనా మాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అక్టోబరు 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మా ప్రాంతంలో అత్యధిక వర్షపాతం ఉంది. సాధారణంగా మా ప్రాంతంలో సంవత్సరానికి 60 సెంటీమీటర్ల వర్షపాతం ఉంటుంది. కాని ఆ రెండు రోజుల్లో 53 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డ్ అయింది. పైనుంచి వరదలు రావడం, సైక్లోన్ రావడం వల్ల వాగులు, వంకలు అన్నీ కలిపి మా ప్రాంతానికి జీవనాడి అయిన రాళ్లపాడు ప్రాజెక్టు మీద పడి ఆ ప్రాజెక్టు తెగిపోవడం, పైనుంచి మా ప్రక్క తాలూకా అయిన కనిగిరిలోని మైపాడు రిజర్వాయరు నుంచి దాదాపు 11, 12 అడుగుల మేరకు అలుగు పారడం వల్ల 1-1/2, 2 లక్షల క్యూసెక్కుల మేరకు నీరు పారడం జరిగింది. అట్లాగే పైన వున్న నక్కలగండి, గండిపాలెం ప్రాజెక్టుల నుంచి దగ్గర దగ్గర 3-1/2 లక్షల క్యూసెక్కుల నీరు పారడంతో మా జీవనాడి అయిన రాళ్లపాడు ప్రాజెక్టు తెగిపోవడం జరిగింది. దానివల్ల ఆనాడు మాకు జరిగిన నష్టం మేము చెప్పలేనంత నష్టం. మొదటి రెండు రోజులు కూడా మా జిల్లా యంత్రాంగంలో కూడా స్తబ్దత ఆవరించిందేమో తెలియదు కాని స్పందన లేదు. రెండవ రోజున మా జిల్లా మంత్రిగారైన హనుమంతరావు గారు రావడం, మొత్తం యంత్రాంగం ఒక్కసారి మేలుకొని సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మేమంతా 3, 4 రోజులు 24 గంటలపాటు అక్కడే ఉన్నాం. ఆనాడు జరిగిన సహాయ కార్యక్రమాలకు ఏ పార్టీ వారూ వంక పెట్టలేదు. పార్టీ విభేదాలు లేకుండా, కుల, మత బేధాలు లేకుండా ప్రతి మనిషికి 25 కిలోల బియ్యం ఇవ్వడం, మిగతా సహాయ కార్యక్రమాలను

2.20 మ. చేపట్టడం జరిగింది. ఆరోజే ముఖ్యమంత్రిగారు రెండరోజు, మూడవరోజు మూడుసార్లు విజిట్ చేశారు. మొత్తం వారం, పది రోజుల్లో చాలా కష్టమైన వాతావరణంలో కూడా మూడుసార్లు విజిట్ చేసి తిరగడం వల్ల అక్కడి వారికి మానసిక ధైర్యం కలిగింది. కొన్ని విషయాలు మేము మీ దృష్టికి తేవాలి. సహాయ కార్యక్రమాలు చాలా జరిగాయి. డివిజన్ లెవల్‌లో, డిస్ట్రిక్టు లెవల్‌లో మీటింగ్సు అయ్యాయి. ఏ పార్టీ వారు అయినా, కాంగ్రెసు గాని, కమ్యూనిస్టు, బి.జె.పి. గాని, ఎల్.పి. పార్టీ గాని ఎవరు కూడా కంప్లయింటు చేయలేదు. ఎక్కడా పొరపాట్లు జరిగాయని చెప్పలేదు. కాని రాజకీయంగా పొరపాట్లు జరిగాయని చెపితే కరెక్టు

చేయడం జరిగింది. వాటిని కూడా వీలైనంత వరకు అధికారులు కరెక్టు చేయడం జరిగింది. 100 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెసు లెజిస్లేచరు పార్టీ నాయకులు ఏదో అడిగారు. మా ప్రాంతానికి వచ్చి ఇచ్చిన సహాయాన్ని ఇంకా అడిగారు. ముఖ్యంగా మాకు కావలసింది ముఖ్యమంత్రి గారిని, గవర్నమెంటును అడగడం జరిగింది. గవర్నమెంటు సహాయ సహకారాలు చాలా బాగా చేసింది. ఆదుకోవడం జరిగింది. ఇంకా ఎక్కువ సహాయం చేయవలసిన అవసరం వుందని చెప్పడానికి వచ్చాము కాని వారు చేసింది అనవసరమైన ప్రసంగం, అవసరమైన విషయాలు మాట్లాడడం గురించి పెద్దగా పట్టించుకోవడంలేదు. యీనాడు ముఖ్యంగా రైతులకు జరిగిన నష్టం, పంట నష్టంగాని సాండు కాస్టింగు గాని సహాయం గాని స్మాల్ ఫార్మర్స్‌కు, మార్జినల్ ఫార్మర్స్‌కు ఇవ్వడం జరిగింది. అదేరోజు మేము ముఖ్యమంత్రిగారిని, గవర్నమెంటును అడిగాను. దయచేసి స్మాల్ ఫార్మర్స్ కాకుండా బిగ్ ఫార్మర్స్‌కు కూడా యివ్వాలి అన్నాము. మా జిల్లాలో 6,900 హెక్టార్ల పొలాల్లో ఇసుక మేట వేయడం జరిగింది. అర్ధ ఫీటు నుంచి 6 – 7 ఫీట్ల వరకు పొలాల్లో ఇసుక మేట వేయడం జరిగింది. ఎరోజన్ వల్ల 4 వేల 200 హెక్టార్లు భూమి దెబ్బతిన్నది. దగ్గర దగ్గర సాండు కాస్టింగు 1500 హెక్టార్లలో ఏర్పడింది. ఎరోజన్ లాండు 1200 హెక్టార్లలో జరిగింది. బిగ్ ఫార్మర్స్‌కు కూడా సహాయం ఇవ్వవలసిన అవసరం వున్నది. దె ఆర్ ఫీలింగ్ ఎలియనేటెడ్. వదిలివేస్తున్నారనే అభిప్రాయం వస్తూ వున్నది. బిగ్ ఫార్మర్స్‌ను ఆదుకోవలసిన అవసరం వున్నది. నిన్న మళ్లీ చెప్పారు – పరిశీలిస్తున్నామని. యీ విషయంలో అవసరం అయితే రూల్సును సవరించి ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. అలాగే రిమూవల్ ఆఫ్ సాండు కాస్టింగు విషయం కూడా మొన్న ఎగ్జామిన్ చేస్తే 5 వేలు, 15 వేలు ఖర్చు అయ్యే అవకాశం వున్నదన్నారు ప్రతి ఎకరాకు. రిక్వెస్టు చేస్తున్నాము. 1994 సంవత్సరంలో వచ్చిన వరదలు ఎంతో ప్రమాదకరమైనవి. కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా సాండు కాస్టింగు జరిగినచోట సాండ్ తీయడానికి లోన్ తీసుకున్నారు. అందుకు గవర్నమెంటుకు వెరీ వెరీ థాంకుఫుల్ – ఇందుకు సి.ఎం. గారు ఆల్‌రెడీ ఆదేశాలు యివ్వడం జరిగింది. లోన్స్‌ను రీషెడ్యూలు చేయడమే గాక, వడ్డీ మాఫీ చేయాలని కోరుచున్నాను. కొత్తగా వేసిన ఇసుక మేట శ్రమదానం ద్వారా తొలగించవచ్చు. కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నుంచి కొత్తగా లోన్స్ యివ్వాలి. కాబట్టి గవర్నమెంటు పరిశీలించాలని కోరుచున్నాను. అది చాలా మేలైన విషయం. యీవిధంగా చేయగలిగితే ప్రభుత్వానికి రైతులు ఎంతో కృతజ్ఞతలుగా వుంటారు. ఎరోజన్ లాండుకు కూడా ఆల్టర్‌నేటివ్ సహాయం యిచ్చే అవకాశం వుంది. ఏదైనా గవర్నమెంటు లాండు వారికి ఆల్టర్‌నేటివ్‌గా యివ్వాలని కోరుచున్నాము. వారి పొలాలు, పంటలు, పండ్ల తోటలు నష్టపరిహారం, సహాయం చేస్తున్నాము కాని, కోస్టల్ బెల్టులో ఉప్పుకయ్యలు సాగుచేసే రైతులున్నారు. మూడు, నాలుగు నెలలు పెంచుకుంటూ, వచ్చే ఆదాయం కోసం ఎదురు చూస్తున్నారు. కాబట్టి, వారికి కూడా తగు సహాయం చేయవలసిన అవసరం వున్నదని తమ ద్వారా ముఖ్యమంత్రి గారిని, రెవిన్యూ మంత్రిగారిని కోరుచున్నాను. పక్కా హౌసింగు విషయంలో చాలా గృహాలు పోయాయి. వాటిని మామూలుగా రూరల్ హౌసింగులో 700, 1000 గృహాలు యిస్తున్నారు. కందుకూరు నియోజకవర్గం, మా ప్రక్కన వున్న కనిగిరి నియోజకవర్గం, కడపలో అదర్ ప్లేసెస్

అన్నిటికి కూడా అలాగే, లో లయింగ్ ఏరియాస్‌లో వుండే ఒక నియోజకవర్గంలో 10 వేల గృహాలు యివ్వాలని కోరుచున్నాను. ఈ విషయంలో నేను సి.ఎం. గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. కొత్తపల్లి గ్రామంలో నా ప్రక్క కాన్‌స్టిట్యూయెన్సిలో 375 ఇళ్లు యివ్వడం జరిగింది. స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా 27 వేలు, గవర్నమెంటు ద్వారా 27 వేలు మొత్తం కలిసి 54 వేల రూపాయలుతో 375 పక్కా హౌసెస్ కట్టడం జరిగింది. ప్రజలు బాధపడ్డ కాన్‌స్టిట్యూయెన్సిలో పక్కా గృహాలకు రూ. 10 వేలు యివ్వాలని కోరుచున్నాను. యీ కోస్టల్ బెల్టును స్ట్రెంథెన్ చేయవలసిన అవసరం వున్నది. ఇక్కడ ఎక్కువగా జాలర్లు వున్నారు. వారికి పక్కా హౌసెస్ కేటాయించాలి. సైక్లోన్ సెంటర్స్ కట్టాలి. అందుకు కోస్టల్ బెల్టు మొత్తానికి సర్వే చేయవలసిన అవసరం వున్నది. మూడవ విషయం ఏమిటంటే, మా ప్రాజెక్టు విషయానికి వస్తే, మొన్న తెగిపోయిన ప్రాజెక్టుల గురించి డిజైన్ లోపంగాని, కన్‌స్ట్రక్షన్ లోపం గురించి గాని నేను ఏమీ కామెంటు చేయడంలేదు. గవర్నమెంటు ఇందుకు ఆల్‌రెడీ ఒక ఎంక్వయిరి కమిటిని నియమించింది. శ్రీ సుబ్రహ్మణ్యంగారు, ఇద్దరు సి.ఇ.లు ఎంక్వయిరి చేస్తున్నారు. పోయినసారిగాక, ఇప్పుడు ప్రశాంతంగా వున్నపుడు 1.06 క్యూసెక్కులు వాటర్ డిస్చార్జి చేసింది. అయితే, మొన్న 3.5 లక్షల క్యూసెక్కులు వాటర్ రిలీజ్ చేయడం వల్ల తెగిపోయిందని ఇంజనీర్లు చెపుతున్నారు. దాని గురించి సరైన విధంగా కమిటి నిర్ధారించి యీసారి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఎలా కట్టాలనే విషయం మీద నిర్ణయం తీసుకుని రీకన్‌స్ట్రక్షన్ చేయాలని కోరుచున్నాను. ఇవన్ని వదిలేసి మా వూరికి వచ్చి ఎ.సి. కారు ఎక్కి వచ్చి - మద్రాసు - హైదరాబాదు మీదుగా 12 గంటలకు ఒంగోలు వచ్చి రాళ్లపాడు రిజర్వాయరు దగ్గర రెండు స్నాపులు తీసుకుని. సిటి కేబుల్ తీసుకువచ్చి మోపాడుకు పోయి కొత్తపల్లి గ్రామానికి పోయారో లేదో తెలియదు. మోపాడు రిజర్వాయరు చూశారో లేదో తెలియదు. అసలు తెగిందని చూశారా అని క్వశ్చన్ చేస్తున్నాను. చూడకుండానే పేపర్లో వచ్చింది. నేను అడిగితే ఒక పెద్ద మనిషి ఎవరో చెప్పారని అన్నారు. అలా మాట్లాడే హక్కు వారికి వుందా? నేను కూడా ఛాలెంజ్ చేస్తున్నాను. వారిని పర్సనల్‌గా అడుగుతున్నాను. పరిస్థితులు మీకు తెలుసా? హైదరాబాదులో కూర్చుని చెపుతున్నారు. అడిగితే ఆయన అంటారు; నాకు ఎవరో చెప్పారని. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి అడుగుచున్నారు. నేను ఎలాంటి దానికైనా రెడీ. నేను చేపలు పెంచుతానని, చేపల కొరకు తలుపులు తెరిచారని, ఒక మాట చెపుతున్నారు. నేను చెప్పాను 15-6-96 నుంచి ఆ ప్రాజెక్టు started releasing water. నేను 15 మాసాల నుంచి మానిటర్ చేస్తున్నాను. ప్రాజెక్టు పనులకు కాంట్రాక్టరుకు నాకు ఎలాంటి బంధుత్వం లేదు. నేను త్రికరణ శుద్ధిగా చెపుతున్నాను. ప్రాజెక్టు పనికి టెండర్లు వేస్తున్నారు; టెండర్లులో వచ్చారు; కడుతున్నారు. కాని, ఎలాంటి బంధుత్వం లేదు. గుంటూరు, రాజమండ్రిలకు సంబంధించి నాకు ఎలాంటి బంధుత్వం లేదని చెపుతున్నాను. రెండవది - చేపలు పెంచే విషయం, సంఘటన కూడా చెప్పారు. ఇదివరకే గవర్నమెంటు యిచ్చింది; ఇచ్చినా కూడా నాకు సంబంధం ఏమిటి? ఎలాంటి ప్రోబ్‌కు అయినా రెడీ అవుతాను. 15-6-96న వాటర్ రిలీజ్ చేశారు. ఆరోజు వర్షం పడింది. 16-6-96న వాటర్ రిలీజ్ చేయడం జరిగింది. 17-6-96న మళ్లీ రిలీజ్ చేశారు. అక్టోబరు 1వ తేదీన రెయిన్ రావడం వల్ల నాలుగు

గేట్లు తెరవడం రిలీజ్ చేయడం జరిగింది. రెండవ తేదీన 7 గేట్లు తెరవడం, మొత్తం 10 గేట్లు వున్నాయి. నాలుగవ తేదీన తెగడం వల్ల మొత్తం గేట్లు తీశారు. తరువాత మళ్లీ 14వ తేదీన కొంచెం వర్షం వచ్చినది; రెండు గేట్లు తెరిచారు; ఆనాడు వాతావరణం ఛేంజ్ అయింది. 15న మూడు గేట్లు తెరిచారు. 16న మూడు, 17న వర్షపాతం లేనందున ఒక గేటు తగ్గించారు. మళ్లీ 18న 8 గేట్లు ఎత్తారు. మొత్తం 10 గేట్లు తెరిచారు. 19న పైనుంచి ఫ్లో వచ్చింది. అప్పుడు రిజర్వాయరు తెగింది. చేపల కోసం తలుపులు ఎత్తలేదని యీ ఘనత వహించిన యీ సి.ఎల్.పి. లీడరును అడుగుతున్నాను. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. నాకంటె చాలా పెద్దాయన. 1978వ సంవత్సరం నుంచి ఆయన ఎం.ఎల్.ఎ. గా ఉన్నారు. నా మీద ఆరోపణ చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జెక్ట్‌కి రండి.

2.30 మ. *డాక్టర్ డి. శివరాం:-* సబ్జెక్టే. నేను అడుగుతున్నాను. ప్రూవ్ చెయ్యమనండి. గవర్నమెంట్ ఎటువంటి ప్రోబ్ ఫీల్ అయినా, దానికి నేను రెడీ. కావాలంటే ఇప్పుడే తమరికి రాజీనామా పత్రం ఇస్తాను. ఆయనకి కూడా చిత్తశుద్ధి ఉంటే రాజీనామా పత్రాన్ని ఇవ్వమనండి. ఆయన ప్రతిసారి దమ్ము ఉంటే అనే పదం వాడతారు. నేను ఆ పదం వాడను. నాకు మర్యాద ఉంది. నా తప్పు ఉంటే నేను నమస్కారం పెట్టి బయటకు వెడతాను.

(బెల్)

సారీ సర్. మా కుటుంబానికి 110 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాంగ్రెస్ పార్టీకున్న చరిత్ర ఉంది.

*డాక్టర్ డి. శివరాం:-* ఆనాడు ఉన్న కాంగ్రెస్ వేరు. ఇప్పుడు అది లేదు. కుక్కమూతి కాంగ్రెస్ పార్టీ ఉంది. త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీ కాదు. అప్పుడు గాదె వెంకటరెడ్డిగారు ఉన్నారు. కాదనడం లేదు. అప్పటికీ, ఇప్పటికీ తేడా ఉంది. 1994లో ప్రాజెక్టు తెగింది. 1994 నవంబరు 1న తెగింది. శాంక్షన్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. తరువాత రామారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చారు. ఆయన రూ. 5 కోట్లు శాంక్షన్ చేశారు. వాళ్లంతా ఎలక్షన్స్ ముందు కల్లు షాపులు అమ్ముకునే పరిస్థితిలో ఉన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్.

*డాక్టర్ డి. శివరాం:-* అధ్యక్షా, 194 కల్లు షాప్స్ అమ్ముకునే పరిస్థితిలో ఉన్నారు. వారు చెప్పుకుంటున్నారు. రూ. 5 కోట్లు ఇచ్చాము. రూ. 3 కోట్లు తిన్నారు అని అంటున్నారు. ఇదెంత వరకూ భావ్యం? ఐ యాం రెడీ. ప్రభుత్వం ఎటువంటి ప్రోబ్ వేసినా నేను సిద్ధంగా ఉన్నాను. ధైర్యం ఉంటే చెయ్యమనండి. దమ్ము అనను. నాకు మర్యాద ఉంది. జనార్ధనరెడ్డిగారు అన్న దానికి బాధపడడంలేదు. కోదండరెడ్డి గారు అన్నారు. రాజకీయ పార్టీ వారం, రాజకీయాలే చేస్తాము అన్నారు. అప్పుడు అనుకున్నాను. నిజమే, రాజకీయమే చేస్తారు అని అనుకున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కంక్లూడ్ చెయ్యండి.

డాక్టర్ డి. శివరాం:- చేస్తాను. ఒక్క మాట చెబుతాను. మేము మోటు ప్రాంతం వారం. మోటు సామెత ఉంది. 'ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే, వళ్లు కాలి ఇంకొకడు ఏడుస్తున్నాడు' అన్నట్లు పరిస్థితి ఉంది. జరిగిన నష్టానికి ఏం చేస్తే బాగుంటుందనే విధంగా గవర్నమెంట్‌కి సజెషన్ ఇస్తే మెచ్చుకునేవారం. రెడ్యానాయక్ గారు అన్నారు. నేను అడిగాను. ఎట్లా అన్నారు, అంటే పేపర్ చూసి చెప్పాము అన్నారు. పేపర్ చూసి ఒక మనిషిమీద నింద వెయ్యడం భావ్యమా? ప్రక్కనే ఉన్నాము. అడిగితే సరిపోయేది. సహాయక కార్యక్రమాల విషయానికి వస్తే, కార్యక్రమాలు ఇబ్బడిగా జరిగాయి. మా ప్రాంతంలో పునరావాస కార్యక్రమాలు ఇంకా చెయ్యాలి. ముఖ్యంగా శాండ్ క్యాస్టింగ్ ప్రధానమైన సమస్య. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు శ్రమదానం గురించి ఆలోచించి చేస్తే వారికి కృతజ్ఞులము. బిగ్ ఫార్మర్స్ విషయంలోకూడా రెవ్యూ చేసి వారికి కూడా సహాయం ఇవ్వాలని కోరుతున్నాను. హార్టికల్చర్ మా ఏరియాలో తక్కువగా ఉంది. సహాయం చెయ్యాలి. ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు బాగా జరిగాయి అని అన్ని పార్టీల వారు చెబుతున్నారు. ఇంకా కొన్ని కార్యక్రమాలు తీసుకోవాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు):- అధ్యక్షా, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పెను తుఫానుగా మారి 6-11-96న గోదావరి జిల్లాలను బీభత్సం చేసింది. ఆరోజు సాయంత్రం గం. 4.00 నుంచి రాత్రి గం. 1.00 వరకు సముద్రం నుంచి వచ్చే తుఫాను పెను తుఫానుగా మారి ప్రజలను ఏవిధంగా భయభ్రాంతులను చేసిందో మనందరికీ తెలుసు. ఇది ఒక ఘోర కలిలాగా, ప్రకృతి వికృతమయి పెనుగాలులతో, పెను ప్రళయంగా మారి తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాలను బీభత్సం చేసి, ఉరుములతో, మెరుపులతో 160 కిలోమీటర్ల నుంచి, 220 కిలోమీటర్ల వేగంతో ప్రచండంగా గాలి వీచి, ఆరోజు రాత్రి మనుషుల మీద పడింది. ఇళ్లు పడిపోవడం, చెట్లు పడిపోవడం, మహా ప్రళయం వచ్చింది. జరిగిన బీభత్సం అంతా, ఇంతా కాదు. ఇళ్లలో ఉండలేరు. కూలిపోతాయని భయం. బయటకు వస్తే చెట్లు పడిపోతాయనే భయం. నరకయాతన పడ్డారు. ఉదయానికి పచ్చని జిల్లా శ్మశానంగా మారింది. కోనసీమ, డెల్టా ప్రాంతం, సెంట్రల్ డెల్టా అంతా పచ్చని ప్రాంతం. శ్మశానంగా మారింది. కొన్ని వందల మంది చనిపోయారు. మా జిల్లాలోనే 2810 మంది వరకూ చనిపోయారు. అందులో 760 మంది శవాలను గుర్తించడం జరిగింది. 251 శవాలను గుర్తించలేకపోయారు. మొత్తం 960 శవాలు సుమారుగా లభ్యం అయినాయి. కొంత మందివి దొరకలేదు. సముద్రంలో కొట్టుకుపోయారు. మ్యాన్ మిస్సింగ్ ఉంది. 1870 వరకూ ఉంటారు. కోస్తా తీరంలో ఎక్కువగా మత్స్యకారుల కుటుంబాలకు చెందినవారే. మత్స్యకారులే ఎక్కువగా చనిపోయారు. ఇటువంటి తుఫానుని మేము ఎప్పుడూ చూడలేదు. 1986లో చూశాము. 1990లో వచ్చిన తుఫాను చూశాము. 1969లో, 1977లో వచ్చిన దివి ఉప్పెన గురించి విన్నాము. కానీ ఇంతగా ఆస్తి నష్టం వచ్చిన తుఫాను ఎప్పుడూ రాలేదు. వర్షం కాదు కానీ గాలి విపరీతంగా వచ్చింది. దాని వల్లనే కోట్లాది రూపాయలు నష్టం వచ్చింది.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

గవర్నమెంట్ ఇచ్చిన రిపోర్టు ప్రకారమే రూ. 4500 కోట్ల వరకు మా జిల్లాలో నష్టం వచ్చింది. ప్రయివేటు ఆస్తులు కానీ, గవర్నమెంట్ ఆస్తులు కానీ ఏవయినా సరే లెక్కకట్టలేనంతగా నష్టం అయింది. సుమారు రూ. 800 కోట్లకు పైగా నష్టం ఉంటుంది. కౌంట్‌లెస్ డ్యామేజ్ జరిగింది. తుఫాను తరువాత ఉదయం కలెక్టరుగారితో మాట్లాడాము. నియోజకవర్గాలను చూశాము. ప్రజల ఆవేదన చూస్తే, ఏడుపు వచ్చింది. ఎవరిని కదిపినా కన్నీరు, మున్నీరే. ఏడుపులూ, పెడబొబ్బలే. ఇటువంటి విషాదం ఎప్పుడూ చూడలేదు. ఒక విషయం చెప్పక తప్పదు. ప్రభుత్వం అంటే ఎక్కడో ఉండేది కాదు. నిజంగా జిల్లాలో ప్రభుత్వం ఉంది. జిల్లా యంత్రాంగమే కాక, ముఖ్యమంత్రిగారు వెంటనే జిల్లాకు వచ్చి, ఆదుకుని, బ్రహ్మాండమైన పేరును తెచ్చుకున్నారు. రెండు రోజులలో మొత్తంగా కొన్ని వేల చెట్లను తీయించారు. రోడ్లమీద పడిపోతే క్రేన్స్‌తో తీయించారు. రహదారి సౌకర్యాలు కల్పించారు. బాధిత కుటుంబాలు 8 లక్షల కుటుంబాలు ఉంటాయి. వెంటనే 25 కిలోల బియ్యం తెల్లకార్డు, గులాబి

2.40 మ. కార్డు అనే తేడా లేకుండా, కార్డు ఉన్నా, లేకపోయినా అందరికి ఇచ్చారు. 19 వేల క్వింటాల్స్ బియ్యాన్ని పంచారు. అంతే కాకుండా ముఖ్యమంత్రిగారు అక్కడ ఉండి మొత్తం రాజమండ్రిలో మకాం వేసి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు సెంటర్‌గా పెట్టుకుని ఒక మినీ సెక్రటేరియట్ మాదిరిగా మొత్తం యంత్రాంగం అంతా కూడా ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌ను తరలించి ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ని వేసి అనేక మంది సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌ను పిలిపించి జిల్లాలకు తరలించి ప్రభుత్వం ఉన్నదనే భావంతో బాధపడే ప్రజానీకానికి యంత్రాంగాన్ని ఇచ్చిన వారిని ఓదార్చి అందరికీ సహకారం చేశారు. ముఖ్యమంత్రిగారికి బ్రహ్మాండమైన పేరు వచ్చింది. ఎన్నో వేల కోట్ల రూపాయల నష్టం అయింది. కాని ప్రజలు ఆ బాధను మర్చిపోయేలాగా చేశారు. అంతే కాకుండా తుఫాను బాధితులకు టెంపరరీ రిలీఫ్ ఇవ్వడమే కాకుండా ప్రభుత్వం ఉంది, మేము ఉన్నాము, మేము ఆదుకుంటామని జిల్లా ప్రజానీకానికి ఆయన తట్టి చెప్పినట్లు అందరికీ ఆదుకున్నారు. ప్రతి ఒక్కరిని పిలిచి తట్టినట్లుగా ప్రజలంతా చెప్పుకుంటున్నారు. మొన్న నేను అసెంబ్లీలో బాధపడ్డాను. తుఫాను నష్టం జరిగితే రాజకీయం చేస్తున్నారు. తుఫాను నష్టం ఆవిధంగా ఉంటే జిల్లా ప్రజలకు సానుభూతి ప్రకటించాలి తప్ప రాజకీయం కాదు. 1990లో తుఫాను చూశాము. గుంటూరు జిల్లాలో తుఫాను చూశాము. మేము అక్కడున్నాము. అయినప్పటికీ కూడా విమర్శలు లేకుండా ప్రభుత్వం అంటే అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో, రాజకీయం అనే బేధం లేకుండా, ఒక ప్రాంతం అని కాని కులం అని కాని, ఒక వర్గం అని కాని, పార్టీ అని లేకుండా అందరినీ సక్రమంగా ఇచ్చిన విధానాలు చూశాము. 14 సంవత్సరాల నుంచి నేను ఎం.ఎల్.ఎ.గా ఉంటున్నాను. ఎప్పుడూ కూడా ఈ రకంగా పార్టీ బేధం లేకుండా చూడాలి. ఏ వర్గం అని లేకుండా, కక్షలు లేకుండా పార్టీ పభేదాలు లేకుండా అందరికీ సమాదంగా పంచారు. అటువంటి కార్యక్రమాలు జరిగాయి. ఇళ్లు కూలిపోయాయి. ఒకటి, రెండు కాదు. వేలాదిలక్షలాది ఇళ్లు మొత్తం నేలమట్టం అయ్యాయి. రోడ్లమీద దారి లేదు. మేము నడిచి వెళ్లడానికి దారి లేదు. 7వ తేదీన మత్స్యకారుల ప్రాంతాలకు

ఇళ్ళమీద నుంచి నడిచి వెళ్ళాము. రోడ్లు లేవు. దారులు లేవు. సందులు లేవు. అంత బీభత్సమైన నష్టం జరిగింది. 4 లక్షలా 50 వేల ఇళ్ళ వరకూ డబ్బులు ఇవ్వడం జరిగింది. ఒక్క జిల్లాలోనే ఒక్కో ఇంటికి రూ. 1000 లు, 500లు పేమెంట్ ఇవ్వడం జరిగింది.

అంతే కాకుండా విపరీతమైన పంట నష్టం జరిగింది. ఒక్క మా తాళ్ళరేవు మండలంలోనే 45 మిల్లీమీటర్ల వర్షం నమోదయింది. ఒక్క మూడు గంటలలో ఇంత వర్షం వచ్చి పెట్టినపంట అంతా కొట్టుకుపోయింది. గాలికి పనలు ఎగిరిపోయాయి. భూమి లోపలకు పోయాయి. వర్షం ముంపుకు గురయ్యి మొత్తం లోపలకు దిగిపోయి సర్వనాశనం అయింది. తూర్పు గోదావరి జిల్లా రైతాంగానికి పండిన పంటలు పోయాయి.

అంతే కాకుండా ముఖ్యంగా కొబ్బరి చెట్లు కోస్తా తీర ప్రాంతం, కోనసీమ అని తూర్పు గోదావరి జిల్లా డెల్టా ప్రాంతం అని కొబ్బరి చెట్లకు పెద్ద పేరు వుంది. ఇటువంటి చెట్లు మొత్తం కూడా కొట్టుకుపోయాయి. లక్షల చెట్లు, ఇళ్ళు కొట్టుకు పోయాయి. 30, 40 లక్షలని అంటున్నారు. కౌంట్‌లెస్‌గా పోయాయి. కొబ్బరి చెట్లు మీద రైతాంగం అంతా ఆధారపడి ఉంది. కొబ్బరి చెట్లు అంటే పర్మనెంట్ అసెట్. బ్యాంకులో ఖాతాలాగ, వడ్డీలాగ వస్తుంది. నెల నెలా ఆదాయం ఒక చెట్టుకు రూ. 500 లు సంవత్సరం అంతా వస్తుంది. ఆ విధంగా ప్రజలు ఎన్నో కోట్ల రూపాయలు నష్టపోయారు. పర్మనెంట్ చెట్లు పోయాయి. కొబ్బరి చెట్లు రమారమి 50, 60 లక్షల చెట్లు ఒక్క జిల్లాలో పోయాయి. ఎన్ని కోట్ల రూపాయలు కోల్పోయారో ఆలోచించండి. కొబ్బరి చెట్లు, మామిడి చెట్లు, జామ, సపోటా, జీడిమామిడి చెట్లు, చెరుకు తోటలు సమస్త కమర్షియల్ క్రాప్స్ అన్నీ పోయాయి. రైతాంగం సర్వనాశనం అయింది. అంటే ఎంత అన్యాయం జరిగిపోయిందో అందరూ గమనించాలని ఈ సభా ముఖంగా కోరుతున్నాను. 4వ రోజు అసెంబ్లీ జరుగుతోంది. దీనికి మొట్టమొదటి ప్రయారిటీ ఇచ్చి డిస్కస్ చేస్తారని అనుకున్నాను. కాని వేరే వేరే సమస్యలు చాలా మంది తెచ్చారు. ఇంపార్టెంట్ ఇష్యూ ఇది. రాష్ట్రం, దేశం, ప్రపంచ దేశాలన్నీ చూస్తున్నాయి గోదావరి జిల్లాల్లో జరిగిన తుఫాను బీభత్సం గురించి. రైతాంగం ఎంత నష్టపోయారో మీకు అందరికీ తెలుసు. అటువంటి చర్చ చేస్తున్నాము. ఎంత దారుణం జరిగిందో ఎంత నాశనం అయిందో? మీకేమిటి గోదావరి జిల్లా, పచ్చగా ఉంటుంది అనేవారు. ఈనాడు స్మశానంగా మారింది. పంటలు పోయి బీడు అయిపోయింది. సర్వం కోల్పోయి ప్రజానీకం చాలా అన్యాయం అయి రోదనతో, ఆవేదనతో ఉన్నారు. వారి బాధ వినలేకపోతున్నాము. ఇప్పటికీ పందెళ్లలో ఉన్నారు. పాకలలో లేరు. మీరిచ్చినా ఇళ్ళు కట్టుకునే స్థితిలో లేరు. ఆరకంగా జిల్లా నాశనం అయింది. ఎన్ని వందల కోట్లు నష్టపోయేమో లెక్కకట్టలేకపోయాము. నెలంతా రాత్రింబవళ్లు తిరిగాము. అయినా ఎక్క కట్టకలేపోయ్యాము. ఆ గుండె కోత భరించలేకపోతున్నాం. ఏది ఏమయినప్పటికీ జిల్లాను ఆదుకోండి. చిన్న విపత్తు కాదు, జాతీయ విపత్తు అన్నారు కాని సహాయం మాత్రం కేవలం నామమాత్రంగా కూడా కనపడలేదు. రూ. 50 కోట్లు వేస్ అండ్ మీన్స్ క్రింద ఇచ్చారు తప్ప మన గవర్నమెంట్ ఇచ్చిన లెక్కల ప్రకారం రూ. 2145 కోట్లు కావాలంటే ఇంతవరకూ కేంద్ర ప్రభుత్వం ఇవ్వలేదు. రూ. 6140

కోట్ల నష్టం అని ప్రభుత్వం వారిచ్చిన అంచనాలున్నాయి. ఇందులో రూ. 4500 కోట్లు ఈస్ట్ గోదావరి జిల్లాలో నష్టపోయినట్లుగా రికార్డులో ఇచ్చారు. రూ. 80 కోట్లు తాత్కాలికంగా రిలీఫ్ క్రింద ఇవ్వడం జరిగింది. తాత్కాలికంగా ఇచ్చిన రిలీఫ్స్ అన్ని బ్రహ్మాండంగా జరిగాయి. అందులో తేడా లేదు. వాస్తవానికి అందులో అయితే పర్మనెంట్ రిలీఫ్ ఇవ్వాలి. రెండు లక్షలా 50 వేల ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. లక్షా 80 వేల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఐ.ఎ.వై. స్కీమ్ క్రింద కేంద్ర ప్రభుత్వం వారితో, ఎవరితో మాట్లాడతారో తెలియదు కాని వరల్డ్ బ్యాంక్‌లో మాట్లాడతారో తెలియదు కాని మొత్తంమీద మాట్లాడి మా జిల్లాలో 4 లక్షలా 50 వేల ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నాను. లేకపోతే చాలా అన్యాయం జరిగినట్లు అవుతుంది. నియోజకవర్గంగా కాదు, జిల్లా వారిగా, ప్రాంతాల వారిగా ఎవరు నష్టపోయారో వారికి న్యాయం చేయాలని సభాముఖంగా కోరుతున్నాను.

అంతే కాకుండా మత్స్య కార్మికులను చూడలేకపోతున్నాము. సర్వం కోల్పోయారు. మత్స్య కార్మిక సోదరుల ఆవేదన, వారి ఏడుపు చూడలేకపోతున్నాము. ఇళ్లన్నీ నేలమట్టం అయి కట్టుబట్టలతో ఉన్నారు. వారి ఆస్థులన్నీ పోయాయి. వారికి టైడల్ వేవ్ వచ్చింది. ఒక్క తుఫానే కాకుండా నీరు కూడా వచ్చింది. 3, 5 మీటర్ల ఎత్తున కొన్ని ప్రాంతాలలో రకరకాలుగా వచ్చాయి. కాకినాడ దక్షిణం వైపు ఉన్న ప్రాంతాలన్ని కూడా ఉప్పలంక, కడిమ గ్రామాలు చూస్తే ఎరోజన్ కూడా ఉంది. టైడల్ వేవ్ మీద పడవలన్ని రోడ్డు మీద ఉన్నాయి. కాకినాడ, యానాం రోడ్డు మీద పడవలున్నాయంటే మాకు చాలా ఆశ్చర్యం వేసింది. మూడు మీటర్ల ఎత్తున నీరు ప్రవహించి టైడల్ వేవ్‌లో మొత్తం వెనక్కు పోయింది. ఎంత ఎర్లీగా నీరు వచ్చిందో అంత వేగంగా వెనకకు పోయింది. దానితో ఎరోజన్ ఏర్పడింది. పిల్లెంకలో గోదావరి ఒడ్డు అడ్డంగా కోసి వేసింది. అన్ని కూడా సర్వనాశనం అయ్యాయి.

ఛెయిర్‌పర్సన్:- రామచంద్రరావు గారు, కన్‌క్లూడ్ చేయండి. చాలా మంది మాట్లాడాలి.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు:- చాలా ఘోరమైన విపత్తు. మా జిల్లా మీద మాకున్న అవగాహన మీద చెబుతున్నాను. ఇంతకంటే విపత్తు రాదు. టైం గురించి మాకు చెప్పవద్దు. ఎందుకంటే కొన్ని విషయాలు చెప్పవలసిన అవసరం ఉంది. కొన్ని మేము అడగాలి.

ఛెయిర్‌పర్సన్:- పాయింట్స్ చెప్పండి. మీరు సజెస్ట్ చేయండి.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు:- మా జిల్లా కోసం మీరు కోఆపరేట్ చేయండి. ఉన్నంతవరకూ మేము విషయాలు చెబుతున్నాను. ఈరకంగా టైడల్‌వేవ్ వచ్చి ఎరోజన్ వచ్చి మొత్తం సర్వనాశనం అయింది. మత్స్య కార్మికుల వలలు పోయాయి. పడవలు కొట్టుకుపోయాయి. అలాంటి సీన్ ఉంది. అన్ని రంగాలలో నష్టపోయిన మత్స్య కార్మికులు సర్వం కోల్పోయారు. వారింక ఇంతలో తేలలేరు. వారికి ఏరకమైన సహాయం చేయాలో ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. తినడానికి తిండి లేదు. నెల రోజుల నుంచి వారికి బియ్యం లేవు అన్నారు. ఎందుకంటే వారు కూలి పనులకు

వెళ్లరు. వ్యవసాయం పనులకు వెళ్లరు. వేటకు వెళతారు. రెండవసారి తుఫాను రావడంతో వేట మీదకు వెళ్లకుండా అలాగే ఉండి పోయారు. తిండి లేకుండా ఉన్న మత్స్య కార్మికుల ఆవేదన చూడలేకుండా ఉన్నాము,

చేనేత కార్మికుల మగ్గాలు సర్వం కోల్పోయారు. వారాలు పోయాయి. నేసిన చీరలు మొత్తం నాశనం అయ్యాయి. తినడానికి తిండి లేకుండా ఉన్నారు. వారికి నేత పని తప్ప వేరే రాదు. ఇతర పనులకు వెళ్లరు. చేతి వృత్తుల, కుల వృత్తుల వారు, కమ్మరి కుమ్మరి, నాయీ బ్రాహ్మిన్స్ అన్ని రకాలుగా సర్వం కోల్పోయారు. కుల వృత్తుల వారికి, చేతి వృత్తుల వారికి ప్రధానంగా పథకాలు తయారు చేయాలి. ఆ వృత్తుల వల్ల వారు ఏరకంగా కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసిన బాధ్యత, అవసరం ఉంది. చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజలను ఇంతటితో వదిలివేయవద్దు. తుఫాను అయిపోయిందని ఊరుకోవద్దు. ఒక స్పెషల్ ఆఫీసర్‌ని వేసి జిల్లా మొత్తం సమీక్షించి ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి గారికి తెలియజేయాలి. ఒక సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ని వేసి అక్కడ ఏ రకమైన కార్యక్రమాలు చేయాలో పథకాలు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

అంతే కాకుండా రైతు పంట కోల్పోయాడు. రైతు పంట నష్టపోయిన దానికి ఎకరానికి రూ. 250 లు ఇచ్చారు. చిన్నా, పెద్ద రైతులు కూడా పంట నష్టపోయారు. పెద్ద రైతులు కూడా ఇవ్వమని అడుగుతున్నారు. పెద్ద రైతులు కూడా వందల ఎకరాల్లో పంట నష్టపోయారు. వారికి కూడా ఎకరానికి రూ. 250 లు ఇవ్వాలని కోరుతున్నారు. ఇచ్చేది తక్కువే అయినా వారికి కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

పంటల బీమా పథకం చాలా ముఖ్యమైన కార్యక్రమం. ఎక్కువ సహాయం రైతాంగానికి చేయవచ్చు. రైతాంగం పంటలు వేసినప్పుడు పంట మీద ఇన్సూర్ చేయవలసిన అవసరం ఉంది. కోఆపరేటివ్ సంఘాల ద్వారా, కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా, వాణిజ్య బ్యాంకుల ద్వారా కాని పంటల బీమా పథకం
2.50 ప. పెట్టినట్లయితే ఎన్నో కోట్ల రూపాయలు నష్టపోయిన రైతాంగానికి ఇచ్చి ఆదుకోవడానికి అవకాశం ఉంది. కేంద్రంతో సంప్రతించి రూల్స్ రిలాక్స్ చేయాలి. ఎందుకంటే పంట బీమా పథకాన్ని ఏరకంగా అమలు చేయాలనే దానికి కేంద్రం 260 శాంపిల్స్ తీసినట్లు రిపోర్టులో ఇచ్చారు మరి 260 శాంపిల్స్ గాలిలో కొట్టుకుపోయాయి. ఇలాంటి కార్యక్రమాల విషయంలో కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి ఆ పంటల బీమా పథకం రైతాంగానికి అందేలా చూడవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఇది చాలా ముఖ్యమైన విషయంగా తీసుకొని ఒక వంతు రాష్ట్ర ప్రభుత్వం కడితే రెండు వంతులు కేంద్రం సహకరిస్తుంది. రెండు వంతులు కేంద్రం ఇచ్చే అవకాశం వున్నది కాబట్టి పంటల బీమా పథకం రైతులకు అందేలా చూడవలసిన అవసరం ప్రభుత్వం మీద వున్నది. కొద్దో, గొప్పో రంగు మారిపోయిన ధాన్యం వున్నది. ఆ ధాన్యాన్ని మిల్లర్స్ కొనడంలేదు. ఒకవేళ ఏదయినా కొన్నా కూడా తక్కువ రేటుకు కొంటున్నారు. ఆ ధాన్యాన్ని కొనిపించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అంతే గాకుండా మురుగు కాలువలు, మైనర్ డ్రైన్స్ అన్నీ పూర్తిగా పోయాయి. పంట కాలువలు నాశనం అయిపోయాయి. పిల్లంగి దగ్గర గోదావరి గట్టు కొట్టుకుపోయింది.

అంతేగాకుండా కొరంగి రెగ్యులేటర్ యొక్క 15 టన్నుల బరువుగల తలువులు గాలిలో ఎగిరిపోయాయి. మరి గాలి ప్రవాహం ఏరకంగా వున్నదో అర్థం చేసుకోండి. యానాం దగ్గర కోరంగి రెగ్యులేటర్ రూ. 1 కోటి 30 లక్షల ప్రపంచ బ్యాంక్ సహాయంతో నిర్మించిన లాక్, 15 టన్నుల బరువుగల తలుపులు కొట్టుకుపోయాయి. ఈరకంగా అనేక రకాలుగా నష్టం వాటిల్లింది. కోలుకోలేని పరిస్థితులలో రైతాంగం వున్నది. ముఖ్యంగా కొబ్బరి చెట్లకు కాంపెన్షేషన్ ఏమి యిస్తున్నది ప్రభుత్వం ఎనౌన్స్ చేయలేదు. కోకనట్ బోర్డ్ ఛైర్మన్ వచ్చారు. కేంద్ర బృందం ఆర్యావర్ కమిటీకి అన్నీ చూపించాము. ఆర్యా నాయకత్వాన కేంద్ర కమిటీ వారితో అంతా తిరిగాము. కొబ్బరి చెట్లు ఏరకంగా నష్టపోయింది, రైతులను ఏరకంగా ఆదుకోవలసింది చెప్పడం జరిగింది. మరి కొబ్బరి చెట్లకు ఏమి ఇస్తున్నది ఎనౌన్స్ చేయాలి. పర్మనెంట్ ఎసెట్, ఇది ఒక బ్యాంక్ ఖాతాలాగా వడ్డీలాగా రైతులకు డబ్బు వస్తూ వున్న కొబ్బరి పంట. కొబ్బరి చెట్ల మీద ఆధారపడిన ప్రజానీకం కోలుకోలేని దుస్థితిలో వున్నారు. కాయర్ బోర్డు వారు కూడా తుఫాను ప్రాంతాలలో పర్యటించారు. ఆ రైతులకు ఎక్కువ డబ్బు వచ్చేలాగా చూసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఇవే గాకుండా మామిడి, సపోటా, జామ, జీడిమామిడి తోటలకు సంబంధించి హెక్టారుకు ఇన్ని వేల రూపాయలు ఇస్తామని జి. ఓ. వున్నది. మామిడి తోటలకు హెక్టారుకు రూ. 9,000లు ఇస్తాము అన్నారు. అలాగాకుండా ఎక్కువ డబ్బులు ఇచ్చి మామిడి తోటలు పోయిన రైతులను ఆదుకోవాలి. బనానా తోటలు కూడా పూర్తిగా నాశనం అయ్యాయి. ఆ రైతులకు న్యాయం చేయాలి. ఆ రైతులను ఆదుకోకపోతే ఇంకొక పది సంవత్సరాలకయినా వాళ్ళు తేరుకోలేరు. పచ్చని తూర్పు గోదావరి జిల్లా బీడయి పోయింది. ఎన్ని వందల కోట్ల రూపాయలు సహాయం చేసినా తరగనంతగా దెబ్బతిన్న జిల్లా ఇది. అందుచేత ఎక్కువ గ్రాంట్లు ఇచ్చి ఈ జిల్లాను ఆదుకోవాలని కోరుతున్నాను. ఇళ్ళ కోటా పెంచాలని కోరుతున్నాను. ఎన్నో కమిటీలు వస్తూ వున్నాయి. 1955వ సంవత్సరంలో తుఫాను వచ్చినప్పుడు ఒక కమిటీని వేశారు. సముద్ర తీర ప్రాంతాలలో తుఫాను షెల్టర్స్ నిర్మించాలని, పక్కా స్లాబ్ ఇళ్ళు నిర్మించాలని ఆ కమిటీ రిపోర్టు కూడా యివ్వడం జరిగింది. ఈ రిపోర్టు ప్రకారం 1977వ సంవత్సరంలో దివి సీమలో ఉప్పెన వచ్చినప్పుడు కొన్ని ప్రాంతాలలో మాత్రం తుఫాను షెల్టర్లను నిర్మించారు. ఇప్పుడు కూడా తుఫాను షెల్టర్లను, పక్కా ఇళ్లను నిర్మించవలసిన అవసరం ఎంతయినా వున్నది. అంతేగాకుండా సముద్ర తీర ప్రాంతాలలో సరుగుడు చెట్లను పెంచవలసిన అవసరం ఎంతయినా వున్నది. మడా ఫారెస్ట్‌ను పెంచాలి. కాకినాడ మొదలగు సముద్ర తీర ప్రాంతాలకు ఒక కిలోమీటరు దూరములో మడా ఫారెస్ట్, సరుగుడు చెట్లను పెంచవలసిన అవసరం వున్నది. అంతే గాకుండా కమ్యూనికేషన్ సౌకర్యం, విద్యుత్, రోడ్లు, పంచాయతీరాజ్ వ్యవస్థ మొత్తం సర్వనాశనం అయిపోయింది. సెంట్‌పర్సెంట్ కరెంట్ డ్యామేజ్ అయింది. ఒక కరెంట్ స్తంభం కూడా మిగులలేదు. మొత్తం స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పడిపోయాయి. రూ. 64 కోట్లు నష్టపోయినట్లు రిపోర్టు కూడా వచ్చింది. ఆడవారికి మరుగుదొడ్లు లేవు. స్కూల బిల్డింగ్స్ మొత్తం ఎగిరి పోయాయి. రేకులు అన్నీ ఎగిరిపోయాయి. ఇవన్నీ సమస్యలు వున్నాయి. రకరకాలుగా ప్రజానీకం నష్టపోయింది. సర్వనాశనం అయి, ఎండిపోయిన జిల్లాను కాపాడవలసిన అవసరం ఎంతయినా వున్నది. దీనిని

రాజకీయం చేయవద్దని కోరుతున్నాను, ఈ జిల్లా ప్రజానీకాన్ని, జిల్లాను కాపాడాలని, కమ్యూనికేషన్ సిస్టంను, రోడ్లను మెరుగుపరచాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని సవినయంగా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

## ANNOUNCEMENT

**Chairperson:-** I am making an announcement to the House, that the amendments to the following Bills will be received upto 5.00 PM to-day i.e. on 12-12-1996.

1. The Dravidian University Bill, 1996

   (L.A. Bill No. 29 of 1996)

2. Tha Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff pattern and Pay Structure) (Amendment) Bill, 1996.

   (L.A. Bill No. 24 of 1996)

3. The Ahdhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1996 (L.A. Bill No. 18 of 1996)

4. Tha Andhra Pradesh Commission for Backward Classes (Amendment) Bill, 1996 (L.A. Bill No. 23 of 1996)

5. Tha Andhra Pradesh Women's Commission Bill, 1996 (L.A. Bill No. 32 of 1996)

*శ్రీ ఎన్. రాఘువరెడ్డి:-* రేపు గం. 9.00ల వరకు పెట్టుకోండి.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి (ముమ్మిడివరం):- ఇది చాలా ముఖ్యమైన విషయం. ఇవాళే తీసుకోవాలి.

చెయిర్‌పర్సన్:- రాఘువరెడ్డిగారు అమెండ్‌మెంట్స్ గురించి అడుగుతున్నారు. మీరేమో సైక్లోన్ గురించి అడుగుతున్నారు. అమెండ్‌మెంట్స్ మీద టైమ్ అడుగుతున్నారు. లెజిస్లేచర్ మంత్రిగారు దానికి సమాధానం చెబుతారు.

**Sri, P.Ashok Gajapathi Raju:-** Madam I would like to inform to the House through you that all these Bills were already introduced some time back and the Hon'ble Members are free to make any amendments and if there is any difficulty they are at liberty to make a request to the Hon'ble Speaker, we have no objection for it. The Speaker has to decided the time.

3.00 మ. *శ్రీ జి. యం. సి. బాలయోగి:-* అధ్యక్షా, నాకు మరొక ఐదు నిముషాల టైమ్ అదనంగా కావాలి. మా ప్రాంతానికి అపార నష్టం జరిగిం

మొట్టమొదటిసారిగా హౌస్‌లో అవకాశం యిచ్చినందుకు మేడం చైర్‌పర్సన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నాను. తుఫాను, వరదల కారణంగా మొత్తం కోస్తా ప్రాంతం ఆర్థికంగా, సామాజికంగా అన్నివిధాలా చిన్నాభిన్నం అయింది. ఇందులో అతిశయోక్తి ఏమీ లేదు. ఇది సైక్లోన్ అంటున్నారు. కానీ యిది సైక్లోన్ కాదు, హరికేన్. సైక్లోన్‌ను మించిపోయి, విపరీతమైన పెనుగాలులతో చెట్లను పెకలించివేయడమే కాకుండా, పక్కా గృహాలను కూడా పూర్తిగా ధ్వంసం చేసిన పరిస్థితి వుంది. అందువల్ల దీన్ని హరికేన్‌గా సైంటిస్టులు గుర్తించారు. ఈ ఉన్నతమైన సభ ద్వారా ఒక తీర్మానం చేస్తే బాగుంటుంది. దేశంలో ఉన్న సంస్థలకు, కేంద్ర ప్రభుత్వానికి, అంతర్జాతీయంగా ఉన్న సంస్థలకు కూడా తీర్మానం రూపంలో అప్పీలు చేస్తే బాగుంటుంది. గతంలో కూడా చాల రకాల కెలామిటీస్ చూశాము. ఆ ప్రాంతం మరలా నార్మల్ కండిషన్ రావాలంటే మనమంతా ధైర్యం చెప్పవలసిన అవసరం వుంది. తీర్మానం ద్వారా అక్కడి పరిస్థితులను ప్రపంచ దేశాలన్నింటికీ తెలియజేయవలసిన అవసరం వుంది. ఆవిధంగా తీర్మానం చేయవలసిందిగా సభను కోరుతున్నాను. మొన్న ఈ రాష్ట్రంలో సైక్లోన్ వచ్చిన సందర్భంగా మన ముఖ్యమంత్రి గారు అక్కడి ప్రజలకు ఎంతో ధైర్యం అందించడం జరిగింది. అటువంటి వపత్తులు వచ్చిన సందర్భంలో రాజకీయాలు కాకుండా అక్కడున్న వాస్తవ పరిస్థితులను చూసి స్పందించే వ్యక్తులు, నాయకులు కావాలి తప్ప రాజకీయంగా విమర్శలు చేసే వ్యక్తులు కాదనేది తెలియజేస్తున్నాను. కారణం ఏమంటే, ఎప్పుడూ ఏ ముఖ్యమంత్రి విపరీతంగా తిరిగారు. పల్లెకారు గ్రామాలకు కూడా పోయి గంటల తరబడి ధైర్యం చెప్పి, వారం రోజులు జిల్లాలోనే మకాం వేసి ప్రజలకు ధైర్యం చెప్పిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. ఆరకంగా ధైర్యం, ప్రజలకు, ఆ ప్రాంతానికి కలుగజేయవలసిందిగా అన్ని పార్టీల నాయకులను కోరుతున్నాను. జాతీయ స్థాయిలో వున్న ప్రధానమంత్రితో సహా అందరు నాయకులూ వచ్చారు. అక్కడున్న ప్రజావళికి ధైర్యం చెప్పారు. అనేక స్వచ్ఛంద సంస్థలు కూడా అక్కడి ప్రజలను ఆదుకోవడం జరిగింది. వారందరికీ ఆ ప్రాంత ప్రజా ప్రతినిధిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వరదలు వచ్చినప్పుడు వరదలను గురించి, సైక్లోన్స్ వచ్చినప్పుడు సైక్లోన్స్ గురించి మాట్లాడడం జరుగుతోంది. ఆవిధంగా కాకుండా వీటిని నిరోధించగలిగే విధంగా కంటిన్యుయస్ ప్రోగ్రామ్ చేపడితే బాగుంటుంది. లేనట్లయితే ఆస్థి నష్టం, ప్రాణ నష్టం జరుగుతూనే వుంటాయి. ప్రమాదాలు వచ్చినప్పుడు అక్కడున్న ప్రజలను బయటకు తీసుకురావడానికి అవసరమైన యిన్‌ఫ్రాస్ట్రక్చర్, నెట్‌వర్క్, రోడ్ నెట్‌వర్క్, బ్రిడ్జెస్, ఈరకమైన కార్యక్రమాలను చేపట్టినట్లయితే బాగుంటుంది. సైక్లోన్ తట్టుకునే విధంగా గృహ నిర్మాణం, చెట్ల పెంపకం చేపట్టినట్లయితే చాలావరకు నేషనల్ కెలామిటీస్ నుంచి బయటపడడానికి అవకాశం వుంటుంది. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వం ఒక సైంటిఫిక్ ప్రోగ్రామ్‌ను రూపొందించి అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే ఇటువంటి ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడానికి అవకాశం వుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈనాడు అనేక కోట్ల రూపాయల విలువైన పంట నష్టం జరిగింది. కోస్తా ప్రాంతంలో, ప్రత్యేకించి తూర్పు గోదావరి జిల్లాలో కొబ్బరి చెట్లు విపరీతంగా దెబ్బతిన్నాయి. ఆ జిల్లా రైతులు ఎక్కువగా కొబ్బరి పంటమీదే ఆధారపడి వున్నారు.

ప్యాడీ, కమర్షియల్ క్రాప్స్ బనానా, జీడిమామిడి, వీటి మీద కూడా రైతులు ఎక్కువగా ఆధారపడి వున్నారు. ఆ పంటలకు కూడా అపారంగా నష్టం జరిగింది. వారంతా సర్వం కోల్పోయి ప్రభుత్వం ఏరకమైన సహాయం చేస్తుందా, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఏరకంగా సహాయం చేస్తాయా అని ఎదురుతెన్నులు చూసే పరిస్థితి అక్కడ వుంది. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో వుంచుకోవలసిందిగా కోరుతున్నాను. ఆ ప్రాంతంలో తాత్కాలిక సహాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కానివ్వండి, మంత్రులు కానివ్వండి, గౌరవ ముఖ్యమంత్రి గారు కానివ్వండి ఎక్సలెంట్ వర్క్ చేశారని చెప్పడానికి సంతోషిస్తున్నాను. అక్కడి ప్రజలందరూ అక్కడికి వచ్చిన మంత్రులను, ముఖ్యమంత్రిగారిని, అధికారులను, స్వచ్ఛంద సంస్థలను అభినందిస్తున్నారు. ప్రజలే చెబుతున్నారు తమకు కష్టకాలంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని. శాశ్వతమైన సహాయ చర్యలను తీసుకోవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం పైన వుంది. రైతులు అన్ని విధాలుగా నష్టపోయారు. నెలనెలా ఆదాయం వచ్చే కొబ్బరి పంట పూర్తిగా నష్టపోయి, లక్షల ఎకరాల్లోని కొబ్బరి తోటలను నష్టపోయి వున్నారు. జాతి ఆదాయం కూడా నష్టపోయింది. దాన్ని తిరిగి పునరుద్ధరించడానికి, అక్కడి రైతులను ఆదుకోవడానికి శాశ్వత కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపట్టవలసిన బాధ్యత వున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు తుఫాను సంభవించిన మరు నిముషం నుంచి అక్కడి ప్రజలను చాలా ఉదాత్తంగా ఆదుకున్నారు. హార్ట్ బర్నింగ్‌తో వున్న ప్రజలను ఆదుకోవాలనే వుద్దేశంతో మునుపెన్నడూ లేనివిధంగా రేషన్ కార్డులతో సంబంధం లేకుండా 25 కిలోల బియ్యం యివ్వాలని ఎనౌన్స్ చేయడమే కాకుండా, ఆ విధంగా యిచ్చి ఆదుకున్నారు. చాలా విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే డబ్బున్న వ్యక్తులు కూడా రెండు, మూడు రోజులు వంట చేసుకోవడానికి బియ్యం లేకుండా బాధపడిన పరిస్థితిలో, ప్రభుత్వం యిచ్చిన బియ్యం తీసుకొని తమ ఆకలి బాధను తీర్చుకోవడం జరిగింది. ఆవిధంగా సహాయం అందించడం ద్వారా ముఖ్యమంత్రిగారు వారి హార్ట్ బర్నింగ్ కొంతవరకు తగ్గించగలిగారు. లక్షలాది ఇళ్లు డ్యామేజ్ అయినాయి. తుఫాను కారణంగా ఉన్న వారు, లేని వారు కూడా తమ ఆస్తులను పోగొట్టుకున్నారు. రూ. 1000, రూ. 1200 యిచ్చి, బియ్యం యిచ్చి ఆదుకుంటే బాధితులు తమ బాధను కొంతవరకైనా మరచిపోగలుగుతారనే వుద్దేశంతో ముఖ్యమంత్రిగారు చేపట్టిన టెంపరరీ రిలీఫ్ మెజర్స్‌ను ప్రజలు చక్కగా ఆదరించారు. తమ అవసరాలను తీర్చుకున్నారు. ఇక శాశ్వత సహాయ కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం పైన వుంది. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని నష్టపడిన రైతులకు చేయూతనివ్వాలని కోరుతున్నాను.

తుఫాను కారణంగా పూరిగుడిసెలే కాకుండా పెంకుటిళ్ళు కూడా పడిపోయాయి. ఆర్.సి.సి. రూఫ్ ఉన్న ఇళ్లు మాత్రమే కొంతవరకు నిలబడగలిగాయి. విచిత్రం ఏమంటే ఆర్.సి.సి. రూఫ్స్ వున్న లెట్రిన్స్‌లో కూడా ప్రజలు తలదాచుకున్నారు. పెద్ద పెద్ద పెంకుటిళ్లు కూడా నేలమట్టం అయినాయి. కాబట్టి నేను చెప్పేది
3.10 మ. ఏమిటంటే, రూఫ్ స్ట్రాంగ్‌గా లేకపోవడం వల్ల, కన్‌స్ట్రక్షన్ సరిగా లేకపోవడం వల్ల ఇళ్లు అన్నీ నేలమట్టమయ్యాయి. ముమ్మడివరం నియోజకవర్గం చూసినట్లయితే 60 వేల ఇళ్లు పూర్తిగా నేలమట్టమై, ధ్వంసం అయ్యాయి. ఏ గ్రామాల్లో

అయితే, లక్షా, రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, చిన్న, చిన్న కమ్యూనిటీ హాల్స్ కట్టామో, ఎక్కడయితే చిన్న, చిన్న ఎలిమెంటరీ స్కూల్ బిల్డింగ్స్ కట్టామో, ఎక్కడయితే స్లాబ్స్ వేశామో, వాటిలో మాత్రమే ఆరోజు రాత్రి ప్రజలు తలదాచుకోగలిగారు. కాబట్టి ఇకపై ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్లు అన్నీ స్లాబ్‌తో నిర్మించినట్లయితే, ఇటువంటి తుఫానులు, గాలివానలు వచ్చినపుడు ప్రజలు అందులో సురక్షితంగా ఉండేందుకు అవకాశం ఉంటుంది కాబట్టి, ప్రభుత్వాని నేను కోరేదేమిటంటే, పక్కా ఇళ్లు కట్టేటప్పుడు తప్పనిసరిగా ఆర్.సి.సి. స్లాబ్, పిల్లర్స్ అయినా ప్రభుత్వం నిర్మించగలిగినట్లయితే ఇంటర్నల్ వాల్స్ బెనిఫిషరీస్ కట్టుకోవడానికి అవకాశం వుంటుంది. కాబట్టి స్లాబ్డ్ హౌసెస్ నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా మొన్న తుఫానుల వల్ల హ్యూమన్ లాస్ కూడా చాలా ఎక్కువగా జరిగింది. అమలాపురం డివిజన్‌లో 824 మంది చనిపోతే, ఒక్క ముమ్మిడివరంలోనే 554 మంది చనిపోయారు. (మూడు మండలాలు కలుపుకొని) అదేవిధంగా అమలాపురం డివిజన్‌లో 786 మంది మిస్ అయితే, సుమారు 318 మంది ఒక్క ముమ్మిడివరం నియోజకవర్గంలోనే మిస్ అయిన పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం కూడా ఉంది అధ్యక్షా, కారణం ఏమిటంటే, ఈరోజు ఫిషర్‌మెన్ గ్రామాలు చాలా ఉన్నాయి. అయితే ఆ గ్రామాలకు కనీస సదుపాయాలు కూడా లేవు. మంచినీటికి చాలా బాధపడుతున్నారు. ఇటువంటి తుఫానులు వచ్చినపుడు ఫిషర్‌మెన్‌ను బయటికి తీసుకొని రావడానికి కనీసం రోడ్డు సదుపాయాలు కూడా లేవు. ఎందుకంటే, వారి గ్రామాల చుట్టూ చిన్న, చిన్న గోదావరి పాయలు ఉండటం వల్ల, బయటికి తీసుకొని రావడానికి కష్టంగా ఉంటుంది. వారి కొరకు కట్టించిన సైక్లోన్ షెల్టర్స్ కూడా సరైన కండిషన్‌లో లేకపోవడం వల్ల, అందులో కూడా వారు తలదాచుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. కాబట్టి ఆ ఫిషర్‌మెన్ గ్రామాలన్నింటికి తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం, బ్రిడ్జి సౌకర్యం, షెల్టర్స్‌ను నిర్మించినట్లయితే, ఇటువంటి కెలామిటీస్ నుంచి వారిని రక్షించడానికి అవకాశం ఉంటుంది. తుపాను వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు ప్రతి ఫిషర్‌మెన్ గ్రామాన్ని సందర్శించి, వారితో అనేక గంటల పాటు మాట్లాడి, వారి సాధకబాధకాల గురించి తెలుసుకున్నారు. ఎప్పుడూ, ఏ ముఖ్యమంత్రి కూడా వ్యక్తిగతంగా వారం రోజులపాటు క్యాంప్‌పెట్టి జిల్లాలో ఉండలేదు. కాని ఈ ముఖ్యమంత్రిగారు బాధితులకు అండగా నేను ఉన్నాను అనే ధైర్యం కలిగించారు. ఈరోజు ప్రజలంతా ముఖ్యమంత్రిగారు చెప్పిన కార్యక్రమాల్ని మెచ్చుకుంటున్నారు. ఆయన్ని అభినందిస్తున్నారు. అక్కడ డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. టేయిల్ ఎండ్స్ కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. స్కూల్ బిల్డింగ్స్, రోడ్లు, రోడ్స్ నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పూర్తిగా పాడైపోయింది. చిన్న, చిన్న చేతివృత్తులు చేసుకొనే వారు పూర్తిగా దెబ్బతిన్నారు. కాబట్టి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు లిబరల్‌గా ముందుకు వచ్చి, వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. అదేవిధంగా అక్కడ జరిగినటువంటి నష్టం విషయంలో ప్రభుత్వానికి ఒక చిన్న సలహా చేయదలచుకొన్నాను. చాలా మంది చెప్పారు. గతంలో ఓ.ఎన్.జి.సి. వారు కొబ్బరి చెట్లకు నష్టం జరిగినపుడు వారు నష్టపరిహారం చెల్లించడం జరిగింది. గతంలో ఓ.ఎన్.జి.సి. వారు ఇన్స్యూరెన్స్ పథకం క్రింద ఆదుకొ

సంఘటనలున్నాయి. అదేవిధంగా ఈరోజు ప్రభుత్వం ఆదుకోవలసి ఉంది. ఈ సందర్భంగా నేను కోరేదేమిటంటే; కోస్తా జిల్లాల్లో, ముఖ్యంగా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఓ.ఎన్.జి.సి. యాక్టివిటీస్ చాలా ఎక్కువగా ఉన్నాయి. దాని వల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సెస్ రూపంలోనూ, రాయల్టీ రూపంలోనూ సంవత్సరానికి కోట్లాది రూపాయల ఆదాయం సమకూరుతున్నది. కాబట్టి ఒక సంవత్సరం పాటు ప్రభుత్వానికి వచ్చే సెస్, రాయల్టీ నిధులను పూర్తిగా ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం, అక్కడ ఉన్నటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, ప్రజల్ని ఆదుకోవడానికి సెపరేట్‌గా ఉంచి, ఖర్చు పెట్టినట్లయితే, ఆ ప్రాంతం వాళ్లు పూర్వపు పరిస్థితిలోకి రావడానికి అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకొని, ప్రజల్ని ఆదుకోవలసిన అవసరం ఉందని గుర్తుచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకొంటూ, మీ దగ్గర నుంచి సెలవు తీసుకొంటున్నాను.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:–* అధ్యక్షా, మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లుగా నిత్యం కరువుతో సతమతమయ్యే రాయలసీమ జిల్లాలు ఇటీవల సంభవించిన వరదల వల్ల చాలా నష్టపోవడం జరిగింది. అక్టోబరు 17వ తేదీన వర్షం పడటం మొదలయింది. 18వ తేదీన జిల్లాలోని కుందు, సగిలేరు, మాండవ్య నదులు పొంగి, ప్రవహించి, కడప జిల్లాలోని ప్రజానీకాన్ని కకావికం చేశాయి. అధ్యక్షా, నేను రాజకీయాల జోలికి పోదలుచుకోలేదు. కాని చాల మంది సభ్యులు వరదల్ని కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తున్నదని ఆరోపించడం జరిగింది. వారు (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) ఈ బెంచీల్లో కూర్చొని, నేను కొంత కాలం రెవెన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పుడు, "మీరు ఏమి తెచ్చారు, కేంద్ర ప్రభుత్వం నుంచి, మీరు ఎన్ని కోట్ల రూపాయలు తెచ్చారు? ఏమి చేశారు, కరవుకు గురైన ప్రాంతాల్ని ఏమి ఆదుకొన్నారు" అని ప్రశ్నించడం జరిగింది. కాని ఇప్పుడు మీరేమి చేశారు? ఊరికే దేవెగౌడ ఏమి చేయలేదు, అగ్రికల్చర్ మినిస్టర్ ఏమి చేయలేదు, కేంద్ర ప్రభుత్వం ఏమి సహాయం చేయలేదు అనే మాటలు చెప్పడం తప్ప ఏమి చేయలేకపోయారు. Unfortunately, we are in a democratic system wherein there is a set of norms.

టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ఒక ఫార్ములా ఫిక్స్ అప్ చేసింది. దాని ప్రకారం ప్రకృతి వైపరీత్యాలు కల్గినపుడు కొంత మొత్తం ఇస్తారు. అదేవిధంగా నేషనల్ ఫండ్ ఫర్ కెలామిటీ నుంచి కూడా మొత్తం ఉంది. అందులో నుంచి కేంద్ర ప్రభుత్వం if they satisfy that the situation is grave, they can release some amount. అందుకని దయచేసి మీరేమి చేశారో, మేము అదే రిపీట్ చేస్తున్నాం. మీరు గత అయిదు సంవత్సరాలు ఈ బెంచీల్లో కూర్చొని తిట్టిన తిట్టు లేదు, అనని మాట లేదు. మరి మీరేమి చేశారు? మీరు ఇప్పుడు ఏదో చక్కటి బ్రోచర్ మా ముందు పెట్టారు. బ్రోచర్ మాత్రం చాల బాగుంది. నోట్ అని సైక్లోన్ డ్యామేజ్ అండ్ రిలీఫ్ గురించి బ్రోచర్ ఇచ్చారు. బహుశా ఇది ముఖ్యమంత్రిగారి కంప్యూటర్‌లో నుంచి బయటకు వచ్చినట్లుగా ఉంది. చాల చక్కగా ఉంది. అయితే ఇందులో జరిగిన నష్టాన్ని పూడ్చడానికి గాని, రాబట్టవలసిన సహాయం గురించి కాని, ఎంతమేరకు వాటిని

అమలు చేయవచ్చునో గాని తెలువలేదు. దయచేసి దీనిని గుర్తించుకోండి. మనం చెప్పిన పనుల్ని అధికారులు సక్రమంగా అమలు చేస్తున్నారా, లేదా అనే విషయాన్ని కూడ మనం ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు రాజమండ్రిలో ఉండి చాలా ఆవేదనతో చెప్పారు – ''నేను ఎంత కష్టపడి పనిచేస్తున్నా, నా మంత్రివర్గ సహచరులు గాని, అధికారులు గాని సరిగా పనిచేయడం లేదు'' అనే దృక్పథంతో మాట్లాడటం జరిగింది. దానికి రెవెన్యూ అధికారుల నుంచి ఒక ఖండన కూడ వచ్చింది. మేము చక్కగా పనిచేస్తున్నాం, చక్కగా పనిచేసే ఆఫీసర్లను నిరుత్సాహపరుస్తున్నారు అని రెవెన్యూ అధికారుల అసోసియేషన్ ఒక ఖండన ఇచ్చారు. కాబట్టి దయచేసి ఆలోచించండి, మనం చేసే ప్రతి పని వెనకాల ఉన్న ఉద్దేశ్యాన్ని గుర్తుంచుకొని, ఆ పని నిజంగా అమలు జరుగుతున్నదా, లేదా అనే విషయం కూడ దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇందులో ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ చాల చక్కగా ఉన్నాయి. తాత్కాలిక సహాయ చర్యల్లో భాగంగా ప్రతి కుటుంబానికి ఇంత బియ్యం ఇవ్వాలని చెప్పారు. మరికొంత మానిటరీ రిలీఫ్ ఇచ్చారు. ఫిషర్‌మెన్‌కు కొంత మానిటరీ రిలీఫ్ ఇచ్చారు. అట్లాగే చనిపోయిన వారి కుటుంబాలకు రిలీఫ్ ఇచ్చారు. అట్లాగే చేనేత కార్మికుల వారికి ఇవ్వాలని చెప్పి వ్రాశారు. కాని ఇంతవరకు అమలు జరిగిందా? మరి ముఖ్యంగా కడప జిల్లా విషయానికి వస్తే, కడప జిల్లాలో ఎప్పుడూ కనివినీ ఎరుగని విధంగా వరదలు వచ్చాయి. మేము ఎప్పుడూ ఇటువంటి వరదలు చూడలేదు. అక్టోబరు 18వ తేదీన సగిలేరు నదికి వరద వస్తే, నేను, వరదరాజాలరెడ్డి గారు, పత్రికా విలేకరులు కొంతమంది తప్పిస్తే, రెండు రోజాల వరకు అధికారులెవ్వరూ అక్కడకు పోయిన పాపం లేదు.

3.20 మ. మేము పోలీసు స్టేషన్లకు వెళ్లి వైర్‌లెస్ సెట్టులో చెబితే కాని అధికారులు రావడంలేదు. ఈ పరిస్థితులలో ప్రభుత్వ యంత్రాంగం వుంటే ఏమేరకు మనం బాధితులను ఆదుకోగలం? ప్రకృతివైపరీత్యాలు, కరువులు, వరదలు వంటివి వచ్చినపుడు మొట్టమొదటి మన బాధ్యత బాధితులను పరామర్శించడం. ప్రతి బాధితునికీ అన్నివిధాలా ఆదుకోలేము. కనీసం పరామర్శ అయినా చేస్తే కొంత రిలీఫ్ వారికి వస్తుంది. కొంతవరకూ మనం చేయగలమని చెప్పుకోవచ్చు. తాత్కాలిక ఉపశమన చర్యలు కల్పించడంలో ఏమేరకు చేయగలిగాము? అధికారులు అనాసక్తత వల్ల గాని, ప్రభుత్వ ఆర్థిక యిబ్బందుల వల్ల గాని యిది జరిగింది. అక్టోబరు 23వ తేదీ వరకూ వచ్చిన వరదల వల్ల కడప జిల్లాలో దాదాపు 9,700 ఇళ్లు పాక్షికంగా గాని, పూర్తిగా కాని కూలిపోయాయి. దాదాపు రూ. 58 కోట్ల విలువచేసే పసుపు, మిరప, ఉల్లి, వరి పంటలకు నష్టం కలిగింది. ఇవిగాక ప్రభుత్వ ఆస్తులైన రోడ్లు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషను ఆస్తులకు రూ. 150 కోట్ల వరకూ నష్టం కలిగింది.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, తుఫాను మీద చర్చ జరుగుతోంది. రెవెన్యూ మినిష్టరుగారు సభలో లేరు. ఇలా అయితే సరైన న్యాయం జరగదు.

ఛెయిర్‌పర్సన్:- సహకార శాఖా మంత్రి గారు నోట్ చేసుకుంటున్నారు. రెవెన్యూ మంత్రిగారు రెండు నిముషాల్లో వస్తారు.

*డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:-* నిత్యం కరువును చూసే మా రాయలసీమ ప్రాంతం ఈ వరదలను చూసి భయపడింది. సముద్రతీర ప్రాంతంలో వచ్చినట్లు సర్జింగ్ వాటర్ వస్తే చిన్న చిన్న నదులు పొంగితే ప్రజలు భయపడ్డారు. వారి మనోవేదనను అర్థం చేసుకుని జిల్లా అధికారులు వారికి తక్షణ సహాయక చర్యలు అందిస్తామని చెప్పడం జరిగింది. బియ్యం, బట్టలు వంటివి. శాశ్వత సహాయక చర్యలలో భాగంగా నష్టపోయిన వారికి యిళ్లు కట్టిస్తామని చెప్పడం జరిగింది. కొంతవరకూ హామీలు అమలు జరిగినా యింకా కొన్ని మిగిలివున్నాయి. 1996-97కు ఇందిరా ఆవాస్ యోజన కింద 3,600 ఇళ్లు యిస్తే కడప జిల్లాలో 2,400 ఇళ్లు పూర్తిఅయి, మిగిలిన 1200 ఇళ్లను ఎక్స్‌సివ్‌గా బద్వేల్ నియోజకవర్గానికి కేటాయించారు. మిగతా నియోజకవర్గాలకు లేవు. ఇంతలో ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టం జరిగింది. దానిని ఎవరూ తప్పుపట్టలేరు. అయితే కడప జిల్లాలో ప్రభుత్వం వల్ల కొన్ని తప్పులు జరిగాయి. సోమశిల ముంపుకు గురైనచోట నష్టపరిహారం చెల్లించక, గ్రామస్థులను ఖాళీ చేయించక 110 గ్రామాలలో నీళ్లు వచ్చి కొంత ప్రాణనష్టం జరిగింది. దీనిలో ప్రభుత్వాన్ని నిజంగా తప్పుపట్టాల్సిన స్థితి వుంది. 315 నుంచి 330 కాంటూర్ వరకూ కాంపెన్సేషను ఎప్పటిలోగా పేచేస్తారు? మంత్రి వీరారెడ్డిగారు 3 నెలల్లో నష్టపరిహారం యిస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు రెండు సంవత్సరాలలో యిస్తామని చెప్పారు. వారు యింకా యిలా ఎన్ని వరదలు చూడాలి? ఇది మేన్‌మేడ్ కెలామిటీ. కడప జిల్లాలో నష్టపరిహారం చెల్లించకపోవడం వల్ల రైతులు నష్టపోయారు. దీనిని రెక్టిఫై చేయడానికి టైంబౌండ్ ప్రోగ్రాంగా కాంపెన్సేషన్ యిచ్చి, గ్రామస్థులను ఖాళీ చేయిస్తారా? రిలీఫ్ తాత్కాలిక చర్యలు అయితే, మిగిలిన వాటికి రూ. 15 కోట్లు కేటాయించారు. అవి కూడా ఖర్చు అయిపోయాయని మీరిచ్చిన నోట్‌లో వుంది. ఒక్క ఇరిగేషను సదుపాయం గాని, ఒక్క రోడ్డు గాని బాగుచేయలేదు. ఇటువంటి పరిస్థితులలో మరి ఎలా ఖర్చు చేశారో చెప్పాలి. నష్టపోయిన హెక్టారు భూమికి రూ. 620 చొప్పున యిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు బ్రోచర్‌లో వుంది. మీరు రైతులే. శాసనసభలో దాదాపు అందరూ రైతు కుటుంబం నుంచి వచ్చినవారే. హెక్టారు భూమికి రూ. 620 నష్టపరిహారంగా యిస్తారంటే ఆశ్చర్యకరంగా వుంది. కడప జిల్లాలో యిది కూడా పూర్తిగా జరగలేదు. కొంతవరకూ మాత్రం చేశారు. ఆర్థిక యిబ్బందుల వల్ల యిది జరిగడం లేదా? హెక్టారుకు రూ. 620 యిచ్చి, కనీసం విత్తనాలైనా 50 శాతం సబ్సిడీకి గాని, పూర్తి సబ్సిడీ గాని యివ్వాలి. గ్రౌండ్ పూర్తిగా దెబ్బతింది. వేరుశనగ విత్తనాలు రైతు నుంచి కొనాలంటే దొరకదు. ఎ.పి. సీడ్సు కార్పొరేషను నుంచి గాని, ప్రభుత్వం నుంచి గాని వేరుశనగ విత్తనాలు సరఫరా చేస్తారా? ఈ వరదల వల్ల కె.సి. కెనాల్ తీవ్రంగా నష్టానికి గురైంది. 20 లేక 25 రోజుల పైగా ఆయకట్టుకు నీరు లేక పైరు నష్టపోయింది. మీరిచ్చే డబ్బు తాత్కాలిక మరమ్మతులకు కూడా పూర్తిగా సరిపోదని మీద్వారా మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను. కడప జిల్లాలో ముఖ్యంగా మా డిమాండు, దాదాపు 10 వేల యిళ్లు ఐ.ఎ.వై. క్రింద మీరు శాంక్షను చేయించాలి. అలా ఒకవేళ 10 వేల యిళ్లు మంజూరు చేయించలేకపోతే మీరిప్పుడు కేటాయించిన 13000 లేక 14000 యిళ్లు రూరల్ పెరమనెంటు హౌసింగు క్రింద ప్రయారిటీ మీద వరదలలో యిళ్లు కోల్పోయిన వారికి గాని, పాక్షికంగా దెబ్బతిన్నవారికి గాని

కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లేదా ధైర్యం వుంటే కేంద్ర ప్రభుత్వం యిస్తే, ఐ.ఎ.వై. కింద 10 వేల యిళ్లు టేకప్ చేయండి. కాని మీరిచ్చిన రూ. 15 కోట్లు ఏ మూలకూ సరిపోలేదు. ఒక్క రహదారి బాగుకాలేదు. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరించబడలేదు, ఆయకట్టు అభివృద్ధి అయ్యేలా ఒక్క ట్యాంకును కూడా అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోలేదు. ఇటువంటి పరిస్థితులలో ఈ మొత్తం చాలదు. అందువల్ల తక్షణం రూ. 50 కోట్లు సగిలేరు ప్రాజెక్టుకు గాని, తెగిపోయిన

3.30 ప. చెరువుల మరమ్మతులకు గాని కేటాయిస్తే తప్ప వీటిని పూర్తిచేయలేము. ఇక ఎకనామిక్స్ ఆఫ్ సైక్లోన్ విషయానికి వస్తే, రెవిన్యూ శాఖ మంత్రి బాగా అనుభవం ఉన్నవారు. ఈ మధ్యకాలంలో స్టడీ చేశారు. ముఖ్యంగా కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్లు చూస్తే, సి.ఎం. నవంబరు 20న ఢిల్లీలో ఏమి చెబుతారంటే కేంద్ర ప్రభుత్వం పైసా ఇవ్వలేదని అన్నారు. పి.ఎం. గారు నవంబరు 10న ఏరియల్ సర్వే చేసి 50 కోట్లు ఇచ్చామని అంటారు. పార్లమెంటులో అగ్రికల్చర్ మంత్రి మేము 93 కోట్ల 14 లక్షలు ఇచ్చామని అంటారు. ఇది కాక 23.29 కోట్లు నేషనల్ ఫండ్ ఫర్ కలామిటీ క్రింద ఇచ్చామని అంటారు. సి.ఎం. గారు పైసా ఇవ్వలేదని అంటారు. ఈ కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్స్ వలన అర్థంకాని కాకుల లెక్క మాదిరి పరిస్థితి ఉంది కాబట్టి దీనిని క్లారిఫై చేయాల్సిందిగా కోరుతున్నాను. మన ప్రొజెక్షన్ ఆర్టిఫిషియల్ ప్రొజెక్షన్, అది కంక్లు కాదని కేంద్ర ప్రభుత్వం అంటోంది. మరికొంతమంది తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు మాట్లాడుతూ మీరు రాజకీయం చేస్తున్నారని అంటున్నారు. తూర్పు గోదావరిలో బ్లోఅవుట్ అయినప్పుడు దానివలన నష్టపోయిన కొబ్బరిచెట్లకు చెట్టుకు ఒక్కింటికీ రూ. 6 వేలు ఇప్పించారు. మీ లెక్కల ప్రకారం 50 లక్షల కొబ్బరిచెట్లు పోతే ఇప్పుడు మూడు వేల కోట్ల రూపాయలు ఖచ్చితంగా ఇచ్చితీరాలి. మీరు కేంద్ర ప్రభుత్వం నుంచి తెస్తారో, లేక ఏవిధంగా సమకూర్చుకొంటారో అది ఖచ్చితంగా ఇవ్వవలసి మాత్రం ఉంది. ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యం వచ్చిన తరువాత మన 50వ సంవత్సరంలో వున్నాము. I am not either supporting the Government of India or criticising it. But, ఏ విషయం వచ్చినా కూడా అది సక్రమంగా జరిగేలా చూడాలి. దివిసీమలో ఉప్పెన వస్తే మొరార్జీ దేశాయ్ గారు ఆ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎక్స్ట్రా డబ్బు ఏమీ ఇవ్వలేదు. 50 వేల టన్నుల బియ్యం మాత్రం ఇచ్చారు. 1989లో వి.పి. సింగ్‌గారు నేషనల్ కలామిటీ వచ్చినప్పుడు మనం రూ. 30 కోట్లు ఇచ్చారు. కలామిటీ రిలీఫ్ ఫండ్‌గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చే దాంట్లో మరల దానిని పట్టుకొని ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు యునైటెడ్ ఫ్రంట్ స్టీరింగ్ కమిటీలో వున్నారు. వారే చొరవ తీసుకొని దేవెగౌడను ప్రధానమంత్రి చేశారు. వారి పలుకుబడి ఉపయోగించి ఈ రూల్స్‌ను మార్చి రాష్ట్ర ప్రభుత్వం కోరిన విధంగా ఆరు వేల కోట్ల రూపాయలు సైక్లోన్‌కు గానీ, వరదలకు గానీ తెచ్చేదానికి ప్రయత్నం చేయలేదా? మీరు వైట్‌పేపర్ తయారుచేసి అందులో క్లియర్‌గా రాశారు. దాదాపు ఆరువేల వంద కోట్ల సైక్లోన్‌కు, 800 కోట్లు వరదలకు అని ప్రొజెక్ట్ చేశారు. మీకు 10వ ఫైనాన్స్ కమిషన్ రికమండేషన్స్ తెలుసు. న్యాచురల్ ఫండ్ ఫర్ కలామిటీ విషయాలు తెలుసు. అన్ని తెలిసే కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే దానికంటే, రూల్స్‌ను మార్చడానికి ప్రయత్నం చేయండి. 1882లో వున్న ఫిమైన్ రూల్స్ వర్తింపు చేస్తారా?

అని అడుగుతున్నాను. జాతీయ రాజకీయాలలో క్రియాశీల పాత్ర వహిస్తూ వుండి 10వ ఫైనాన్స్ కమిషన్ చేసిన రికమండేషన్స్ తిప్పికొట్టి రాష్ట్రానికి ప్రయోజనం ఎందుకు చేయలేదు? కేంద్ర ప్రభుత్వం ప్యాకేజి 900 క్రింద ఎనౌన్స్ చేసి ఇ.ఏ.ఎస్. మిగిలిన గ్రాంట్లను ముందుగానే డబ్బు ఇచ్చామని వారు అంటున్నారు. ఇక్కడ వందల కోట్లు ఇచ్చినట్లు చెబుతున్నారు, ఆచరణలో మాత్రం ఏమీ కనిపించడంలేదు. ఆచరణలో సాధ్యంకాని హామీలు ఇవ్వకుండా మీరు ఒక టైంబౌండ్ ప్రోగ్రాంగా ఈ చెరువులు ఎంతకాలంలో రిపేరు చేస్తారు. ఈ రోడ్లు ఎప్పుడు పునరుద్ధరిస్తారు? టైంబౌండ్ ప్రోగ్రాంకు బ్రోచర్ తయారు చేయడం మాత్రమే కాక మీరిచ్చిన రిలీఫ్ సామాన్య మానవుడికి అందకుండా మధ్య దళారీ కొట్టివేస్తున్నారా అనేది వెరిఫై చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా మనవి చేస్తున్నాను.

సైక్లోన్ రిలీఫ్ అంటే రెండు భాగాలు. 1 సైక్లోన్ రాకముందు ఏ పరిస్థితి ఉందో ఆ పరిస్థితికి పునరుద్ధరించడం ఒక భాగం. రాబోయే రెండు మూడు నెలల్లో రోడ్ల పునరుద్ధరణ, చెరువుల రిపేరు, ప్రాజెక్టు రికన్‌స్ట్రక్షన్ ఇది ఒక యాస్పెక్ట్. దీనికి ప్రభుత్వానికి నేను ఇచ్చే సలహా ఏమిటంటే, స్వచ్ఛంద సంస్థల సహాయం తీసుకోండి. గవర్నమెంట్ ఎప్పుడూ ప్రెస్టేజ్‌కు పోవద్దు. గతంలో నేను రెవిన్యూ మంత్రిగా వున్నప్పుడు ప్రయత్నం చేశాను. మనం రెండు వందల కోట్లు యిస్తే, వారు ఒక రెండు వందల కోట్లు సహాయం చేస్తే మొత్తం నాలుగు వందల కోట్లతో పర్మినెంట్ హౌసింగ్ ప్రోగ్రాం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో తీసుకొంటే బాగుంటుంది. మన శాసనసభ్యుల కోటా, జిల్లా మంత్రి కోటా, ముఖ్యమంత్రి కోటా అని ఇళ్లు పంచుకొనే విధంగా కాకుండా వరదల వలన దెబ్బతిన్న వ్యక్తులకు ఏవిధంగా పునరావాసం కల్పించాలనే పద్ధతిలో ఆలోచించాలని కోరుతున్నాను. దీనిని రాజకీయం చేయాలనే ఉద్దేశ్యం లేదు. ఉన్న పరిస్థితిని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. 10వ ఫైనాన్స్ కమిషన్ రూల్స్ మార్చమని కేంద్రానికి సూచించండి. మన రాష్ట్ర ప్రభుత్వంలో కూడా అస్తవ్యస్త విధానాలు ఉండి ఎన్నో ఇబ్బందులలో వున్నాము. మనకు 12 వందల కోట్ల మిస్ క్రెడిట్ ఉందని చెప్పారు. అదికాక 5, 6 వేల కోట్ల రూపాయలు కార్పొరేషన్ల నుంచి ప్రభుత్వం అప్పు తీసుకొంది. ఈ పరిస్థితిలో ఆర్థిక వ్యవస్థ సరిచేసుకొని వరదల వలన దెబ్బతిన్న ప్రజలను ఆదుకొంటారా? తెలియజేయాలని కోరుకొంటున్నాను.

The Minister should definitely make a statement while giving his reply. How many houses he is allocating, in so far as Cuddapah is concerned, under IAY scheme? He must specify. If he is not in a position to allocate under IAY scheme, atleast he should allocate under R.P.H. scheme to the Cuddapah people.

3.40 సా. *శ్రీ శె. సుబ్బరాజు:- అధ్యక్షా, అక్టోబరు 3వ వారంలోనూ, నవంబరు మొదటి వారంలోనూ సంభవించిన తుఫాను, భారీ వర్షాలు కారణంగా ప్రకాశం, నెల్లూరు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో

* An asterisk before the name indicates confirmation by the member.

ప్రధానంగానూ, ఉభయ గోదావరి జిల్లాల్లోనూ, కొద్దిపాటిగా కృష్ణా జిల్లాలోనూ నష్టం జరిగింది. 10 రోజులపాటు దాదాపు ఈ జిల్లాలు అన్నిటిలోనూ నేను ప్రత్యక్షంగా అన్ని ప్రాంతాలలోనూ మా పార్టీ తరపున పర్యటించిన వారిలో వున్నాను. అనేకానేక విషయాలు జరిగినవి, జరుగుతున్నవి కూడా మీ దృష్టికి తీసుకురావాలని అనుకుంటున్నాను.

ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో సరియైన రీతిలో అనేక ప్రాంతాలలో పర్యటించి అక్కడ ఉన్న నష్టపోయిన ప్రజానీకంలో కొంత ఊరట కలిగించే చర్యలు చేయడం ఎంతో ఆనందదాయకమైన విషయం. ఇదే విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రకటించిన సహాయ కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రకటించిన సహాయ కార్యక్రమాలూ, పైకి బాగానే ఉన్నప్పటికి కూడా ఆచరణకు వచ్చేసరికి అక్కడ ప్రకటనలకూ, క్రింద జరిగే వాటికి పొంతన లేని పరిస్థితి అనేకచోట్ల కనపడిందని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

దాదాపు ఈ పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలో 10 రోజులపాటు కరెంటు పోయిన తరువాత కరెంటు మళ్లీ రిస్టోర్ చేయకుండా ఉన్నప్పటికీ కూడా కొన్నిచోట్ల మొట్టమొదటిసారిగా కనీసం 3 లీటర్ల కిరోసిన్ కూడా పంపిణీ చేయని పరిస్థితి వుంది. కిరోసిన్, బియ్యం పంపిణీ కోసం రాస్తారోకోలు చేసిన పరిస్థితి కూడా రావడం చాలా విచారకరమైన విషయం. ప్రభుత్వం ఒకవైపున స్పష్టంగా మీరు ఎంతైనా ఖర్చు పెట్టండని చెబుతున్నప్పటికి, క్రింది స్థాయిలో సక్రమమైన పద్ధతిలో అమలు జరపకుండా ఉన్న పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది.

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రకాశం జిల్లాలోని రాళ్లపాడుకు సంబంధించి కొంత వక్రీకరించిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము గమనించింది, 1994వ సంవత్సరంలో జరిగిన ప్రమాదం సందర్భంగా ఆనాడు గేట్లు తెరవని పరిస్థితులలో నష్టం జరిగింది. కాని ఈసారి గౌరవ సభ్యులు చెప్పిన పద్ధతిలో గేట్లు తెరచినప్పటికీ కూడా మరొకచోట పెద్దఎత్తున గండి ఏర్పాటు చేసినప్పటికీ కూడా ప్రవాహం యొక్క ఉధృతికి కట్టిన ప్రాజెక్టు కూలిపోవడం జరిగింది.

ఈ కట్టిన ప్రాజెక్టు కట్టిన 2 సంవత్సరాల కాలంలోనే కూలిపోవడం జరిగింది. ఇందులో కుంభకోణం జరిగిన పరిస్థితి వుంది. క్వాలిటి కంట్రోలు లేదు. క్వాలిటి ఎంత అధ్వాన్నంగా వుందో అక్కడ మిగిలిన పరికరాలను చూస్తే అర్థమవుతుంది. దీని మీద విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని, న్యాయ విచారణ జరిపించాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

రాళ్లపాడుకు సంబంధించి, 1994లో సంభవించిన తుఫానులో నష్టపోయిన రైతాంగానికి కనీసం 2 సంవత్సరాల తరువాత కూడా కొంతమందికి నష్టపరిహారం అందలేదు. మళ్లీ తిరిగి ఈనాడు ఇటువంటి పరిస్థితి రావడం జరిగింది. మోపాడులో ప్రాణనష్టం సంభవిస్తే; రాళ్లపాడులో తీవ్రమైన పంట నష్టం జరిగింది. నెల్లూరు జిల్లాలోని కోవూరు ప్రాంతంలో ముఖ్యంగా తమలపాకుల తోటలు ధ్వంసం అయ్యాయి. వ్యవసాయ కార్మికులు సమష్టిగా ఏర్పాటు చేసుకున్న తమలపాకుల

తోటలు ధ్వంసం అయి, వారు ఇప్పట్లో కోలుకోలేని పరిస్థితి వుంది. గతంలో సెట్‌కు రూ. 50/- చొప్పున పరిహారం ఇచ్చేవారు. ఈనాడు వారికి ఏమీ ఇవ్వలేదు. కనీసం సెట్‌కు రూ. 100/- చొప్పున అయినా వారికి పరిహారం ఇవ్వాలి.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించినంత వరకూ - అది భైరవపాలెంకాని, బలుసుతిప్పకాని, ఆ ప్రాంతాలు జాలర్లు నివసించే ప్రాంతం, అక్కడ ప్రజలు నేడు ఎంతో దయనీయమైన పరిస్థితులలో వున్నారు. ఈనాడు అధునాతనమైన శాస్త్ర పరిజ్ఞానం, సాంకేతిక పరికరాలు వస్తున్నాయి. కాని వారు అక్కడ చాలా పరమ నికృష్టమైన జీవనం గడుపుతున్నారు. అది బలుసుతిప్ప కావచ్చు, భైరవపాలెం కావచ్చు. ఎక్కడో ఒక ద్వీపంలో వుండేటట్లుగా కాకుండా కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెడితే కమ్యూనికేషన్లు ఏర్పాటు చేయడానికి అవకాశం వుంది. కనీసం ఒక పుట్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తే ప్రమాదం జరగకుండా చేరుకోడానికి అవకాశం వుండేది. కనీసం ఇన్ని సంవత్సరాల నుంచి అటువంటి న్యాయమైన చర్యలుకూడా చేపట్టకపోవడం సరియైనది కాదు. అలా కాకుండా నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేయాలి.

ఇంక అఖిలపక్ష కమిటీలు, ఏవో కొన్నిచోట్ల మేము అడిగినచోట్ల మొక్కుబడిగా ఏర్పాటు చేశారు తప్ప ఈ అఖిలపక్ష కమిటీల ద్వారా ఎక్కడ ఏమి నష్టం జరిగింది, ఏరకమైన సహాయక కార్యక్రమాలు చేయాలి అనేటటువంటివి స్పష్టంగా నిర్ధారించి, సక్రమమైన పద్ధతిలో అవి అమలు జరిగేటట్లు చేస్తే, ప్రయోజనకరమైన ఫలితాలు వస్తాయి. ఆ రకంగా చేయాలి. మండల స్థాయిలో కూడా అఖిలపక్ష కమిటీలు ఏర్పాటుచేసి, భవిష్యత్తులో పునర్నిర్మాణ, సహాయక కార్యక్రమాలు చేపట్టాలి. ఈ జిల్లాలకు సంబంధించినంత వరకు పశుసంపదకు సంబంధించి, మొత్తం జిల్లాలలో తీవ్రమైన నష్టం జరిగింది. ప్రకాశం జిల్లాలోని ఒక గ్రామంలో ఎక్కువ మంది పశువుల మీద - ముఖ్యంగా గొర్రెల మీద ఆధారపడి జీవించేవారు. కొన్ని వేల గొర్రెలు చనిపోతే, కుటుంబాలు అల్లాడిపోతుంటే, వారికి పరిహారం అందలేదు. వారికి ఏదో రూపంలో రుణ రూపేణా కాని, ఇతరత్రా కాని సహాయం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం జి.ఒ.ను సవరించాలి. ఇంత తీవ్రమైన నష్టం జరుగుతూ వుంటే కూడా ప్రభుత్వం ఇళ్లు కూలిపోతే వారికి నష్టపరిహారం ఇచ్చేందుకు నిర్ణయించిన వార్షికాదాయ అర్హత కేవలం రూ. 6,000/- మాత్రమే. ఇది చాలా అర్థరహితమైన విషయం. రేషన్ కార్డులను పొందేందుకు వారి వార్షికాదాయ పరిమితిని రూ. 11,000/- లకు పెంచడం జరిగింది. ఇళ్ల పట్టాలకు రూ. 12,000/- లుగా నిర్ణయించడం జరిగింది. కాని ఈ పరిహారం పొందడానికి రూ. 6,000/- మాత్రమే నిర్ణయించారు. ఏనాడో అమలు చేసిన జి.ఒ.ను ఇప్పుడు క్రిందికి పంపడం అంటే, మనం ఏరకంగా వున్నామో ఆలోచించవలసిన అవసరం వుంది. అటువంటి అర్థరహితమైన జి.ఒ.ను సవరించాలి.

ఈనాడు కోనసీమ ప్రాంతంలో, తిండి పెట్టే కొడుకు చనిపోతే ఎంత బాధపడతారో, తమకు తిండిపెట్టే కొబ్బరిచెట్లు నష్టపోయిన కారణంగా వారు ఇప్పట్లో కోలుకోలేని పరిస్థితి వుంది. వారికి తగిన రీతిలో పరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలి.

తుఫాను ప్రాంతాలలో విద్యార్థులకు ఫీజులు రద్దుచేస్తామని చెప్పారు. కాని ఈనాటివరకూ తుఫాను ప్రాంతంలో వుండే విద్యార్థులకు ఫీజులు మాఫీ చేస్తూ ఒక ఉత్తరువు కూడా జారీకాలేదు. అందుకు చర్యలు తీసుకోవాలి. నష్టపోయిన ఇంటికి రూ. 1,000/- ఇస్తున్నారు. మొత్తం సర్వస్వం కోల్పోయిన సందర్భాలున్నాయి. పోయిన ఇంటికి రూ. 1,000/- కాదు, కనీసం రూ. 2,000/- ఇచ్చినా నష్టం భర్తీకాదు. పాక్షికంగా పోయిన ఇళ్లకు రూ. 1,000/- లకు పెంచాలి. పంట హెక్టారుకు కేవలం రూ. 625/- మాత్రమే ఇస్తున్నారు. కనీసం ఎకరానికి రూ. 2,000/- అయినా ఇవ్వవలసిన అవసరం వుందని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇసుకమేట వేసిన దానికి ఏనాడో నిర్ణయించిన నష్టపరిహారం ఇస్తున్నారు. హెక్టారుకు కనీసం రూ. 5,000/- వుంటే తప్ప ఇసుకమేటను తొలగించుకునే పరిస్థితి లేదు. పడవలు కోల్పోయిన వారికి రూ. 500/- గా నిర్ణయించారు. అనేక వందల చెక్క పడవలు మాయమైపోయిన పరిస్థితి వుంది. వాటికి కనీసం 1,000/- చొప్పున పరిహారం ఇవ్వవలసిన అవసరం వుంది. ఈనాటివరకు చనిపోయిన వారు 1000, 1500 మంది వున్నా, ఇప్పటికీ 1400 మంది ఎక్కడకు వెళ్లారో తెలియక, బ్రతికున్నారో, చనిపోయారో తెలియని పరిస్థితిలో వారి కుటుంబ సభ్యులు ఆందోళన పడుతున్నారు. వారి పరిస్థితి ఏమిటి అనేది ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

దుకాణదారులకు రూ. 1,000/- పరిహారమని చెప్పారు. రోడ్ల ప్రక్కన ఉండేవారికి, ఇతరత్రా దుకాణదారులకు ఎక్కడా నష్టపరిహారం ఇచ్చిన పరిస్థితి లేదు. రోడ్లకు ఇరుప్రక్కలా ఉన్న కొబ్బరిచెట్లు కావచ్చు, మిగిలిని వాటిని కాని తీవ్రమైన నష్టం వాటిల్లింది. ఆర్ అండ్ బి కాని, పంచాయతీరాజ్ కాని, వారెవరైనా కాని; ఈ చెట్లు ఎవరి కౌలు క్రింద వున్నాయో, వారికి 1, 2 సంవత్సరాల పాటు కౌలు మాఫీ చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే సందర్భంలో, కృష్ణా జిల్లాలో కొంత నష్టం జరిగింది. కృష్ణా జిల్లాలో ఇది వరకు దాదాపు 72 మిల్లీమీటర్లు వుండే వర్షపాతం నేడు 106 వరకు వచ్చింది. తమ్మిలేరు రిజర్వాయరుకు తీవ్రమైన నష్టం వచ్చింది. ఏరకమైన ప్రమాదం వస్తుందో అన్న ఆందోళన వుంది. దానికి నిధులు కేటాయించాలి. నూజివీడు, ముసునూరు ప్రాంతాలలో బాగా నష్టం సంభవించిన పరిస్థితి వుంది. ముసునూరును తుఫాను బాధిత ప్రాంతంగా కూడా గుర్తించలేదు. ముసునూరును తుఫాను పీడిత ప్రాంతంగా గుర్తించాలి. ఎఫ్.సి.ఐ. కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వాటి పరిస్థితి గతంలో చూస్తే, 1990లో కావచ్చు, ఎప్పుడైనా కావచ్చు, ప్రమాదం వచ్చినా కూడా ఎఫ్.సి.ఐ. కేంద్రాలు పటిష్టంగా పనిచేయలేదు. రంగుమారిన బియ్యం కాని, ఇంకొకటి కాని, అనేక రకాలైన ఆంక్షలను పెట్టి ఆ వచ్చినవారు కొనలేని పరిస్థితి వుంది. ఆ ఆంక్షలను సరిచేసి న్యాయముగా సహాయం చేయవలసిన అవసరం వుంది.

1990వ సంవత్సరంలో ఈస్ట్ గోదావరి జిల్లాలో సంభవించిన తుఫానులో మత్స్యకార్మికుల యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆనాడు చెన్నారెడ్డిగారు

ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చిన సహాయంలోని నిధులను రూ. 30.00 కోట్లను మత్స్యకార్మికుల ప్రయోజనం కోసం ఖర్చు పెట్టాలని ప్రపంచ బ్యాంకు డైరక్టు చేస్తే ఒక్క నయాపైసా కూడా అందుకు ఖర్చుపెట్టలేదు. వారు ఆరకంగా కాకుండా నిధులను సక్రమంగా ఖర్చుచేసి వున్నట్లయితే, మత్స్య కార్మికుల కుటుంబాలకు ఇటువంటి పరిస్థితి వచ్చి వుండేది కాదు.

చివరగా ఎంతో సమర్థవంతంగా పనిచేసిన తూర్పు గోదావరి కలెక్టరు సుబ్రహ్మణ్యంగారు కాని, ప్రకాశం జిల్లా కలెక్టరు శర్మ గారు కాని – వారు సహాయక చర్యలలో కాని, ఇతర కార్యక్రమాలలో కాని చాలా బాగా పనిచేశారు, సాంకేతికమైన విషయాలను గురించి ఆలోచించకుండా వారిని బదిలీచేసే పరిస్థితి వల్ల మేము మా తీవ్రమైన నిరసనను తెలియజేస్తున్నాను. ఈరకమైన పద్ధతులను అనుసరించడం వల్ల మంచి ప్రవర్తన కలిగినవారు, మంచి సేవలు అందించిన అధికారులు మనకు లభించకపోయే పరిస్థితి వుంది.

వీటిని దృష్టిలో పెట్టుకుని, రానున్న కొద్ది రోజులలో ఈ నష్టపోయిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి, తుఫాను సహాయ కార్యక్రమాలను అమలు చేయడానికి అఖిలపక్ష కమిటీల ద్వారా చర్యలు చేపట్టడానికి ప్రయత్నం చేయాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

3.50 మ. శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, గత అక్టోబరు, నవంబరు నెలల్లో వరదలు, తుఫాను ఆంధ్ర దేశాన్ని బీభత్సానికి గురిచేశాయి. ప్రకృతి వైపరీత్యాలు రావడాన్ని ఎవరూ నివారించలేని పరిస్థితి. ఈ బీభత్సం వల్ల అనేక మంది చనిపోయారు. ఇళ్లు కూలిపోయాయి. కొబ్బరిచెట్లు నాశనమయినాయి. పంట పొలాలు మేటవేశాయి. పంట పొలాలు కోసుకుపోయాయి. పంటలు పోగొట్టుకున్న బాధితులందరికి సంతాపాన్ని తెలియజేస్తున్నాము. వారికి కలిగిన నష్టానికి ఎంతో విచారిస్తున్నాము. తుఫాను, వరదల వల్ల నష్టపోయినవారు పేదవారు, అట్టడుగున ఉన్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు. వీరంతా కష్టజీవులన్న సంగతి గమనించాలి. తుఫాను బీభత్సం కలిగినప్పుడు గుడిసెలో ఉండే పేదవాడు అరచేతిలో ప్రాణం పెట్టుకుని, బయట కొబ్బరిచెట్టు కూలి ఇంటిమీద పడుతుందనే భయకంపితుడై అటువంటి వాతావరణంలో ఆరేడు గంటలు జీవించి ఎట్టకేలకు బ్రతికి బయటపడ్డామనే నిట్టూర్పు ఇచ్చిన పరిస్థితి చాలా బాధాకరమయినది. చెరువులు తెగిపోయి ఐదారు అడుగులు మేట వేయడం, లేదా ఒకవంక ఐదారు అడుగులు పంట పొలాలు కోసుకొని పోయిన రైతులు ఏవిధంగా ఉన్నారనేది ఆలోచించాలి. కొబ్బరిచెట్లు విరిగిపోయి ఐదారు సంవత్సరాలకు పైగా ఆదాయం రానటువంటి వారి పరిస్థితి ఆలోచించాలి. వారికి ప్రత్యామ్నాయ పరిస్థితి లేదు. వరిచేను నోటివద్దకు వచ్చి మొత్తం పంట రాలిపోయిన పరిస్థితి. దీనిని లోతుగా పరిశీలించాలి. వీటి కొరకు దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలి. చర్యలు గైకొనడంలో ఈ ప్రభుత్వం బాగానే రియాక్ట్ అయ్యింది. ముఖ్యమంత్రి, మంత్రులు, యం.యల్.ఏ.లు, జిల్లా అధికారులు అందరూ బాగా కలిసి పనిచేశారు. వారి లోటు ఏమీ లేదు అని నాకు తెలిసిన సమాచారం మేరకు చెప్పదలచాను. కడప, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వర్షాలు ఎక్కువగా రావడం ఈ

వరద బీభత్సానికి కారణం కానే కాదని చెప్పదలచాము. గండిపాలెం ప్రాజెక్ట్ మీద 10 చెరువులు ఒక్కసారి తెగిపడ్డాయి. మోపాడు రిజర్వాయరు, డొక్కలవాగు, ఈవిధంగా 16 చెరువులు తెగి ఒక్కసారి మానేరులో పారాయి. నక్కలగండి మీద 7 చెరువులు తెగిపోయాయి. ఇవన్నీ రాళ్లపాడు మీదకు వచ్చాయి. ఇవి తెగడానికి బాధ్యులెవరు? నెల్లూరు జిల్లాలో పిల్లపేరు మీద ఉండే చెరువులు తెగడానికి, ప్రకాశం జిల్లాలో మానేరుకాని, డొక్కలవాగుమీద కాని, నక్కలగండి మీద ఉండే ఉప్పుటేరు చెరువు తెగడానికి బాధ్యులు ఎవరు? ఇదిచాలా సీరియస్ ఇష్యూ. కడప జిల్లాలో ఎగువ సాగిలేరు, దిగువ సాగిలేరు, పోరుమామిళ్ల. ఈ చెరువులు తెగడానికి బాధ్యులు ఎవరు? ఎంత వర్షమయినా కురవవచ్చు. చెరువు ఎందుకు తెగాలి? ఈ చెరువులను మెయిన్‌టైన్ చేయడానికి ఈ చెరువు కట్టలను సరిచేయడానికి గత 10 సంవత్సరాలు ప్రభుత్వం ఎంతో కృషిచేసింది. వరదలు వచ్చి చెరువులు తెగిపోవడం, గండ్లు పడడం జరుగుతోంది. ఆ చెరువులను మెయిన్‌టైన్ చేయడం ఆంధ్ర రాష్ట్రంలో జరగలేదు. వర్షాలు కురిసినప్పుడు చెరువులు తెగిపోతున్నాయి. ముఖ్యంగా కోస్తా ప్రాంతంలో గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి. ఒక చెరువు తెగితే ఇంకొకదాని మీద పడుతుంది. ఈవిధంగా అన్నీ పోతాయి. మోపాడు రిజర్వాయరు, నక్కలగండి, రాళ్లపాడు ఆవిధంగానే తెగిపోయాయి. గత 10, 15 సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఈ చెరువులు తెగకుండా ఉండడానికి పారెడు మట్టి తీయలేదు, కట్టలను బాగుచేయలేదు. అందుకే ఇవన్నీ తెగిపోతున్నాయి. వీటిని సరిగ్గా మెయిన్‌టైన్ చేయడంలేదు. బాధ్యత వహించవలసి ఉంటుంది. 1994లో రాళ్లపాడు తెగిపోయినప్పుడు దానికి కారణం ఆరోజు ఇంజనీర్ షెట్టర్స్ ఎత్తలేదు అందుకే అలా అయ్యిందని అన్నారు. ఇప్పుడు షెట్టర్స్ ఎత్తినారు. అయినా రాళ్లపాడు రిజర్వాయరు తెగింది. రాళ్లపాడు రిజర్వాయరు 1,50,000 క్యూసెక్స్ నీటిని డిశ్చార్జ్ చేసే కెపాసిటి ఉంది. కాని 1994లో 3 లక్షల క్యూసెక్కుల వరకు వచ్చాయి. అది పరిశీలించలేదు. గండి పూడ్చారు. మళ్లీ గండి పూడ్చినచోటే గండి పడింది. దీనికి బాధ్యులు ఎవరు? గండి పూడ్చేటప్పుడు మానేరు మీద ఉండే రిజర్వాయరు పరిస్థితి, చెరువుల పరిస్థితి అన్ని పరిశీలించాలి. ఆ కాంట్రాక్టర్స్, ఇంజనీర్స్ అందరూ బ్రతికి బయటపడ్డారు. చెరువు గండి పూడ్చేటప్పుడు మధ్య బంకమట్టితో హార్ట్ కోర్ వేయాలి. ప్రక్క గ్రామాల రైతులను విచారిస్తే అసలు బంకమట్టి తోలలేదు. తొక్కించలేదు అన్నారు. పగలు 6 అంగుళాల గ్రావెల్ వరకు తొక్కించారు. రాత్రి 3 అడుగుల వరకు తొక్కించాలి. ఈ చెరువులు గండి పడడానికి సబ్ స్టాండర్డ్ వర్క్ చేస్తున్నారు. గండిపడ్డ చోట్లే పడుతున్నాయి. వరదలు వచ్చినప్పుడు మళ్లీ ఆవిధంగానే జరగడానికి ఇదొక కారణం. కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి చక్కగా దీనికి రియాక్ట్ అయ్యారు. నెల్లూరు జిల్లాలో గత 15 సంవత్సరాల నుంచి 15 సార్లు తుఫాను వచ్చింది. ప్రతి సంవత్సరం దాదాపు 600 చెరువులు తెగుతున్నాయి. పదే పదే చెబుతున్నాము. లింక్ చెరువులు ఉన్నాయి. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ క్రింద, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ క్రింద కొన్ని ఉన్నాయి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు రిపేర్లు చేస్తే పంచాయతీరాజ్ వారు చేయరు. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ వారు చేస్తే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు చేయరు. పంచాయతీరాజ్ చెరువు తెగి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారు చెరువుమీద పడితే అది కొట్టుకొనిపోతుంది. ఈవిధంగా గొలుసుకట్టులో ఉండే

చెరువులు పోతాయి. కాబట్టి దీనిమీద నిపుణుల కమిటీవేసి ఈ లింక్ చెరువులు తెగకుండా కోస్తా ప్రాంతంలో చర్యలు తీసుకొన్నట్లయితే ప్రమాద్ధం. కోస్తా ప్రాంతంలో

4.00 సా.

వరదలు తరుచూ వస్తున్నాయి. ఈరకమైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే కోస్తా జిల్లాలలో ఎక్కువ వరదలు రావడానికి కారణమౌతోంది. ఈవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చెరువులు తెగకుండా జాగ్రత్తలు తీసుకొన్నట్లయితే ఈ వరద బీభత్సం ఇంత జరిగేది కాదు. మోపాడులో బీభత్సం జరిగేది కాదు. రాళ్లపాడు తెగిపోయేది కాదు. గండిపాలెం ప్రాజెక్టు క్రుంగిపోయినా తెగిపోలేదు. ఆ ప్రాజెక్టు ఫ్రీ బోర్డు దాటినా గానీ తెగిపోలేదు. మానేరు బేసిక్‌కి ఎవరు బాధ్యులు. అది సగం ప్రకాశం జిల్లాలో ఉంది. సగం నెల్లూరు జిల్లాలో ఉంది. గండిపాలెం రిజర్వాయర్ క్రింద లక్ష క్యూసెక్‌ల నీళ్లు ఎత్తితే రాళ్లపాడుకి సమాచారం పోదు. నక్కలగండి రిజర్వాయర్ తెగిపోతే వారికి తెలియదు. అందుకని మానేరు బేసిన్‌లో సుమారు రెండు లక్షల ఎకరాలు సాగౌతోంది. దీనిని ఒక కంట్రోల్ క్రిందకు తీసుకువచ్చి వర్షాలు కురిసినప్పుడు వరదల నివారణకు ఏ చెరువు దగ్గర ఈ చెక్కలు ఎట్లా ఎత్తాలా? అని నిర్ణయించి చేయకపోతే రాళ్లపాడుకి పట్టిన గతే పడుతుందని తెలియజేస్తున్నాను. ఇదే అనుభవం గాజులదిన్నె రిజర్వాయర్ దగ్గర జరిగిందని మా మిత్రులు చెవుతున్నారు. అక్కడ ఇంజనీరుకు ఎంత వర్షం కురిసింది? ఎంత నీరు వచ్చింది అనే ఇన్‌ఫర్మేషన్ లేదు. సోమశిల వద్ద ఆరు గంటల ఆలస్యంగా ఎత్తారు అందుకనే వెనుకన 40 ఎకరాలు మునిగిపోయాయి. వాటర్ మేనేజ్‌మెంట్ అనేది ఈ డ్యాంలు కట్టినచోట చాలా సీరియస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉంది. సోమశిల రిజర్వాయర్‌ని ఇంకొక 12 గంటలు ఆపి 6 లక్షల క్యూసెక్కులు ఒకేసారి ఎత్తి ఉంటే నెల్లూరు జిల్లాలో దాదాపు 70 గ్రామాలు కొట్టుకుపోయేవి. అటువంటి ఆలస్యం జరుగకుండా ఉత్తరోత్రా చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను. తుఫానులను ఎదుర్కోడానికి ప్రభుత్వం శాశ్వత నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. 10వ ఫైనాన్స్ కమిషన్‌లో 110 కోట్ల రూపాయలు న్యాచురల్ కలామటీస్‌కి వాడుకోడానికి మార్జిన్ మనీగా ఇస్తున్నారు. ఇది చాలదు. కోరమాండల్ కోస్టులో మద్రాస్ కానీ, ఆంధ్రా కానీ, ఒరిస్సా కానీ, పశ్చిమ బెంగాల్ కానీ తరచూ తుఫానులకు గురౌతున్న ప్రాంతాలు. సుమారు 500 కోట్ల రూపాయలు మన రాష్ట్రానికి న్యాచురల్ కలామెటీస్ ఫండ్స్‌లో మార్జిన్ మనీగా వాడుకోడానికి ఉండాలని చెప్పి మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవ సూచన ఏమంటే నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చే ప్రిన్సిపుల్‌ని మన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా? ఇది ప్రధానమైన ప్రశ్న. అంగీకరించాలని కోరుతున్నాను. ఒక ఫ్యాక్టరీ నష్టపోయినప్పుడు నష్టపరిహారాన్ని ఇన్స్యూరెన్స్ ద్వారా ఇస్తున్నారు. రైతులకు ఏమిస్తున్నారని అడుగుతున్నాను. ఈ ప్రిన్సిపుల్‌ని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి, కేంద్ర ప్రభుత్వం కూఢా అంగీకరించడానికి వీలుగా ఈ శాసనసభలో ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎట్లా అంటే క్రాప్ ఇన్స్యూరెన్స్ చట్టం ఒకటి ఉంది. అది వాస్తవంగా క్రాప్ ఇన్స్యూరెన్స్ చట్టం కాదు. అది లోన్ ఇన్స్యూరెన్స్ చట్టం. క్రాప్ ఇన్స్యూరెన్స్ చేయాలని అంటున్నాము. ఎట్లా అంటే ప్రతి రైతుల దగ్గర వారి వారి పొలాలను బట్టి, పంటను

బట్టి ఇన్స్యూరెన్స్ వసూలు చేయండి. గ్రామం బేసిస్‌గా పెట్టుకోండి. అన్ని పంటలకు వర్తింపచేయండి. ఈ మూడు చర్యలు తీసుకొంటే రైతులకు నష్టం రాదు. రైతులకు మనం ఇచ్చే సహాయం కళ్ల నీళ్లు తుడుచుకోడానికి కూడా చాలదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్‌ని సమగ్రంగా మార్చడానికి ప్రయత్నించాలి. చెరువుల క్రింద తెగిపోయిన, మేట వేసిన భూములు, కొట్టుకుపోయిన భూములు ఉన్నాయి. ఒక్కొక్క ఎకరానికి నెల్లూరు జిల్లాలో 50 వేల రూపాయలు ఖర్చౌతోంది. 50 వేల రూపాయలు ఖర్చౌతుంటే మనం ఇచ్చే వెయ్యి రూపాయలు ఎందుకు పనికి వస్తాయని అడుగుతున్నాను. ప్రభుత్వమే యంత్రాలను, బుల్డోజర్స్‌ని ప్రవేశపెట్టి ఇసుక మేటలను పల్లంగా ఉన్న వాగులలోకి త్రోసివేసి వారి భూములను పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. దీని విషయమై మా ఉదయగిరి తాలూకా రైతాంగానికి శ్యాండ్ కాస్ట్ పడినచోట కాని, కొట్టుకుపోయిన చోట కాని, 50 శాతం ప్రభుత్వం భరిస్తే మిగతా 50 శాతం శ్రమదానం ద్వారా తామే భరిస్తామని రైతులు ముందుకు వస్తామని అంటున్నారు. ఆ స్కీమ్ తాలూకు ఆలోచించి రైతులు పొలాలను పునరుద్ధరించడానికి ఏర్పాట్లు చేయాల్సినదిగా కోరుతున్నాను. కోనసీమలో కొబ్బరి చెట్లు పోవడం వల్ల రైతులు చాలా నష్టపోయారు. కోస్తా ప్రాంతమ్ముల్లో జాలర్లకు రక్షణ లేక చనిపోయారు. ఎప్పుడో నిర్మించిన తుఫాను షెల్టర్లు సరిగా లేకపోవడం వల్ల అవి కూలిపోతాయేమో అన్న ఉద్దేశ్యంతో ప్రజలు అక్కడకు వెళ్లలేదు. ఈ తుఫాను బాధిత ప్రాంతాలలో ప్రత్యేక డ్రైవ్ పెట్టి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పేద రైతులకు ఇళ్లు నిర్మించడానికి, అవకాశం కల్పించాలని కోరుతున్నాను. తుఫాను సహాయక చర్యలలో చిన్న, పెద్ద రైతులని వివక్షత చూపకుండా అందరికీ సహాయం చేయాలని చెపుతున్నాను. ఆరకంగా అప్పులు ఇప్పించాలి. రీ షెడ్యూల్ చేయాలని కోరుతున్నాను. సోమశిల వాటర్ మేనేజ్‌మెంట్‌లో కానీ, మానేరు వాటర్ మేనేజ్‌మెంటులో కాని కర్నూల్‌లో ఈ వరద నివారణకు హంద్రీ నదిపైన కట్టలు నిర్మించడం కానీ, గండపాలెం రిజర్వాయర్‌కి కట్టలు కట్టి వెయ్యి క్యూసెక్‌లు పైన నీరు పోవడానికి అవకాశం కల్పించాలి. దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాలని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

*శ్రీ డి. ఆంజనేయులు (కొండెపి)*:- అధ్యక్షా, కనీసం నాలుగు రోజుల నుంచి అడుగుతుంటే ఇప్పటికైనా అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలలో అక్టోబరులో వచ్చిన తుఫాను బీభత్సానికి ప్రభుత్వం తరఫున వెంటనే పేద ప్రజలకు బియ్యం, ఇళ్లు కట్టుకోడానికి తదితరంగా ప్రభుత్వం శ్రద్ధ వహించి చాలా చక్కగా కొన్ని చర్యలు తీసుకొంది. లేకపోతే కొన్ని గ్రామాల వారు చనిపోయే వారు. ఇటువంటి ప్రమాదం లేకుండా చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ముందుగా అభినందనలు తెలియజేస్తున్నాను.
4.10 సా.
ఎందుకంటే నా నియోజకవర్గంలో అధికారులు తగు శ్రద్ధ వహించి వుండకపోయినట్లయితే 400, 500 మంది ఒక్కసారిగా చనిపోయి వుండేవారు. ఆటువంటి పరిస్థితి నుంచి మా ప్రాంతాన్ని అక్కడి ఎం. డి. ఓ., ఎం. ఆర్. ఓ. కాపాడి, ప్రజలందరినీ సకాలంలో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా బ్యాంకులు పేద ప్రజలను ఆదుకొనేందుకు వెంటనే రిలీఫ్ అందించడం జరిగింది.

అందుకు నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా మా ప్రాంతంలో ఆఫీసర్లు, పోలీసులు ఇతరులు కూడా కట్టతెగిన ప్రాంతాలలో సత్వరం చర్యలు చేపట్టడం జరిగింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రభుత్వ లోపం ఏమీ చేయలేదు. మా ప్రకాశం జిల్లా తరఫున నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. గతంలో కూడా ఎన్నోసార్లు తుఫాన్లు వచ్చాయి. అప్పట్లో ఈ తుఫానుల వల్ల మధ్య దళారీలకు, ప్రభుత్వాధికారులకు లాభం వుంటుందని అనుకునేవారు. కాని యిప్పుడు అలా జరగలేదు. నిజంగా సహాయం అందవలసిన వారికి, తగు సమయంలో న్యాయంగా రావలసినంత, యింకా మాట్లాడితే ఎక్కువే అందజేయబడింది. కార్డులు లేని వారికి కూడా సహాయం అందజేయబడింది. మా జిల్లాలో మాత్రం ఎటువంటి లోటు జరగలేదు. ఇలాంటి పరిస్థితులున్నప్పుడు ముఖ్యమంత్రిగారిని రిజైన్ చేయమనడం చాలా బాధాకరమైన విషయం. అహోరాత్రాలు అహర్నిశలూ కష్టపడ్డ ముఖ్యమంత్రి గారిని అలా అనడం సమంజసం కాదు. ఏదో దైవికంగా జరిగినదానికి ఆయనను నిందించడం తగదు. ఆయన శ్రద్ధాసక్తులకు ఆయనను అందం అభినందించక తప్పదు. ముఖ్యంగా మా కోస్తా ప్రాంతంలో ఫిషర్‌మెన్ చాలా ఎక్కువగా వున్నారు. వారందరికీ పక్కా గృహాలు నిర్మించి యివ్వాలని, సెంట్రల్ గవర్నమెంటు నుంచి కూడా సహాయం పొందాలని ఆరు నెలల క్రితమే ముఖ్యమంత్రిగారు సెంట్రల్ గవర్నమెంటుకు రాయడం జరిగింది. అలాగే అపాయం సంభవించే పరిస్థితుల్లో ఆయా గ్రామాల నుంచి బయటకు వచ్చేందుకు గాను గ్రామాలలో బ్రిడ్జిలు వుండాలి. అలా వున్నప్పుడు ఖచ్చితంగా అందరూ ప్రాణాపాయం నుంచి బయటపడతారు. అందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. పంటలు దెబ్బతిన్నాయి. ఇరిగేషన్ విషయంలో వంతెనలు కూలడం, చెరువు కట్టలు తెగడం వంటివి జరిగాయి. కాల్వలు దెబ్బతిన్నాయి. వాటన్నిటిని బాగుచేయడంలో ప్రియారిటీవైజ్‌గా చేయాలని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ చెరువులు బాగుచేసి, వెంటనే రైతులు పంటలు పండించుకునేవిధంగా సత్వర కార్యక్రమాలను చేపట్టాలని మనవి చేస్తున్నాను. అలాగే రోడ్లు పాడైనచోట్ల వాటిని బాగుచేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలి. ఇన్నిచేసినా యింకా ఏమి చేస్తే రైతులను ఆదుకోవడంలో సత్ఫలితాలు వుంటాయో చూసి వాటికి ప్రాధాన్యం యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఏదో రవీంద్రరెడ్డిగారు చెప్పినట్లు టి.డి.పి. వారు ఇళ్లు తెచ్చుకుంటున్నారడం సమజసం కాదు. అది ఏ పార్టీ నుంచి ప్రారంభమయిందో అందరికీ తెలుసు. వాళ్ల ప్రభుత్వంలో...

(అంతరాయం)

ఒకరిని ఒకరు ఎంచడం కాదు. అసలు ఇప్పుడు ప్రభుత్వం ఏవిధంగా చేసి ప్రజలను ఆదుకోవాలన్నదానిని గూర్చి ఆలోచించాల్సి వుంది. అందుకు మనందరం సమష్టిగా కృషిచేయాల్సి వుంది. ఇప్పటివరకూ ప్రభుత్వం చేపట్టిన సహాయ కార్యక్రమాల పట్ల నా నియోజకవర్గం తరఫున అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

***శ్రీ టి. త్రిమూర్తులు (రామచంద్రాపురం):-*** అధ్యక్షా, గత నెల ఆరవ తారీకున జరిగిన పెనుతుఫాను మా జిల్లాను మరీ విపరీతమైన నష్టానికి గురిచేసింది. దాని గూర్చి సోదర శాసనసభ్యులందరూ చాలా చెప్పారు. మా జిల్లా సస్యశ్యామలమైన

జిల్లా, పచ్చిన వాతావరణం కలిగిన జిల్లా. ఈరోజు అది సర్వనాశనమై మిగిలింది. అయితే మా జిల్లాలో జరిగిన నష్టాన్ని పూడ్చడానికి, సహాయక చర్యలు చేపట్టడానికి తాత్కాలిక సహాయం అందించడానికి అంతటి బీభత్స వాతావరణంలోనే మన ముఖ్యమంత్రిగారు హెలికాప్టరులో వచ్చి చూసి, అధికారులను వెంటనే తక్షణ కార్యక్రమాలను చేపట్టవలసిందిగా ఆదేశించారు. 25 కేజీల చొప్పున బియ్యం, కిరోసిన్ సరఫరా చేయించారు. అవి ఇవ్వడంలో వైట్‌కార్డు, పింక్ కార్డు అన్న తారతమ్యం లేకుండా సహాయం అందించారు. అలాగే అక్కడ వున్న అధికారులు, శాసనసభ్యులు అంతా వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. అయితే ప్రధానంగా అక్కడ నష్టపోయింది రైతాంగం. మధ్యతరగతి కుటుంబాలవారే. ఆ నష్టాలను గూర్చి శాసనసభ్యులందరూ వివరించడం జరిగింది. అయితే ముఖ్యంగా రైతులకు జరిగిన నష్టాలలో వారిని ఆదుకునేందుకు సొసైటీల ద్వారా, బ్యాంకుల ద్వారా వారికి లోన్స్ యిప్పించాల్సిందిగా కోరుతున్నాను. అలాగే ఇన్సూరెన్సులు రైతుల చేత చేయిస్తున్నారు కనుక, వారు అలా ఇన్సూరెన్స్ చేశారో లేదో గమనించండి. నష్టపోయిన ఏరియాలను, మండలాన్ని యూనిట్‌గా కాకుండా ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నూరుశాతం నష్టపోయిన వారికి వ్యవసాయ డిపార్టుమెంటువారు సహాయం అందించేలా చూడవలసిందిగా కోరుతున్నాను. అలాగే హౌసింగ్ విషయానికి వచ్చినట్లయితే అక్కడ

4.20 సా. ఇళ్లు కూడా చాలా దారుణంగా దెబ్బతిన్నాయి. మా నియోజకవర్గంలో సుమారు 35 వేల ఇళ్లు పూర్తిగాను, 15 వేలు ఇళ్లు పాక్షికంగాను నష్టపోవడం జరిగింది. వీటి స్థానే ఐ.ఎ.వై. క్రింద సుమారు 25 వేల ఇళ్లు నా నియోజకవర్గంలో ఇప్పించాలని కోరుతున్నాను. రోడ్లకు, పశువులకు చాలావరకు నష్టం జరిగింది. మా జిల్లాలో చాలా మంది పాడి పశువుల మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఆ పాడి పశువులు అన్నీ చనిపోయాయి. వాటి స్థానే రుణాలు ఇప్పించి పాడి పశువులను ఇప్పించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. కొబ్బరి చెట్లకు నష్టం జరిగింది. వాటికి ఇన్స్యూరెన్సు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. మా జిల్లాలో జరిగిన నష్టానికి పూర్తిగా న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజలకు ఉంది కాబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో తప్పనిసరిగా ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను. రైతులకు జరిగినటువంటి నష్టానికి ప్రభుత్వం ఎకరానికి 625 రూపాయలు నష్టపరిహారం ఇస్తామని అంటున్నారు. చిన్న, పెద్ద రైతులు అనే భేదం లేకుండా అందరికి కూడా నష్టపరిహారం అందించాలని కోరుతున్నాను. మా జిల్లాలో జరిగినటువంటి తుఫానుకు ప్రభుత్వపరంగా చంద్రబాబు నాయుడుగారు చేసినటువంటి కృషికి మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) :- రాష్ట్రంలో నవంబరు 6వ తారీఖున వచ్చిన తుఫాను వల్ల రాయలసీమ ప్రాంతం, ఉభయ గోదావరి జిల్లాలే కాకుండా కృష్ణా జిల్లాలో మెట్ట ప్రాంతమైనటువంటి తాడ్వాయి, ముసున్నూరు, విస్సన్నపేట, తిరువూరు మండలాలలో చాలా నష్టం కలిగిన విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ముసున్నూరు మండలంలో అనేక పంటలకు నిలయమైనటువంటి అక్కిరెడ్డిగూడెం, చక్కవల్లి, గుడిపాడు గ్రామాల్లో అన్నిరకాల పంటలు దెబ్బతిన్నాయి. మామిడి, అరటి, కంది, చెరకు, వాణిజ్య పంటలైనటువంటి పుగాకు, పత్తి చాలా

నష్టపోయాయి. అవి అన్నీ కూడా నేను, మా జిల్లా మంత్రిగారు పోయి నిర్ధారించడం జరిగింది. కృష్ణా జిల్లాలో ఉన్న సమస్యలు తమ దృష్టికి తీసుకురావడానికి ఎక్కువగా ప్రయత్నం చేసి చర్చించడం జరుగుతున్నది. కృష్ణా జిల్లాలో నష్టం జరగలేదని అభిప్రాయం ఒకటి ఉన్నది. ఎందుచేతనంటే మూడుసార్లు తుఫాను తప్పిపోయిందని అనే వాదన ఉండడంతో ఎవరు పట్టించుకోలేదు. నిజంగా జరిగినటువంటి నష్టాన్ని ప్రభుత్వం పరిశీలించాలి. ఏవిధంగా నష్టపోయామో ఎన్యూమరేషన్ చేసి, ఎంత నష్టం జరిగిందో ప్రభుత్వం తెలుసుకోవాలి. ముఖ్యంగా పొగాకు, ప్రత్తి పంటలకు అత్యవసరంగా కాంప్లెక్సు ఎరువులు సప్లయి చేయవలసిన అవసరం ఉంది. రైతులకు సహాయం ఎరువుల రూపంలో ఇస్తే సద్వినియోగం అవుతుంది, ద్రవ్య రూపంలో ఇస్తే అంత ఎక్కువ ఫలితాన్ని ఇవ్వదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. రైతాంగానికి ఇచ్చిన రుణాలను ఈ సంవత్సరం వరకు వాయిదా వేయాలని ఈ ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం)* :- అధ్యక్షా, ఈరోజు తుఫాను, వరదలపై చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇచ్చినందుకు ముందు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నవంబరు నెలలో వచ్చినది పెను తుఫాను అంటున్నారు, పెను తుఫానుకన్నా ప్రమాదకరమైనది హరికేన్, అది సంభవించింది. నవంబరు 5వ తేదీన సంభవించిన తుఫానువల్ల తూర్పు గోదావరి జిల్లాలో పూర్తిగా నష్టపోవడం జరిగింది. వేలాదిమందికి ప్రాణనష్టం కూడా జరిగింది. పంటలు కూడా పూర్తిగా నష్టపోవడం జరిగింది. కోసినవరి పంట వర్షంలో నానిపోవడం జరిగింది. నిలబడి ఉన్న చేలోని ధాన్యం రాలిపోవడం జరిగింది. చేలో మిగిలింది కుళ్ళిపోవడం జరిగింది. ఈనాడు రైతులు చాలా దీనాతిదీన స్థితిలో ఉన్నారు. అరటితోటలు పూర్తిగా నేలమట్టం అవడం వలన సర్వనాశనం అవడం అయినది. పశ్చిమ గోదావరి జిల్లాలో ఎక్కువగా కొబ్బరి తోటలు తిరగబడి పోవడమే కాకుండా మొవ్వలుకూడా విరిగిపోవడం జరిగింది. కొబ్బరి మొక్కలు మళ్ళీ నాటితే 10 సంవత్సరాల దాకా కాపుకు రాదు. వారు కూడా సర్వనాశనం అయిపోవడం జరిగింది. కొబ్బరి వల్ల ప్రతినెల ఉద్యోగస్థులకు ఏవిధంగా 1, 2వ తేదీలలో జీతాలు ఇస్తారో అదేవిధంగా కొబ్బరి తోటలు వారికి ప్రతినెలా కొబ్బరి కాయలను కోస్తే డబ్బులు కూడా వస్తాయి. ఏదైనా సెలవు అయితే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు రావు కాని వీరికి తప్పనిసరిగా డబ్బులు వస్తాయి. కొబ్బరి తోటలే కాకుండా కొన్నిచోట్ల ఇంటిలో కూడా కొబ్బరి చెట్లు ఉన్నాయి. ఆ కుటుంబాలు వారు కూడా నష్టపోవడం జరిగింది. రైతులే కాకుండా కొబ్బరి కాయలను కోసే కార్మికులు కూడా ఈనాడు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పసుపు, అరటి, జీడితోటలు తిరగబడ్డాయి. జామ, మామిడి తోటలు సర్వనాశనం అయిపోవడం జరిగింది. తుఫాను వచ్చిన మరునాడే ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్లో రావడం జరిగింది. విపత్తు జరిగిన ప్రాంతాలను సందర్శించి, రైతులనే కాకుండా అన్ని వర్గాల వారిని పరామర్శించారు. మొట్టమొదట సహాయ కార్యక్రమాలు చురుకుగా సాగడం కోసం అధికారులను అప్రమత్తం చేసి కుటుంబానికి 25 కిలోల బియ్యం, 3 లీటర్ల కిరోసిన్ ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాలు ఈవిధంగా చేయలేదు. ఈరోజు శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులు ఏమి చేయలేదని చెప్పడం జరిగింది. ఇది సిగ్గుచేటని

చెబుతున్నాను. శాసనసభలో ఉండి వచ్చి అబద్దాలు ఆడడం నిజం చెప్పాలంటే శాసనసభలో కూర్చోడానికి నాకే సిగ్గు వస్తుంది. ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలని అంటున్నారు. ఇలాంటి అబద్దాలు ఆడిన మనం రాజీనామా చేయాలి. అబద్ధాలు ఆడిన వాళ్లు రాజీనామా చేస్తే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. తుఫాను వల్ల, వరద వల్ల వచ్చిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి ఏమైనా లోటుపాట్లు చేస్తే ఏదైనా సహాయం అందకపోతే మీ సలహాలు ఇవ్వండి మేము తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు చెబితే అది మానివేసి మీరు ఏమి చేయలేదు, మీరు ఏమీ చేయలేదని అంటున్నారు.

4.30 సా.

ఇక ముఖ్యంగా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయవలసి ఉంది. వరి పంట సర్వనాశనం అయింది. తుఫానును నివారించే సాంకేతిక పరిజ్ఞానం లేదు, కాబట్టి తుఫాను వంటి విపత్తుల నుంచి రక్షించుకొనడానికి తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనవలసిన అవసరం ఉంది. ప్రధానంగా కోస్తా ప్రాంతంలో సర్వి చెట్లను పెంచినట్లయితే సముద్రపు గాలి గ్రామాల మీదికి రాకుండా అరికట్టవచ్చునని శాస్త్రజ్ఞులు అంటున్నారు. కాబట్టి ఇలాంటి విషయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. తుఫాను వల్ల వరి పంట సర్వనాశనం అయింది. కాని రైతులకు ఈనాడు ఇచ్చేది హెక్టారుకు 625 రూపాయలు మాత్రమే, కాని ఇది సరిపోదు. ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా, ఏ ముఖ్యమంత్రి వున్నా మంచి చేసిన వారిని మనం మెచ్చుకోవాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా మా ఏరియాలో మేజర్ అండ్ మైనర్ డ్రెయిన్స్ త్రవ్వించారు. దానివల్ల మురుగు నీటి సమస్య చాలావరకు పరిష్కరింపబడింది. అందుకు ఆ ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాం. అలాగే గతంలో పూజ్యులు, పెద్దలు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సన్నకారు, చిన్నకారు రైతులకే కాకుండా పెద్ద రైతులకు కూడా ఎకరానికి 625 రూపాయల చొప్పున సహాయాన్ని అందజేశారు. అప్పుడు రామారావుగారు ఇచ్చినట్లుగా ఇప్పుడు కూడా ఇవ్వండి అని ప్రజలు అడుగుతున్నారు. కాబట్టి ఆవిధంగా సహాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే తుఫాను వల్ల కోస్తా ప్రాంతంలో అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. పూర్తిగా కూలిపోయిన ఇళ్లకు వెయ్యి రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న వాటికి 500 రూపాయల చొప్పున ఇస్తామంటున్నాం. ఈవిధంగా నష్టపరిహారం ఇవ్వడంవల్ల ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఖర్చు కావడం జరుగుతుంది. అందువల్ల దీనిని నివారించడానికి ప్రభుత్వం శాశ్వత గృహాలను నిర్మించి ఇవ్వవలసిన అవసరం ఉంది. అట్లాగే తోటలు కూడా సర్వనాశనం అయిన పరిస్థితి ఉంది. రైతులు సేద్యం చేసుకోవాలంటే ప్రభుత్వం కరెంట్ కనెక్షన్లు ఇవ్వడంలేదు. తిరిగి తోటలను పెంచుకోవాలన్నా, వ్యవసాయం చేయాలన్నా బావులకు కరెంట్ కనెక్షన్లు అవసరం కాబట్టి ప్రత్యేకించి ఆ ప్రాంతంలో అన్ని వ్యవసాయ బావులకూ కరెంట్ కనెక్షన్లు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. అంతేకాక వెయ్యి కనెక్షన్లు అదనంగా ఇవ్వాలని కూడా కోరుతున్నాం. మా ఏరియాలో మొదటి పంట సర్వనాశనం అయిపోయింది. ఇప్పుడు ఇంకో పంట వేసుకోవాలంటే ఋణాలు కావాలి. అందువల్ల గతంలో తీసుకున్న ఋణాలను ఇప్పుడే వసూలు చేయకుండా వాయిదా వేయడమో, రీషెడ్యూలు చేయడమో చేసి కొత్తగా వారికి ఋణాలు ఇవ్వాలని

కోరుతున్నాను. ఇక ఇన్స్యూరెన్స్ స్కీమ్ ఇప్పుడు మండల్ వైజ్‌గా వుంది. అట్లా కాకుండా గ్రామాన్ని ఒక యూనిట్‌గా చేసినట్లయితే అందరికీ వస్తుంది. అట్లాగే నేషనల్ బ్యాంక్స్‌కు సంబంధించి కూడా ఇన్స్యూరెన్స్ వర్తింపజేసేట్టు చేస్తే బాగుంటుంది. ఇక ముఖ్యంగా అనేక ప్రాంతాలలో తుఫాను వల్ల రోడ్లు దెబ్బతినడం, భవనాలు పడిపోవడం జరిగింది. అందువల్ల రోడ్ల గురించి, భవనాల గురించీ ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. కొన్ని పాఠశాల భవనాలు పూర్తిగా దెబ్బతినిపోయి విద్యార్థులకు క్లాసులు నిర్వహించలేని పరిస్థితి ఉంది. కాబట్టి వాటన్నింటినీ వెంటనే బాగు చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా రోడ్లు, ముఖ్యంగా పంచాయతీరాజ్ రోడ్లు సర్వనాశనం అయిపోయాయి. కాబట్టి వాటిని కూడా బాగుచేయించాలి. ముఖ్యంగా మా ప్రాంతంలో వరి పంట ఎక్కువ. గతంలో మా ప్రాంతంలో మేజర్ అండ్ మీడియం డ్రెయిన్స్‌ను త్రవ్వడం జరిగింది. కాని చిన్న చిన్న డ్రెయిన్స్‌ను త్రవ్వడం జరగలేదు. అందువల్ల అందుకు కూడా ప్రత్యేకంగా డబ్బు కేటాయించి ఈ సంవత్సరం చిన్న చిన్న డ్రెయిన్స్‌ను కూడా త్రవ్వించాలని కోరుతున్నాను. మేజర్ డ్రెయిన్స్‌లో పూడిక ఏర్పడింది. కాబట్టి పూడికను పూర్తిగా తీయించాలి. అదేవిధంగా వాటిలో పేరుకుపోయిన తూడు, బీడును పూర్తిగా తొలగించాలని కోరుతున్నాను. ఇకపోతే తుఫాను మూలంగా మత్స్యకారులు, చేనేత కార్మికులు చాలా మంది నష్టపోవడం జరిగింది. వారిని ఆదుకొనేందుకు ప్రభుత్వం ఋణాలను ఇప్పించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇలాంటి పరిస్థితులలో మనను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవలసిన అవసరం ఉంది. కాని కేంద్ర ప్రభుత్వం చేయవలసిన రీతిలో సహాయం చేయని పరిస్థితులలో మనలో మనం శాసనసభలో దెబ్బలాడుకొంటుంటే కేంద్ర సహాయం ఏవిధంగా లభిస్తుందని సభాముఖంగా అడుగుతున్నాను. అందువల్ల సోదర శాసనసభ్యులను నేను కోరేది ఏమిటంటే మనమంతా కలిసికట్టుగా ఉండి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ నిధులను రాబట్టేందుకు కృషిచేయాలని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ జె. బాబాజీరావు (గోపాలపురం):-* అధ్యక్షా, పోయిన నెల 6వ తేదీన సంభవించిన పెను తుఫానుకంటే భయంకరమైనటువంటి హరికేన్ 7వ తారీఖు ఉదయానికల్లా వచ్చి రహదారులు గానీ, విద్యుత్ సౌకర్యం గానీ, మంచినీరుగానీ లేని పరిస్థితులలో ప్రజానీకం ఉన్నారు. అయితే ఆనాడు తుఫాను వల్ల ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కొనడానికి అధికారులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారు చేపట్టిన కార్యక్రమాలను మేము గర్విస్తున్నాం. అయితే మా ప్రాంతంలో, ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా దిక్కుతోచని పరిస్థితిలో ఉంది. వరి నష్టపోయిన ఏరియా సుమారు 1 లక్షా 78 వేల హెక్టార్లు ఉంది; హార్టికల్చర్ 4856 హెక్టార్లలో నష్టపోవడం జరిగింది. అదేవిధంగా 26 వేల హెక్టార్ల జీడిమామిడి తోటలు, 7896 హెక్టార్లమేరకు మామిడి తోటలకు నష్టం వాటిల్లడం జరిగింది. ఇవికాక అరటి తోటలు, నిమ్మ తోటలు, కొబ్బరి తోటలు నాశనం కావడం జరిగింది. వేరుశనగ వంటి పంటల్ని పూర్తిగా నష్టపోయాం. ఎగ్రికల్చర్ యూనివర్సిటీవారు, సెంట్రల్ టీమ్‌వారు ఆ ప్రాంతాన్ని సందర్శించి కొంత ప్రాంతంలో మిగిలిపోయిన పంటను పరిశీలించి ఈల్డ్ రావడానికి అవకాశం లేదని తెలియజేశారు. అందువల్ల పంట నష్టపోయిన చోట్ల కొబ్బరి చెట్లు,

జీడిమామాడి తదితర చెట్లను తొలగించి ఆ స్థానే వరి పంటను వేసుకొనేందుకు అవకాశం కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇక రెండవ విషయం ఏమిటంటే నష్టపరిహారం క్రింద ఎకరానికి 650 రూపాయలు డిక్లేర్ చేయడం జరిగింది. కాని ఆ డబ్బు సరిపోదు కాబట్టి కనీసం ఎకరానికి వెయ్యి రూపాయలైనా ఇవ్వవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సన్నకారు, చిన్నకారు రైతులకు ఈవిధంగా ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున మంజూరు చేసినట్లయితే మొత్తం 8.3 కోట్ల రూపాయలు రైతులకు ఇవ్వవలసి ఉంటుంది. కాబట్టి రైతులకు ఆరకంగా ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ఇక కమర్షియల్ క్రాప్ విషయంలో ఎకరానికి 2500 రూపాయల చొప్పున మంజూరు చేసినట్లయితే రైతులు మళ్లీ రెండవ పంట వేసుకొనేందుకు అవకాశం కలుగుతుందని కూడా తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇక పండ్ల తోటలను కోల్పోయిన రైతులు ఈనాడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. 20, 30 సంవత్సరాలుగా పెంచిన మామిడి చెట్ల వ్రేళ్లు పూర్తిగా పైకి వచ్చి పై భాగం భూమిలో కూరుకుపోయిన పరిస్థితి ఉంది. వాటిని తొలగించడానికి రైతుల దగ్గర ధనం లేని పరిస్థితి ఉంది. వాటిని తీసివేసి రైతులు ఆ భూమిలో పంటలు పండించుకోవాలంటే విద్యుచ్ఛక్తి సౌకర్యం, బోర్ల సౌకర్యం కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. రూరల్ ఎలక్ట్రిసిటీ స్పెషల్ స్కీమ్స్ క్రింద ఎలక్ట్రికల్ కనక్షన్లు ఇచ్చినట్లయితే రైతులు నిలబడే అవకాశం ఉంటుందని తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇకపోతే పోయిన సంవత్సరం 1600 మంది రైతులు విద్యుత్ కనక్షన్ల కోసం 2 1/2 కోట్ల రూపాయలు కట్టారు. అదేవిధంగా వేలాది మంది రైతులు కరెంట్ కనక్షన్ల రెగ్యులరైజేషన్ కోసం 6 కోట్ల రూపాయలు కట్టారు. వాటిని మంజూరుచేస్తూ వెయ్యి కనక్షన్లు అయినా అదనంగా ఇవ్వగలిగితే పండ్ల తోటల్ని కోల్పోయిన రైతులకు మేలుచేసిన వారం అవుతామని మనవి చేస్తున్నాను. ఇక జనవరి 15వ తేదీలోగా ఎలక్ట్రిసిటీ బిల్లుల్ని చెల్లించనట్లయితే ఫ్యూజులు తీసివేస్తామని బోర్డు వారు ప్రకటించడం జరిగింది. దయచేసి తుఫాను సంభవించిన ప్రాంతాలలో ఎలక్ట్రికల్ బిల్లుల చెల్లింపును వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకపోతే లోన్స్‌ను రీషెడ్యూల్ చేస్తే బాగుంటుంది. ఎందుచేతనంటే అక్కడ ఇంట్రస్ట్ కట్టమంటున్నారు. అందువల్ల లోన్స్‌ను రీషెడ్యూల్ చేయడం మంచిది. ఇక రైతులు ఖరీఫ్ పంట, రబీ పంట – రెండు పంటలూ పండిస్తున్నారు కాబట్టి వారికి ఋణాలు ఇవ్వాలని కోరుతున్నాను. ఇకపోతే మండల్ వారీగా అనావారీ సర్టిఫికేట్లు ఇచ్చినట్లయితే తద్వారా రైతులు లబ్ధిపొందడానికి అవకాశం ఉంటుందని కూడా మనవి చేస్తున్నాను. ఇకపోతే గతంలో ధాన్యం ఎగుమతికి అనుమతించడం జరిగింది, తరువాత దానిని ఆపు చేయడం జరిగింది, ఇప్పుడు దెబ్బతిన్న ధాన్యాన్ని ఎగుమతి చేసేందుకు మరలా ఎగుమతి సౌకర్యాలన్ని కల్పించినట్లయితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని కూడా తెలియజేస్తున్నాను. ఇక చేనేత కార్మికులు మగ్గాలను, మత్స్య కార్మికులు పడవలను పోగొట్టుకొని వారి జీవనాధారాన్ని కోల్పోయిన పరిస్థితి మా ప్రాంతంలో ఉంది. అందువల్ల వారికి కావలసిన రాయితీలు కల్పించాలి. అంతేకాక తుఫాను వల్ల కోళ్లఫారాలు, కోత మిల్లులు, బడ్డీలు మొదలైనవి నష్టపోయి చాలా మంది ఇబ్బందులలో ఉన్నారు. అందువల్ల అలాంటి వారికి సంబంధిత శాఖల ద్వారా తగిన సహాయాన్ని

అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇకపోతే మా ప్రాంతంలో వున్న గోదావరి గట్టును మరమ్మతు చేయకపోతే ముందు ముందు వరదలు వచ్చినప్పుడు ఎక్కువ ప్రమాదం జరిగి పల్లెలు పల్లెలే ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి గోదావరి గట్టుకు సంబంధించిన పనులను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక నా నియోజకవర్గమైన గోపాలపురం నియోజకవర్గంలో కొవ్వాడ కాలువ ఉంది. పోలవరం నియోజకవర్గం మొదలుకొని నిడదవోలు వరకూ ఉన్న ఆ కాలువ పూర్తిగా పూడుకుపోవడం వల్ల వరద నీరంతా పొలాలపై నుంచి ప్రవహించి లక్షలాది రూపాయల ఖరీదు చేసే పొలాలు ఎందుకూ పనికిరాని పరిస్థితిలో ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం ఈ కాలువ మరమ్మతుకు కూడా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇక రోడ్స్, స్కూల్ బిల్డింగ్స్ బాగా దెబ్బతిన్నాయి. వాటిని బాగుచేయాలని. అదేవిధంగా పాడైపోయిన బోర్స్‌ను బాగుచేయాలి. ఇక పల్లెలలో ఇళ్లు కోల్పోయిన పేదవారు చాలా మంది ఉన్నారు. ఐ.ఏ.వై. క్రింద 15 వేల గృహాలను మంజూరుచేసి, తొందరగా శాశ్వత గృహాలను నిర్మించి పేద వారికి కేటాయించాలని కోరుతున్నాను. ఇక ఈ సమయంలో అందరూ స్పందించి స్వచ్ఛంద సంస్థల నుంచి కూడా సహాయం లభించేట్టు చూసి అటు రైతులనూ, ఇటు వ్యాపారస్థులనూ, నష్టపోయిన వారందరినీ ఆదుకోవాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి)*:- అధ్యక్షా, రాయలసీమలోని చిత్తూరు, కడప జిల్లాలలో, అదేవిధంగా ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో అక్టోబరు 18 మరియు 19వ తేదీలలో పెను తుఫాను రావడం, ఈ బీభత్సం జరిగిన తరువాత ఏం చేయాలో ఆలోచించి ఆదుకొనే లోపలే మరో పెద్ద పెనుతుఫాను నవంబరు 6వ తేదీన సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన గోడు కూడా చెప్పుకొనడానికి వీలులేని విధంగా ఉభయ గోదావరి జిల్లాలలో విపత్తు సంభవించి - రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా దెబ్బమీద దెబ్బ అన్నట్టుగా తుఫాను మీద తుఫాను వచ్చి బీభత్సం సృష్టించి మన రాష్ట్రంలో ఉండే ప్రజలే కాకుండా ప్రపంచం మొత్తం మీద కూడా వీళ్లు ఎలా దీనిలోంచి బయటపడతారా అన్న భయాందోళన కల్పించిన పరిస్థితి ఉంది. అయితే 19వ తేదీన తుఫాను వస్తే వెంటనే ముఖ్యమంత్రిగారు అక్కడికి రావడం, 20వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకల్లా ప్రధానమంత్రి రావడం, కేంద్ర ప్రభుత్వం నుంచ 50 కోట్లు రిలీజ్ అయితే మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారు ఆ నాలుగు జిల్లాలకు 69 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకా ఏంచేయాలని ఆలోచించుకొనేలోగానే ఇంకో పెను తుఫాను రావడం జరిగింది. 6వ తేదీ రాత్రి తుఫాను వస్తే 7వ తేదీ తెల్లవారు ఎం.ఎల్.ఏ.లుగానీ, ఎం.ఆర్.ఓ.లు గానీ, వి.ఏ.ఓ.లు గానీ ఎవరూ ఆ గ్రామాలకు పోకముందే ముఖ్యమంత్రిగారు ఆ గ్రామాలకు వెళ్లడం, బురదలో కూడా ఆ గ్రామాలకు వెళ్లి సహాయ కార్యక్రమాలు చేపడితే, ఈ విపత్కర పరిస్థితులలో ఎలాంటి అపవాదు రాకుండా ప్రజానీకానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో 3 రోజులు అక్కడే వుండి ఆయనే స్వయంగా సూపర్‌వైజ్ చేస్తూ ప్రప్రథమంగా ఇళ్లు కోల్పోయిన వారికి - పూర్తిగా ఇళ్లు పడిపోయిన వారికి వెయ్యి రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న వారికి 500 రూపాయల చొప్పున, అదేవిధంగా

పాత్ర సామానుల కొరకు 100 రూపాయలు, 25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. పోయినంతా ఇవ్వాలంటే ఈ ప్రభుత్వానికే కాదు, ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదు, ప్రపంచ బ్యాంకుకు కూడా సాధ్యంకాదు, కాని సాధ్యమైనంత వరకు సహాయం చేసి మానవతా దృక్పథంతో వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది, వెంటనే అక్కడికి బస్సులు పోవాలి, విద్యుచ్ఛక్తి కనక్షన్లను పునరుద్ధరించాలని ఏవిధంగా బ్రహ్మాండంగా విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులు, ఇతర అధికారులు పనిచేశారో చూసినవారే చెపుతుండగా విన్నాం. మొత్తం విద్యుచ్ఛక్తి కనక్షన్లను పునరుద్ధరించడానికి అప్పటికప్పుడే అధికారులంతా పట్టుదలతో కృషిచేసి పనిచేసే విధంగా, న భూతో, న భవిష్యతి అన్న విధంగా యంత్రాంగాన్ని చలింపజేసి ముందుకు తీసుకుపోయిన ఘతన కూడా మన ముఖ్యమంత్రిగారికే దక్కిందని మీ అందరికీ తెలుసు. కాని ఈరోజు దానిని రాజకీయం చేస్తున్నారు. ఎందుకంటే ప్రభుత్వానికి ఎక్కడ మంచిపేరు వచ్చేస్తుందో, దీనిలో కూడా మంచి పేరు తెచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నారు, ఎట్లాచేస్తే రాజకీయ ఉప్పెన నుంచి బయటపడతామన్న ధోరణిలో కాంగ్రెస్ వారు ప్రయత్నం చేశారు. మీకు తెలుసు, ఈ రోజున పార్లమెంట్‌లో కూడా వారు 140, 150 మంది ఉన్నారు. పార్లమెంటులో చర్చ జరగేటప్పుడు నేను కూడా గేలరీలో కూర్చుని వినడం జరిగింది. అయితే ఈ విషయంలో ఒక్క కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడిలో కూడా ఆవేదన కన్పించలేదు. నేను ఇది బాధతో చెపుతున్నాను. ఆన్ రికార్డ్ చెబుతున్నాను. తప్పు ఉంటే క్షమించండి. రాజేశేఖర్‌రెడ్డిగారు చెప్పారు, ఈయన కేంద్ర ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారనే పదం ఉపయోగించారు. ముఖ్యమంత్రిగారు ఎంతో కష్టపడి పనిచేస్తే వారు ఆవిధంగా మాట్లాడారు. ఈరోజు తృప్తిపడాలంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన దానితో తృప్తిపడ్డాం, చాలా సంతోషం అని చెప్పవచ్చు. ఎందుకంటే అప్పుడు 50 కోట్లు, తరువాత 50 కోట్లు, ఆ తరువాత ప్రైమిస్టరుగారు చేసిన ఎనౌన్స్‌మెంట్ చూస్తే-

(1) Immediate sanction of assistance of Rs. 50.00 crores to A.P. Government. (2) Release of total amount of Rs. 93.00 crores as a total contribution of C.R.F. 1996-97. (3) Income-Tax exemption upto 100% was allowed for contributions to the Andhra Pradesh Chief Minister's Cyclone Relief Fund, 1996. (4) Release of Rs. 4.85 crores at the rate of Rs. 50,000/- from the Prime Minister's Relief Fund to the next kith and kin of the deceased persons. (5) Ministry of Surface Transport released Rs. 4.00 crores towards repairs of the National Highways. (6) Ministry of Power provided a loan to Rs. 30.00 crores through R.E.C. to A.P.S.E.B. (7) Ministry of Rural Areas and Employment sanctioned and released an advance of Rs. 11.00 crores under J.R.Y. and I.A.Y. to East and West Godavari districts. (8) Ministry of Rural Areas and Employment provided an additional allocation of Rs. 10.00 crores under J.R.Y. to East & West Godavari districts over and above the normal allocations. (9) HUDCO annonced a special package of Rs. 190.00 crores, out of which Rs. 50.00 crores is a

grant and remaining Rs. 140.00 crores as loan at a concessional rate of interest for the purpose of reconstructing fully damaged houses. (10) Rural Development cess of Rs. 113.00 crores was released to the Government of Andhra Pradesh. (11) On the request of Government of India the President ot World Bank has agreed to release,100 Millions US $ which is equal to Rs. 350.00 crores as loan.

4.50 సా. ఈరోజున ఈవిధంగా ప్యాకేజ్ క్రింద వెయ్యి కోట్ల రూపాయల మేరకు ఇచ్చిన సంగతి మీకు తెలుసు. మనం దీనితో సంతోషపడితే అది వేరే విషయం. అలా కాకుండా మనం కూడా కొంత చేసుకోవాలి, ఎంతో కొంత తీసుకురావాలి. అందుకు మనందరం కలిసి పనిచేయాలి. అందువల్ల మనమంతా కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అందరం కలిసి యునానిమస్‌గా ఒక రెజల్యూషన్‌ను పాస్ చేయాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తేవాలి. అక్కడున్న కాంగ్రెస్ పార్టీ ఎం.పి.లు పార్టీల్లకు అతీతంగా వత్తిడి చేసే పద్ధతి లేకుండా, ఈ విధంగా మాట్లాడడం అంటే ప్రజలు క్షమించరు. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో మనందరం పార్టీలకు అతీతంగా మాట్లాడవలసిన పరిస్థితిలో, ముఖ్యమంత్రిగారి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు అంటే అడగడం బ్లాక్‌మెయిలింగ్ అవుతుందా? ఇచ్చిన సహాయం బాగా ఉందంటారా? ఏవిధంగా చూసినా జరిగిన డ్యామేజికి, కేంద్రం ఇచ్చిన దానికి పొంతన లేదు. ఎట్లా తెచ్చుకోవాలి అనే తపన లేకుండా, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. వెరీ సారీ. కాంగ్రెస్‌లోనే ఎక్కడికక్కడ విభేదాలు. కర్నాటక కాంగ్రెస్ వారు అల్‌మట్టి డ్యామ్ కట్టాలని అంటారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వారు కట్టకూడదు అంటారు. బి.జె.పి. కూడా అంతే. కర్నాటకలో ఒక మాట, ఇక్కడ ఒక మాట. వారు నేషనల్ పార్టీ వారు అని అనుకోవడం మన బుద్ధితక్కువతనం. ఒక లైన్‌అప్ అనేది లేదు. అల్‌మట్టి కట్టడం రైటా, రాంగా? చెప్పమనండి. అట్లా చెప్పే పరిస్థితి లేదు. బి.జె.పి. వారు కూడా దిగజారిపోయే రాజకీయాలు చేసే స్థితికి వచ్చారు. రాష్ట్ర ప్రయోజనాలను లెక్కచెయ్యకుండా, పార్టీ ప్రయోజనాలు చూస్తున్నారు. ప్రభుత్వం ఏం చెప్పినా, క్రిటిసిజం చెయ్యడమే కానీ స్పెసిఫిక్‌గా చెప్పడం అనేది లేదు. నా నియోజకవర్గం చిత్తూరులో ఎక్కువగా తూర్పు తాలూకాలు అధిక వర్షానికి గురి అయినాయి. నిన్న, మొన్న కూడా 146 మిల్లీమీటర్ల వర్షం పడింది. ఉధృతం అవుతుందేమోననే భయం కలిగింది. చేతికి వచ్చిన పంట రైతుకు దక్కలేదు. నష్టపోయింది రైతాంగమే. కానీ ఆ రైతాంగానికి ఎంత వరకు సహాయం చేస్తున్నామనేది ఒకసారి ఆలోచిస్తే మనకు బాధ కలుగుతుంది. రైతులేమీ అధికంగా కోరడంలేదు. వారికి కావలసినవి విత్తనాలు. మరొక పంట వేసుకోడానికి విత్తనాలు ఇస్తే సంతోషిస్తారు. ఊరికే కూడా కాదు. చెరువులు మరమ్మతు చెయ్యాలి. పైరు పండించుకోడానకి సహాయం చేస్తే చాలు. అంతకంటే కోరడం లేదు. కనీసం అది చేసే పరిస్థితి కూడా లేదు. ఆర్థిక పరిస్థితి నుంచి ఏవిధంగా బయటపడాలి అనే దానికి సలహా ఇచ్చే విధంగా ఉండాలి. ప్రపంచ బ్యాంకు రూ. 350 కోట్లే కాకుండా రూ. 1000 కోట్ల వరకూ ఇచ్చేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. చెరువులు

పొంగిపొర్లుతున్నాయి. జక్కా వెంకయ్యగారు చెప్పారు. ఛైన్ ఆఫ్ యాక్షన్‌గా - ఒక చెరువు తెగితే అన్ని చెరువులూ తెగి, కట్టలకు మించి పారుతున్నాయి. తూములు పనిచెయ్యడంలేదు. కట్టల పరిస్థితి ఘోరంగా ఉంది. ఈ వర్షాకాలంలో ఏమీ చెయ్యలేము. మార్చి నాటికి అయినా ఎస్టిమేట్ చేసి, రైతులకు కూడా ఇన్‌వాల్వ్ చేసి, వారిని భాగస్వాములను చేసి ఏవిధంగా చెయ్యగలము అనేది ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు ప్రతి దానికీ అపోజిషన్ వారిని పిలుస్తారు. వారు కూడా సలహా ఇస్తే బాగుంటుంది. ఒక గ్రామంలో రోడ్డు వేసినా, చెరువు మరమ్మతు చేసినా ఒక పార్టీ వారే లాభపడరు. అక్కడ అందరూ ఉంటారు. అందరికీ బాధ్యత ఉంటుంది. ఎన్నికలు వస్తే, కంట్రోల్ లేకుండా ఏవిధంగా జరుగుతుందో తెలిసిందే. అది అనవసరం. మా నియోజకవర్గంలో 300 ఇర్రిగేషన్ ట్యాంకులు, 350 పంచాయతీ ట్యాంకులు ఉన్నాయి. ఏ జిల్లాలో లేని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు మా జిల్లాలో ఉన్నాయి. పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. నాకేం బాధలేదు. ఈస్ట్‌కోస్ట్ ఎడారిలో రూ. 1000 కోట్లు పెట్టినా, రూ. 2000 కోట్లు పెట్టినా, కె.సి. కెనాల్ మోడ్రనైజేషన్‌కి పెట్టినా బాధలేదు. త్యాగం చెయ్యాలి మనం. ఒక జిల్లాకు రూ. 1000 కోట్లు ఇచ్చినా ఇబ్బంది లేదు. రాష్ట్రం అంతా చూడాల్సిన బాధ్యత ఉంది. కానీ చిత్తూరు జిల్లాలో ఎస్యూర్డ్ వాటర్ స్కీమ్స్ లేవు. కడప, కర్నూలులో కాస్తో, కూస్తో, కోస్తాలోను ఎస్యూర్డ్ వాటర్ ఉంది. చిత్తూరుకు వచ్చే పరిస్థితి లేదు. గాలేరు-నగరి దూరంగా ఉంది. ఇప్పట్లో వచ్చేలా లేదు. కనీసం ప్రపంచ బ్యాంకు నిధులతో అయినా మోడ్రనైజేషన్ ఆఫ్ ట్యాంక్స్ చేసి, పర్మనెంట్‌గా చెరువులు రెస్టోర్ చేసి, చెరువులు తెగే పరిస్థితి లేకుండా చూడాలి. రైతాంగానికి దాని వల్ల కాస్తయినా మేలు చేసినట్లు అవుతుంది. కొందరు చెప్పారు. ఈమధ్య పేపర్‌లో చూశాము. ప్రొహిబిషన్ పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. అందరూ పార్టీ భేదాలు లేకుండా ఒప్పుకుంటున్నారు. ప్రయివేట్ టాక్స్‌లో అందరూ అనుకుంటున్నారు. ఇది మోయలేము అంటున్నాము. దేశం మొత్తం మీద ఒక్క పాలసీ వచ్చే వరకూ ఏమీ చెయ్యలేము. అందరితోపాటు పోతే మంచిది అనే విధంగా ఉంది. శాసనసభ్యులే కాకుండా ప్రజలు కూడా భావిస్తున్నారు. ప్రజల అభీష్టాన్ని తెలియచేసే బాధ్యత అందరి మీదా ఉంది. కనుక దీనిమీద స్పందించాలి. అదేవిధంగా అగ్రికల్చర్ ఇన్‌పుట్స్, పెస్టిసైడ్స్ మీద ట్యాక్స్‌ను తీసివేయాలి. ఇరిగేషన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ మీద సేల్స్ ట్యాక్స్ తీసేయాలి. ఆర్థిక శాఖ మంత్రిగారు గతంలో సభలో హామీ ఇచ్చారు. దాని మీద స్పందించవలసిన అవసరం ఉంది, చాలా మందిమి రైతు కుటుంబాల నుంచి వచ్చిన వాళ్ళము. రైతుల సమస్యలను విస్మరించి, మిగతా వాటి మీద కాన్‌సెన్‌ట్రేట్ చేసే పరిస్థితి వస్తోంది. అట్లా కాకుండా శాసనసభా సమావేశాలలో కొంత కాలమయినా రైతాంగం గురించి మాట్లాడకపోతే ప్రజలు క్షమించరు. రాష్ట్రంలో వరదలు, బీభత్స పరిస్థితి ఉంటే కాంగ్రెస్ వారు సెపరేట్ తెలంగాణా అంటూ ఏవేవో తెచ్చి, క్రొత్త సమస్యలు సృష్టిస్తారు. ప్రజలలో కూడా అసహ్యం కల్పించే విధంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దనరెడ్డిగారు కలెక్టర్స్ బాగా చేశారు, రిలీఫ్ కమిషనర్ బాగా చేశారు అంటూనే ముఖ్యమంత్రి దిగిపోవాలి, ప్రభుత్వం దిగిపోవాలి అంటారు. కలెక్టరును మార్చారు, వారు బాగా పనిచేశారు అంటారు. బ్రహ్మాండం అంటారు. ఒక ఇన్సిడెంట్ గురించి చెప్పకుండా, చివరకు

ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలంటారు. ఇదేమీ బాగా లేదు. ఏదో మాట్లాడాలి అని మాట్లాడడం దురదృష్టకరం. ఈ తుఫానుకు ఏ ఒక్కర్యూ కారణం కాదు. ఈ తుఫాను కాంగ్రెస్ వల్లే వచ్చిందనే దౌర్భాగ్య స్థితి లేదు. లేక ఇంకొకరి వల్ల వచ్చిందనడం మంచిది కాదు. ఈరకంగా చెప్పడం జరిగినట్లు విన్నాము. ఈ పరిస్థితిలో ఏం చెయ్యాలి అనేది ఆలోచించాలి. మెకనైజేషన్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రధానం. తుఫాను వస్తే పైర్లు సకాలంలో రావాలంటే మిషన్స్ లేకపోతే కష్టం. వేలాది ఎకరాలలో పంట పోతుంది. పోయినదంతా ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేదు. ఇస్తారని అనుకోలేము. రెండు లక్షల ఎకరాలలో పంట నష్టం జరిగింది. రూల్స్ ప్రకారం ఏవిధంగా ఆదుకోవాలి అనేది చూడాలి. రవీంద్రరెడ్డిగారు చెప్పారు. రూల్స్ ఉన్నాయి, బౌండ్ అయి ఉన్నాయి అని ముఖ్యమంత్రిగారు అడిగితే వస్తాయి అంటారు. రూ. 6 వేల కోట్ల వరకూ నష్టం జరిగింది. కేంద్రం నుంచి తెచ్చుకోవాలి అంటారు. మేము అక్కడ మంత్రివర్గంలో ఉండి చేసేదానికన్నా, బయట ఉండి కాంగ్రెస్ వారు చేసేది ఎక్కువ కనుక మేము 17 మందిమే ఎం.పి.లు ఉన్నాము కనుక వారు 150 మంది ఎం.పి.లు ఉన్నారు కనుక, కాంగ్రెస్ వారు దేవెగౌడ గారిని నిద్రలేపి, చూడమని చెప్పండి. ఇక్కడి విపత్కర పరిస్థితులు చూపి, 150 మంది ఎం.పి.లు అడిగితే ఇచ్చి తీరుతారనే నమ్మకం ఉంది. కాంగ్రెస్ వారు ఢిల్లీ వెళ్లి అడగాలి. అడిగితే రూ. 1500 కోట్లు వస్తుంది. నాకు అనుమానం ఏమంటే వీళ్లు అడిగి, రూ. 1500 కోట్లు కేంద్రం ఇస్తే, చంద్రబాబు నాయుడు గారికి ఎక్కడ మంచిపేరు వస్తుందో అని భయం వారికున్నట్లు అనిపిస్తోంది. అటువంటి అనుమానానికి ఆస్కారం లేకుండా కాంగ్రెస్ వారు అడగాలి.

ఇళ్లు పడిపోయిన వారికి ఐ.ఎ.వై. క్రింద హవుసింగ్ కార్యక్రమం చేపట్టాలి. నార్మల్ హవుసింగ్‌లో ఇచ్చేది కాక, 2 లక్షల ఇళ్లు కేంద్ర ప్రభుత్వం నుంచి
5.00 సా. తీసుకురాకపోతే తుఫానుకు గురిఅయిన వారికి ఇవ్వలేని పరిస్థితి ఉంది. అదేవిధంగా మీకు కూడా గుర్తు చేయడానికి చెబుతున్నాను. ఈరోజు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన టీమ్ ఇక్కడ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో బ్రహ్మాండంగా సైక్లోన్ ఆపరేషన్ రిలీఫ్ చేసింది అన్న పరిస్థితి వ్యక్తపరచడం జరిగింది. అదేవిధంగా శాసనసభ్యులందరూ కూడా కష్టపడి వారి నియోజకవర్గాలలో ఏవిధంగా ఆదుకోవాలన్న తపనతో చేసి ఇంకా చేయడానికి మార్గం ఆలోచ చేస్తున్నారు. నాబార్డ్, వరల్డ్ బ్యాంక్ నుంచి, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఇవన్ని కూడా చాలవు. అందుచేత మన రాష్ట్రంలోనే ఎక్కువగా నిధులు తెచ్చుకునే విధంగా కొత్త మార్గాలు సూచించవలసిన అవసరం ఉంది. అవసరం అయితే కొత్తగా బంగ్లాదేశ్ నుంచి రెఫ్యూజీస్ వచ్చినప్పుడు కొత్త టాక్సెస్, కేంద్ర ప్రభుత్వం నుంచి పోస్టల్ స్టాంప్పు వేసుకున్నట్లుగా ఒక స్పెషల్ స్టాంప్ సైక్లోన్ రిలీఫ్ స్టాంప్ పెట్టడం, సినిమా హాల్స్‌లో టికెట్స్ అమ్మినప్పుడు సైక్లోన్ రిలీఫ్ టాక్స్ ఇంట్రడ్యూస్ చేయమని చెప్పడం, ఎన్ని మార్గాలున్నాయో అన్ని అన్వేషించి చెబుతారని ఈ అసెంబ్లీలో మంచి డిస్కషన్ వస్తుందని అనుకుంటే కేవలం రాజకీయాలకు పరిమితం చేసే విధంగా మాట్లాడడం చూస్తే ప్రజలు క్షమించరు. అసెంబ్లీ శాంక్టిటీ పోయే ప్రమాదం ఉందని చెబుతున్నాను.

ఛెయిర్-పెర్సన్:- కన్‌క్లూడ్ చేయండి.

*శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:-* నిన్న చిత్తూరు జిల్లాలో జరిగిన పరిస్థితి చాలా ఘోరంగా జరిగింది. మొన్ననే అన్ని పంటలు తుడిచిపెట్టుకుని పోయాయి. మొన్న ఈ తుఫాను కూడా చాలా భయాందోళనలను తీసుకువచ్చింది. మచిలీపట్నం, కావలి, నెల్లూరు వచ్చేసిందన్నారు. కాళహస్తి మీదుగా పోతుంది అన్నారు. అనుకోకుండా మద్రాసు దాటుకుని పోయింది. అయినా దాని ఎఫెక్ట్ కాళహస్తి ఈస్ట్ పార్ట్, చిత్తూరు జిల్లా మొత్తం మీద రాత్రయితే 146 మిల్లీమీటర్ల రెయిన్ పడింది. కాళహస్తి నియోజకవర్గంలో దగ్గర దగ్గర 25 వేల గ్రామాలలో వేరుశనగ విత్తనం వేశారు. ఎకరానికి రూ. 4 వేలు ఖర్చుపెట్టారు. ఒక ఎకరం మీద కూడా మొలక వచ్చే పరిస్థితి లేదు. మొత్తం మళ్లీ దున్ని మొన్ననే 3 లక్షల ఎకరాల్లో గ్రౌండ్‌నట్, ప్యాడీ వేశారు. మొత్తం నాశనం అయింది. వేసింది వేసినట్లు మళ్లీ వర్షాలకు తుడిచిపెట్టుకుపోయింది. రోడ్లు కూడా లేవు. ట్యాంక్స్, రోడ్లు బ్రీచ్ అయ్యాయి. ఘోరాతి ఘోరమైన పరిస్థితి ఉంది. అన్ని జిల్లాలతో బాటు అక్కడ కూడా సహాయక చర్యలు తీసుకోవడానికి అందరూ కూడా ఆలోచించి ఎక్కువ నిధులు తెచ్చుకుని ఆవిధంగా రిపేర్స్ చేసుకోవడానికి మళ్లీ వ్యవస్థ పునర్నిర్మించుకోవడానికి అందరమూ కూడా కష్టపడి ఆలోచించుకుని దీని మీద సలహాలు ఇచ్చి దీనిని ముందుకు తీసుకుపోవడానికి, ప్రభుత్వానికి చేయూతనివ్వడానికి కృషి చేయాలి. ప్రభుత్వం మీద అనవసర నిందలు వేసుకునే టైం కాదు. మానవతా దృక్పథంతో చూడాలని మంచి సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: అధ్యక్షా, మాట్లాడడం కాదు. ఇక్కడ గోపాలకృష్ణారెడ్డి గారికి ఒక సజెషన్ ఏమంటే, వారు మాట్లాడుతూ పంట నష్టపోయినా ఫర్వాలేదన్నారు. రైతులు తరచుగా ప్రతి సంవత్సరం కరువులోనో, తుఫానులోనో నష్టపోవడం పెద్ద పెట్టున జరుగుతోంది. దీనికి అన్ని పంటలకు బీమా చేసే పద్ధతి గ్రామమే ఒక యూనిట్‌గా ఉండే పద్ధతి ఏర్పడితే తప్ప దీనికి పరిష్కారం లేదు. అందుకు దీనికొరకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఇన్సూరెన్స్ పాలసీలో మార్పులు తీసుకువచ్చే విధంగా చేయాలి అని చెబుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట): అధ్యక్షా, అక్టోబర్ 17, 18 తారీఖులలో సంభవించిన తుఫాను సందర్భంగా కోస్టల్ ఆంధ్ర జిల్లాల్లో నెల్లూరు, ప్రకాశం, కడప, చిత్తూరు జిల్లాలు అతలాకుతలం కావడం, రైతుల పొలాలు చెడిపోయి పంట నష్టపోవడం, పేద ప్రజల ఇళ్లు పడిపోవడం, ప్రాణ నష్టం జరిగింది. దీనికి స్పందించి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జిల్లా యంత్రాంగం, జిల్లా అధికారులు, కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం నిర్విరామ కృషి చేశారు. తిరిగి పౌర జీవనాన్ని కొద్ది రోజులలో మామూలు స్థితికి తెచ్చి గాలి పీల్చుకునేలా పరిస్థితి చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ కడప జిల్లాకు వస్తే ఎక్కువగా ముందు నుంచీ కరువుకు, అనావృష్టికి నిలబడి ఉంటుంది. నెల్లూరు జిల్లా ఎయిర్ డిస్టెన్స్ చాలా తక్కువగా ఉన్నందువల్ల మద్రాస్ ఎయిర్ డిస్టెన్స్ 111 కిలోమీటర్ల దూరంలోనే కడప జిల్లా ప్రాంతం ఉన్నా ముఖ్యంగా బద్వేల్, రాజంపేట, కోడూరు నియోజకవర్గాలలో అది తక్కువ ఉన్నదానివల్ల ఎక్కువ

వరద నష్టాలు జరిగాయి. కారణం ఏమంటే చిత్తూరు, అనంతపురం, కర్నాటక నుంచి ప్రవహించే నదులలో ముఖ్యంగా చిత్రావతి, మాండవ్య, శరావతి, పాపాగ్ని, పెన్నా అదేవిధంగా చెయ్యేరు ఈ నదులే కాకుండా కర్నూలు జిల్లా నుంచి కుందు నది ఉధృతంగా ప్రవహించి అనేక నియోజకవర్గాలలో కుందు నది పరీవాహక ప్రాంతాల యొక్క పంట పొలాలు అతి తీవ్రంగా నష్టం జరగడం, పెన్నా నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న అతి విలువైన మామిడి చెట్లు, వరిపొలాలు, బొప్పాయి చెట్లు ఎక్కువగా నష్టం కావడం జరిగింది. అదేవిధంగా చెయ్యేరు పరీవాహక ప్రాంతంలో ఉన్న అనేక గ్రామాలలో విలువైన వేలాది కొబ్బరిచెట్లు, మామిడి చెట్లు నష్టపోవడం కూడా జరిగింది. ఇవన్ని కలసి సోమశిల ప్రాజెక్టుకు చేరడం ఈ అన్ని నదులు కలసి రాజంపేట నియోజకవర్గంలోని చెయ్యేరులో ప్రవహించి, పెన్నా నది ద్వారా సోమశిలకు వెళ్లడం, ఆ సోమశిల ప్రాజెక్టు వల్ల ఎక్కువ గ్రామాలు ముంపుకు గురికావడం జరిగింది. మా ఒక్క రాజంపేట నియోజకవర్గంలోనే 4, 5 మండలాల్లో దాదాపు 14 గ్రామాలు మునిగిపోవడం, ఆస్తులు పోవడం జరిగింది. సస్యశ్యామలంగా నదీ పరీవాహక ప్రాంతంలో అనబడే ఒక్క ప్రాంతంలో సంవత్సరానికి మూడుసార్లు పంట పండే పొలాలు, మామిడిచెట్లు, అరటి చెట్లు నష్టపోయినా కూడా పొరుగు రాష్ట్రమైన మద్రాసు రాష్ట్రానికి మంచినీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఎంతోమంది రైతులు తమ భూములను ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ టైంలో సహాయాన్ని, విలువైన భూములను పోగొట్టుకుని, ఇంతవరకూ నష్టపరిహారం కూడా పొందలేదు. ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నందున ఓపికగా ఉన్న సందర్భాలలో వరద రావడం ఆ నదులు తిరిగి బద్వేల్ నియోజకవర్గంలోని ముఖ్యంగా, ఎగువ సీలేరు, దిగువ సీలేరు ఆనకట్టలలో దాదాపు 100 శాతం కెపాసిటీకి మించి నీరు రావడంలో దిగువ సీలేరు డ్యామ్‌కు అనుసంధానమైపోయింది. 24 చెరువులు ఎట్ ఎ టైం ఒకేసారి రావడంలో దిగువ భాగంలో ఉన్న సోమశిల ప్రాజెక్టు తలుపులు ఇన్‌ఫ్లో వాటర్‌ను సరయిన ఇన్‌ఫర్మేషన్ గంట గంటకు లేక - ఎందుకంటే సోమశిల ప్రాజెక్టు డ్యామ్ ఆత్మకూరు నియోజకవర్గంలో ఫారెస్ట్ ఏరియాలో కట్టబడింది. కడప జిల్లా కలక్టరు, ఆ యొక్క డ్యామ్ ఇంజనీర్స్ కమ్యూనికేషన్స్ లేదు. డ్యామ్ లోతు ఎంత, డ్యామ్‌లో వచ్చే వాటర్ ఎంత, డ్యామ్‌లో ఏ లెవల్ వరకు వాటర్ పడుతుంది. మునక ప్రాంతాలలో ఎన్ని ఎకరాలలో వాటర్ వస్తుంది అనేది మా సమస్య. ఆవిధంగా ప్రవాహం సమస్య కాకుండా బ్యాక్‌వాటర్ సమస్యతో అక్కడ 4 మండలాల్లో 24 గ్రామాల్లో సతమతం కావడం నైట్‌లో కలక్టర్‌గారు ఫోన్ చేస్తే అప్పుడు మేము వెళ్లి పక్కనే ఉన్న దేవాలయాలకు, గుట్టలపైకి వెళ్లడం మళ్లీ 3, 4 గేట్లు సోమశిలలో తెరచిన తరువాత మళ్లీ గ్రామాలలోకి రావడం రాత్రింబవళ్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రజలు ఉన్నారు. ఒక విచిత్రమైన సమస్య అధ్యక్షుల వారి దృష్టికి తెస్తే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతారనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. ఈ గడచిన 10, 15 సంవత్సరాల నుంచి సోమశిల ప్రాజెక్టు నిర్మాణం మొదలు పెట్టినప్పుడు సబ్‌మెర్జ్‌డ్ ఏరియాలకు అది కూడా 24 గ్రామాలలో ఒక్క మంచినీటి మోటారు కూడా లేదు. అదేవిధంగా ఆ ప్రాంతాలకు వెళ్లడానికి బస్ సౌకర్యం కూడా లేదు. ఒక్క రోడ్డు పక్కదుందిగా లేదు. అంతేకాకుండా పంచాయతీరాజ్ అధికారులు సబ్‌మెర్జ్‌డ్ ఏరియాలకు దీనిలో నిధులు పెట్టడం వేస్ట్ అంటారు.

అదేవిధంగా దీని యొక్క పొల్యూషన్ కూడా మీకు తెలుసు. పాపాగ్నిలో 80 మంది లారీలో నుంచి పడి చనిపోవడం, ఆ శవాలు, వందలాది పశువుల శవాలు కొట్టుకువచ్చి బ్యాక్‌వాటర్ తిరిగి మునక ప్రాంతాలకు గ్రామాలలోకి రావడం అక్కడున్న పాత కాలవు చేద బావులలోకి, దిగుడు బావులలోకి ప్రవహించి ఆ నీళ్లు తాగితే అతిసార వ్యాధికి గురికావడం ఈ మధ్యన కలక్టర్‌గారు మెడికల్ క్యాంప్ కూడా పెట్టించి వాటిని రెక్టిఫై చేయడం జరిగింది. ఆ ప్రాంతాలలో వారికి శాశ్వతంగా కాంపెన్సేషన్ ఇచ్చేంతవరకు ఈ వరద సందర్భాలలో బస్ సౌకర్యం కావాలి. ఏ టైంలో అంటే ఆ టైంలో పాములు కరుస్తాయి. ఎందుకంటే అక్కడ వాటర్ అనేక అడవులలో నుండి ప్రవహించి వస్తుంది. అదేవిధంగా ఆ టైంలో బ్యాక్‌వాటర్ తాగి పొల్యూషన్‌కు గురవుతున్నారు. అనారోగ్యానికి లోనవుతున్నారు. వారికి రవాణా చేయాలంటే ఆర్.టి.సి. బస్‌లు అక్కడకు పోవడంలేదు. ప్రభుత్వ అధికారులు సబ్‌మర్జ్‌డ్ ఏరియాలకు మంచినీటి

5.10 సా. సౌకర్యాన్ని డైరెక్టుగా తీసుకువెళ్లే సౌకర్యం ఇవ్వడంలేదు. సబ్‌మెర్జ్‌డ్ ఏరియా గ్రామాలకు నీటి సౌకర్యం మనం ఇవ్వగలమా, లేదా? ఇచ్చిన దానిలో పంచాయతీరాజ్ అధికారులు అక్కడ అబ్జక్షన్ చెబుతున్నారు. తుఫాను, వరదల వలన కొట్టుకుపోయిన రోడ్లను బాగుచేసి ప్రయాణ సౌకర్యాలు కలుగజేయాలి. మా గ్రామాలలో భూములు కొట్టుకుపోయిన వారికి నష్టపరిహారం యివ్వడంలో ఆలస్యం జరుగుతున్నది. ఈ విషయం రవీంద్రారెడ్డిగారు, రామకృష్ణగారు కూడా చెప్పారు. మా మంత్రి వీరారెడ్డిగారి నియోజకవర్గం గోపవరం మండలంలో మొత్తం తుడిచిపెట్టుకుపోయింది. మండలాలకు మండలాలు తుడిచిపెట్టుకుపోయాయి. మా ప్రాంతంలో ఊట కాలువల ద్వారా ఎక్కువగా వ్యవసాయం సాగవుతున్న విషయం అందరికి తెలుసు. దాదాపు 15 లేక 16 ఊట కాలువలు కృష్ణదేవరాయల టైమ్‌లో నిర్మించిన వాటికి ఈరోజు వరకు డబ్బు ఖర్చుపెట్టి డ్యాముల మాదిరి చేయలేదు. స్వయం కృషితో చేసుకొన్న ఊట కాలువల ద్వారా 48 వేల ఎకరాలు సాగు చేసుకొంటున్న సన్నకారు, బలహీన, బడుగు వర్గాల వారే 90 శాతం మంది వున్నారు. ఈ సంవత్సరం సంభవించి వరదల వలన ఆ కాలువలు మొత్తం 16 ఊట కాలువలు పూర్తిగా ఇసుక మేటలు వేసుకొని రెండవ పంట వేసుకొనే ఈ దశలో ఇసుక మేటలు వేసుకొని నీరు ప్రవహించక రైతుకు రెండవ పంట చేతికి వచ్చే పరిస్థితి కరువయింది. ఈ విషయం కలెక్టర్‌గారి దృష్టికి కూడా తీసుకువెళ్లాము. శ్రమదానం కార్యక్రమం క్రింద పొలాల వరకు ఇసుక మేటలు తీసివేస్తే బాగుంటుంది. శ్రమదానం వలన 50 శాతం కాలువలు చేసుకొంటారని నేను విజ్ఞప్తి చేయడం జరిగింది. ప్రభుత్వంతో సంప్రదిస్తానని కలెక్టర్‌గారు చెప్పడం జరిగింది. కృష్ణదేవరాయ టైమ్‌లో కట్టిన ఆ ఊట కాలువలను పునరుద్ధరించి ఆరువేల మంది సన్నకారు, బడుగు, బలహీన వర్గాల రైతుల రెండవ పంటను కాపాడవలసిందిగా కోరుకొంటూ ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ కె. జానకిరాం (నరసాపురం)*:- అధ్యక్షా, నవంబర్ నెల ఆరవ తేదీన సంభవించిన పెనుతుఫాను వలన ఉభయ గోదావరి జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. దీని విషయంలో మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు నారా చంద్రబాబు నాయుడుగారు వెంటనే స్పందించి ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్న వాళ్లకు రూ. 500లు,

పూర్తిగా ఇళ్లు పోయిన వాళ్లకు రూ. 1200, 25 కేజీల బియ్యం, అలాగే చేనేత కార్మికులకు మగ్గాలు పోయిన వాళ్లకు రూ. 500లు, నూలు పోయిన వాళ్లకు రూ. 200, మత్స్య కార్మికులకు బోటు పాక్షికంగా దెబ్బతిన్న వాళ్లకు రూ. 500లు, పూర్తిగా బోటు పోయిన వాళ్లకు రూ. 1000 లు, వలలు పోయిన వాళ్లకు రూ. 500 లు ఇలా చాలా చేశారు. తూర్పు గోదావరి జిల్లా అంతర్వేది నుంచి కృష్ణా జిల్లా గొల్లపాలెం వరకు 20 కిలోమీటర్ల తీర ప్రాంతంలో మా నియోజకవర్గం వున్నది. మా ఏరియాలో ఎక్కువగా మత్స్యకారులు వుంటారు. వారివి అన్నీ పూరిగుడిసెలు. సముద్రంలో ఏదయినా వాయుగుండం ప్రారంభం అయితే మా నియోజకవర్గం ప్రజలు చాలా భయాందోళన చెందుతారు. మొన్న డిసెంబర్ 2వ తారీఖు నుంచి 6వ తారీఖు వరకు మా ప్రాంతంలోని ప్రజలు చాలా భయాందోళన చెందారు. 24 మందిని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లి వాళ్లకు భోజన పొట్లాలు అందజేశారు. మా నియోజకవర్గంలోని తీర ప్రాంతంలో వున్న మత్స్యకారులకు ఐ.ఎ.వై. ఇళ్లు శాంక్షన్ చేయవలసిందిగా, అలాగే వెస్ట్ గోదావరిలో మురికినీరు అంతా కాలువల ద్వారా సముద్రంలో కలుస్తున్నందున ఆగస్ట్ నెల నుంచి మా ఏరియా అంతా వరదలతోటే నిండి వుంటుంది. ఎప్పుడో బ్రిటీష్‌వారి కాలంలో కట్టిన ఫ్లడ్ వాల్స్ లైఫ్ అయిపోయింది. వాటిని వెంటనే రిపేర్ చేయాలని కోరుతున్నాను. అలాగే మాది చిన్న ప్రాంతం. అక్కడ కాలువలలో నీరు రాదు. ఇంతవరకు అక్కడ ప్రాన్ కల్చర్ బాగా వుండేది. ఇప్పుడు వైరస్ వచ్చి ప్రాన్ కల్చర్ తగ్గిపోయింది. అందుకొరకు రైతులు వరికి ప్రాధాన్యత ఇస్తున్నారు. వరికి పుష్కలంగా నీరు అవసరం వుంటుంది. ఉదాహరణకు కాళీపట్టణం, పాతపాడు, సెరియపాలెం, వేములదీవి ప్రాంతాలలో మంచినీటి చెరువులలో నీరు లేదు. అందుచేత వెంటనే కాలువలు త్రవ్వించాలని, మరియు తుఫాను షెల్టర్స్ 15 సంవత్సరాల క్రితం నిర్మించినవి కాబట్టి కాంక్రీట్ స్లాబ్‌లు ఊడిపోయి ఐరన్ రాడ్స్ కనపడుతున్నవి కాబట్టి వాటి స్థానంలో క్రొత్త తుఫాను షెల్టర్లను శాంక్షన్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట)**:- అధ్యక్షా, కోస్తా ప్రాంతానికి మామూలుగా తుఫానులు వస్తాయి. దాదాపు 25, 30 సంవత్సరాల నుంచి తుఫాను లేని సంవత్సరం అంటూ ఎప్పుడు లేదు. కానీ ఈ సంవత్సరం జూన్, ఆగస్టు, అక్టోబర్, నవంబర్ నెలల్లో తుఫాను రావడం జరిగింది. ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో వచ్చిన తుఫాను వలనవేల, కోట్ల రూపాయల విలువచేసే ఆస్థి నష్టం జరగడం, దాదాపు 1200 లకు పైగా ప్రాణ నష్టం కూడా జరిగింది. ప్రాణ నష్టం జరగడంలో కొంత ప్రభుత్వం యొక్క లోటు వలననే జరిగింది తప్ప మామూలుగా మాత్రం కాదు. ఎందుకు చెబుతున్నానంటే అక్టోబరులో జరిగిన తుఫాను వలన 338 మంది చనిపోయారు. నవంబర్‌లో జరిగిన తుఫాను వలన 916 మంది చనిపోయారు. ఇంతమంది చనిపోకుండా చేయడానికి అవకాశాలు వున్నాయి. సైక్లోన్ కంటిన్‌జెన్సీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ అని ప్రభుత్వం వారు ఎప్పుడో 1987వ సంవత్సరంలో ప్రకటించడం జరిగింది. దాని డైరక్షన్ ప్రకారం అధికారులు కొద్దిచర్యలు తీసుకొని వుంటే ఇంత నష్టం సంభవించేది కాదు. ఉదాహరణకు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ తుఫాను హెచ్చరిక రావడంతోటే తీర ప్రాంతాలకు వెళ్లి జాలర్లను సముద్రంలోకి వెళ్లకుండా

చేయాలనే డైరక్షన్ వున్నది. ఆవిధంగా జరిగినట్లు కనబడడం లేదు. ఎక్కువమంది జాలర్లు చనిపోయారు. తుఫాను హెచ్చరిక రావడంతోటే తీర ప్రాంతం వెంబడి 15 కిలోమీటర్ల దూరం వరకు పూరి ఇళ్లలో వున్న వారిని ఖాళీ చేయించవలసిన బాధ్యత రెవిన్యూ డిపార్ట్‌మెంట మీద వున్నది. వారిని కూడా అంత త్వరగా ఖాళీ చేయించినట్లు కనబడలేదు. అందువలననే ప్రాణ నష్టం ఇంతగా జరిగిందని అనడానికి మనకు అవకాశం కలిగింది. ఇక మానేరు నది మీద వున్న మోపాడు, రాళ్లపాడు విషయం ఇందాక జక్కా వెంకయ్యగారు చెప్పారు. నేను పూర్తిగా చెప్పవలసిన అవసరం లేదు. కానీ దినికి ప్రొటెక్షన్ బండ్స్ అని ఆనాడు వేశారు, కానీ 90 సంవత్సరాల నాడు వేసిన ప్రొటెక్షన్ బండ్ సరిగ్గా వున్నదో, లేదో కూడా తెలియడంలేదని మేము అక్కడికి వెళ్లినప్పుడు కొంతమంది చెప్పారు. ప్రజల వద్దకు పాలన సమయంలో మేము అధికారులకు పిటీషన్లు ఇచ్చాము. కానీ దాని గురించి పట్టించుకొనే నాథుడే లేడు. నీరు ఎక్కువగా వస్తున్నదనేది అధికారులకు తెలుసు. వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు ప్రొటెక్షన్ బండ్‌లను స్ట్రెంగ్తన్ చేయవలసిన అవసరం వున్నదనేది వారికి తెలుసు. ఆవిధంగా చేయకపోవడం వల్లనే బండ్ దెబ్బతిన్నది. రాళ్లపాడు విషయానికి వస్తే, రకరకాలైన కథలు చెప్పారు. ఒక మంత్రిగారేమో దాని షెటర్స్ ఎత్తలేదన్నారు. ఇంకో మంత్రిగారేమో షెట్టర్స్ ఎత్తారు అన్నారు. షెట్టర్స్ ఎత్తారా, లేదా అనే విషయం మీద మంత్రులే రకరకాలుగా చేసిన ప్రకటనలు వున్నాయి. దానికితోడు అక్కడ బండ్ కూడా తెగిపోయింది. బండ్ తెగడమే మంచిదయింది, అది తెగకపోయినట్టయితే దాదాపు 4, 5 గ్రామాలు ముంపుకు గురిఅయ్యేవి అని ఒక మంత్రిగారు ప్రకటన చేశారు. ఈవిధంగా విరుద్ధమైన ప్రకటనలు వున్నాయి. ఈవిధంగా వున్నపుడు దీని విషయంలో సమగ్రంగా విచారించి ఇలాంటివి జరగకుండా చూడడం అనేది ప్రభుత్వ బాధ్యతగా భావించాలి. గోదావరి జిల్లాలో బాధితులకు సహాయం చేసే వ్యవహారానికి వస్తే పక్కా ఇళ్లు వున్నవారికి నష్టపరిహారం ఇచ్చారు. పూరి గుడిసెలో వున్న వారికి, పడిపోయినవారికి నష్ట పరిహారం ఇవ్వలేదు. ఒక పత్రికలో డాబా ఒక ప్రక్కన, వారి గుడిసెలు ఇంకో ప్రక్కన వేసి ప్రకటనలు చేయడం జరిగింది. ఐ.పోలవరం మండలంలో మొత్తం 16 వేల కుటుంబాలు వుండే 22 వేల కుటుంబాలకు నష్టపరిహారం యివ్వడం జరిగిందని చెబుతున్నారు. అంటే దీనినిబట్టి పూర్తిగా 16 వేల కుటుంబాలకు నష్టపరిహారం వెళ్లినప్పటికి కూడా ఇంకో 5, 6 వేల క్రొత్త కుటుంబం వాళ్లకు కూడా నష్టపరిహారం అందిందంటే దీనితో అధికారుల అలసత్వం ఎంత వున్నదనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. అదీ కూడా గాకుండా వరద బియ్యం పచ్చ చొక్కాల పాలసి పత్రికలలో పతాక శీర్షికలలో వచ్చిన విషయం అందరికి తెలును. ఈవిధంగా డబ్బు, వగైరా దుర్వినియోగం జరిగే పరిస్థితులలో వాటిని అరికట్టవలసిన అవసరం
5.20 సా. ఎంతయినా వుంది. తుఫాను ప్రాంతాలకు చేరే సహాయం ఎలా వున్నా ప్రచారం మాత్రం శృతికి మించి జరుగుతున్నది. మనకు కూడా సెల్ఫ్ రెస్పెక్ట్ వున్నది. తుఫాను నష్టం ఇంత వుందని మన ప్రభుత్వం అంతర్జాతీయంగా అప్పీల్ చేసిన విషయం మన అందరికి తెలును. తుఫాను బాధిత సహాయం అని అక్షయపాత్ర పట్టుకొని బైటకుపోయే పరిస్థితికన్నా మనకు రూ. 7 వేల కోట్ల ఆదాయం వస్తున్నప్పుడు మనం కొన్ని కార్యక్రమాలు మానుకొని హుందాగా మన ఆదాయంనుంచి కొంత సహాయం

చేసుకోవడం మంచిది. అందిన డబ్బు అంతా సరిగ్గా సహాయం చేసే పరిస్థితులలో లేరు. చాలా మంది ధర్మాత్ములు మన ముఖ్యమంత్రి గారికి అందజేసే నిధికి ఇన్‌కంట్యాక్స్ నూటికి నూరుపాళ్లు ఎగ్జంప్షన్ ఇచ్చారే తప్ప తతిమ్మా ఎన్.జి.ఓ.లు ఇచ్చే విరాళాలకు కూడా ఇన్‌కంట్యాక్స్ ఎగ్జంప్షన్ వర్తింపచేస్తే ఇంకా చాలా విరాళాలు రావడానికి అవకాశం వున్నది. రెండవ విషయం ముఖ్యంగా నీటితీరువా ప్రస్తుతం వాయిదా వేయడం మంచిదని, పంట రుణాలు ఈ సంవత్సరంకు రద్దుపరిస్తే రైతులకు మేలుగా వుంటుందని, మెట్ట ప్రాంతాలలో దెబ్బతిన్న పండ్ల తోటల స్థానంలో మరల తోటలు పెంచుకోడానికి రూ. 5000లు సబ్సిడీగా, ఇంకో రూ. 5000లు రుణంగా ఇస్తే వారికి అనుకూలంగా వుంటుందని రైతులు కోరుతున్నారు. ఈమధ్యనే సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చిన టీమ్ ఎసర్ట్ చేసి చెప్పిన విషయం దాదాపు 980 కోట్ల రూపాయల విలువచేసే పండ్ల తోటలు గోదావరి జిల్లాలో నాశనం అయిపోయాయన్నారు. రూ. 900 కోట్ల విలువచేసే కొబ్బరి తోటలు తతిమ్మా రూ. 80 కోట్ల విలువచేసే ఫలవృక్షాలు దెబ్బతిన్నాయని వారు అంచనాకు వచ్చారు. ఇలాంటి స్థితిలో మన ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ నుంచి రూ. 10,000 కోట్లు అప్పు కావాలని దరఖాస్తు చేసింది. అది బాగానే వున్నది. ఇక్కడ కేంద్ర ప్రభుత్వం రూ. 330 కోట్లు రుణంగా ఇస్తామని అంటే రుణం మాకు అవసరం లేదు; గ్రాంట్‌గా యివ్వమని కోరడం జరిగింది. ఇదేమిటో మాకయితే అర్థం కావడం లేదు. కేంద్రం నుంచి రుణంగా తీసుకొని బాధితులకు సహాయం చేయాలనే ఆలోచన వుండాలి తప్ప ఈవిధంగా ఎందుకు చేస్తున్నారో తెలియడంలేదు. తుఫాను షెల్టర్స్ పటిష్టపరచడం చాలా అవసరం. ఇప్పుడు వార్తా పత్రికలలో వచ్చిన దానినిబట్టి చూస్తే అక్కడి ప్రజలు తుఫాను షెల్టర్స్ కన్నా మా పూరిగుడిసెలే ఇంకా నయంగా వుంటాయి. తుఫాను షెల్టర్స్‌లోకి వెడితే అవి మీదపడి చనిపోతామనే ఉద్దేశ్యంతో వున్నారు. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే కోస్తా తీర ప్రాంతాలలో ఎప్పుడు తుఫానులు వస్తూ వుంటాయి కాబట్టి తుఫాను షెల్టర్స్ మాత్రం గట్టిగా పటిష్టపరచడం ఎంతయినా అవసరం. ఇవి తప్పకుండా చేయాలి. రైతుల విషయం తెలియనివారు మనలో ఎవ్వరు వుండరు. ఇంతకు క్రితం తుఫానులో రైతు ఒక ఎకరం వరి పంట నష్టపోతే హెక్టారుకు రూ. 625 లేక రూ. 650లు ఇచ్చేవారు. అదే ఇప్పుడు రూ.,240 లేదా రూ. 250 ఇస్తున్నారంటే ఇంతకంటే హాస్యాస్పదమైన విషయం మరొకటి వుండదు, ఇప్పుడు రోజు కూలీ రూ. 50లు, రూ. 60లు వుంటే తప్ప ఎవ్వరు కూలికి వచ్చే పరిస్థితి లేదు. మరి గోదావరి జిల్లాలో అయితే రూ. 100లు, రూ. 120లు అయినా కానీ ఇవాళ కూలికి వచ్చే పరిస్థితి లేదు. అందుచేత 625 రూపాయలు లేక 650 రూపాయలు ఇచ్చేచోట రూ. 240 లేదా రూ. 250 ఇవ్వడం అనేది చాలా హాస్యాస్పదమైన విషయం. వారికి ఇంకా ఎక్కువ సహాయం చేయడం అవసరం. మన దగ్గర లేకపోయినా వడ్డీ లేని రుణాలుగా అయినా సరే వచ్చే పంట వేసుకొనే దానికి నాబార్డ్ నుంచి కానీ, బ్యాంకుల నుంచి కానీ అప్పు ఇప్పిస్తే వారికి సరైన సహాయం చేసినవాళ్లు అవుతాము తప్ప వేరే విధంగా కాదు. కొబ్బరి చెట్ల విషయంలో అవి వారికి పాడిగేదెల లాంటివి. కొబ్బరి తోటలు దెబ్బతిన్నాయి. ఈమధ్య కోకనట్ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ వచ్చి కొన్ని సిఫారసులు చేసారని చెప్పారు. మరి ఆ సిఫారస్‌లు అమలు జరుగుతాయో లేదో తెలియదు అయన చెప్పిన సిఫారస్‌లు

పూర్తిగా అమలు జరిగితే కేంద్ర ప్రభుత్వం కొంత ఇస్తే కోకనట్ బోర్డు వారు కొంత వరకు ఇచ్చే సహాయం రైతులకు సరిపోతుంది. ప్రతి విషయంలో కూడా బాధితులకు తక్షణ సహాయం అందించవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఇక మిగతా విషయాలకు వస్తే అవతలి పక్షం వారు మాట్లాడిన ధోరణిని బట్టి చూస్తే, ఏమని అనుకొంటున్నాం అంటే ఈమధ్య ముఖ్యమంత్రిగారు మంత్రివర్గ విస్తరణ చేస్తామని, లేకపోతే పదవుల పందేరం చేస్తామని చెప్పిన దాని ప్రభావం మన మిత్రుల మీద ఎక్కువగా పడిందనుకొంటున్నాను. లేకపోతే కాంగ్రెస్ వారు చేసింది ఏమిటి? కాంగ్రెస్ వారు వున్నారంటే ప్రతిపక్షం ప్రభావం ప్రజాస్వామ్యంలో వున్నదని అంటే ఏదయినా తప్పులు వుంటే ఎత్తి చూపించడం, దానిని రెక్టిఫై చేయమని చెప్పడం తప్ప మరి కాంగ్రెస్ వాళ్లు మెదలకుండా కూర్చుంటే ప్రతిపక్షంగా మేము ఇక్కడ ఎందుకు వుండాలి? అధికార పక్షంలో ఏమయినా లోటుపాట్లు వుంటే ప్రతిపక్షం తప్పకుండా ఎత్తి చూపించాలి. దానిని సవరించుకొనే బాధ్యత అధికార పక్షం మీద వుంటుంది. మేము మాట్లాడకుండా వుండాలనే పరిస్థితి వస్తే అది చాలా వింతగా వున్నది. కాబట్టి ప్రతిపక్షంలో వున్న వాళ్లు ఎవ్వరయినా సరే చేసే సూచనలను అధికార పార్టీ వారు పాటిస్తే ప్రభుత్వం యొక్క క్వాలిటీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ ఇంప్రూవ్ అవుతుంది కాబట్టి దానిని సహృదయంతో తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ జి. సాంబశివరావు(దెందులూరు)*:- అధ్యక్షా, తుఫాను గురించి, తుఫాను నష్టాల గురించి ఇప్పటికే చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. ఇక నేను ఎక్కువ వివరంగా దానిలోకి వెళ్లదలచుకోలేదు. ఈస్ట్ గోదావరిలో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. వెస్ట్ గోదావరిలో నష్టం ఎక్కువగా జరగకుండా గ్రామ కలెక్టర్‌గారు, ప్రభుత్వ సిబ్బంది తీసుకొన్న చర్య వల్ల తప్ప తుఫాను ప్రభావం వెస్ట్ గోదావరికి తక్కువ అని అనుకోడానికి వీలులేదు. నష్టం సంభవించిన గ్రామాలలోని రైతు సోదరులు చిన్న, చిన్న కోరికలు ప్రకటించారు. వారు తిరిగి తోటలను బాగుచేసుకోవాలంటే 18 గంటలు కరెంట్ కావాలని, కొంతమంది, లోన్స్ రీ షెడ్యూల్ చేయించాలని కొంతమంది,

5.30 సా. కొబ్బరి మొక్కలు, ఇతర మొక్కలు ఇప్పించాలని కొంతమంది అడిగారు. లోన్స్ రీ-షెడ్యూల్ విషయానికి వస్తే, 95-96లో లోన్స్- రీషెడ్యూల్ అవకాశం ఉన్నట్లుగా అర్థమవుతున్నది. కాని 94-95 గురించి ఆలోచించాలి. దాని వరకూ వసూలుచేసే అవకాశం కనపడుతున్నది కాని 94-95 లోన్స్ రీ-షెడ్యూల్ చేస్తే తప్ప, 95-96 ఒకటి మాత్రమే చేస్తే ప్రయోజనం లేదని ప్రజల కోరికగా తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నాను. అదేమాదిరిగా, జీడిమామిడి తోటలు, మామిడి తోటలు కాన్వివండి, ఇతర తోటలు కాన్వివండి పూర్తిగా పోయినచోట తిరిగి వారి వారి వ్యవసాయ కార్యకలాపాలు చేసుకొనేందుకు వీలు కల్పించాలంటే పవర్ సప్లయ్ లేదు. అటువంటి వారికి తొందరగా లాంగ్ టర్మ్ లోన్స్ శాంక్షన్ చేసి, పవర్ సప్లయ్ చేసి, వారు తిరిగి జీవనం కొనసాగించే విధంగా వారి యొక్క కోరికగా తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసుకొంటున్నాను. లేని పద్ధతుల్లో, ఇటు తోటలు పోయి, అటు పవర్ సప్లయ్ లేకుండా, వాటర్ లేకుండా, వారి భూములు బీడు భూములుగానే మిగిలిపోతే ప్రయోజనం లేదని తమరి ద్వారా తెలియపరచుకొంటున్నాను. అదేమాదిరిగా, చాలా గ్రామాల్లో క్రాప్ ఇన్స్యూరెన్స్ గురించి చాలా మంది

అడుగుతున్నారు. ఎందుకు ఇన్స్యూరెన్స్ కట్టించుకొంటున్నారు, డ్యామేజ్ అయినపుడు ఇన్స్యూరెన్స్ డబ్బు ఇవ్వడంలేదు అనేది వారి వాణి. వారి వాణి ఈ సభ ద్వారా వినిపించాలనే తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వారి మాటలుగా ఇక్కడ చెపుతున్నాను. వారు కోరుతున్నది ఒక్కటే మండలాన్ని యూనిట్‌గా తీసుకోవద్దని. మండలం మొత్తం పోతే గాని రిలీఫ్ మెజర్స్ అందే అవకాశం లేదు. అలాంటి పరిస్థితి కాకుండా, వారి కోరిక ఏమిటంటే, సర్వే నంబరునే యూనిట్‌గా తీసుకొని, ఇన్స్యూరెన్స్ ఇప్పించవలసిందిగా కోరుతున్నారు. వారి కోరికను ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వం మీద ఏవిధంగా అయినా ఒత్తిడి తెచ్చి, చర్యలు తీసుకొన్నట్లయితే, మనం సరైన న్యాయం చేకూర్చిన వారమవుతాం. అదేమాదిరిగా డెల్టా ప్రాంతంలో, నా అనుభవం ద్వారా చెపుతున్నాను, వరి పంట తుఫాను, భారీ వర్షాల కన్నా, నూటికి 75 శాతం పంట కేవలం డ్రైనేజ్ సిస్టమ్ బాగోకపోవడం వల్లే దెబ్బతింటున్నది. పంట కాలువల నుంచి పిల్లకాలువలు, తద్వారా మీడియం, మైనర్ డ్రెయిన్స్ ద్వారా నీళ్లు వెళ్లే అవకాశం లేక, పంట కుళ్లిపోయి, రైతులకు నష్టం జరుగుతున్నది. కాబట్టి రేప్పొద్దున చేపట్టబోయే పనుల్లో ముఖ్యంగా పిల్ల కాలువలు, మీడియం మరియు మైనర్ డ్రెయిన్స్ మరమ్మతులకు సకల చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు చాలా మంది పెద్దలు చాలా వివరంగా చెప్పారు. తాత్కాలిక రిలీఫ్ ఆపరేషన్స్ చాలా చక్కగా జరిగాయని చెప్పి ఈ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది. ముఖ్యమంత్రి గారికి కూడా మంచి పేరు వచ్చింది. పర్మినెంట్ రిలీఫ్ ఆపరేషన్స్ కూడా సత్వరమే చేపట్టాలి. ఇప్పటికే చాలా జాప్యం జరిగింది. కాబట్టి తక్షణమే రైతులకు సహాయం అందేటట్లు రిలీఫ్ ఆపరేషన్స్ చేపట్టవలసిందిగా మనవిచేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ వడ్డి వీరభద్రరావు (కడియం)*:- అధ్యక్షా, నవంబర్ ఆరవ తేదీన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు తుపాను, వరదలు వచ్చినపుడు, శాసనసభ్యులందరూ వారి, వారి నియోజకవర్గాలకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో, 10, 15 మంది ఎం.ఎల్.ఏ.లం బయల్దేరి వెళ్లడం జరిగింది. అయితే మేమంతా ఏడవ తేదీ మధ్యాహ్నం వరకు విజయవాడ చేరుకున్నప్పటికీ, విజయవాడలో చిక్కుకొని పోవడం జరిగింది. నేను విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి రాజమండ్రికి మా ఆఫీసుకు, పరిస్థితి తెలుసుకొందామని ఫోన్ చేస్తే, వారు ముందుగా చెప్పింది ఏమిటంటే, అప్పటికే ముఖ్యమంత్రిగారు రావడం జరిగింది, జిల్లా అంతా పర్యటిస్తున్నారని చెప్పగానే, మాకు ఎంతో ఆశ్చర్యం కల్గింది. ఆరోజు రాత్రి 9, 10 గంటల వరకు కాని, రాజమండ్రి, కాకినాడలకు చేరుకోలేకపోయాం. అప్పటికే మేము లేకపోయినా, ముఖ్యమంత్రిగారు, గాలి, వర్షంను లెక్కచేయకుండా, అవి తగ్గకుండానే, మా ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించడంతో మేము చెప్పలేనటువంటి ఆనందం పొందడం జరిగింది. మరి అట్లాగే మా నియోజకవర్గం కడియం గురించి మీకందరకు తెలుసు. కడియం హెడ్ క్వార్టర్స్‌లో రమారమి 600 నర్సరీలున్నాయి. వీటి మీద సుమారు 20 వేల మంది కూలీ చేసుకుంటున్నారు. ఈ నర్సరీల నుంచి 50 లారీల వరకు ప్రతిరోజు మొక్కలు దేశం నలుమూలలకు వెళ్లుతూ ఉంటాయి. అయితే ఈ తుఫాను వల్ల నర్సరీలన్నీ దెబ్బతినడం వల్ల కూలీలకు గాని, లారీలకు గాని పని లేకుండా పోయిన విషయం మీ ద్వారా

ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. కాబట్టి వీటిని కూడా రైతులకిచ్చే నష్టపరిహారంలో చేర్చవలసిందిగా కోరుకుంటూ, కొబ్బరి మొక్కలను ఇచ్చిన మాదిరిగానే మామిడ, జీడిమొక్కలకు కూడా నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను. మొన్న తుఫాను వల్ల కోనసీమలోని కాలువల నుంచి పశువుల మృతదేహాలు, మనుష్యుల మృతదేహాలు కొట్టుకొనిపోతూ ఉంటే, కలకత్తా నుంచి ఆనందమార్గియులు వచ్చి, ఆ శవాలన్నీ తీసి దహనం చేశారు. కాబట్టి ఈ సభ ద్వారా ఆనందమార్గియులకు ధన్యవాదాలు తెలియచేయవలసిన అవసరం ఉంది అని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకొంటున్నాను. రాష్ట్రంలో ఉండే చాలా మునిసిపాల్టీలకు 10 లక్షల రూపాయల చొప్పున లైట్లు వేసుకోవడానికి ప్రభుత్వం గ్రాంటుగా ఇచ్చింది. అయితే గ్రామ పంచాయతీలు కూడా ఈ తుఫాను వల్ల దెబ్బతిని ఉన్నాయి. వీలుంటే అన్ని పంచాయతీలకు గాని లేదా తుఫాను దెబ్బతిన్న పంచాయతీల్లో గాని లైట్లు వేసుకోవడానికి ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ ఇప్పించవలసిందిగా గ్రామ పంచాయతీల తరఫున తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకొంటున్నాను. అల్లాగే, వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న క్రిందిస్థాయి అధికారుల లోపాలు, వారు చేసే చిన్న, చిన్న రాజకీయాల వల్ల కొన్నిచోట్ల తప్పులు జరిగాయి. నిజమైన బాధితులకు బియ్యం సరఫరా చేయక, వరద బాధితులు కానివారికి ఇచ్చారు. అటువంటిది దాదాపు 10 శాతం వరకు ఉంటుంది. మరి ఆ డబ్బును ఏవిధంగా రికవరీ చేస్తారో తెలియదు కాని, రాజమండ్రి డివిజన్‌కు సంబంధించి నూటికి పది శాతం నిజమైన బాధితులకు ఇంకా వరద సహాయం అందవలసి ఉంది. కాబట్టి, రెండవ లిస్ట్ తయారుచేసి, సహాయం అందని బాధితులందర్నీ అందులో చేర్చి, తక్షణమే వారికి సహాయం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్ పక్షం తరఫున జనార్ధనరెడ్డిగారు నిన్న ఉదయం మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడుగారిని రిజైన్ చేయమన్నారు. రిజైన్ చేయమని చాలా ఒత్తిడి తెచ్చి, డిమాండ్ చేశారు. ఎందుకంటే వారు రాజకీయ అంచనా చక్కగా చేస్తారు. 100 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముందు ఏమి జరగబోతాదో ముందే తెలుస్తుంది కాబట్టి, చంద్రబాబు నాయుడిని 20 సంవత్సరాలుగా ఎటూ ఓడించలేం కాబట్టి, వారు రిజైన్ చేస్తే తప్ప అధికారంలోకి రాలేం అనే దృక్పథంతో వారు రిజైన్ చేయమంటున్నందుకు నేను సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ కె. విజయరామిరెడ్డి (ఉదయగిరి):-* అధ్యక్షా, గత అక్టోబరులో సంభవించిన వర్షాలు నెల్లూరు జిల్లాలో ప్రత్యేకంగా మా ఉదయగిరి ప్రాంతం పూర్తిగా దెబ్బతిన్నది. గత తొమ్మిదేళ్లలో ఎప్పుడూ కూడా మాకు అటువంటి వరదలు రాలేదు, రమారమి 150 చెరువులు అక్కడ తెగిపోయాయి. ఒక్కొక్క చెరువు మరమ్మతులకు 50 వేల రూపాయల నుంచి 2 లక్షల 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుంది. ఈ వరదలు ఏవిధంగా వచ్చాయో అనే విషయాన్ని ముందుగా దృష్టిలో పెట్టుకోవాలి. అక్టోబరు, 16, 17 తేదీల్లో బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన విషయం అందరికీ తెలిసినదే. అది అక్కడనే 48 గంటలపాటు స్థిరంగా ఉండిపోయి, ఉదయగిరి, బద్వేలు, కనిగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో కుంభవృష్టి కురిసింది. దానివల్ల

5.40 సా. రమారమి 500 చెరువులు మొత్తం తెగిపోయాయి. కొన్ని ఊర్ల మీద పడ్డాయి. రోడ్లమీద పడ్డాయి. పొలాలు మేట వేశాయి. నానా బీభత్సం చేశాయి. 4 నియోజకవర్గాలు దెబ్బతిన్నాయి. వీటిల్లో బద్వేలు, ఉదయగిరి, కందుకూరు, కనిగిరి వున్నాయి. కడప, నెల్లూరు, ప్రకాశం ఈ మూడు జిల్లాలు కలిసేచోట భైరవకోన వుంది. ఇక్కడ కుంభవృష్టి కురిసింది. ఎంత కుంభవృష్టి అంటే చెప్పనలవి కాదు. రెండు రోజులు ప్రభుత్వ యంత్రాంగం ఆ ప్రాంతమునకు పోవడం జరిగింది. అయితే అక్కడ రోడ్లు లేవు, పోయే అవకాశం లేదు. చెరువులు తెగిపోయాయి. నానా యిబ్బందులతో ప్రభుత్వ యంత్రాంగం అక్కడకు పోవడం, కొద్ది కాలంలోనే రిలీఫ్ యివ్వడం జరిగింది. ఇది జరిగిన 4-5 రోజులలో ముఖ్యమంత్రి గారు రావడం, మంత్రివర్యులు రావడం, ఆ నాలుగు నియోజకవర్గాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రధానమంత్రిని కూడా ఏరియల్ సర్వే ద్వారా సందర్శింపచేయడం జరిగింది. సుమారు 60-70 ఏరియాలు వీరు చూడటం జరిగింది. మంత్రులు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. మంచి రిలీఫ్ యిచ్చారు. అయితే గండికోట ప్రాజెక్టును మాత్రం రక్షించుకోగలిగాము. దానిని కట్టుకోవాలంటే రూ. 70-80 కోట్లు అవుతుంది. చెరువులు తెగిపోయినప్పటికీ, రాత్రింబగళ్లు ప్రాజెక్టు వద్ద వుండి దానిని రక్షించుకోగలిగాము. నక్కలగండి, మోపాడు వరదలతో రాళ్లపాడు రిజర్వాయరు పూర్తిగా తెగిపోవడం జరిగింది. 4 రోజుల నుంచి వివిధ రాజకీయ పార్టీలు వారిష్టం వచ్చినట్లు మా-ాడుతున్నారు. అది వాస్తవం కాదు, తగిన చర్యలు చేపట్టకపోవడం వల్ల రాళ్లపాడు రిజర్వాయరు తెగిపోయిందన్నది వాస్తవం కాదు. బంగారంతో కట్టినా ఆ ప్రాజెక్టు నిలవదు. అంత పెద్ద ఫ్లడ్ వచ్చింది. ఉదయగిరి, వినుకొండ ప్రాంతాలలో ఒకటి రెండు ప్రాజెక్టులు కూడా దెబ్బతిన్నాయి. వాటిని కూడా త్వరలో పూర్తిచేయాలి. అక్కడి రైతులు చిన్న చిన్న నీటివనరుల మీద ఆధారపడేవారు. వారికి జీవనాధారం అది ఒకటే. ప్రభుత్వ నిధులతో గాని, నాబార్డు నిధులతో గాని, సెంట్రల్ గవర్నమెంటు సహాయంతో గాని ఈ చిన్న నీటి వనరులను, ప్రాజెక్టులను పూర్తిచేయాలని కోరుతున్నాను. ఒక ప్రాజెక్టుకు రూ. 50 కోట్లు ఖర్చుచేస్తే దానికి కావలసిన సదుపాయాలు, రోడ్డు వసతి, కమ్యూనికేషన్సు విషయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. 5 లక్షల రూపాయలతో వైర్‌లెస్ సెట్టును పెట్టి ఆస్తులను కాపాడుకోవచ్చు. ఇటువంటి వైర్‌లెస్ సెట్సు ద్వారా ప్రకృతి వైపరీత్యాల గురించి సమాచారం అందించవచ్చు. అవ్ల్యాండు ఏరియాలలో సంవత్సరానికి ఒకసారి వర్షాలు పడతాయి. గేట్లు ఎత్తడం, దించడం తరచు జరగదు. వర్షాలు వచ్చినపుడే దానిమీద దృష్టి పెడతాం కాబట్టి అక్కడ జనరేటర్సు అవసరం. 4 లక్షల రూపాయల జెనరేటర్సును పెడితే ఆపరేట్ చేసుకోడానికి, ప్రాజెక్టును రక్షించుకోడానికి అవకాశం వుంటుంది. మా ప్రాంతంలో పొలాలు మేటవేయడం, యిళ్లు కొట్టుకుపోవడం, పంటలు పాడవటం రకరకాల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం కావడం జరిగింది. రమారమి ఈ నష్టం అధికారిక అంచనా ప్రకారం రూ. 40 కోట్లు. రూ.106 కోట్ల వరకూ మా జిల్లాలో ఆస్తినష్టం జరిగితే 40 కోట్ల రూపాయలు కేవలం ఉదయగిరిలోనే జరిగింది. నెల్లూరు జిల్లాలో 24 మంది చనిపోతే, ఉదయగిరిలో 14 మంది చనిపోయారు. కొండమీద కూడా చనిపోవడం జరిగింది. ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి మీ ద్వారా తీసుకువచ్చి మా ప్రాంత అభివృద్ధికి కృషిచేయాలని కోరుతున్నాను.

*శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్ (సంపర)*:- అధ్యక్షా, యిటువంటి హరికేన్ సైక్లోనును నా లైఫులో రెండుసార్లు మాత్రమే చూశాను. మొదటిది, 1979లో దివిసీమలో వెయ్యిమంది చనిపోవడం, రెండవది 6-11-96న బడబాగ్ని వంటి హరికేన్ సైక్లోన్ 4 గంటలపాటు 200 కె.ఎం.పి.హెచ్. స్పీడుతో గాలితో కలిసి వచ్చి కోస్తా ఏరియాలో తీవ్రమైన నష్టాన్ని తెచ్చింది. ప్రాన్ కల్చర్ ఉన్న చాలా ఏరియాలకు కమ్యూనికేషన్ సౌకర్యం లేదు. వారికి రేడియోల ద్వారానే సమాచారం వెళ్లాలి. భైరవపాలెం, బలుసుతిప్ప, కొత్తపాలెం వంటి ప్రాంతాలలో 2,500 మరణాలు సంభవించాయి. మత్స్యకారుల ద్వారా రూ. 5,650 కోట్ల ఫారెన్ ఎక్స్ఛేంజి మనకు వస్తోంది. అందులో కనీసం 10 శాతం కూడా కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని వారికి ఖర్చుపెట్టడంలేదు. వీరికి లింకు రోడ్డు లేవు. భైరవపాలెంలో అప్రోచ్ బ్రిడ్జిలు లేవు. స్వాతంత్ర్యం వచ్చి 50 ఏళ్లు అవుతున్నా బలుసుతిప్ప వంటి గ్రామాలకు నేటి వరకూ రోడ్లు గాని, కమ్యూనికేషన్సు గాని, విద్యుత్తు గాని, త్రాగునీరు గాని లేకుండా ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అటువంటి గ్రామాలకు ఈ సదుపాయాలన్నీ కల్పించాల్సిన అవసరం వుంది. నేను ప్రత్యేకించి ఎవరినీ నిందించడం లేదు గాని, పోర్టు, ఫిషరీస్ డిపార్టుమెంట్సు వారిని బ్లేమ్ చేస్తున్నాను. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లాలంటే ప్రొటెక్టు సిగ్నల్సు, లైఫ్ జాకట్సు అవసరం. 200 కిలోమీటర్ల వరకూ వారు సముద్రంలోకి వెడుతూ వుంటారు. 10, 15 రోజులు వారు సముద్రం మీద వుంటారు. వాళ్లకు రేడియో అనౌన్సుమెంటు కూడా వెళ్లదు. ఈ సౌకర్యాలు లేకపోవడం వల్ల బోట్లు కూడా మిస్ అయ్యే పరిస్థితి వచ్చింది. కాకినాడ
5.50 సా: పోర్టు డిపార్టుమెంటులో అవినీతి తాండవిస్తోంది. మెకనైజ్డ్ బోట్లతో వారు సముద్రంలోకి వెళ్లినప్పుడు లైఫ్ జాకెట్లు కూడా తీసుకొని వెళితే వారు ఒక వారం వరకు నీటిమీద తేలుతూ బ్రతకవచ్చు. ప్రొటెక్షన్ మెజర్స్ తీసుకోకుండా, బోట్ డ్రైవర్లను కూడా కాకుండా వారికి ఎక్కువ జీతాలు ఇవ్వవలసి వస్తుందని క్లీనర్స్‌నే డ్రైవర్స్‌గా వారికి బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చి పోర్టు అధికారులు పాడడం జరుగుతోంది. ఆవిధంగా ఫిషర్‌మెన్ మిస్ అయ్యారు. మేము ఆ గ్రామాలకు వెళ్లి చూచినప్పుడు 110 బోట్లు మిస్ అయినాయని చెప్పారు. మా లెక్క ప్రకారం చూస్తే 2,750 మంది చనిపోయారు. ఆ ప్రాంతంలోకి వాతావరణ కమ్యూనికేషన్ చేరాలంటే చాలా కష్టం. అక్కడ రోడ్లు లేవు కేవలం కాలువల ద్వారానే ప్రయాణం చేయాలి. బలుసుదిబ్బలో 650 మంది, భైరవపాలెంలో 163, పారలో 4, పల్లలో 28 మంది పోయారు. ఇంకా మేము కొన్ని గ్రామాలు విజిట్ చేయలేదు. 95లో సైక్లోన్ వచ్చినప్పుడు కాంపెన్సేషన్‌గా 1 లక్ష రూపాయలు ఎనౌన్స్ చేశారు. దానిలో 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్రం ఇవ్వాలి. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చింది. స్టేట్ గవర్నమెంట్ మాత్రం 15 వేలు ఇచ్చి మిగిలింది బకాయి పెట్టారు. కాబట్టి మిగిలింది వెంటనే చెల్లించాలని కోరుతున్నాను. నష్టపరిహారం ఇవ్వాలంటే డెడ్‌బాడీ కనిపించాలని అన్నారు. పూర్తి హరికేన్ వచ్చినప్పుడు డెడ్‌బాడీ కూడా దొరకదు. సైక్లోన్‌లో డెడ్‌బాడీ దొరకదు, పే చేయాలి అంటే స్టేట్ గవర్నమెంట్ 35 వేలు ఇవ్వలేదు. ఇంతవరకూ ఆ డబ్బు ఇవ్వలేదని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. వెంటనే ఆ డిసీజ్డ్ కుటుంబాలకు ఆ డబ్బు ఇవ్వండి. 1995లో శ్రీకాకుళంలో సైక్లోన్ వచ్చి మెకనైజ్డ్ బోటు మిస్ అయితే

ప్రభుత్వం వారికి ఏమీ ఇవ్వలేదు. ఇప్పుడు ఈ సందర్భంలో స్టేట్ గవర్నమెంట్ 1 లక్ష రూపాయలు ఎనౌన్స్ చేశారు. అందులో 5 వేలు మాత్రం ఇచ్చారు. మిగిలిన 95 వేలు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఇస్తాము అని ప్రకటించినందుకు దీనిని నేను వ్యతిరేకిస్తున్నాను. 50 శాతం సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తుంది. మీరు 50 శాతం ఇచ్చి ఆదుకోండి. ఆ కమ్యూనిటీ వలన మీకు సంవత్సరానికి సుమారు 500 కోట్లు ఫారిన్ ఎక్స్ఛేంజి భారత ప్రభుత్వానికి వస్తున్నది. వారి కష్టార్జితం వారికి ఇవ్వడానికి దొడ్డిదారిన ఇవ్వాల్సిన అవసరం ఏమిటి? ఇది చాలా అన్యాయం. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. కావాలంటే రీ ఎంక్వయిరీ వేసి చనిపోయిన ఫ్యామిలీస్ ఎఫిడవిట్ తీసుకొని క్యాష్ ఇవ్వాలని కోరుతున్నాను. దివిసీమలో సైక్లోన్ వచ్చినప్పుడు సైక్లోన్ కంటింజెంట్ యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రికాషన్స్ లేకుండా బోటులో ప్రయాణం చేయడానికి వీలులేదు. కానీ కాకినాడ, వైజాగ్ పోర్టులలో అది లేకుండానే ఎలా చేస్తున్నారు. టైగర్ ప్రానే ప్లాంట్స్ పైన కెరటాలలో ఎక్కువ దొరుకుతాయి కాబట్టి అవి సేకరించేప్పుడు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. సైక్లోన్ వచ్చినప్పుడు వెంటనే ఈస్టరన్ నావల్ కమాండర్ షిప్స్‌ను తరలించాలి. హెలీకాప్టర్స్‌ను తరలించాలి. ముఖ్యమంత్రి వి.ఐ.పి. కాబట్టి హెలీకాప్టర్‌లో తిరిగితే తిరగవచ్చు కానీ హెలీకాప్టర్ మీద సెర్చ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. 6 గంటల నుంచి 10 గంటల వరకు సైక్లోన్ వస్తే వెంటనే హెలీకాప్టర్‌ను పంపాలి. సముద్రంలో మిస్ అయిన బోట్స్‌ను ఎందుకు రికార్డు చేయలేదు. మరి మిస్ అయినవారు మద్రాసు వెళ్లారా, లేక అండమాన్ వెళ్లారా అని హెలీకాప్టర్‌ను పంపాలి. ఫండమెంటల్ మిస్టేక్ స్టేట్ గవర్నమెంట్ చేసింది. 10వ తేదీ పంపితే ఈస్టరన్ నావల్ కమాండర్ షిప్స్ సర్వే చేశారు. ఎప్పుడయితే 6వ తేదీ సైక్లోన్ అయిపోయిందో, 7వ తేదీ మిస్ అయిన బోట్లు ఎక్కడున్నా వెతకాలి. రికార్డు చేయాలి శవాలను కూడా రికార్డు చేయాలి. డెడ్‌బాడీ వస్తే ఒక లక్ష ఇస్తాము, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడం జరిగింది. కానీ మీరు మిగిలిన 95 వేలు కూడా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోండి. అక్కడి ఆఫీసర్స్ కాని, రెస్క్యూ ఆపరేషన్స్ కాని ఇక్కడ క్లియర్‌గా వ్రాయడం జరిగింది. If it is not possible to reach the place due to lack of communication etc., areal survey shall be arranged within 2 or 3 hours. When their life is in danger it is for us to offer assistance immediately after obtaining the same from Navy. మిస్ అయినట్లు ప్రభుత్వానికి తెలియగానే హెలికాప్టర్ ఎందుకు పంపలేదు? చెక్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం మీద వుందా లేదా? ఆవిధంగా ఈ విషయంలో ప్రభుత్వం విఫలం అయిందని మనవి చేస్తున్నాను. అక్కడ సైక్లోన్ షెల్టర్లు సరిగా లేవు. అవి ఎప్పుడయినా కూలిపోయే పరిస్థితి వుంది. అక్కడ కోస్టల్ గ్రామాలలో కుటుంబాలకు కుటుంబాలు చనిపోయిన పరిస్థితి ఉంది. దీనాతిదీనమయిన పరిస్థితి అక్కడ వుందని మనవి చేస్తున్నాను. ఇది కాక చిన్న చిన్న ఫారాలలో సీడ్స్ పెంచేవారికి కూడా మొత్తం నష్టం జరిగింది. కాబట్టి వారికి ట్యాక్స్ రద్దుచేయాలని కోరుతున్నాను. ఫిషర్‌మెన్‌కు 431 కోట్ల రూపాయల్ల నష్టం వచ్చింది. 1979లో సైక్లోన్ వచ్చినప్పుడు ప్రపంచ బ్యాంకు సహాయం చేస్తే దానిని కూడా అప్పటి ప్రభుత్వం సరిగా ఉపయోగించుకోలేదు. ఇప్పుడు కూడా ఈ సైక్లోన్‌పై మరల రీ ఎంక్వయిరీ చేయాలి.

సుమారు 744 బోట్లు మిస్ అయినట్లుగా చెబుతున్నారు. వారు బోట్లు రీబిల్డ్ చేసుకోడానికి వరల్డ్ బ్యాంక్ ఇచ్చిన సహాయం ద్వారా వారికి సహాయం చేసి న్యాయం చేయాలని కోరుతూ, ఈ రిలీఫ్ విషయంలో నేను ఎవరినీ బ్లేమ్ చేయడం కాదు. అన్ని పార్టీలకు ఈ రిలీఫ్ కమిటీలో ప్రాతినిధ్యం ఇస్తే న్యాయం జరుగుతుంది అని ఈ సభ ద్వారా మనవి చేస్తున్నాను. ఇందులో ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, ఇతర కార్యక్రమాలు కూడా కాంగ్రెస్ పార్టీ, బి.జె.పి., సి.పి.ఎం., సి.పి.ఐ., తెలుగుదేశం పార్టీ సభ్యులకు స్టేట్‌వైజ్‌గా ఇందులో అవకాశం ఉందికానీ ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీని మాత్రం మిస్ చేశారు. దానిని కూడా ఇన్‌క్లూడ్ చేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

6.00 సా: శ్రీ ఎం. రంగారావు (ఏలూరు):- అధ్యక్షా, అక్టోబరు, నవంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలు, తుఫాను వల్ల వేలాది మంది జన నష్టం, పశువులు చనిపోవడం, పంటలు నష్టపోవడం జరిగింది. నవంబరు 6వ తేదీన సంభవించిన తుఫానుకు 1,86,000 హెక్టార్ల వరి పంట, 51,07,085 తోటలు పోవడం జరిగింది. ఇదే కాకుండా సముద్ర తీర ప్రాంతంలో పుష్ప రొయ్యల చెరువులు, కొల్లేరు ప్రాంతంలో చేపల చెరువులు పోయాయి. ఇంత కోట్లాది రూపాయల నష్టం సంభవించినపుడు ఈరోజున ఒక విశేషం చెప్పాలి. మన ముఖ్యమంత్రిగారు ఎంత వేగంతో తుఫాను వచ్చిందో, అంతే వేగంతో పేద, బడుగు వర్గాల వారిని, వారికి కుటుంబానికి 20 కేజీల బియ్యం, కిరసనాయిలు, పంచదార, చచ్చిపోయిన వారికి రూ. 1.00 లక్ష ఇచ్చి ఆదుకోవడం జరిగింది. ఇటువంటి తరుణంలో, ముఖ్యంగా చెప్పుకోవలసిన విషయమేమిటంటే, మనం మనుషులు చనిపోవడం అనేక సందర్భాలలో చూశాం, పశువులు చనిపోవడం చూశాం. వరిపైరు పూర్తిగా మట్టిలో కలసి పోవడం వింటాము. కాని కొబ్బరి తోటలు, వరిపైరు ఏవిధంగా నేలకు పడిపోతుందో, ఆవిధంగా పడిపోయాయి. మామిడి తోటలు, జీడిమామిడి తోటలు వేళ్ళ పైకి రావడం, చెట్లు క్రిందకి పోవడం విశేషం. ఇంత విపత్తు జరిగినపుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ఇస్తే సరిపోతుంది రైతులకు? 6 వేలు 7 వేల రూపాయల పెట్టుబడి పెట్టి, చేతికి వచ్చే టైమ్‌లో వరి పైరు పోయింది. అది మునిగిపోతే, ఒడ్డుకు తెచ్చుకోవడానికి కావలసిన కూలి కూడా రాలేదు. కొబ్బరి, జీడిమామిడి, మామిడి వంటివి పోయాయంటే, వాటిని పూర్తిగా పైకి పీకేసి క్రొత్తవి వేయాలంటే పెట్టుబడే కాని, వారికి ఆదాయం రాదు. అటువంటి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత ఇచ్చినా వారి నష్టాలు పూడ్చగలమా అని అడుగుతున్నాను. అయినా మానవతా దృక్పథంతో వారికి ఎంతో కొంత ఇవ్వవలసిన అవసరం వుంది. హెక్టారుకు రూ. 650/- ఇస్తున్నారు. అయితే ఈ రూ. 650/- పెట్టుబడికి సరిపోదు. ఎంతో కొంత పెంచి, ఈనాడు వున్న ఆర్థిక వనరులను చూసుకుని వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. అలాగే పండ్ల తోటల విషయానికి వచ్చినపుడు కనీసం రూ. 3,000/- ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా కొల్లేరు ప్రాంతంలో ఉన్న తీర ప్రాంతంలోని మత్స్యకారులకు వలలు, పడవలు కొని, సబ్సిడీలు, లోన్లు ఇవ్వాలని, వెదుళ్లు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా రైతులకు ఇచ్చే లోన్‌కు పరిమితి రూ. 15,000/- వరకూ వుంది. దానిని రూ. 40,000/- వరకూ పెంచాలని కోరుతున్నాను. రైతులకు ఎం.ఒ.ఆర్. సర్టిఫికెట్

ఇచ్చేటప్పుడు ఇండివిడ్యువల్ ఇవ్వకుండా, మండలాలకు మండలాలే పోయాయి. కాబట్టి మండలానికి ఒక సర్టిఫికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. చేనేత కార్మికులకు, మత్స్య కార్మికులకు, చేతి పనివారికి అందరికీ సబ్సిడీల మీద పోయిన పనిముట్లను వారి జీవనోపాధికి ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. ఆఖరుగా నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. రాజకీయంగా మాట్లాడుకోవడం మన శాసనసభలో మామూలే. కాని ఈరోజున ఇంత విపత్తు వచ్చిన సందర్భంలో, ఈ శాసనసభలో అవాస్తవాలు మాట్లాడి వున్న కష్టాన్ని తప్పుదారి పట్టిస్తే, జరిగే నష్టం ఎలాగూ జరిగింది, ముఖ్యమంత్రి పదవి నుంచి చంద్రబాబు నాయుడు గారు దిగరు, తెలుగుదేశం పార్టీ పోదు కాని అసత్యాలు చెప్పడం వల్ల ఈరోజు కష్టంలో వున్నవారికి సేవా సంస్థలు చేసే సేవలను కూడా తప్పుదారి పట్టించి, పేదవారి నోట్లో మట్టి కొట్టే ప్రమాదం వుంది. ఇక నుంచి అవాస్తవాలు మాట్లాడకుండా వాస్తవాలు చెబితే పేద ప్రజలకు, కష్టంలో ఉన్న వారికి సహకారం అందుతుందని మనవి చేస్తున్నాను. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, పట్టణాలు అంత మాత్రంగా ఉన్నాయి. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో జరిగిన తుఫాను వల్ల అనేక పట్టణాలలో మంచినీరు, స్కూలు బిల్డింగులు, బ్రిడ్జిలు అన్నీ దెబ్బతిన్నాయి. డ్రయినేజ్ వ్యవస్థ బాగా దెబ్బతింది. పట్టణాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. పంచాయతీ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, బిల్డింగులు, డ్రైన్సు, మైనర్ డ్రైన్సు అన్నీ బాగుచేసి రైతాంగానికి సహకరించవలసిందిగా కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వరదరాజులురెడ్డి:- ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా 2, 3 సార్లు సంభవించిన తుఫాను, వరదల వల్ల చాలా జిల్లాలు బాగా నష్టపోవడం జరిగింది. చాలా మంది మనుషులు చనిపోయారు. కోటానుకోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. అయితే, ఈస్ట్, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలలో తుఫాను హెచ్చరికలు ముందుగా ఉన్నప్పటికీ, సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల జననష్టం బాగా జరిగిందని అందరూ చెబుతున్నారు. మనకందరికీ కూడా తెలుసు. ప్రభుత్వం ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకోలేకపోయినందువల్ల ఎక్కువ మంది ఆ ప్రాంతాలలో చనిపోయారు. అదేవిధంగా కడప జిల్లాలో కూడా - ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, చనిపోయిన మనిషికి లక్ష రూపాయలు ఇస్తున్నాము, పంట నష్టానికి హెక్టారుకు రూ. 650/- లు ఇస్తున్నాము, ఇసుక మేటకు రూ. 2,500/- లు ఇస్తున్నామని చెబుతున్నారు. నా నియోజకవర్గంలో 12 మంది చనిపోయారు. ఇప్పటికి ముగ్గురికి మాత్రమే రూ. 1.00 లక్ష చొప్పున ఇచ్చారు కాని మిగిలిన 9 మందికి ఇవ్వలేదు. కాని ముఖ్యమంత్రిగారూ, మంత్రులూ, మేము లక్ష రూపాయలు చనిపోయిన మనిషికి ఇస్తున్నామని చెబుతున్నారు. దాదాపు 2 నెలలు దాటిపోయింది. ఇప్పటివరకూ ఎక్స్‌గ్రేషియా నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. ఈ పరిస్థితులలో పంట నష్టం వాటిల్లింది. మా కడప జిల్లాలో మేమందరమూ ఎప్పుడూ కరువుకు అలవాటు పడ్డవారం కాని అతివృష్టి వల్ల భారీఎత్తున పంటలు నష్టపోవడం ఎప్పుడూ చూడలేదు. వేరుశనగ పైరు రైతులు వేసిన నెల రోజుల నుంచి వర్షాలు బాగా పడినందువల్ల మొక్కలను పీకకుండానే భూములను దున్నడం జరిగింది. వేరుశనగ, మినుము, ప్రత్తి

పంటల మీద రైతుకు ఒక్క రూపాయి కూడా ఆదాయం రాలేదు. అధిక వర్షాల వల్ల పైర్లు వేసి నష్టపోయిన వారికి తుఫానులో నష్టపోయిన వారికి ఇచ్చినట్లుగానే నష్టపరిహారం 6.10 సా. ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే, సోమశిల రిజర్వాయరు పూర్తిగా మద్రాసుకు పోవాలనే ఉద్దేశ్యంతో వరద నీరు ఎక్కువగా వచ్చి చేరడం వల్ల చెరువులు తెగిపోయి లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. అట్లూరుమండలం పూర్తిగా మునిగిపోయింది. జనాభా ఎక్కువగా నష్టపోవడం, చనిపోవడం జరిగింది. ఆస్తిపాస్తులు నష్టం జరిగాయి. ప్రభుత్వం చాలా కాలం నుంచి ఏర్పాటు చేస్తున్న సోమశిల డామ్ రిజర్వాయరు కట్టిన తరువాత ఆ డామ్ క్రింద మొత్తం ముంపు అయిన గ్రామాలకు 35–45 వేలు యిస్తున్నారు. కాని, 30 కాంటూరు నుంచి కొంతవరకే యిచ్చారు డబ్బులు. తరువాత యివ్వలేదు. దానివల్ల డాము కింద ముంపుకు గురైన గ్రామాలలో ఖాళీ చేయనందువల్ల గ్రామాల్లో స్థిరంగా కాపురం వుండడం వల్ల ఎక్కువ వాటర్ రావడం వల్ల ఊరికి ఊరు మునిగిపోయి ఎక్కువమంది చనిపోయారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాము. ఇప్పటికే 30 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇస్తే ఆ గ్రామాలన్ని ఖాళీచేయడం జరుగుతుంది. ఆ గ్రామాలు ఖాళీచేసి వారు బయట ప్రాంతానికి పోతే భవిష్యత్తులో యిటువంటి వరద ప్రమాదం వచ్చినా కూడా ఇబ్బంది లేకుండా వుంటుంది అని మీ ద్వారా ప్రభుత్వానికి డిమాండు చేస్తున్నాను. సోమశిల కింద ముంపు గ్రామాలకు యివ్వండి? వారి భూములకు డబ్బు చెల్లిస్తే ఆ ప్రాంతం వదిలి వెళ్లి వేరేచోటుకు పోతారు. భవిష్యత్తులో ప్రమాదం వుండదని మీ ద్వారా కోరుచున్నాము. కడప జిల్లాలో ఎక్కువగా చనిపోయారు. ఇక్కడ లో లెవెల్ బ్రిడ్జిలు చాలా ఉన్నాయి. ఆ కారణంగా నీరు పారేటప్పుడు వాహనాలు పోలేవు. ఇవతల నుంచి అవతలకు లారీలు వగైరా పోలేవు. కడప జిల్లాలో వున్న చిన్న చిన్న బ్రిడ్జిలు కట్టడానికి 10 కోట్లు కావాలి. అటువంటప్పుడు ప్రమాదం జరగదు. చిన్న చిన్న వాటిని హైలెవల్ బ్రిడ్జిలుగా కట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కడప జిల్లాలో 21 లక్షల టన్నులు యివ్వాలని గత సంవత్సరం ప్రభుత్వం నిర్ణయించింది. 21 లక్షల టన్నులు కడప జిల్లా నుంచి లెవి యివ్వడం జరిగింది. కాని, యీ సంవత్సరం కడప జిల్లాలో యీ మాత్రంగా వర్షాలు పడడం వల్ల కంప్లీట్‌గా నష్టపోయినా యీ సంవత్సరం 35 లక్షల టన్నులు యివ్వాలని నిర్ణయించారు. పోయిన సంవత్సరం బాగా పండినప్పుడు 21 లక్షల టన్నులు నిర్ణయించి, యీ సంవత్సరం పంటలు బాగా నష్టపోయిన పరిస్థితుల్లో 35 లక్షల టన్నులు యివ్వాలని అనడం అర్థం లేనిది. ప్రభుత్వం దీనిని గుర్తించి లెవిని తగ్గించాలని కోరుచున్నాను. నష్టపోయిన పరిస్థితుల్లో చాలా మంది వున్నారు. రైసు మిల్లర్లు చాలామంది మూసుకున్నారు. వారికి కావలసిన ధాన్యం ఆడడానికి లేదు. లెవి తగ్గించాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది నష్టపోయిన వారికి, ఇసుక మేటలు వేసిన వారికి అందరికి ఎక్స్‌గ్రేషియా యింతవరకు యివ్వలేదు – యిస్తామంటున్నారు. కాలం జరిగిపోతే వున్నది. రెండు నెలలు అయినా వీరందరికి కాంపెన్‌సేషన్ రాలేదు. కొత్త వరదలు వస్తే, పాత వరదలు వెనుకబడిపోతాయి. సెప్టెంబరు, అక్టోబరు 1, 2 తారీఖులలో మా ప్రాంతంలో భూములు మునిగిపోయాయి. గ్రామాలు మునిగిపోవడం వల్ల బయటకు రాని పరిస్థితుల్లో వున్నప్పటికీ ప్రభుత్వం యిచ్చిన నోట్‌లో వీరి గురించి లేదు. యీ

పరిస్థితుల్లో ప్రభుత్వం పాత వరదలను వదిలి కొత్తవాటిని చూస్తున్నారు. యీ పరిస్థితుల్లో కావలసిన నిధులను ఏదోరకంగా సమకూర్చి నష్టపడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఇళ్లా వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలలో విలేజ్ ఆఫీసర్సు వీరందరూ కలిసి ఎక్కువ నష్టాలు జరిగాయని ఇళ్లు పడిపోయాయని డబ్బులు తినడం జరిగింది. వీటన్నిటి మీద ధర్యాప్తు జరుపుతామంటున్నారు. 2 లక్షల 39 వేల ఇళ్లు పడిపోయాయని ప్రభుత్వానికి పంపించారు. రెవిన్యూ డిపార్టుమెంటు వారు యిచ్చిన లెక్కల ప్రకారం వాల్యూ చేసి 1 లక్ష 39 వేలు మాత్రమే ఇళ్లు పడిపోయాయని చెప్పడం జరిగింది. అంటే లక్ష ఇళ్లు బోగస్ అని తెలుతున్నాయి. ముఖ్యమంత్రి గారు కఠిన చర్యలు తీసుకుంటే యివి ఎళ్లా వచ్చాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు ఆర్. డి. వో., చింతలపూడి ఎం. ఆర్. వో. అక్రమంగా వ్రాసి డబ్బులు తినడం జరిగింది. ఇక్కడ ఆర్. డి. వో., కలక్టరు ఆ ప్రాంతం (ఏలూరు) నివాసి అయినప్పటికి కూడా ముఖ్యమంత్రిగారు ఒక సంవత్సరం ఎక్స్‌టెన్షన్ యిచ్చి నియమించారు. ఇళ్ల డబ్బులు ఆర్. డి. వో., ఎం. ఆర్. వో. తింటున్నారు; యిది చాలా సిగ్గుచేటు అయిన విషయం. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో వుండి, డబ్బులు సమకూర్చుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వుంటె, వేరే రాష్ట్రాలకు పోయి తీసుకువచ్చి యిస్తుంటె, ఆర్. డి. వో., ఎం. ఆర్. వో. యీమాదిరిగా ప్రజలకు యిచ్చే డబ్బులు తినడం చాలా దురదృష్టకరమైన విషయం, చింతలపూడి గ్రామంలో 4,995 ఇళ్లు పోయాయి అన్నారు. కుటుంబానికి 25 కేజీల ప్రకారం బియ్యం యిచ్చారు. సుమారు 5 లక్షల రూపాయలు పూర్తిగా తినడం జరిగింది. మిత్రులు చెప్పారు. నా దగ్గర రిపోర్టు కూడా వున్నది. దానిని పంపిస్తున్నాను. యీ విషయంలో శ్రీ దేవెగౌడగారు రాష్ట్రానికి వచ్చి చూశారు, పోయారు. దండిగ డబ్బులు ఇస్తాను అని చెప్పారు – ప్రకటించారు. ముఖ్యమంత్రిగారు చెవుతున్నారు – రాజశేఖరరెడ్డిగారు చెప్పారు – ఏదో ఆయన బ్లాక్‌మెయిన్ చేస్తున్నారని అన్నారు. బ్లాకుమెయిల్ చేస్తున్నారో లేదా తెలియదు కాని, నన్ను కాపాడాలని డిమాండు చేస్తున్నారని పార్లమెంటులో దేవెగౌడ, ప్రధానమంత్రి చెప్పిన మాటలను మేము పత్రికలకు చెప్పడం జరిగింది. మేము ప్రత్యేకంగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ముందు చెప్పలేదు. నేను వెంటనే దేవెగౌడ గారిని కలిసి కోట్ల రూపాయలు తీసుకువచ్చి ఏదోవిధంగా రాష్ట్రాన్ని చేయాలని వుందన్నారు. ప్రధానమంత్రిగారితో కొన్ని రోజులు మాట్లాడడం కొన్నిరోజులు అలగడం, కొన్ని రోజులు స్నేహంగా వుండడం వల్ల రాష్ట్రాభివృద్ధి దెబ్బతింటోంది. రావలసిన నిధులు కూడా రాకుండా పోతున్నాయి. ఈ పరిస్థితుల్లో మా ప్రాంతంలో చాలా రోడ్లు తెగిపోయాయి. కల్వర్టులు నిర్మించలేదు. గండ్లు చాలా ప్రాంతాలలో పూడ్చలేదు. వాటిని యుద్ధ ప్రాతిపదికపై IDDP పనులు చేసి పూడ్చాలి. నా నియోజకవర్గంలో 12 మంది చనిపోయారు. ముగ్గురికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా యిచ్చారు. ఇంకా ఇవ్వవలసి వుంది. లక్ష రూపాయలు యిచ్చామని చెవుతున్నారు. ఇంకా 9 మందికి యివ్వాలి. 9 మందిలో 8 ట్రేస్ అయ్యారు; ఇంకా ఒకరు ట్రేస్ కాలేదు. రెండు నెలల కాలం జరుగుతా వున్నది. యింతవరకూ డబ్బు యివ్వలేదు. మా ప్రాంతంలో జరిగిన నష్టాలకు కావలసినంత నిధులు యిచ్చి మా ప్రాంతంలో అభివృద్ధి చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

**Chairperson:-** Now the House is adjourned to meet again at 8.30 AM tomorrow.

(Then the House adjourned at 6.20 PM to meet again at 8.30 AM on Friday, the 13th December, 1996)

*"Published under Rule 310 ofthe Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Government Regional Press, VIJAYAWADA".*